Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

సంపుటి:56 • సంచిక: 328 • శనివారం 10 మార్చి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+4 • వెల: 5.00 • Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: బహుళ అష్టమి ఉ.7.05 వరకు; నక్షత్రం: మూల (పూర్తి); అమృతకాలం: రా.12.00 నుండి 1.45 వరకు; వర్జ్యం: తె. 1.22 నుండి 3.09 వరకు; దుర్ముహూర్తం: ఉ. 6.00 నుండి 7.36 వరకు; రాహుకాలం: ఉ. 9.00 నుండి 10.30 వరకు; యమగండం: మ. 1.30 నుండి 3.00 వరకు;

మీ నమ్మకమే మా తరగని సంపద

KAPIL GROUP

Visit Us: www.kapilchits.com

38 Securing Your Future

కపిల్ చిట్స్

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

మోడీకి సలహాలా?.. ఆ సాహసం చెయ్యను!

- రాహుల్ అడిగితే అండగా ఉంటా
- సీనియర్లతో అంత తేలిక కాదు
- అయినా వాళ్లు కావాల్సిందే
- కొత్త ముఖాలూ చాలా అవసరం
- ఎన్డీయేను గెలవనివ్వం
- కాంగ్రెస్‌కు బయటవారి సారథ్యం అసాధ్యమేమీ కాదు

ముంబై: దేశానికి తిరోగమన దృక్పథం నాయకత్వం వహిస్తున్నదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మోడీ సర్కారుపై విరుచుకుపడ్డారు. 2014, మే మాసానికి ముందు దేశం నిజంగా ఒక అతిపెద్ద కృష్ణ బిలం అయిన పక్షంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం పురోగమిస్తున్నదా అని ఆమె నిలదీశారు. దేశం, సమాజం, దాని స్వేచ్ఛ ప్రస్తుతం ఒక పద్ధతిప్రకారం, నిలకడైన ముప్పు కింద నలిగిపోతున్నాయని సోనియా గాంధీ అన్నారు. చరిత్రను తిరగరాయడం, వాస్తవాలను అసత్యీకరించడం, దురభిమానం మరియు మత విద్వేషాలను ఎగదోయడం జరుగుతున్నదని ఆరోపించారు. సోనియా గాంధీ శుక్రవారం ఇక్కడ జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సమాధానాలు ఇచ్చారు. తన సంతానం, జీవితంలో ఉత్థానపతనాలు, భారతదేశంలో ప్రజాస్వామ్యం పాత్ర లాంటి అనేక అంశాలపై ఆమె మనసు విప్పి మాట్లాడారు.

మోడీ ప్రభుత్వానికి సర్దుకుపోవడంలో కొరవడిన స్ఫూర్తి పార్లమెంట్‌లో ప్రస్తుత రాజకీయ కటుత్వానికి దారి తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఈ వారం రోజులు ఉభయ సభలు అవాంతరాలతో దద్దరిల్లిపోతున్నాయని సోనియా తెలిపారు. దళితులు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల దిగ్భ్రాంతికరమైన ⇨ 2వ పేజీలో...

మోడీ కంటే వాజ్‌పేయి బెస్ట్

నా కన్నా మన్మోహన్ సమర్థుడు

ఇండియా టుడే కాంక్లేవ్‌లో కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియా



మరణం... శరణం!

జీవన వీలునామాకు సుప్రీం కోర్టు ఆమోదం


అంతిమ ఘడియల్లో తులసి తీర్థం

న్యూఢిల్లీ: మృత్యు ముఖంలో ఉన్న రోగులు ప్రశాంతమైన అనాయాస మరణం కోసం జీవన వీలునామా రాసుకోవచ్చని పేర్కొంటూ సుప్రీం కోర్టు ఒక చరిత్రాత్మక తీర్పును శుక్రవారం వెలువరించింది. వైద్యులు అప్పటిదాకా రోగికి అందించిన జీవనాధార వైద్య చికిత్సను ఉపసంహరించుకునే అవకాశాన్ని జీవన వీలునామా అందిస్తుంది. జీవితేచ్ఛ లేని వ్యక్తి అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడరాదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రశాంతమైన అనాయాస మరణం, ముందుస్తు జీవన వీలునామా అనుమతించతగినవిగా చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. జీవన వీలునామా ఎవరు అమలు చేయాలి, మెడికల్ బోర్డు ప్రశాంతమైన అనాయాస మరణాన్ని ఎలా ఆమోదించాలి అనే దానిపై మార్గదర్శకాలను ధర్మాసనం ఏర్పరిచింది. జస్టిస్ ఎ.కె.సిక్రి, జస్టిస్ ఎ.ఎం.ఖన్‌వాల్కర్, జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్ ధర్మాసనంలో ఉన్నారు. ఒక మెడికల్ బోర్డు జీవన వీలునామాను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మృత్యు ముఖంలో ఉన్న రోగులకు ముందస్తు ఆదేశాలను వారి సన్నిహిత మిత్రుడు, బంధువులు జారీ చేసి అమలు చేయవచ్చని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఇదే అంశంపై ఒక చట్టం వచ్చేంతవరకు ధర్మాసనం విధించిన ఆదేశాలు, మార్గదర్శకాలు అమల్లో ఉంటాయని తెలిపింది. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తీర్పు చదువుతున్న సందర్భంగా ధర్మాసనం నుంచి నాలుగు వేర్వేరు అభిప్రాయాలు వచ్చాయని తెలిపారు. అయినప్పటికీ జీవితేచ్ఛ లేని వ్యక్తిని అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడనివ్వరాదనే కారణంతో జీవన వీలునామాను అనుమతించాలనే ఏకాభిప్రాయానికి జడ్జీలందరూ చేరుకున్నారని వెల్లడించారు. అరుణా షాన్‌బాగ్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు 2011లో ప్రశాంతమైన అనాయాస మరణాన్ని గుర్తించింది. తద్వారా నిర్ణయం తీసుకునే పరిస్థితిలో లేని రోగులకు జీవనాధార వైద్య చికిత్స ఉపసంహరణకు అనుమతించింది. కామన్ కాజ్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ(ఎన్‌జిఒ) దాఖలు చేసిన ఒక ప్రజాప్రయోజనవ్యాజ్యం(పిల్)పై ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం వాదోపవాదాలు ఆలకించింది. మృత్యుముఖంలో ఉన్న రోగులకు జీవనాధార వైద్య చికిత్స ఉపసంహరణపై మెడికల్ బోర్డులు ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు పరిరక్షణలు అవసరమని పిల్ పేర్కొంది.



దేశమంతటా తెలంగాణ పథకాలతో...

కొత్త అజెండా



సీఎం కేసీఆర్‌తో సింగరేణి బొగ్గు కార్మిక సంఘం నేతలు. చిత్రంలో ఎంపీ కవిత

రిజర్వేషన్ల స్వేచ్ఛ రాష్ట్రాలకే ఉండాలి

రాజ్యాంగ సవరణలెన్నో చేయాలి

కేంద్రం-రాష్ట్రాల మధ్య అధికార విధుల విభజన జరగాలి

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినా ఆశించిన పురోగతి లేదు

నిపుణులతో కేసీఆర్ మేధోమథనం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అనేక రాష్ట్రాలు, విభిన్న వర్గాలు కలిగి ఉన్న భారత దేశానికి అవసరమైన అభివృద్ధి అజెండా రూపొందాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. జాతీయ ఫ్రంట్ ఏర్పాటులో వేగం పెంచిన ఆయన ప్రత్యక్ష కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ దిశలో మేధావులు, నిపుణులతో సంప్రదింపులు, భేటీల పరంపర కొనసాగిస్తున్నారు. ఇప్పుడున్న విధానాలు, పద్ధతులు, చట్టాలను సంపూర్ణంగా అధ్యయనం చేసి, అవసరమైన మార్పులు, సంస్కరణలు తెచ్చే విషయంపై వివిధ రంగాలకు చెందిన నిపుణులు, సీనియర్ అధికారులు మార్గనిర్దేశనం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రయత్నంలో భాగంగానే దేశంలోని అన్ని, విభిన్న ప్రాంతాలకు చెందిన అన్ని వర్గాలవారు పాలపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి కావాల్సిన అజెండాను రూపొందించడంతోపాటు, ఇప్పుడున్న విధానాల మంచి చెడులపై సీఎం కేసీఆర్ శుక్రవారం ప్రగతి భవన్‌లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, క్రియ స్వచ్ఛందసంస్థ సీఈవో డాక్టర్ బాలాజీ ఊట్ల, పలవురు రిటైర్డ్ అధికారులు, సిఎంఒ అధికారులు పాల్గొన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా.. అనుకున్న పురోగతి రావడంలేదు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నా... మనదేశంలో ప్రజలు ఇంకా ప్రాథమిక అవసరాలు తీరకుండా ఉన్నారు. అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోతున్నాయి. దేశ ప్రజలకు తాగునీరందడం లేదు..విద్యుత్ అందడంలేదు...సాగునీటి సౌకర్యం లేదు. ఇంకా అనేక అవసరాలు తీరకుండానే ఉండిపోతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పన జరగడంలేదు. చాలా రాష్ట్రాల మధ్య జల వివాదాలున్నా అవి దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోవడంలేదు. కేంద్ర, రాష్ట్ర సంబంధాల విషయంలో కూడా అనేక కమిషన్లు, నిపుణులు సూచించిన సంస్కరణలు అమలు కావడంలేదు. ఫెడరల్ స్ఫూర్తి పూర్తిస్థాయిలో ప్రతిబింబించడం లేదు. ఈ పరిస్థితుల్లో దేశాభివృద్ధికి కావాల్సిన అజెండాను రూపొందించాల్సిన అవసరం ఉంది. సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాల్లో తెలంగాణ రాష్ట్రం అనేక మైలురాళ్లను అధిగమించింది. ఇతర రాష్ట్రాలకు, కేంద్రానికి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శంగా నిల్చాయి. ఈ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయడంతోపాటు, ఆయా రాష్ట్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కావాల్సిన కార్యక్రమాల రూపకల్పన జరగాలి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు ఉన్నాయి. ఏ శాఖ ఎవరివద్ద ఉండాలనేది నిర్ణయించబడాలి. ఉమ్మడి జాబితా అమలులో ఉండటంవల్ల ఒకేశాఖకు చెందిన వేర్వేరు పథకాలు, కార్యక్రమాలు అమలవుతున్నాయి. దీంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు వస్తున్నాయి. దీనిని సంస్కరించాల్సినఅవసరం ఉంది అని ఆయన అన్నారు.

దేశంలోనివివిధ రాష్ట్రాల్లో వేర్వేరు సామాజిక పరిస్థితులు ఉన్నాయని, వాటికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంలో రాష్ట్రాలకు స్వేచ్ఛ, అధికారం కావాలని ఆయన పునరుద్ఘాటించారు. న్యాయ వ్యవస్థ, పాలనా వ్యవస్థ, శాసన వ్యవస్థల్లోనూ మార్పులు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో తీసుకురావాల్సిన మార్పులు, సంస్కరణలు, రాజ్యాంగ సవరణలు తదితర అన్ని విషయాల్లో కూడా స్పష్టమైన ఎజెండా రూపొందాలన్నారు. ఈ విషయంలో దేశంలోని అధికారులు, రాజకీయ నాయకులు, రిటైర్డ్ అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తమ సూచనలు ఇవ్వాలని, ఈ ప్రయత్నంలో తమవంతు భాగస్వాములు కావాలని ఆయన స్వాగతించారు.



11

త్రిపురలో కొలువుదీరిన విప్లవ్ సర్కార్

మోడీతో సహా బీజేపీ అగ్రనేతలు హాజరు

రిజర్వేషన్ల కోటా పెంచాల్సిందే

ఆర్టికల్-16(4) ప్రకారం 50శాతం దాటొచ్చు

పార్లమెంట్ లోపల, వెలుపల తెరాస ఎంపీల నిరసన



2 వ

జూన్‌కి 8,792 టీచర్ పోస్టుల భర్తీ

స్కూల్ గ్రాంట్స్ 12 నెలలకు పెంచుతాం

విద్యా సదస్సులో డిప్యూటీ సీఎం కడియం

9 వ



ఔరా..!



గీత దాటితే వేటే..!

అసెంబ్లీ నిబంధన, నియమావళి అమలులో కఠినం

అతిక్రమిస్తే సస్పెన్షన్... ఉదారతకు ఇక నో

సభా గౌరవం, హుందాతనం పెంచేలా చర్యలు

12న గవర్నర్ ప్రసంగం... 15న బడ్జెట్ సమర్పణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: శాసన సభా నిర్వహణపై తెలంగాణ సర్కార్ ఈ దఫా కొంత కఠినంగానే వ్యవహరించనుంది. శాసనసభ్యులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సభా నిర్వహణా చట్టాలు, మాన్యువల్ ప్రకారం నిర్మోహమాటంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. సభ్యులెవరైనా సరే నిబంధనలు అతిక్రమిస్తే, గవర్నర్ ప్రసంగం సందర్భంగా అడ్డంకులు సృష్టిస్తే...అదేవిధంగా నిత్యకృత్యంగా మారిన పోడియంలోకి చొచ్చుకెళ్లే యత్నాలు, వెల్‌లోకి రావడం వంటి ⇨ 11వ పేజీలో...

కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.1200 కోట్లు

నూలు, రసాయనాలపై సబ్సిడీలిస్తాం

వ్యక్తిగత రుణాలు మాఫీ

దుబ్బాక చేనేత కార్మికులతో మంత్రి కేటీఆర్



చేనేతకు చేయూత

సిద్దిపేట/దుబ్బాక, ప్రభన్యూస్: చేనేత కార్మికులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుంది, వారి కోసం బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయిస్తామని ఐటీ, మునిసిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం దుబ్బాక చేనేత సహకార సంఘంలో కార్మికులతో మాట్లాడారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో ఎంపీటీసీ భర్త హత్యకు గురికావడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం దుబ్బాక మీదుగా తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డితో కలిసి చేనేత కార్మికుల స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత రంగాన్ని, పవర్‌లూమ్ రంగాన్ని వేరు చేస్తే, చేనేత రంగానికి మంచి రోజులు వస్తాయన్నారు. ఈ విషయంలో తగిన అధ్యయనం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం చేనేత కార్మికులకు 50 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేయడం, రసాయనాలు, అద్దకాలు, ఇతర పనిముట్లు కూడా సబ్సిడీపైనే కార్మికులకు అందించడం ద్వారా కార్మికులకు భారం లేకుండా చూస్తామన్నారు. కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను కూడా బైబ్యాక్ పద్ధతిన ⇨ 11వ పేజీలో...

తణుకు నుంచి వర్ధన్నపేటకు...

పెళ్లి ప్రయాణంలో ప్రమాదం



2 వ

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో చెట్టును ఢీకొన్న ఇన్నోవా కారు

- చెట్టును ఢీకొన్న ఇన్నోవా కారు
- పెళ్లికొడుకుతో సహా ఐదుగురు మృతి
- పెళ్లి కూతురుకి గాయాలు
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- డ్రైవర్ నిద్రమత్తు వల్ల అనర్థం



హైదరాబాద్‌లో హెలీ ట్యాక్సీలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ : విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు త్వరలో హెలికాప్టర్ ట్యాక్సీలు(హెలీట్యాక్సీ) రాబోతున్నాయి. శంశాబాద్ విమానాశ్రయం నుంచి ఇండస్ట్రియల్ ,ఐటీకారిడార్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిపాడ్ వరకు ఇవి తిరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు కూడా వచ్చాయి. ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ , ఇండస్ట్రియల్ సెజ్‌లకు నేరుగా హెలీట్యాక్సీలు నడపనున్నారు. కార్లలో వెళ్లాలంటే శంషాబాద్ విమానాశ్రయం నుంచి గమ్యస్థానాలకు చేరేందుకు గంట సమయం పడుతుంది. అదే హెలిట్యాక్సీ ద్వారా ప్రయాణిస్తే కేవలం 15నుంచి 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒక్కొక్కరికీ రూ. 2500చార్జి వసూలు చేయనున్నట్టు పవన్ హ్యాన్స్ ఇండియా ఛైర్మన్ శర్మ వెల్లడించారు. ఇప్పటికే హెలీట్యాక్సీ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని ,ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ , ఇండస్ట్రియల్ ఏరియాలలో ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తే సర్వీసులు ప్రారంబించటానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. విమానాశ్రయం నుంచి పికప్-డ్రాపింగ్ ఉంటుంది. ట్యాక్సీలు బుక్ చేసుకు న్నట్టుగానే హెలీ ట్యాక్సీని కూడా బుక్‌చేసుకోవచ్చు. విమానాశ్రయం నుంచి నిర్ధిష్టప్రదేశంలోనే హెలిప్యాడ్ వరకూ పికప్ , డ్రాపింగ్ ఉంటుంది. నగరంలో ఎక్కడెక్కడినుంచి ఈ సర్వీసులు ఉంటాయన్నది ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం కేటాయించే స్థలాపై కూడా ఆధారపడి ఉంటుంది.

4 గంటల్లో వంతెన నిర్మాణం



హైదరాబాద్,ఆంధ్రప్రభ: మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మాసాయి పేటలో నాలుగు గంటల వ్యవధిలో అండర్ గ్రౌండ్ వంతెన నిర్మాణ పనులు పూర్తిచేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఈ వంతెనకోసం రూ.1.65 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తిచేశామన్నారు. 2014 జులై 24న రైలు ప్రమాదంలో 16 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపద్యం లో వంతన నిర్మాణ పనులు చేపట్టినట్టు దక్షిణమధ్యరైల్వే ఇంజనీర్ మోతి లాల్ పేర్కొన్నారు. వంతెన నిర్మాణం పూర్తికావటం పట్ల గ్రామస్థులు సీఎం కేసీఆర్‌కు ,మంత్రి హరీశ్ రావుకు ఎంపీ ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పంట రుణాలు మాఫీ కాలేదట?!

- రైతన్నలకు నోటీసులు పంపించిన స్టేట్ బ్యాంకు అధికారులు
- రీ-షెడ్యూల్ పంట రుణాలు రైతుల పేరిట బాకీ
- రైతన్న నెత్తిన మరో గుది బండ



సిద్దిపేట ప్రతినిధి/దుబ్బాక, ప్రభన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన పంట రుణాల మాఫీ పథకం కింద అప్పులు మాఫీ అయిందనుకున్న రైతులకు రుణాలు మాఫీ కాలేదంటూ బ్యాంకు అధికారులు పంపిస్తున్న నోటీసులతో రైతన్నల నెత్తిన మరో గుదిబండ పడబోతోంది. వివరాల్లోకి వెళితే... తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంట రుణాలు మాఫీ చేస్తామంటూ టీఆర్ఎస్ అధినేతగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2014 వరకు వివిధ బ్యాంకుల్లో పంట రుణాలు పొంది బాకీ పడిన రైతులకు రూ. ఒక లక్ష వరకు మాఫీ చేస్తామన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఆచరణలో పెట్టింది. ఈ మేరకు జిల్లాలోని కొన్ని బ్యాంకులు రైతులకు విడతల వారీగా రుణాలు మాఫీ చేస్తూ... మాఫీ చేసిన మొత్తానికి కొంత రుణ సాయాన్ని పెంచి సదరు రైతులకు కొత్తగా రుణాలు ఇచ్చారు. అయితే 2013లో కరువు సంభవించిన కారణంగా ఆ సంవ త్సరంలో రుణాలు పొందిన తమ బ్యాంకులో రుణాలు పొం దిన రైతులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) పూర్తి మొత్తం మాఫీగా ప్రకటించి, సదరు మొత్తాన్ని మళ్ళీ రీషెడ్యూల్ చేసింది. రైతులకు రుణాలు రీ-షెడ్యూల్ చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి రుణ మాఫీ మొత్తం అందేంత వరకు సదరు రుణానికి సంబంధించిన పత్రాలను తమ వద్దే ఉంచుకున్నారు. రుణ మాఫీ విడతల మొత్తం పూర్తయిందంటూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన విషయమూ తెలిసిందే. గత కొద్ది నెలలుగా సదరు రీ-షెడ్యూల్ రూపంలో రుణం పొందిన రైతులకు ప్రభుత్వం నుంచి పంటరుణం సొమ్ము అందలేదని, వెంటనే అప్పటి పంట రుణం తాలూకు మొత్తాన్ని చెల్లించాలని బ్యాంకు అధికారులు రైతులకు నోటీసులు పంపిస్తున్నారు.

స్టేట్ బ్యాంకు అధికారులు పంపిస్తున్న నోటీసులు అందుకున్న రైతులు సంబంధిత బ్యాంకు బ్రాంచ్‌ల మేనేజర్ల వద్దకు వచ్చి, తమకు నోటీసులు ఇచ్చిన అంశాన్ని ప్రస్తావిస్తూ, లబోదిబో మంటున్నారు. మరికొందరైతే ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేసినట్లు స్పష్టంగా చెప్పినా, నోటీసులు ఎలా జారీ చేసారంటూ అధికా రులతో ఘర్షణ పడుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. మొత్తం మీద ఈ అంశంపై ప్రభుత్వం స్పందించి తక్షణమే సదరు సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్ప డింది. ప్రస్తుతం స్టేట్ బ్యాంకు బ్రాంచ్‌ల పరిధిలో వేల సంఖ్య లోనే పంట రుణాలు పొందిన రైతులు నోటీసులు అందుకున్నారు.

తణుకు నుంచి వర్ధన్నపేటకు...

పెళ్లి ప్రయాణంలో ప్రమాదం

- చెట్టును ఢీకొన్న ఇన్నోవా కారు
- పెళ్లికొడుకుతో సహా ఐదుగురు మృతి
- పెళ్లి కూతురుకి గాయాలు
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- డ్రైవర్ నిద్రమత్తువల్ల అనర్థం



కొణిజర్ల, ప్రభన్యూస్ : మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు.. కొత్త జీవితంలోకి అడుగు పెట్టబోతున్న అనే ఆలోచనలో అమ్మాయి.. మనసుకు నచ్చిన భాగస్వామి దొరికిందని అబ్బాయి... తన ఇంటి కి కోడలు రాబోతుందని వారి తల్లిదండ్రులు ఉన్నారు. మాకు మంచి వదిన దొరికిందని పెళ్లి కుమారుడి అక్కా చెల్లెళ్లు... ఇలా ఎవరి ఊహల్లో వారు ఉన్నారు. గురువారం అర్ధరాత్రి వరకు పెళ్లి సందడి నెలకొన్న ఇరు కుటుంబాల ఇళ్లల్లో.. శుక్రవారం ఉదయం రోదనలు మిన్నంటాయి. తెలుగు రాష్ట్రాల్లో విషాద ఛా యలు అలుముకున్నాయి. అతివేగం.. డ్రైవర్ నిద్ర మత్తు.. వెరసి ఐదుగురు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. పెళ్లి కుమారుడు చనిపోగా.. పెళ్లి కూతురు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. తెల్లారితే ఇళ్లకు చేరుకుంటామనుకున్న వారి బతుకులు కానరాని చీకట్లో కలిసిపోయాయి. రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబలించింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పల్లిపాడు సమీపంలో చోటు చేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇన్నోవా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో ఐదుగురు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. గురువారం రాత్రి పది న్నరకు ఎంతో అంగరంగ వైభవంగా పెళ్లి జరిగిన నవ వధువులు పశ్చిమగోదావరి జిల్లా తణుకు నుంచి పెళ్లి కొడుకు స్వగ్రామమైన వరంగల్ జిల్లా వర్దన్నపేటకు ఇన్నోవా కారులో బయలుదేరారు.

మూడు గంటల ప్రయాణం అనంతరం కొణిజర్ల మండలం పల్లిపాడు సమీపానికి రాగానే ప్రధాన రహదారి పక్కనున్న చెట్టును ఇన్నోవా బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెళ్లికొడుకు రామక్రిష్ణప్రసాద్(35) పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. పెళ్లికూ తురుతో పాటు మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. తణుకు చెందిన భావన- వెంకటనారాయణ దంపతుల కూతురు దుర్గకు, రామ క్రిష్ణప్రసాద్ తణుకులో వివాహం జరిగింది. డ్రైవర్ వేణు (37) నిద్రమత్తులో ఉండటం తో కారు అదుపుతప్పి ఈ ఘోర దుర్ఘటనకు చోటుచేసుకుంది. పెళ్లికొడుకు బావ శరత్(38), అక్కాచెల్లెలు పద్మ(42), శ్రీదేవి (35) అక్కడికక్కడే మృతిచెందాడు. దుర్గతో పాటు చలపతి, ముగ్గురు చిన్నారులకు గాయాలు కావడంతో 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చలపతి పరిస్థితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్ తరలించారు.

దుర్గతో పాటు చిన్నారులు రుషిత, రామన్, మోహితికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, ఏసీపీ ప్రసన్నకుమార్, సీఐ శ్రీధర్, కొణిజర్ల, చింతకాని ఎస్సైలు మొగిలి, సురేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాలను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ సందర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు.

రిజర్వేషన్ల కోటా పెంచాల్సిందే



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా రాజ్యాంగ సవరణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల వ్యవహారాన్ని పూర్తిగా రాష్ట్రాలకే అప్పగించాలని, ఈమేరకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 16ను సవరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి రోజూ పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న ఎంపీలు, శుక్రవారం మాత్రం పార్లమెంటు ప్రధాన భవనం గేట్ నెంబర్ 4 సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఎంపీలు బి.వినోద్ కుమార్, సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగం గురించి తమకు తెలియదన్నట్టు బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని అన్నారు. తాము పంపిన రిజర్వేషన్ల తీర్మానానికి సహేతుకమైన అధ్యయనం, సమగ్ర గణాంకాలతో కూడిన నివేదికలను జతపరిచామని అన్నారు. అలాగే బీజేపీ నేతలు ఆరోపిస్తున్నట్టు ఈ రిజర్వేషన్లు మతపరమైనవి కావని స్పష్టం చేశారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల కోటాను పెంచుతూ తాము తీర్మానం పంపి పది నెలలైనా కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని వినోద్ ఆరోపించారు.

మరో ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ బీజేపీ దళిత, గిరిజన, మైనారిటీల వ్యతిరేకిగా మారిపోతోందని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా జనాభా నిష్పత్తి ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పించే హక్కు ఉందని, దాన్ని అమలు చేయాలని చూస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రమే బ్రేకులు వేస్తుందని ఆయన ఆరోపించారు.



వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

భూ కమతాలకు

సర్కార్ రక్షణ..!

- పెద్ద కమతాల ఏర్పాటుతోనే వ్యవసాయ పునరుజ్జీవనం
- భూ కమతాల ఏకీకరణకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నూతన రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనతో అద్భుత ఫలితాలు సాధించిన ప్రభుత్వం వ్యవసాయ పునరుజ్జీవనానికి ప్రణాళికలు వేస్తోంది. రానున్న 2018-19 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకే సింహ భాగం నిధులను కేటాయించనుంది. వ్యవసాయ రంగానికి మరింత ఊతంగా నిల్చేందుకు పెట్టుబడి సాయం పథకం ఈ సీజన్ నుంచే ఆరంభం కానున్నది. జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ భూ విధానం, రికార్డుల నవీకరణ ఒరవడితో తెలంగాణ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా భూ కమతాల ఏకీకరణ వంటి కీలక నిర్ణయా లకు తెలంగాణ రాష్ట్రం పరిశీలన చేస్తోంది.

చిన్నపాటి భూ కమతాలతో వ్యవసా యానికి ప్రయోజనం లేదని దశాబ్దాలుగా రుజువవుతూ వస్తోంది. కాగా ఇన్నేళ్లు గా ఏ ప్రభుత్వమూ....పాలకులూ కూడా కమతాల ఏకీకరణకు వైపు దృష్టిసారిం చలేదు. అయితే తెలంగాణ ప్రభుత్వం గతేడాది తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల్లో భూ కమతాల ఏకీకరణ ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు. కమతాల ఏకీకరణను ప్రకటించడమే కాదు అందుకు అనువుగా భూ కమతాల ఏకీకరణ చట్టం-1956ను సవరించింది తెలంగాణ ప్రభుత్వం.

వ్యవసాయ సాగువిస్తీర్ణం తెలంగాణ రాష్ట్రంలో క్రమంగా తగ్గుముఖం పడుతూ ఆహారధాన్యాలకు కొరత ముప్పు నేపథ్యంలో ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. ఒకవైపు కరవు, మరోవైపు రియల్ ఎస్టేట్ భారీగా విస్తరించడంతో వ్యవసాయ భూములు సాగుకు దూరమవుతున్నాయి. ఇక చిన్నచిన్న కమతాలున్న రైతులు తమ భూములను అధిక ధరలకు ఆశపడి అమ్ముకుంటున్న పరిస్థితి తలెత్తుతోంది. వ్యవసాయానికి అనువుగా లేకపోవడం, చిన్నచిన్న విస్తీర్ణాలలో చేసే సాగుకు పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తమ భూములను దళారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లేదంటే పక్క రైతులకు అమ్ముకుంటున్నారు. దీంతో వ్యవసాయ రంగం క్రమంగా తగ్గుతూ పరిస్థితి ప్రమాదకరంగా మారుతోంది. ఈ ప్రమా దాల నివారణకు కమతాల ఏకీకరణతో కొంత అడ్డుకట్ట వేయవచ్చని సర్కార్ యోచిస్తోంది. ఈ దిశలోనే భూ కమతాల ఏకీకరణకు వీలుగా గతేడాది జూన్‌లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిన్నచిన్న కమతాలను ఏకం చేయడంలో భాగంగా రైతులకు అనేక ప్రయోజనాలను కలిగించింది. తద్వారా భూ వివాదాల నివారణ, సాగు విస్తీర్ణం పెంచుకోవచ్చని యోచిస్తోంది. తద్వారా రెండు వేర్వేరు సర్వే నెంబర్లలోని ఒకే రైతుకు చెందిన భూములను ఒకే సర్వే నెంబర్ కిందకు చేఏలా అవకాశం కల్పించింది. ఇద్దరు రైతులు పరస్పరం చేసుకునే భూ మార్పి డికి రిజిస్ట్రేషన్ రుసుమును మినహాయించడం కూడా రైతులకు ప్రోత్సాహం కలిగిస్తోంది. భూ కమతాల ఏకీకరణలో అక్రమాలు జరగకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టింది. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోవ డంతోపాటు జిల్లా కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో)లను బాధ్యులుగా చేసింది. వీరు చేసిన నిర్ణయం ఆధారంగా తహశీల్దార్‌లు ఆర్ఓఆర్ ద్వారా రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు, కాస్తు కాలంలో యజమాని పేరును ఉచితంగా మార్చనున్నారు. ఈ పరిణామం వ్యవసాయ రంగానికి మరింత ఊతం ఇస్తుందని సామాజిక, వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఎన్ఐటి నెం. 29/2017-18 తేదీ: 06-03-2018

పని వివరం: ఖమ్మం జిల్లా : 1) జగ్గయ్యాపేట - వైరా రోడ్డు కి.మీ.22/0 నుండి 36/0 వరకు యుఆర్ 2) జగ్గయ్యాపేట - వైరా రోడ్డు కి.మీ.36/0 నుండి 40/0 వరకు ఇఆర్. 3) ఖమ్మం వద్ద ప్రధాన జిల్లా జడ్జి యొక్క నివాస క్వార్టర్ నకు ప్రత్యేక మరమ్మతులు. 4) జిల్లా కోర్టు కాంప్లెక్స్ యొక్క ఆవరణలలో II అదనపు జూనియర్ సివిల్‌జడ్జి యొక్క నివాస క్వార్టర్‌నకు మరమ్మతులు. **మొత్తం ఇసివి : 33.00 లక్షలు.** బిడ్ డాక్యుమెంట్ల జారీ తేదీ: **08-03-2018 నుండి 15-03-2018 మ॥3.30గం.ల వరకు.** బిడ్లు సమర్పించుటకు చివరి తేదీ&సమయం:**08-03-2018 నుండి 15-03-2018న సా॥4.00గం.ల వరకు.** బిడ్ తెరుచు తేదీ :**15-03-2018న సా॥4.30గం.లకు.** ఫోన్ నెం.:**08742-224429.** తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, (ఆర్&బి) డివిజన్, ఖమ్మం

Ro No.3291/CL/Advt/1/1/2017-18, Dt. 09.03.2018

మోడీకి సలహాలా?..

ఆ సాహసం చెయ్యను!



(మొదటిపేజీ తరువాయి)

రీతిలో సున్నితత్వం లేకుండా పోయిందని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపు కోసం సమాజాన్ని కలుషితం చేస్తున్నారని విమర్శించారు. 2014, మే మాసానికి ముందు ఒక అతిపెద్ద కృష్ణ బిలంగా ఉన్న భారత్ కేవలం నాలుగు సంవత్సరాల నుంచే పురోగమిస్తున్నదా. అది మన ప్రజల తెలివి తేటలకు అవమానం కాదా? అది మా ఘనత అని చెప్పుకునే అంశం కాదు. అది భారత్ శక్తి సామర్థ్యాలకు చెందినది అని ఆమె వ్యాఖ్యానించారు. భారత్ స్ఫూర్తిని దెబ్బతీసేలా రాజ్యాంగాన్ని మార్చాలంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలను పాలక వర్గాలు చేస్తున్నాయని సోనియా విమర్శించారు. ప్రత్యామ్నాయ గొంతులను మూగబోయేలా చేస్తున్నా రని ఆరోపించారు. ఒకరు స్వేచ్ఛగా ఆలోచించడం, వివాహం చేసుకోవడంపై దాడి జరుగుతున్నదని కాంగ్రెస్ పూర్వ అధినేత్రి మండిపడ్డారు. మతపరమైన ఉద్రిక్తతలకు ఆజ్యం పోస్తున్నారు. నిఘా పెట్టే మూకలు, ప్రయివేట్ సైన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శిం చారు. దేశాన్ని చిరకా లంగా నిలబెడుతున్న మౌలిక సూత్రాలు ఉల్లంఘనకు నోచుకుంటున్నాయి. పార్లమెంట్‌లో మెజార్టీని చర్చను అడ్డుకొని, చట్టాలను కాలరాసేందు కు ఇచ్చిన ఒకలైసెన్సుగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం ద్వారా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారు అని సోనియా గాంధీ విమర్శించారు. పార్లమెంట్‌లో విపక్షాన్ని మాట్లాడ నివ్వడంలేదు. పార్లమెంట్‌లో అంతరాయాలకు ప్రజలు కాంగ్రెస్ పట్ల ఆగ్రహంతో ఉన్నారు. కానీ దానికి తీవ్రమైన కారణాలు ఉన్నాయి. పార్లమెంటరీ నియమాలు పాటించ టంలేదు. సర్దుబాటు చేసుకునే స్ఫూర్తి కొరవడింది. విపక్షానికి పార్లమెంట్‌లో మాట్లాడే హక్కు ఉంది అని ఆమె అన్నారు.

భావసారూప్యత కలిగిన పార్టీలు విభేదాలు పక్కన పెట్టాలి

జాతి విస్తృత ప్రయోజనాలు దృష్ట్యా భావసారూప్యత కలిగిన రాజకీయ పక్షాలు వాటి మధ్య స్థానిక విభేదాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఉందని యుపిఎ ఛైర్పర్సన్ సోనియా గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా తాను రాహుల్, పార్టీ లోని ఇతర సహచరులతో కలిసి భావసారూప్యత కలిగిన పక్షాలతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తుంటామని, ఐక్యంగా కలిసి పనిచేయడానికి అవకాశ ముందా అని చూస్తుంటామని ఆమె తెలిపారు. మొదట్లో తామంతా కలిసి పనిచేసేవారమని చెప్పారు. పార్లమెంట్‌లో మరీ ముఖ్యంగా రాజ్యసభలో తమ మధ్య సమన్వయం ఉన్నట్టు ఆమె తెలిపారు. అయితే అలాంటి పార్టీలు కలిసిరావడం కష్టసాధ్యమని సోనియా అంగీకరించారు.


మాతో సహా అన్ని రాజకీయ పక్షాలకు అది కష్టమే. జాతీయ స్థాయిలో మేం కొన్ని అంశాలపై కలిసిరాగలం. కానీ క్షేత్ర స్థాయిలో మాలో ఒకరంటే ఒకరికి పడదు. పశ్చిమ బెంగాల్, అనేక ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని పార్టీలపై విపరీతమైన ఒత్తిడి ఉంది. అది చాలా కష్టసాధ్యమైన పని అని యుపిఎ ఛైర్‌పర్సన్ వివరించారు. కానీ విస్తృత ప్రయోజనార్థం, దేశం బాగు గురిం చి మేమంతా ఆలోచించిన పక్షంలో అందరం స్థానిక విభేదాలను పక్కన పెట్టాల్సి ఉంటుంది అని ఆమె అన్నారు.

రాహుల్ అడిగితేనే అండగా ఉంటా

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఆయన బాధ్యతలు తెలుసునని సోనియా గాంధీ అన్నారు. అవసరమైతే ఆయనకు తాను అండగా ఉంటానని తెలిపారు. తనంతట తానుగా రాహుల్‌కు సలహాలు ఇవ్వడానికి ప్రయత్నించనని చెప్పారు. సీనియర్ నేతలను కలుపుకుపోతూనే కొత్త ముఖాలను తీసుకురావడం ద్వారా పార్టీని పునరుజ్జీవింప జేయాలని ఆయన ఆశిస్తున్నట్టు సోనియా గాంధీ చెప్పారు. యువ, సీనియర్ల నేతల మధ్య సమతూకాన్ని ఆయన ఆకాంక్షిస్తున్నారు. అది అంత తేలికైన పనికాదు. కానీ పార్టీలో సీనియర్ల పాత్ర, వారి సేవలకు విలువ ఇస్తానని రాహుల్ స్పష్టం చేశారు అని ఆమె తెలిపారు.

నాకన్నా మన్మోహన్ సమర్థులు

మన్మోహన్ సింగ్ తన కన్నా సమర్థులు కాబట్టే 2004లో ఆయన్ను ప్రధాన మంత్రిగా ఎంపిక చేసు కున్నట్టు సోనియా గాంధీ తెలిపారు. నా పరిమితులేమిటో నాకు తెలుసు. నాకన్నా కూడా మన్మోహన్ సింగ్ సమర్థులైన ప్రధానిగా రాణిస్తారని నాకు తెలుసు అని ఆమె అన్నారు.



ఎన్నికలప్పుడు అవినీతిని అతిగా చూపారు

2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో అవినీతిని అతిపెద్దదిగా చేసి చూపించారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు అన్నారు. ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఇండియా టుడే ఎడిటర్-ఇన్-చీఫ్ అరుణ్ పూరీతో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఆమె సమాధానాలు ఇచ్చారు. 2జీ స్పెక్ట్రమ్ కేసులో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ప్రభుత్వ ఖజానాకు నష్టాన్ని సైతం మరీ ఎక్కువగా చేసి చూపించారని అన్నారు. ప్రస్తుతం ఆ సంగతి అందరికీ తెలిసివచ్చిందని ఆమె తెలి పారు. అప్పటి ఇన్‌చార్జ్ ప్రస్తుతం మంచి హోదాలో ఉన్నా రంటూ పరోక్షంగా మాజీ కాగ్ వినోద్ రాయ్‌ను సోనియా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రస్తుతం వినోద్ రాయ్ బిసిసిఐను నడిపే అడ్మినిస్ట్రేటర్ల కమిటీకి(సిఒఎ) నేతృత్వం వహిస్తున్నారు.

గాంధీయేతరులకు కాంగ్రెస్ పగ్గాలు

గాంధీ కుటుంబానికి చెంద నివారెవరైనా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహిం చే ఉందా అని ప్రశ్నకు ఎందు క్కాదు, భవిష్యత్తులో ఆ అవ కాశం ఉండవచ్చని సోనియా బదు లిచ్చా రు. ఇది చా లా కఠినమైన ప్రశ్న. ఇక్కడ కాంగ్రె స్ పార్టీకి చెందిన వారు చాలా మంది ఉన్నారు. మీరు వారిని అడ గండి అని ఆమె ప్రశ్న అడిగిన వారికి సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ తన విధా నాలు, కార్యక్రమాలను ప్ర జల ముందు ఉంచేందుకు కొత్త ఒరవ డులను ఆపాదించుకోవాల్సిన అవసరం ఉందని సోనియా అన్నారు.

పార్టీ నిర్ణయిస్తే మళ్ళీ పోటీ చేస్తా

2019 ఎన్నికల్లో మళ్ళీ రాయబరేలీ నుంచి పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు పార్టీ అలా నిర్ణయించిన పక్షంలో తాను పోటీ చేస్తానని సోనియా బదులిచ్చారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా సరే కట్టుబడి ఉంటానని ఆమె తెలిపారు.

ఫలితాలప్పుడు అమ్మమ్మతో...

ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో రాహుల్ దేశంలో లేరంటూ వచ్చిన విమర్శలపై సోనియా స్పందించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయన వంతుగా ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్న తర్వాత అమ్మమ్మను చూడ టం కోస మని ఇటలీలో మూడు రోజులు ఉన్నారని ఆమె తెలి పారు.

పిల్లలతో ప్రియాంక బిజీ బిజీ

రాజకీయాల్లో తన కుమార్తె ప్రియాంకగాంధీ వాద్రా పాత్ర గురించి సోనియా వివరించారు. ప్రియాంక ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ రాయబరేలి, అమేథీ నియోజక వర్గాల్లో పార్టీ కార్యకలాపాలకు పరిమితమైపోతుందని తెలి పారు. ప్రస్తుతం ఆమె తన పిల్లలకు పరిమితమైపోతుంది. ఏ పాత్ర పోషించాలనేది ఆమెకే వదిలివేస్తున్నాను. భవిష్యత్తు గురించి ఎవ్వరికి తెలియదు అని కాంగ్రెస్ మాజీ అధినేత్రి చెప్పారు.

సినిమాలు చూస్తా.. పుస్తకాలు చదువుతా..!

కాంగ్రెస్ పార్టీ నిర్వహణను 19 సంవత్సరాలు చూసుకున్న సోనియా గాంధీ ప్రస్తుతం తనకంటూ బోలెడంత సమయం దొరికిందని తెలిపారు. పుస్తకాలు చదవడానికి, సినిమాలు చూడ్డానికి నాకంటూ బోలెడు సమయం ఉంది. మా అత్తగారు(ఇందిరాగాంధీ), భర్త (రాజీవ్ గాంధీ)కు చెందిన పాత పత్రాలను కూడా జమ చేస్తున్నాను. వాటిని డిజిటలైజ్ చేస్తాను. ఆ పత్రాలు మా అత్తగారు తన కుమారుడికి(రాజీవ్) రాసిన లేఖలు, వాటికి ఆయన ప్రత్యుత్తరాలు. అవి నాకు భావోద్వేగపరంగా ఎంతో విలువైనవి అని ఆమె తెలిపారు.



మోడీ కంటే వాజ్‌పేయి బెస్ట్

మోడీతో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని పోల్చమని అడిగిన ప్రశ్నకు వాజ్‌పేయి పార్లమెంటరీ విధానాలను గౌరవించారని సోనియా గాంధీ తెలిపారు. మేము కరడుగట్టిన ప్రత్యర్థులం. మా మధ్య అభిప్రాయ భేదాలు ఉండేవి. అయినప్పటికీ పరిస్థితులను సానుకూల పంథాలో చక్కదిద్దుకునేవారం. మేం బాగా పనిచేసేవారం అని సోనియా చెప్పారు. వ్యక్తిగా నరేంద్ర మోడీ గురించి తనకు తెలియదని ఆమె తెలిపారు.

మోడీతో పోటీ పడలేకపోయాం

యూపిఎ వరుసగా రెండు సార్లు అధికారంలో ఉన్న కారణంగా పుట్టుకొచ్చిన ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు ఇతర అంశాలు 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నష్టపోయిందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఎ లాభపడిందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు చెప్పారు. ప్రచారంలో పూర్తిగా వెనుకబడి పోయాము. నరేంద్ర మోడీ ప్రచార శైలితో పోటీ పడలేకపోయాము అని సోనియా అంగీకరించారు.

ప్రధానమంత్రికి ఏం సలహా ఇస్తారని ప్రశ్నించగా సోనియా సమాధానం దాటవేశారు. ఆయనకు సలహా ఇచ్చే సాహసం చేయను. ఆ పనిచేయడానికి ఆయన చుట్టూ చాలా మంది ఉన్నారు అని ఆమె తెలిపారు.

ఎన్‌డిఎను గెలవనివ్వం

తమ పార్టీ 2019లో తిరిగి పుంజుకుంటుందనే ఆశ తనకు ఉందని సోనియా గాంధీ తెలిపారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎను తాము గెలవనిచ్చేది లేదని ఆమె తేల్చి చెప్పారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ సంసిద్ధతపై మాట్లాడుతూ నినాదాలు, శుష్క వాగ్దానాలను తాను ఇష్టపడనని సోనియా తెలిపారు. ప్రజలకు అసత్యాలు చెప్పవద్దు.. మీరు అమలు చేయలేని హామీలు ఇవ్వవద్దు అని ప్రధాని నరేంద్ర మోడీపై పరోక్ష విమర్శలు చేశారు.

కాంగ్రెస్ హిందుత్వ అనుకూల వైఖరిని చేపట్టింది అనడాన్ని ఆమె తిరస్కరించారు.మా ప్రత్య ర్థులు మా పార్టీపై ఒక ముస్లిం పార్టీ అని ముద్ర వేశారు. మేం గతంలో కూడా దేవస్థానాలు సంద ర్శించి ఉన్నాము. కానీ దాన్ని పైకి ప్రదర్శించలేదు అని గుజరాత్ ఎన్నికల సంద ర్భంగా రాహుల్ దేవస్థాన సందర్శ నలపై ఒక ప్రశ్నకు బదులి చ్చారు. ఈ ప్రభుత్వం రాజకీయ ప్రత్య ర్థులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నదని మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీ అరెస్టుపై ఆమె అన్నారు.

బాలీవుడ్‌లో తొలి లిప్‌లాక్



ముద్దంటే ఎవరికి చేదు చెప్పండి.. యువతరం చేసే చిలిపి చేష్టల్లో అదీ ఒకటి కదా. పూర్వం ఇంగ్లీషు సినిమాల్లో కిస్ సీన్లను మాస్క్ చేసి మరీ చూపించేవారు. అంత గుట్టు మరి. ఇప్పుడో.. బహిరంగ చుంబనాలకు సైతం వెరవని స్థితిగతులు వచ్చేశాయి. మన సినిమాల్లో కొందరు కథానాయకులు చిత్రంలో లిప్ లాక్ సీన్ ఉంటేనే నటిస్తానని అంటుంటారు. హాట్‌హాట్‌గా ఉండే ఈ సీన్లు చేయడానికి కథానాయికలకు ఇబ్బందికరమైనా వెండితెరపై చూసేవారికి నయనానందకరంగానే ఉంటుంది. అసలీ ముద్దు సీన్లు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? భారతీయ చిత్రాల్లో అవి అడుగు పెట్టింది ఎప్పుడు అంటే 84 ఏళ్ళ క్రితమనే జవాబొస్తుంది. ఇది నిజంగా నిజం. 1933లో అప్పటి నటి దేవికా రాణి తొలి లిప్ లాక్ సన్నివేశంలో నటించారు. ఇది సాదాసీదాగా సాగిన సన్నివేశం కాదు. ఏకబిగిన నాలుగు నిముషాల పాటు ఉంటుంది. దేవికారాణి, హిమాంశు రాయ్ కలిసి, కర్మ అనే హిందీ చిత్రం కోసం ఈ సన్నివేశంలో నటించారు. ఆ సన్నివేశం తాలూకు చిత్రమే ఇది. ఇదేమీ రొమాంటిక్ సీన్ కాదు. స్పృహ కోల్పోయిన వ్యక్తిని చేతనుణ్ణి చేయడానికి ఈ ముద్దు సన్నివేశాన్ని సృష్టించారట. అన్నట్లు దేవికరాణి-హిమాంశు ఇద్దరూ భార్యాభర్తలు. అందుకేనేమో ఆ సన్నివేశానికి వారు అంగీకరించి ఉంటారు. ఆ రోజుల్లో దేవిక చాలా పేరున్న నటి. భారతీయ సినిమాకు మొదటి మహిళ అనే పేరు కూడా ఆమెకు ఉంది.

రైల్వే ప్రయాణికులకు శుభవార్త

టిక్కెట్ మరొకరికి బదలీ చేయొచ్చు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైల్వే శాఖ ప్రయాణీకుల కోసం మరో సౌకర్యాన్ని కల్పించింది. ఒకరి పేరుతో రిజర్వేషన్ చేసుకున్న టిక్కెట్టును మరొకరి పేరు మీద బదిలీ చేసుకునే అవకాశం కల్పించింది. 24 గంటల్లోపు మరొకరి పేరున టిక్కెట్టును బదిలీ చేసుకునేందుకు రైల్వే శాఖ వెసులుబాటును కల్పించింది. సుదూర ప్రయాణం కోసం రైల్వే టిక్కెట్టు రిజర్వేషన్ చేసుకున్న ఆ సమయానికి రైల్వే ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి వస్తే తాము బుక్ చేసిన టిక్కెట్టును వేరే వ్యక్తులకు బదిలీ చేసుకునే వెసులుబాటును కల్పించింది. ఒకవేళ టికెట్ రిజర్వు చేసుకున్న ప్రయాణీకులు ప్రభుత్వ ఉద్యోగులైతే రైలు బయలుదేరడానికి నిర్దేశించిన 24 గంటల్లోపు తమ టిక్కెట్టును వేరే ప్రయాణీకుడి పేరు మీదకు మార్చుకున్నట్టు లిఖితపూర్వకంగా లేఖ ఇవ్వాలి. సాధారణ ప్రయాణికులకు సైతం ఇలాంటి నిబంధనే ఉంది. కాకపోతే ప్రయాణీకుడి కుటుంబసభ్యులకు అంటే అమ్మానాన్నలకు, భార్య, సోదరులు, అక్కాచెల్లెళ్లు, భర్త, కొడుకు, కుమార్తెలకు ఈ నియమం వర్తిస్తుందని రైల్వే శాఖ ప్రకటించింది. రైలు బయల్దేరడానికి 24 గంటలలోపు ప్రయాణీకులు ఈ మేరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ గుర్తింపు కలిగిన విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులయితే.. వారు టికెట్‌ను బదిలీ చేసుకోదలిస్తే సంబంధిత విద్యాసంస్థల అధికారి సంతకం చేయాల్సి ఉంది. రైలు బయల్దేరే 48 గంటల్లోపు ఈ మేరకు సంతకంతో కూడిన అభ్యర్థనను సమర్పించాల్సి ఉంటుంది.

ఐపీఎస్‌ల బదిలీలకు రెండు రోజుల్లో గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో భారీ ఎత్తున ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధమైంది. జిల్లా ఎస్పీలతో పాటు డీజీ, ఐజీ, అదనపు డీజీలను బదిలీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భారీ కసరత్తు కూడా జరిగినట్టు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికలకు మరో ఏడాది గడువున్నందున ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కల్పించాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు బదిలీలపై కసరత్తు జరిపిన సీఎం కేసీఆర్ డీజీపీ మహేందర్‌రెడ్డిని కోరినట్లు సమాచారం.

సీఎం ఆదేశాల మేరకు బదిలీల జాబితాను రూపొందించిన మహేందర్‌రెడ్డి ఆ జాబితా తుది ఆమోదం కోసం ముఖ్యమంత్రి చెంతకు పంపించినట్లు ప్రచారం జరిగింది. వాస్తవానికి శుక్రవారం రాత్రే బదిలీల జాబితా వెలువడుతుందని భావించినప్పటికీ చివరలో తృతీయ ప్రత్యామ్నాయం ఏర్పాటుకు సంబంధించి సీఎం కేసీఆర్ ఆయా వర్గాలకు చెందిన ప్రముఖులు, నిష్ణాతులతో సమాలోచన జరపడంతో ఈ ప్రతిపాదన వాయిదా పడినట్లు చెబుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో బదిలీల జాబితాకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే సంబంధిత ఉత్తర్వులు వెలువడతాయని చెబుతున్నారు. బదిలీ అవుతున్న వారిలో ఏడెనిమిది జిల్లాల ఎస్పీలతో పాటు పలువురు ఎస్పీ, డీఐజీ, ఐజీ, అదనపు డీజీలు ఉన్నట్లు సమాచారం.

నలుగురు ఐఏఎస్‌ల బదలీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. పోస్టింగ్‌కోసం ఎదురు చూస్తున్న వి. భారతి లక్‌పతి నాయక్‌ను పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ విభాగం జాయింట్ సెక్రటరీగా, కె. హైమవతిని సిసిఎల్‌ఏలో కార్యాలయ కార్యదర్శిగా నియమించారు. అలగు వర్షిణి విపిస్‌ను వైద్య ఆరోగ్య శాఖ సంస్థ సంచాలకులుగా నియమించారు. శృతి ఓజాను జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా పంపించారు.

మరో ఐదుగురు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల బదలీ

ఇంధన శాఖలో పని చేస్తున్న డి. శ్రీనివాస్‌రెడ్డిని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ (నాన్ కేడర్)గా, సిసిఎల్ఏ కార్యాలయంలో సహాయ కార్యదర్శిగా పని చేస్తున్న ఎస్. హరీష్‌ను రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ (నాన్ కేడర్)గా, సికింద్రాబాద్ ఎస్టేట్ అధికారిగా పని చేస్తున్న కె. నిఖిలను సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ (నాన్ కేడర్)గా, యాదాద్రి - భువనగిరి జిల్లా డిఆర్‌డిఒగా పని చేస్తున్న ఎస్. వెంకట్‌రావును మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ (నాన్ కేడర్)గా నియమించారు. జనగాం జిల్లా జాయింట్ కలెక్టర్ (నాన్ కేడర్)గా పని చేస్తున్న ఎం. వనజను పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ (నాన్ కేడర్)గా నియమించారు.

ఇంజనీరింగ్ విద్యార్థిని దారుణ హత్య

హైదరాబాద్/చెన్నై, ఆంధ్రప్రభ : పట్టపగలు నడిరోడ్డు మీద బీకాం చదువుతున్న అశ్వని అనే విద్యార్థిని దారుణ హత్యకు గురయ్యింది. చెన్నైలోని కేకేనగర్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. అళగేశన్ అనే యువకుడు అశ్వనిపై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. వివరాల ప్రకారం కళాశాల నుంచి బయటకు వచ్చిన అశ్వినితో కళాశాల ప్రాంగణం వెలుపల అళగేశన్ వాగ్వాదానికి దిగాడు. ఆ ఇద్దరు గత కొంత కాలంగా ప్రేమించుకున్నారని, ఇంట్లో పెద్ద వాళ్లకు చెప్పకుండా ప్రేమ వివాహం కూడా చేసుకున్నారని తెలుస్తోంది. అయితే వీరి వివాహానికి ఇష్టపడని అశ్వని తల్లి దండ్రులు ఆమెను తమతో పాటు తీసుకెళ్లారు. చెన్నైలో తమ నివాసాన్ని కూడా మార్చుకున్నారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం కళాశాల వద్ద అశ్విని కోసం కాలేజీ వెలుపల వేచి ఉన్న అళగేశన్ తనతో రావాల్సిందిగా ఆమెను బలవంతం చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో తాను రాలేనని అశ్వని తెలిపింది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన అళగేశన్ తన వెంట తెచ్చినకత్తితో దాడి చేయడంతో అశ్వని అక్కడికక్కడే మృతి చెందింది. అళగేశన్ స్థానికులు పట్టుకుని చితకబాదారు. అనం తరం పోలీసులకు అప్పగించారు.

ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

హైదరాబాద్, ఆంధ్రప్రభ : శంషాబాద్ ఎయిరపోర్టులో భారీ మొత్తంలో బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో సౌదీ నుంచి హైదరాబాద్ వస్తున్న ఓ ప్రయాణీకుడి నుంచి రూ.7 లక్షల విలువ చేసే 223 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. సదరు ప్రయాణీకుడిని అదుపులోకి తీసుకుని అధికారులు విచారణ జరుపుతున్నారు.

రాజ్యసభ ఎన్నికలు..ఫిరాయింపుదారులకు

విప్‌తో చెక్!

- సీఎల్పీలో వాడీవేడీగా చర్చ
- అభ్యర్థి ఎంపికపై కమిటీ ఏర్పాటు
- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీద్దాం : కాంగ్రెస్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వివిధ రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలపై సీఎల్పీ సమావేశంలో వాడి వేడిగా చర్చ జరిగింది. పార్టీలోకి వచ్చే వారిని అడ్డుకుంటున్నట్లు కొంత మంది నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ నెల 12 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించే వ్యూహంపై సీఎల్పీ నేత జానారెడ్డి అధ్యక్షతన శుక్రవారం కాంగ్రెస్ శాసన సభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ రాంచంద్ర కుంతియా, టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టివిక్రమార్క, మండలిలో విపక్ష నేత షబ్బీర్‌అలీతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ పార్టీల నుంచి వచ్చే వారిని అడ్డుకుంటున్నట్లు పార్టీ వేదికలపైన కొంత మంది సీనియర్లు బహిరంగా మాట్లాడట మేంటని మాజీ మంత్రి చిన్నారెడ్డిని ఉద్దేశించి డీకే అరుణ నిలదీసినట్లు తెలిసింది. దీంతో కొద్దిసేపు నేతల మధ్య వాగ్వా దం కూడా జరిగినట్లు సమాచారం. పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ కుంతియా, సీఎల్పీ నేత జానారెడ్డితో పాటు మిగతా సీనియర్లు జోక్యం చేసుకుని సర్ది చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరొచ్చినా చేర్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.



రాజ్యసభకు మూడు పేర్లు పరిశీలన..

రాజ్యసభకు పోటి చేసేందుకు మాజీ ఎంపీ అజారుద్దీన్, టీ పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డితో పాటు మాజీ ఎంపీ రవీంద్రానాయక్ పేర్లు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ వివరించాక నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి వచ్చారు. అభ్యర్థి ఎంపిక విషయంపై కుంతి యా, సీఎల్పీ నేత జానారెడ్డి, మండలిలో విపక్షనేత షబ్బీర్ అలీకి అప్ప చెప్పారు. రాజ్యసభ ఎన్నికలను అవకాశంగా తీసుకుని పార్టీ ఫిరాయించిన వారికి విప్ జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రం రాజకీయ వ్యభిచారానికి నిలయంగా మారిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కావడంతో.. ప్రజల గొంతుకగా సభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు. టీఆర్ ఎస్ చేపట్టిన పార్టీ ఫిరాయింపులు దేశానికి తెలపడానికే.. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆయన తెలిపారు. టీడీపీ, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ, మళ్లించడానికే థర్డ్ ఫ్రంట్ అంటున్నారని ఆయన విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. వ్యవసాయం కుదేలైందని, ఆత్మహత్యలు పెరిగాయన్నారు. పోలీస్ వ్యవస్థను టీఆర్ఎస్ సంస్థగా మార్చుకుని దళితులతో పాటు అన్ని వర్గాలపై దాడులు, అరెస్టులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలను హత్యలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర కల్పించకపోవడం, ప్రశ్నించిన రైతులకు బేడిలు, రెండు పడుక గదులు నిర్మాణం చేపట్టలేద న్నారు. మహిళలకు రుణాలు, ఫీజు రీయింబర్స్ మెంట్. నిరుద్యోగుల సమస్యలతో పాటు గత ఎన్నికల్లో టీఆర్ఎస్ ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే థర్డ్‌ఫ్రంట్



సీపీఎంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మద్దతను కూడా కడుతామని ఆయన వివరించారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీలో హాల్లో సీఎల్పీ సమావేశం జానారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యే సంపత్ మీడి యాకు వివరిం చారు. 25 అంశాలపైన చర్చించినట్లు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉండే విధంగా ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. నాలుగేళ్ల ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే సీఎం కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ పేరుతో కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వంపై ప్రజల నుంచి రోజు రోజుకు వ్యతిరేతను

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు..

వర్గీకరణ సాధన కోసం ఈ నెల 13న ఎమ్మార్పీఎస్ ఇచ్చిన బంద్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వాలని సీఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే సంపత్ తెలిపారు. బంద్‌లో తమ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో హాజరవుతారని ఆయన వివరించారు. ఏబీసీడీ వర్గీకరణ చివరి అంకానికి చేరిందని, పార్లమెంట్‌లో బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తేస్తామన్నారు.

కార్మిక రాజ్య బీమా సంస్థ
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
సనత్‌నగర్, హైదరాబాద్-500038
(కార్మిక & ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
ఇ-మెయిల్ : esih-sanathnagar.ap@esic.in
ఫోన్ : 040-23801122, 23702455, ఫ్యాక్స్ నెం.23801122

నెం.523-డి/29/17/లాండ్రీ యొక్క ఔట్‌సోర్సింగ్ /2017-జిఇఎన్ తేది : 10.03.2018

లాండ్రీ సేవలు ఏర్పాటు చేయుట కొరకు బహిరంగ ఇ-టెండర్ పిలుపు

డీన్, ఇఎస్ఐసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్‌నగర్, హైదరాబాద్ వారు ఇఎస్ఐసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్‌నగర్, హైదరాబాద్ వద్ద లాండ్రీ సేవలు ఏర్పాటు చేయుట కొరకు **సింగిల్ బిడ్ విధానంలో బహిరంగ ఇ-టెండర్** ఆహ్వానిస్తున్నారు. టెండరు డాక్యుమెంట్లు ఇఎస్ఐసి వెబ్‌సైట్ www.esic.nic.in , సిపిపి పోర్టల్ www.eprocuregov.in మరియు ఇఎస్ఐసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ https://esictenders.eproc.inలో అందుబాటులో కలవు. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-టెండరులో పాల్గొనుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ https://esictenders.eproc.in వద్ద తమంతటతాము నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.

టెండరు యొక్క షెడ్యూల్ దిగువ ఇవ్వబడినది.

ఇ-టెండరు ఫారం సమర్పించుటకు కాలవ్యవధి	10.03.2018 నుండి 30.03.2018న మ॥2.00గం॥ల వరకు
ప్రీ బిడ్ సమావేశం	20.03.2018న మ॥2.30గం॥లకు
ఇ-టెండర్ సమర్పించుటకు చివరి తేది &సమయం	30.03.2018న మ॥2.00గం॥ల వరకు
ఇ-టెండరు తెరచు తేది & సమయం	30.03.2018న మ॥2.30గం॥లకు.
బిడ్ సెక్యూరిటీ/బయానా సొమ్ము	రూ.15,000/-
పర్ఫార్మెన్స్ సెక్యూరిటీ/సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము	బిడ్ విలువలో 10 శాతానికి సమాన మొత్తం

డీన్

దళితులను వంచిస్తున్న తెరాస ప్రభుత్వం

- టీపీసీసీ ఎస్సీసెల్ ప్లీనరీలో ఉత్తమ్, ఏఐసీసీ ఎస్సీసెల్ అధ్యక్షుడు కొప్పుల

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణలో ప్రజాస్వామ్యం కూలిపోయిందని టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. చివరకు న్యాయ వ్యవస్థ కూడా న్యాయం చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల ఓట్ల కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా వారిపై దాడులు చేస్తున్నారని ఆయన దుయ్యబారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై దళితులు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని జయలక్ష్మి గార్డెన్‌లో టీ పీసీసీ ఎస్సీసెల్ ప్లీనరి జరిగింది. ఈ సమావేశానికి ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ అధ్యక్షతన వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ రాంచంద్ర కుంతియా, టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ ఎస్సీసెల్ అధ్యక్షుడు కొప్పుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టివిక్రమార్క, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ, మాజీ మంత్రులు గీతారెడ్డి, ప్రసాద్‌కుమార్, చంద్రశేఖర్, విజయరామారావుతో పార్టీ సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నేరెళ్లలో ఇసుక మాఫియాను అడ్డుకున్న దళితులపై మంత్రి కేటీఆర్ అండతో దాడులు చేశారని తెలిపారు. పోలీసులు చిత్రహింసలు పెట్టారని, బాధితులను పరామర్శించేందుకు లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమార్ వస్తే ప్రభుత్వం అడ్డుకున్నదని ఉత్తమ్ తెలిపారు. దాడులకు గురైన దళిత వర్గాలు న్యాయస్థానాల చుట్టు తిరిగినా న్యాయం జరడం లేదన్నారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ మాటే..నా బాట

పుట్టుక ...చావు తెరాసలోనే



- పార్టీ మారుతున్నట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం
- కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు
- వారి బస్సుయాత్రకు ప్రజల మద్దతు లేదు : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తన రాజకీయ పుట్టుక తెరాసలోనే మొదలైందని చనిపోయేంత వరకు ఆ పార్టీలోనే ఉంటానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టి. హరీష్‌రావు స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతున్నట్లుగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇందుకు బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి ఆయన విజ్ఞప్తి చేశారు.శుక్రవారం అసెంబ్లీలోని టీఆర్ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ, పార్టీ కోసం ఎన్నో ఉద్యమాలు చేశాన న్నారు. ఉద్యమాలు, త్యాగాల మీద రాజకీయాల్లో వచ్చినన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవులు, ఎమ్మెల్యే పదవులను గడ్డిపోచ మాదిరిగా రాజీనామాలు చేసిన చరిత్ర తనదన్నారు. తెరాసను వీడి వేరే పార్టీలో చేరాల్సిన అవసరం తనకు లేద న్నారు. ఇలాంటి పుకార్లకు అందరూ ఫుల్‌స్టాప్ పెట్టా లనికోరారు. ఇలాంటి గాసిప్స్‌కు ప్రచారం కల్పించవద్దని మీడియా ప్రతిని ధులను కోరారు.

తెరాస పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ మాటే...నా బాట అని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఎలాంటి ఆదేశాలు జారీ చేసినా....దానికి కట్టుబడి , అంకిత భావంతో పనిచేస్తానన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతోనే తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బస్సు యాత్రపై హరీష్‌రావు స్పందిస్తూ వారి యాత్రకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేద న్నారు. అందుకే తెరాస ప్రభుత్వంపైనా... తమ పార్టీ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఒక బస్సు యాత్ర కాదు....ఎలాంటి యాత్రలు ఎన్ని చేపట్టినా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ళలో చేయలేని పనులను తెరాస కేవలం మూడున్నర సంవత్సరాలలో చేసి చూపించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ నెరవేర్చలేదని మంత్రి హరీషరావు మండిపడ్డారు. కానీ తెరాస ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా నెరవేర్చామన్నారు. కాంగ్రెస్ హయంలో వ్యవసాయ రంగానికి పదహారు గంటల పాటు ఇస్తామని చెప్పి చేతులెత్తేసిందని కాని తెరాస ప్రభుత్వం 24 గంటల పాటు విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయంలో పెండింగ్‌లో పడిన ప్రాజెక్టులను తెరాస ప్రభుత్వం రన్నింగ్‌లో పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే రేషన్‌షాపుల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వ్యక్తికి నాలుగు కిలోల చొప్పున ఇస్తే తెరాస ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున ఇస్తోందన్నారు. అలాగే హాస్టళ్ళకు దొడ్డు బియ్యం... పురుగులు పట్టిన బియ్యన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సరఫరా చేస్తే ప్రస్తుతం తెరాస ప్రభుత్వ హయంలో సన్న బియ్యంతో పాటు రోజుకొక కోడిగుడ్డు చొప్పున విద్యార్థులకు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయంలో తాగునీరు...సాగునీటికి కటకట ఉంటే తెరాస హయంలో పెద్ద ఎత్తున చెరువులను అభివృద్ధి చేసి మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజానికానికి నీరు అందిస్తున్నామని హరీష్‌రావు తెలిపారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటిని అందిస్తున్నామన్నారు. ప్రజలకు కావాల్సిన పనులను తెరాస ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాల వల్ల ప్రజల్లో తమ ఉనికిని పూర్తిగా కోల్పోతామన్న భయంతోనే కాంగ్రెస్ నాయకులు మంత్రి ఈటెలతో పాటు ఇతర నాయకులపై విమర్శలు చేస్తున్నారని మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. వారు ఎన్ని విమర్శలు చేసినా...వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు వాస్తవాలను గ్రహించి మసలుకుంటే ప్రజల్లో కాస్తో...కూస్తో ఆదరణ లభిస్తుందన్నారు. లేనిపక్షంలో ఇక కాంగ్రెస్‌కు గత చరిత్ర తప్ప చెప్పుకునేందుకు భవిష్యత్ ఉండదన్నారు. ఈ సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

PRUDENTIAL SUGAR CORPORATION LIMITED
Regd. Office: Akash Ganga, Plot No.144, Srinagar Colony, Hyderabad-73,Telangana.
Ph. No.: 67334400/01 Fax No.: 040-67334433CIN : L15432TG1990PLC032731
Visit us at: www.prudentialsugar.com, e-mail: psclsugar@gmail.com

NOTICE

NOTICE is hereby given that the **26th Annual General Meeting** of the Company is scheduled to be held on Saturday, the March, 31 2018 at 11:30 AM., at HMT Bearings Officers' Colony Community Function Hall, IV Avenue Road, HMT Bearing Officers Colony, Sainikpuri, Hyderabad – 500 094, Telangana to transact the Ordinary & Special businesses as set out in the notice calling the 26th Annual General Meeting of the Company which has been dispatched to the Members of the Company.

Electronic copies of the notice of the meeting along with Annual Report, 2017 has been sent to all the Members whose email-ids are registered with Company / Depository Participants. Physical copies of the Notice of the meeting along with Annual Report, 2017 have been sent to all other members at their registered address in permitted mode.

In compliance with the provisions of Section 108 of the Companies Act, 2013 and Rule 20 of the Companies (Management and administration) Rules 2014, as amended, and clause 35B of the Listing Agreement, the Company is also offering e-voting facility for all its members enabling them to cast their vote electronically form a place other than the venue of the meeting ("Remote e-voting").The company has engaged the services of National Securities Depository Limited("NSDL") as the Agency to provide e-voting facility. Ms. Sweety Kapoor, Company Secretary in Practice, has been appointed as Scrutinizer for conducting the e-voting process in accordance with the law and in a fair and transparent manner.

(a) Members holding shares either in physical form or in dematerialized form, as on the cut-off date i.e. March, 23rd 2017, only shall be entitled to cast their vote electronically or at the AGM by ballot paper, on businesses as set out in the Notice.
(b) The dispatch/emailing of notice has been completed by the company.
(c) The voting period commences on March, 28th 2018 at 9:30 a.m. and ends on March, 30th 2018 at 5:00 p.m. The e-voting module shall be disabled by NSDL for voting thereafter and voting by electronic means shall not be allowed beyond the said date.
(d) Any person, who acquires shares of the Company & become member of the Company after dispatch of the notice of AGM and is holding shares as on the cut-off date i.e. March, 23rd 2017, may obtain the login ID and password by sending a request at **evoting@nsdl.co.in** or **may contact on toll free number provided by NSDL:1800-222-990.** If a person is already registered with NSDL for e-voting then existing user ID and Password can be used for casting vote.
(e) Once a vote on a resolution is cast by the member by using Remote e-voting facility, the member shall not be allowed to change it subsequently. The members who have cast their vote by remote e-voting prior to the AGM may also attend the AGM but shall not be entitled to cast their vote again.
(f) Members may note that the Notice of the 26th Annual General Meeting and Annual Report, 2017 are also available on the Company's Website www.prudentialsugar.com and the website of NSDL viz. **www.evotig.nsdl.com** and are available for inspection at registered office of the Company during normal hours on any working day.
(g) Members may contact Mr. Sandeep Daga, Compliance Officer or Mr.KVLN.Bhaswanth for any concern connected with e-voting at the Regd. Office of the company at "Akash Ganga", Plot #144, Srinagar Colony, Hyderabad - 500073,Tel:040-67334400. pscl.secretarial@gmail.com

Notice is also hereby given that pursuant Section 91 of the Companies Act, 2013 and Clause 16 of the Listing Agreement, the Register and Share Transfer Books of the Company will remain closed from Tuesday, March, 27th 2018 to Saturday, March, 31st 2018 (both days inclusive) for the purpose of Annual General Meeting.

By Order of the Board of Directors
For Prudential Sugar Corporation Limited
Sd/-
DIRECTOR

Place : Hyderabad
Date : 09.03.2016.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

శనివారం 10 మార్చి 2018

లోక్‌పాల్‌పై చిత్తశుద్ధి ఏదీ?

అధికారంలోకి వస్తే వందరోజుల్లో విదేశీ బ్యాంకులలో నల్లధనాన్ని వెనక్కి తెస్తానన్న వాగ్దానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చలేకపోయారు. లోక్‌పాల్ విషయంలోనూ అపప్రథను మూటకట్టుకోవల్సి వస్తుందేమోనని ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులపై విచారణకు రాష్ట్ర స్థాయిల్లో లోకాయుక్త, కేంద్ర స్థాయిలో లోక్ పాల్‌లను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎంతోకాలంగా వినిపిస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో లోకాయుక్త పనిచేస్తున్నా, మరి కొన్నింటిలో ఏళ్ళ తరబడి నియామకాలు లేవు. ఇందుకు రాజకీయాలే కారణమని వేరే చెప్పనవసరం లేదు. ఇప్పుడు లోకాయుక్త్ ఏర్పాటు విషయంలోనూ రాజకీయాలే చోటు చేసుకుంటున్నాయి. అవినీతి రహిత పాలనకు లోకాయుక్త, లోక్‌పాల్ వ్యవస్థలు పెట్టని కోటలు. అవినీతి నిర్మూలన విషయంలో పాలకులకు చిత్తశుద్ధి ఉంటే, ఇవి ఏనాడో ఏర్పాటై ఉండేవి. అధికారంలోకి రానంత వరకూ లోకాయుక్త్, లోక్ పాల్ గురించి అదే పనిగా మాట్లాడే నాయకులు అధికారంలోకి రాగానే వాటిని పక్కన పెట్టేస్తుంటారు. లోక్‌పాల్‌కోసం గాంధేయవాది అన్నా హజారే ఆరేళ్ళ క్రితం పెద్ద ఎత్తు ఉద్యమం సాగించారు. ఢిల్లీలోని రామలీలా మైదానంలో ఆయన దీక్షకు అప్పట్లో అపూర్వమైన స్పందన లభించింది. ఆయన ఉద్యమంలో పాల్గొన్న అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ ముఖ్యమంత్రి), కిరణ్ బేడీ (పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్) రాజకీయంగా వెలుగులోకి వచ్చారు. అన్నా హజారే ఒత్తిడికి లొంగి ఆనాటి యూపీఏ ప్రభుత్వం లోక్ పాల్ బిల్లును తెచ్చింది. అది పార్లమెంటు ఆమోదానికి నోచుకోలేదు. అన్నా హజారే కోరిన జనలోక్‌పాల్ బదులు కోరలు లేని రీతిలో రూపొందించిన బిల్లు సైతం పార్లమెంటు ఆమోదానికి నోచుకోకపోవడం రాజకీయ పార్టీలన్నీ ఒకే తానులో ముక్కలేనన్న నానుడిని రుజువు చేస్తోంది. లోక్‌పాల్ ఏర్పాటుకు ప్రధానమంత్రి ఇటీవల ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున్ ఖర్గేని ప్రత్యేక ఆహ్వానితునిగా ఆహ్వానించారు. ప్రత్యేకాహ్వానితుని హోదా ప్రధాన ప్రతిపక్ష నాయకుని హోదా కన్నా తక్కువ కనుక, ఆ సమావేశానికి హాజరై ప్రయోజనం లేదని ఖర్గే ప్రకటించి గైర్హాజరయ్యారు. లోక్‌సభలో సంఖ్యాబలం రీత్యా ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా పొందనందునే కాంగ్రెస్ నాయకుణ్ణి ప్రత్యేక పరిశీలకుని హోదాలో ఆహ్వానించాల్సి వచ్చిందని కమలనాథులు వివరణిచ్చారు. అవినీతి నిర్మూలన అంశంలో బీజేపీకి చిత్తశుద్ధిలేదనీ, లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటుకు తాము కూడా ప్రయత్నించామని లోకాన్ని నమ్మించడానికి ప్రభుత్వం సమావేశాన్ని ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అసలు ప్రశాంత భూషణ్ వంటి న్యాయశాస్త్ర కోవిదులు వత్తిడి తేవడం వల్లనే లోక్‌పాల్ పై ప్రభుత్వం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు కూడా ఎన్నోసార్లు ఈ విషయమై నిలదీసింది. ఎప్పటికప్పుడు అటార్నీ జనరల్ ఏదోఒక కారణం చెబుతూ వచ్చారు. ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించి వచ్చే నెలకు ఏడాది పూర్తవుతుంది. ప్రధాన ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్‌కి నిరాకరించడం వల్లనే ఈ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంటోందని సుప్రీం కోర్టుకు అటార్నీజనరల్ వివరణ ఇచ్చారు. నిబంధనల ప్రకారం కాంగ్రెస్‌కి ప్రధాన ప్రతిపక్ష హోదా లభించని మాట నిజమే కావచ్చు, కానీ, ఆ పార్టీ నాయకుణ్ణి ఆహ్వానించి సమావేశాన్ని ఎప్పుడో నిర్వహించి ఉంటే హోదా కోసం కాంగ్రెస్ అంతగా పట్టుపట్టి ఉండేది కాదు.తమ పార్టీని ప్రధానప్రతిపక్షంగా గుర్తించడం ఇష్టం లేకనే ఈ సమావేశం ఏర్పాటులోజాప్యం చేశారన్నది కాంగ్రెస్ ఆరోపణ. పార్లమెంటు సమావేశాల తీరు ప్రభుత్వమూ, ప్రతిపక్షాల మధ్య సామరస్యం అనేది లేదనే విషయాన్ని స్పష్టంచేస్తోంది.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలన్నీ ఏకపక్షమైనవన్న ప్రతిపక్షాల ఆరోపణ పెద్ద నోట్ల రద్దు విషయంలోనే రుజువైంది. అత్యంత కీలకమైన ఈ అంశంపై ప్రధానమంత్రి మోడీ సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నట్టు కమలనాథులు ప్రశంసలతో ముంచెత్తినా, దాని వల్ల ఎన్ని ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చిందో సామాన్యులందరికీ అనుభవైకమే. వస్తు, సేవా పన్ను శ్లాబులు, రేట్ల విషయంలో ప్రభుత్వం ముందుగా ఏకపక్షంగానే నిర్ణయం తీసుకుంది. తర్వాత రాష్ట్రాల ఆర్థిక మంత్రుల ఒత్తిడి మేరకు కొన్ని వస్తువులు, సేవలపై పన్ను రేట్లను 28నుంచి18 శాతానికి తగ్గించారు. కనీసం 170వస్తువులు,సేవలపై రేట్లు తగ్గించిన తీరుపై ప్రతిపక్షాలు చేసిన వ్యాఖ్య ఈ సందర్భంగా గమనార్హం. తమ సలహాలను తీసుకుని ఉండి ఉంటే ఈ మార్పులు చేయాల్సిన అవసరంఉండేది కాదని ప్రతిపక్షాలు వ్యాఖ్యానించాయి. అతి ముఖ్యమైన ఈ రెండు విషయాల్లో వ్యవహరించిన తీరు ప్రతిపక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నదే స్పష్టమవుతోంది. ఈ నేపథ్యం నుంచి చూస్తే లోక్‌పాల్‌పై సమావేశం ఏర్పాటులో ప్రభుత్వం మొక్కుబడిగానే కనిపిస్తోంది. తమ ప్రభుత్వం ఇంతవరకూ ఒక్క అవినీతి ఆరోపణకు కూడా గురి కాలేదంటూ ఇంతవరకూ బల్లగుద్ది చెబుతూ వచ్చిన ప్రధానమంత్రి పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం వెలుగు చూసిన తర్వాత అంత ఉచ్చస్వరంతో మాట్లాడటంలేదు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని ప్రభుత్వం అందించడం లేదని హక్కుల ఉద్యమకారులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వంలోని సమాచారం బయటికి వస్తేనే అవినీతి జరిగిందో లేదో నిర్ధారణవుతుంది. టూజీ స్పెక్ట్రమ్, బొగ్గు గనుల వ్యవహారం, మొదలైన కుంభకోణాలన్నీ సమాచార చట్టం కింద ఉద్యమ కారులు సేకరించిన సమాచారంతోనే వెలుగు చూశాయి. అవినీతి రహిత పాలనకు లోక్‌పాల్ ముఖ్యమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గట్టిగా వాదించిన బీజేపీ కాంగ్రెస్ బాటలోనే పయనిస్తోందన్న హజారే వ్యాఖ్యల్లో అసత్యం ఏమీ లేదు.

చారిత్రక ఘట్టం దిశగా కొరియన్లు



'శంక'రాజీయం

-శంకర్ రాజ్, సీనియర్ పాత్రికేయులు

ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఉన్ ఇటీవలి చర్య ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. యుద్ధోన్మాదంతో చేసే వ్యాఖ్యల స్థానంలో ఆయన నాలుక శాంతి వచనాలను వల్లించడమే దీనికి కారణం. అంతకుమించి, దక్షిణ కొరియా ప్రతినిధి బృందంతో సుదీర్ఘంగా చర్చించడమూ యావత్ప్రపంచ దృష్టినీ ఆకర్షించింది. కొద్ది వారాల క్రితం పరిస్థితితో బేరీజు వేస్తే కిమ్ నుంచి ఇటువంటి వ్యవహారశైలిని ఊహించడం అత్యాశే. దక్షిణ కొరియాతో పునరేకీకరణ అంశంలో కొత్త చరిత్రను రాయాలని కోరుకుంటున్నట్లు కిమ్ ప్రకటించారు. అణ్వాయుధాలను మోసుకు వెళ్ళగల ర్యాకెట్లను ఆయన నెల రోజుల క్రితం విచ్చలవిడిగా ప్రయోగిస్తూ వచ్చారు. ఆయా ర్యాకెట్ల ప్రయోగ సమయాలు కూడా అంచనా వేయలేనట్టుగా ఉండేవి. ఎక్కడి నుంచి వాటిని ప్రయోగించేదీ సైతం తెలియనంత రహస్యంగా ఉండేది. అమెరికా, జపాన్ దేశాలను తుడిచిపెట్టేస్తానని కిమ్ హుంకరించారు. దక్షిణ కొరియాపై సైతం యుద్ధానికి కాలుదువ్వారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్‌ను అవమానించడంలోనూ, సవాలు చేయడంలోనూ కిమ్ అపరిమితమైన ఆనందాన్ని పొందేవారు. పెద్ద బుగ్గలున్న కిమ్‌ను ట్రంప్ ర్యాకెట్ మ్యాన్ అని పిలిచేవారు.

అలాంటి కిమ్‌కు ఏమైంది. ఉన్నట్లుండి బుద్ధుడిగానో లేదా గాంధేయవాదిగానో మారిపోయారా? దీనికి సమాధానం కానేకాదు. కిమ్ చాలా తెలివైన వాడు. తన తండ్రి, తాత నుంచి అనేక మెళకువలను నేర్చుకున్నారు. ప్రపంచాన్ని అనేక సార్లు మోసం చేశాడు. శాంతి చర్చల ఫలితం ఏమిటో దక్షిణ కొరియా వెల్లడించాలి. ఉత్తర కొరియా మాత్రం ఈ అంశంపై కొన్ని అస్పష్టమైన ప్రకటనలు చేస్తోంది. శాంతి, పునరేకీకరణపై చర్చలు దక్షిణ కొరియన్ల వైపు నుంచే వచ్చాయని మనం గుర్తుచేసుకోవాలి. ఉత్తర కొరియాతో చర్చలకు మద్దతుగా స్వరాన్ని వినిపించినవాడు దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జె ఇన్ మాత్రమే. ఉత్తర కొరియా మీడియాకు ఎప్పుడూ స్పష్టత లేదు. సమావేశాల గురించి ప్యోంగ్యాంగ్‌లో అస్పష్టంగా మాట్లాడింది. ట్రంప్ అనుసరించిన కఠిన వైఖరి కారణంగా ఆర్థిక వ్యవస్థ కుదేలై కిమ్‌తో శాంతిమంత్రాన్ని పఠించేలా చేస్తోంది. ఉత్తర కొరియాలో ఏం జరుగుతోందో బయటివారెవరికీ తెలీదు. ఒంటరైపోయిన ఈ దేశం మాత్రం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ స్నేహం నటించిన చైనా, రష్యాలు పక్క చూపులు చూస్తున్నాయి. ఇక్కడ మరొక కీలకమైన అంశం ట్రంప్ అంటే కిమ్‌కు భయం. కిమ్ అంచనాకు అందనివాడైతే.. ట్రంప్ అతనికేమీ తీసిపోడు. అంతకుమించి, ట్రంప్ మెరుపువేగంతో స్పందిస్తారు. కిమ్ ప్రవర్తన సరిలేకుంటే, ఉత్తర కొరియాపై దాడి చేయడానికి ట్రంప్ వెనుకాడడు. భారీగా ఫలితాన్ని అనుభవించాల్సి ఉంటుంది. తమతో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు అమెరికాతో బహిరంగ చర్చకు సిద్ధమేనన్న ఉత్తర కొరియా ప్రకటనను పరిశీలించండి. అణ్వాయుధాల నిర్మూలన, సంబంధాల పునరుద్ధరణ అంశాలను చర్చించడానికి సన్నద్ధత వ్యక్తం చేసింది. అణ్వాయుధాలను ఉంచుకోవడానికి తమకు కారణాలేవీ కనిపించడం లేదని ఉత్తర కొరియా స్పష్టంచేసింది. తమకు ఎటువంటి సవాళ్ళూ లేదా హెచ్చరికలూ ఉండకూడదంది. తమ దేశ రక్షణకు భరోసా కల్పించాలంది. మరో మాటలో చెప్పాలంటే, తమపై దాడి చేయబోమని అమెరికా నుంచి ఉత్తర కొరియా భరోసాను కోరుతోందన్న మాట. కిమ్ ప్రకటన, చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేయడం నిజంగా ఆశ్చర్యకరమే. కొద్ది నెలల క్రితమే ఉత్తర కొరియాస అమెరికాను సమూలంగా నాశనం చేసే శక్తి ఉందని ఆయన ప్రకటించారు. బహుశా ఆయనకు సలహాదారులు ఆ ప్రకటన వల్ల వచ్చే చేటుగురించి వివరించి ఉంటారు. అమెరికాకు ఆధిపత్యం వహిస్తున్న ట్రంప్ వంటి నేత వల్ల ఎలాంటి ప్రమాదమో తెలియజేసి ఉంటారు. అదే కిమ్‌తో వెనకడుగు వేయించి ఉంటుంది. ప్రపంచానికి తాను అజెండాను శాసించేవాడినని చూపించుకోవడమే కిమ్ లక్ష్యం. ప్రపంచంలోని ఈ భాగంలో తానే అధినేతనని చాటాలనుకున్నాడు. ప్రతి అడుగులోనూ అజెండాను నిర్దేశించాడు. నూతన సంవత్సర వేడుకలలో దక్షిణ కొరియా ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగించారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జేఇన్‌తో సామరస్యాన్ని కోరుతున్నట్టు తెలియజేశాడు వింటర్ ఒలింపిక్స్ లో దక్షిణకొరియా క్రీడాకారులకు స్వాగతంచెప్పడం ద్వారా ఉభయ కొరియాల మధ్య సామరస్యం వెల్లివిరిసిందని ప్రపంచ దేశాలకు తెలియజేశాడు.బాలిస్టిక్ క్షిపణుల కార్యక్రమంలో ఉత్తర కొరియా



పురోగతిని సాధించింది.సంప్రదింపుల ప్రక్రియప్రారంభిస్తే క్షిపణప్రయోగాలకు కొంత కాలం ఆయన విరామం ఇవ్వవచ్చనినిపుణులుపేర్కొన్నారు. అమెరికాకు సన్నిహితదేశమైన దక్షిణకొరియాతో సామరస్యంతో మెలుగుతూ అమెరికాను పక్కకు తప్పించాలన్నది కిమ్ వ్యూహం. ఒక విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ని తొక్కి పట్టడమేఆయన ఉద్దేశం. కిమ్ కొత్తగా ఇస్తున్న శాంతి సంకేతాలు ఎక్కువ మందికి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. ఉత్తరకొరియాతో గతంలో చర్చల ఫలితంగా కుదిరినఒప్పందాలు ఒక్కటీ అమలు కాలేదు. 1994లో నిర్ణీత పరిధిలో ఉండాలని ఒప్పందంకుదిరింది.తర్వాత 2005లో అణ్వస్త్ర రహిత ఒప్పందం ఆరు దేశాల చర్చల ఫలితంగా కుదిరింది.ఈ ఒప్పందాలన్నింటినీ ఉత్తర కొరియా ఉల్లంఘించింది.

రెండు పదాలు...డాడ్స్ ప్లేబుక్ ...కొరియామాజీ విశ్లేషకుడు జంగ్ హెచ్ పాక్ ట్వీట్ చేశారు. ఆయన బ్రూకింగ్స్ సంస్థలో సిఐఏ సంస్థలో కొరియా విశ్లేషకునిగా పని చేసేవాడు. ఉత్తర కొరియా పూర్వపు నాయకుడు,ప్రస్తుత అధినేత కిమ్ జోంగ్ ఉన్ తండ్రి కిమ్ జోంగ్-2ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్య చేశారు. అమెరికాతో చర్చలకు తాను సుముఖమేనని కిమ్ కూడా ప్రకటించారు. దక్షిణ కొరియా భద్రతా వ్యవహారాల సలహాదారు ద్వారా మాత్రమేఈ వార్త తెలిసింది.ఉత్తరకొరియా నేరుగా ప్రకటించలేదు. అణ్వస్త్రాలను విసర్జించే అంశంపై అమెరికాతో చర్చలకు కిమ్ సుముఖంగా ఉన్నారా అన్నది ప్రధానమైన ప్రశ్న.

అణ్వస్త్ర రహిత ఒప్పందానికి అంగీకరిస్తే తప్ప ఉత్తరకొరియాతో చర్చల ప్రసక్తి లేదని అమెరికా చాలా కాలంగా స్పష్టంచేస్తోంది. ఉత్తర కొరియా ద్వీపంలో ఉద్రిక్తతలతో భయాందోళనలు చెందుతున్న వారికి కిమ్ కొత్త పోకడ సానుకూలంగా కనిపిస్తోంది. ఉత్తరకొరియా శాంతి యత్నాల ఉద్దేశం ఏమిటో ప్యాంగ్యాంగ్ నుంచి అధికారికంగా వెలువడలేదు.దక్షిణ కొరియా నాయకుల ద్వారానే వెల్లడైంది. ఉత్తర కొరియా అధినేత కిమ్‌తో చర్చించిన దక్షిణ కొరియా భద్రతా వ్యవహారాల సలహాదారు చంగ్ యూయ్ యోంగ్ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ, చర్చలకు కిమ్ సుముఖంగా ఉన్నట్టు ప్రకటించారు. అణ్వస్త్రాలను విసర్జించేందుకు కూడా సుముఖంగా ఉన్నట్టు ప్రకటించారు. తమ దేశ భద్రతకు దక్షిణ కొరియా భద్రతా వ్యవహారాల మండలి హామీ ఇస్తే అణ్వస్త్రాలను విడిచి పెట్టేందుకు సిద్ధమేనని కిమ్ ప్రకటించినట్టు యోంగ్ వెల్లడించారు. నిజానికి ఉత్తరకొరియా నుంచి వెలువడిన గుణాత్మకమైన సానుకూల ప్రకటనే. కిమ్ తమ అణ్వస్త్రాలను న్యాయంకోసం పట్టిన కత్తి అని అభివర్ణించేవారు. కిమ్ నుంచి సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయని కొందరు విశ్లేషకులు పేర్కొంటున్నప్పటికీ, అమెరికాతో చర్చలకు ఆయన అంత తేలిగ్గా అంగీకరిస్తారా అనేది సందేహమే. చర్చల సమయంలో ఉత్తర కొరియా లేవనెత్తే అంశాలు ఏమిటో పరిశీలించాల్సుంది. ఇటీవలి ఆయుధ పరీక్షలకు కట్టుబడి ఉండాలని అది భావిస్తే ఆ అంశమే చర్చలలో ప్రధానమవుతుందని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అమెరికా, దక్షిణ కొరియా మధ్య కొన్ని స్పష్టమైన వ్యత్యాసాలూ ఉన్నాయి. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ నాటకీయంగా శీతాకాల ఒలింపిక్స్ అనంతరం శాంతి చర్చలకు సమాయత్తమయ్యాడు. ఉత్తర కొరియాతో చర్చలపై దక్షిణ కొరియాలో తీవ్రమైన విభేదాలున్నాయి. కొందరు సంశయాళువులు, విమర్శకులు మూన్ ప్రభుత్వం ప్యోంగ్యాంగ్‌కు తన ఆత్మను అమ్మేస్తోందేమోననే ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర కొరియా నియమనిబంధనలకు లోబడి కొరియా ప్రాంతమంతా ఏకీకరణ చెందుతుందేమోననే ఆందోళన చెందుతున్న వారూ ఉన్నారు. కిమ్, మూన్‌ల మధ్య చోటుచేసుకునే సమావేశమే రానున్న అతి పెద్ద పరిణామం. వీరిద్దరూ ముఖాముఖి మాట్లాడుకోవడం 2011 తరవాత ఇదే మొదటిసారవుతుంది. కొరియన్ వర్కర్స్ పార్టీ ప్రధాన భవంతిలో దక్షిణ కొరియా ప్రతినిధి బృందం కాలుపెట్టడం కూడా మొట్టమొదటి సారే. కిమ్, మూన్ నడుమ సమావేశం ఏర్పాటవుతుందనే అంశానికి మద్దతుగా అనేక సూచనలు కనిపిస్తున్నాయి. చంగ్ అధికార బృందాన్ని తీసుకెళ్ళినప్పటికీ, దక్షిణ కొరియా గూఢచర్య విభాగ అధిపతి సు హూన్ అందులో ఉండడం, కిమ్, మూన్‌ల ముఖాముఖికి సన్నాహమేనని అంటున్నారు.


గత నెలలో కిమ్ సోదరీ, ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రచార విభాగ అధిపతీ అయిన కిమ్ యో జంగ్ దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌ను తమ దేశాన్ని సందర్శించాల్సిందిగా ఆహ్వానించింది. శీతాకాల క్రీడల ప్రారంభ కార్యక్రమానికి ఆమె గత నెల దక్షిణ కొరియా వెళ్ళారు. దక్షిణ కొరియా జాతీయ నిఘా విభాగం డైరెక్టరుగా గూఢచారి విభాగం అధిపతి సు ను నియమించడం ఉభయ కొరియాల మధ్య సమావేశాలపై ఊహలకు ఊపిరి పోసింది. 2000 దశకంలో కొరియా దేశాల మధ్య సమావేశాలకు దోహదపడ్డారు. ఇద్దరు అధ్యక్షులు కిమ్ జంగ్ 2తో భేటీకి ఇది దారితీసింది. ఇప్పుడు సు ను ప్యోంగ్యాంగ్‌కు పంపడం, తాము సమావేశ నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు సూచించడమేనని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సమావేశమే నిర్వహిస్తే, కొరియా నేల మరో కొత్త శకానికి సాక్షీభూతంగా నిలుస్తుంది. ఈ అంశంలో యుఎస్ ప్రేక్షకురాలు మాత్రమే కాగలదు.

సీతాకల్యాణంలో రామ శబ్దమేది?

భద్రాచలం పేరు వినగానే గుర్తుకొచ్చేది అపసవ్య దిశలో ఆయుధాలు ధరించి సీతాలక్ష్మణ సమేతుడై భద్రుడికి దర్శనమిచ్చిన రామచంద్రుడు. ఆ రామచంద్రునికి భద్రాచలంలో నిర్వహించే కల్యాణం కడు కమనీయంగా ఉంటుంది. చూసేందుకు రెండు కళ్ళూ చాలవు. కళ్ళకు కట్టేలా ఆకాశవాణిలో ప్రసారమయ్యే సీతారామకల్యాణ మహోత్సవం శ్రవణపేయంగా ఉంటుంది. దైవ కల్యాణంలో తప్పిదాలు చోటుచేసుకుంటాయని ఎవరైనా ఊహించగలరా! జరుగుతున్నాయని అనడమే కాక ససాక్ష్యంగా వివరిస్తున్న వ్యాసమిది.

భద్రాచల సీతారామ కళ్యాణంలో ఒక అపశ్రుతి దొర్లుతోంది. అది ఆ కళ్యాణాన్ని 'సీతారాముల కళ్యాణం' కాకుండా చేస్తోంది. అప్రకటిత విధానంగా కొన్నేళ్లుగా అమలవుతున్న ఈ అపశ్రుతి కోట్లాది రామభక్తుల హృదయాలకు ముల్లులా గుచ్చుకుంటోందన్నది చేదునిజం. భక్తుల నుంచి, పండితుల నుంచి దీనిపై సాధికారికంగా ఆక్షేపణలు వచ్చినప్పటికీ, వాటికి బాధ్యతగా జవాబు చెప్పే నాథుడు కనిపించడం లేదు. అపసవ్య విధానం నిరాటంకంగా చెలామణి అయిపోతోంది.

కళ్యాణంలో రామునకు వశిష్ఠ గోత్రం, నాభాగ, అజ, దశరథ ప్రవర చెప్పాలి. ఆది నుంచీ అలాగే చెప్పేవారు. ఆలయ వ్యవహారాల మీద పెత్తనం చేతిలోకి తీసుకున్నవారు అచ్యుత గోత్రం, పరబ్రహ్మ శర్మ, వ్యూహనారాయణ శర్మ, విభవవాసుదేవ శర్మ అనే ప్రవరకు మార్చేశారు. సీతాదేవికి గౌతమ గోత్రం, స్వర్ణరోమ, హ్రస్వరోమ, జనకుల ప్రవర చెప్పేవారు. ఇప్పుడు సౌభాగ్య గోత్రం, విశ్వంభర శర్మ, రత్నాకర శర్మ, క్షీరార్ణవ శర్మ అనే ప్రవర చెబుతున్నారు. వీరి తండ్రులు శర్మలట. అంటే బ్రాహ్మణులన్నమాట. పెళ్లి బ్రాహ్మణులకట. పట్టాభిషేకం మాత్రం రాజుకట. వీరి ఆగమమే సింహాచలంలో ఉంది. అక్కడ పరబ్రహ్మకు కాశ్యపగోత్రమట. ఇక్కడ అచ్యుత గోత్రమట. అక్కడ క్షీరార్ణవ శర్మకు భార్గవ గోత్రమట. ఇక్కడ సౌభాగ్య గోత్రమట. మరి 'లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం'ని ఏమి చేయాలి? సముద్ర రాజు క్షత్రియుడు కదా! వర్ణాంతర లేదా కులాంతర వివాహమా? ఇలాంటి వ్యవహారాన్ని మధ్యలో తెచ్చిపెట్టిన వారు భద్రాద్రిలోని వారే కాబట్టి, వారే ఈ సంగతులు కూడా వివరించాలి. దీని వెనకున్న అసలు అంశాలను గమనించిన వారు పేరు గురించి ఇంత రాద్ధాంతమెందుకనే ఉదాసీనతను చూపించరు. స్వయంగా హాజరుకాలేని వారు ఆకాశవాణిలో లేదా టెలివిజన్‌లో భద్రాద్రి సీతారాముల కళ్యాణాన్ని చాలా ఏళ్ళుగా ఆలకిస్తున్నారు. తిలకిస్తున్నారు. ఆ కళ్యాణానికి ప్రత్యక్ష వ్యాఖ్యానం వినడం క్రికెట్ ఆట లాగే చాలా విస్తృతమైంది. ఒకప్పటి వ్యాఖ్యాతలు కొన్నేళ్లుగా అప్రకటిత నిషిద్ధ జాబితాలో చేరిపోయారు. ఇప్పుడు వ్యాఖ్యానానికి పండితులు ఒక కొత్త అర్హతను సంపాదించుకోవాలి. అందుకు వారు ఒక విషయంలో రాజీపడాలి. భద్రాద్రిలోని సీతారాములను సీతారాములని అనకూడదు. లక్ష్మీనారాయణులని అనాలి. నారాయణుడికి రామ అనే మాటని ముందు చేర్చి 'రామనారాయణుడ'ని అనవచ్చు. అంతే తప్ప అచ్చంగా రాముడని మాత్రం అనకూడదు. భద్రాద్రిలో కొలువైనది లక్ష్మీనారాయణులు తప్ప, సీతారాములని అనకూడదు. ఇదీ అక్కడి అర్చకస్వాముల వైఖరి. సీతారాములకూ, రామదాసుకూ ఇది అన్యాయం చేయడమే. దీనిపై ఇప్పటికే ఖండన మండనలు వెల్లువెత్తాయి. చైత్రమాసంలో శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 26వ తేదీన భద్రాద్రిలో 'సీతారాములకే' కళ్యాణం జరుగుతుందా? ఈ పర్యాయమైనా రాముడిని రాముడుగా, సీతమ్మను సీతమ్మగా భద్రాద్రిలోని అర్చకస్వాములు



అంగీకరిస్తారా? ప్రస్తావించనిస్తారా - అనేది బుల్లితెర మీద చూడడానికి ప్రపంచవ్యాప్తంగా రామభక్తులందరూ కాచుకుని ఉన్నారు.

భద్రాద్రి రాముణ్ణి ఓంకార రాముడనీ, వైకుంఠ రాముడనీ, రామనారాయణుడనీ అంటారనీ, సీతమ్మను సీతామహాలక్ష్మి అని అంటారనీ ఒక అర్చకస్వామి బుకాయించారు. బ్రహ్మపురాణాంతర్గత శ్రీ భద్రాచల క్షేత్ర మహాత్మ్యంలో రామపదం 26 సార్లు, రామభద్ర పదం 6 సార్లు, సీతారామ అనేపదం 2 సార్లు, రఘోత్తమ అనేపదం 4 సార్లు, రాఘవ అనేపదం 7 సార్లు, రామచంద్ర అనే పదం 2 సార్లు వచ్చింది. రెండో ప్రమాణం దాశరథీ శతకంలో దాశరథి పదం 108 సార్లు, రామ అనే పదం 24 సార్లు, రఘురామ, రఘువీర, రఘుపుంగవ అనే పదాలు తలొక 2 సార్లు, సీతాపతి ఒకసారి వచ్చాయి. మూడో ప్రమాణం రామదాస కీర్తనలలో చూస్తే రామ పదం 316 సార్లు, రామచంద్ర పదం 72 సార్లు, రామభద్ర పదం ఒకసారి, రఘురామ ఇత్యాది పదాలు 36 సార్లు, రామస్వామి ఒకసారి, దశరథసుత మొదలైన వర్ణనలు 11 సార్లు, సాకేత వాన ఒకసారి, అయోధ్యావాస ఒకసారి , కౌసల్య ముద్దుపట్టి ఒకసారి, సీతారామ ఇత్యాదులు 23 సార్లు, పట్టాభిరామ 4 సార్లు, కోదండరామ 13 సార్లు, సీత విషయంలో సీత 2 సార్లు, సీతమ్మ 3 సార్లు, జానకీ 2 సార్లు, జనక తనయ ఒకసారి, జనకుని కూతురు ఒకసారి, జానకమ్మ ఒకసారి, పరమకల్యాణి ఒకసారి వచ్చాయి. ఓంకార రాముడు, వైకుంఠరాముడు, రామనారాయణుడు, సీతామహాలక్ష్మి అనే పేర్లు ఈ మూడు ప్రామాణిక రచనలలో వచ్చినది అక్షరాలా చాలాసార్లు. ఇతరచోట్ల ఎక్కడైనా రామనారాయణ ఆ పేరు వచ్చినా అది రామ! నారాయణ! అని విడివిడిగా పేర్కొన్నదని పరమ భాగవతోత్తములు శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులు గారు, ఋషిసత్తములు శ్రీ తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రిగారు, నారాయణుడనే శబ్దాన్ని రామభక్తులెవరూ ద్వేషించరు. రామ శబ్దాన్ని అర్చక స్వాములు ద్వేషిస్తున్నారు. ఇది చాలా అభ్యంతరకరం. నారాయణాష్టాక్షరి నుండి 'రా' అనేది, శివ పంచాక్షరి నుండి 'మ' అనేది తీసుకుని వశిష్ఠుడు దశరథుని జ్యేష్ఠ పుత్రునకు రాముడని పేరు పెట్టాడు. అందువల్ల రాముడు హరిహరులిద్దరి తత్త్వమని రామాయణ సారోద్ధారం చెప్పింది. రామదాసు కూడా దాన్ని అనుసరించే 'హరిహరరామ! నన్న రమర చూడకు' అని వేడాడు. త్యాగరాజు శివుడవో, మాధవుడవో, ఎవరని నిర్ణయించేది అని కీర్తన రాశారు. అది భరింపరాని విషయమ యింది శివద్వేషులకు, రామచంద్రస్వామినే వరాయ అని అప్పటివరకూ కళ్యాణంలో చెప్పేవారు. 'మ' కారంలోని శివత్వాన్ని పోగొట్టాలంటే పక్కన నారాయణ శబ్దం వాడడమే మార్గమని వారు 'రామనారాయణ స్వామినే వరాయ' అని చెప్పనారంభించారు. గోపన్న వంశంలోని 9వ తరం పండితులు కంచర్ల పాండురంగశర్మ గారు రామదాసు చరిత్ర రాసి, 1963, 96లలో ముద్రించారు. దానిని మరల అన్యుల పరిష్కారంతో పునర్ముద్రించారు. మూలంలో తను రామనారాయణ అనే పదప్రయోగం ఒక్కసారి కూడా చేయలేదని శర్మగారు వాపోయారు. పునర్ముద్రణలో ఆ పదాన్న 11 సార్లు ప్రయోగించారు. ఎంత శివద్వేషం? పాపం ఎవరు చేసినా, గ్రంథం మీద పేరు తనదే కాబట్టి కంచర్ల పాండురంగ శర్మగారు అందుకు చాలా బాధపడ్డారు. గ్రంథావిష్కరణ అయిన అనతికాలంలోనే రామనారాయణ విషయాన్ని ఘాటుగా విమర్శిస్తూ చాలా పెద్ద లేఖ రాశారు. అది సనాతన ధర్మజ్యోతి పుష్కరోత్సవ సంచికలో వచ్చింది. అర్చకులు రామనారాయణ శబ్దాన్ని తొలగించాలనే తన పూనికను లెక్కచేయకపోతే ప్రాణత్యాగానికైనా సిద్ధమే అని హెచ్చరించారు. అర్చకస్వాముల దురుద్దేశాలను, అధర్మ, అసత్య ప్రవర్తనలను భక్తులు ఎదిరించి, ఆ ప్రయత్నాలను ఆపాలని అంటూ వారి తీరును ఎండగట్టారు.

నరుడైన రాముడికి నాలుగు చేతులు ఉండవనీ, భద్రాద్రి రామునికి నాలుగు చేతులనీ అర్చక స్వాములు ఒక వాదన చేశారు. కానీ, నాలుగు చేతులతో రాముడు హనుమంతునికి దర్శనమిచ్చినట్లుగా రామాయణంలోనే ఉంది.

పైపెచ్చు భద్రునకు సాక్షాత్కరించినది నారాయణుడైతే పక్కన లక్ష్మణుడు ఎలా ఉంటాడనే ప్రశ్నకు ఈ అర్చకస్వాముల వద్ద జవాబు లేదు. హిందువులు ఐకమత్యంతో మెలగాలని ప్రబోధించే త్రివిధ ధర్మాచార్యులు శివద్వేషాన్ని సహించండని నచ్చజెబుతారా? మరి ప్రభుత్వ వైఖరి ఏమిటి? దేవాదాయ శాఖ ద్వారా ఆలయాల పరిపాలనను గుప్పిట్లో పెట్టుకున్న ప్రభుత్వం ఏం చేయబోతోంది?

-ఎ.జానకీదేవి, 7396036034

అడుక్కోవడం వ్యవస్థీకృత అవస్థ..



సుత్తి మెత్తంగా..

కర్లపాలెం హనుమంతరావు
8142283676

అడుక్కొనేవాడి ప్రత్యేక హోదా మీదకు ప్రభుత్వాల దృష్టి మళ్లిందిప్పుడు. నీడలేని నిరాధారులకు తోడుగా ఆధార్ కార్డూ ఉంటే అంతకు మించిన ఆనందం మరేముంటుందండీ?

ఏనాటి స్వాతంత్ర్యం? ఏడు దశాబ్దాలు దాటిపోయింది. అయినా ఏ గుడి మెట్లమీది దుప్పటి ఆ గుడి మెట్లమీదే ఇప్పటిదాకా! ఒక్క ఓట్ల పండగ పూటప్పుడు తప్ప 'చిప్ప' జాతిని పట్టించుకుందెవరూ? గ్లోబు మీదున్న ఏదో ఓ దేశానికి రోజూ వెళ్లి డాబుగా ఒహటడిగో.. ఇంకోటి ఇచ్చో వచ్చే అలవాటుంది కాబట్టే అనాథ జీవుల బాధల మీద మా మంచి అవగాహన ఉంది ప్రధాన మంత్రికి. మాదా కబళం జాతి సంక్షేమమంటే మా లావు యావ అందుకే మోదీ సాబుకి!

నిజానికి.. నిక్షేపంగా బిచ్చమెత్తుకోనివ్వడమే ఓ ప్రధాన సంక్షేమం. అప్పిచ్చేవాడు, వైద్యుడు, ఎడ తెగకుండా పారే ఏరు.. ఎట్సెట్రా ఎట్సెట్రాల్లేని దిక్కుమాలిన ఊళ్లు బొచ్చెడున్నాయి. కానీ దిక్కులేని స్థితిలో బొచ్చె పట్టుకొని అడుక్కునే డొక్కుజాతి ఉండని ఊరు ఒక్కటైనా ఉందా దేశం మొత్తంలో?

అట్లాగని అడుక్కునేవాడిదేమీ మరీ అంత అట్టడుగు స్థాయి కూడా కాదండీ! కడుపుక్కావల్సినంత కబళం దండిగా ఏ గుమ్మం ముందు నిలబడైనా అడుక్కు తెచ్చుకు తినగలడు. అడగా పెట్టకుండా బలవంతాన బొక్కే దావూద్ టైపు బ్యాచీల కన్నా 'మాతా.. భిక్షాం దేహీ!' బాపతే జాతికి గర్వకారణం కూడా!

అడుక్కొనేవాడంటే ఉడుక్కోడమెందుకసలు? విశ్వమంటేనే ఓ వ్యవస్థీకృత అడుక్కునే అవస్థ. అడుగుకో అరడజను అడుక్కొనే అదృష్టవంతులీ పుణ్యభూమిలో! చేయి చాచని శాల్తీ ఎక్కడుందండీ ఎన్నిలోకాల్లో గాలించినా?

సూర్యుణ్నించి అడుక్కొన్న కాంతినే చంద్రుడు వెన్నెల్లా కురిపించేది. నదులని ఆకాశం.. ఆకాశాన్ని భూమి అడుక్కు తెచ్చుకొంటేనే జనాల దాహార్తి తీరుతున్నది! దేవులాడుకొని తినే జీవుడు దేవుడితో సమానం. చూసే వాళ్లకే కనిపించడం.. పట్టించుకోని కళ్లకి ఆనకపోవడం ఆ మహాత్ములిద్దరి లక్షణం! మాధవుడొక మెట్టు పైనుంటే.. ఏ ఆధరువూ లేక అడుక్కునేవాడు ఓ మెట్టు కిందుంటాడు. అంతే తేడా! యాచకులేమీ కీచకులు కాదు. అక్రమార్జనలకు కక్కుర్తి పడే రాచకీయ నీచులు అసలే కాదు. కష్ట జీవి.. నష్ట జీవి అంటూ ఉత్తుత్తి వృత్తుల్ని చూసి జాలిపడే ఉదారులు.. జోలె వృత్తి సృష్టిస్తున్న ధర్మోత్పత్తిని చూసైనా ముదనష్టపు జాతంటూ దూషించడం మానుకోవాలి. 'దున్నపోతులా బలిసున్నావ్! పనేదైనా చేసుకు బతికి చావచ్చుగా!' అంటూ ఒంటి కాలి మీద లేవడం తగ్గించాలి. బతికి చచ్చే జాతి కాదు బికార్లది. ఎదుటివాడిని పీక్కు చంపైనా సరే లక్షణంగా బతికే ధార్మికజీవి యాచకజీవి!


వత్తిడి.. కంట తడి లేని వృత్తి అడుక్కు తినే వ్యావృత్తి. సంపాదించుకొన్న సొమ్ములో తృప్తిగా మెక్కగా మిగిలింది దాచుకునేందుకు తప్ప మరింక దేనికీ 'గోతులు' తీయని నీతి మాదాకబళం జాతిది.

గుడ్డా గుడుసుల కోసం నిజంగానే దయామయుల మీద ఆధార పడి బతికే అనాథలూ కద్దనుకోండి. 'ఒకళ్ల మీద ఆధారపడి బతికే బతుకులు. కాబట్టే ఆధార్ కార్డు అవసరం. 'స్మార్ట్ పీపుల్'. కాబట్టే స్మార్డ్ కార్డులూ ఓ వరం.' అన్నది మోదీ ప్రభుత్వం అభిప్రాయం.

ఓటు మల్లయ్యగానైనా గుర్తింపుకు నోచుకోని చోట ఇన్నాళ్లకు ఆధార్ కార్డున్న ఓ వెర్రి పుల్లయ్యగానైనా గుర్తింపు పొందటం నిజంగా గొప్ప సంక్షేమ చర్యే!

ఆధార్ కార్డంటే సరే! దాని వెంటే వచ్చి తగులుకొనే ఈ'జన్ ధన్' తోనే తంటా! నిజంగా అడుక్కు తినే జనాలకు జన్ ధన్ ప్రయోజనాలు ధనాధన్ అందుతాయనే? ఈ 'ఈ- కార్డులూ' గట్రా ముట్టక ముందేమన్నా బికార్లు సొంత సొమ్ముతో బతుకు ఈడ్చారనా! జనం ధనమేగా జోలెజీవి బతుకు బండిని ఈడ్చే ఇంధనం! జోలె జీవులకేదో 'జీవన బీమా' కూడా అదనంగా అందుతోదంట! నవ్వాగడం లేదండీ ప్రభువుల పైత్యానికి!

అడుక్కోవడానికి మించిన ధీమా ఏ బీమా ఇస్తుందటండీ చాదస్తం కాకపోతే! మరీ



బొత్తిగా ఏ సాయం చేయలేకుండా కుదురుగా కూర్చోబుద్ధి కాకపోతే.. పోనీ చెయ్యిచాచే జాతికి ఓ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసెయ్యండీ! మిగతా సంక్షేమమంతా అదే సొంతానికి చూసుకుంటుంది కదా!

తతిమ్మా శాఖల్లో అడుగు బొడుగున దమ్మిడీ లేమన్నా మిగిలుంటే అవన్నీ దిక్కులేనోళ్ల శాఖకే కేటాయించేస్తే సరి! ఎన్నికల సీజన్లు కదా! బొచ్చెగాళ్లు బచ్చాగాళ్లు. వాళ్ల నిధులు ఎన్ని విధాలుగా వాడుకున్నా లెక్క చెప్పేందుకు ఎంతైనా తాత్సారం చేసేయచ్చు.

బికారోళ్లక్కూడా బ్యాంకు ఖాతాలుంటే భద్రత అని వూరికే ఊదరగొట్టేస్తున్నారు! ఎక్కి తొక్కేట్లు బికారోళ్లు కమాయిస్తున్నారు. వాళ్ల పైసల దిళ్లు.. డబ్బు దుప్పట్ల కన్నానా బాబులూ ఈ బ్యాంకు ఖాతాల్లో భద్రతలు.. సేఫ్ లాకర్లలో సెక్యూరిటీలు? ఏ నిమిషంలో ఏ నీరవ్ మోదీగారి మాయాజాలంతో ఖాతా నిల్వలన్నీ గాయబవుతాయో? ఏ విజయ మాల్యా బాపతు మేకలోళ్లకి రూకలన్నీ నూకలుగా చెల్లిపోతాయో?నన్న గుబులుతో బెంబేలెత్తి పోతున్నారు బాబులూ ఖాతాదారులందరూ! అడుక్కొనే వాళ్లక్కూడా ఆ గుండె దడలెందుగ్గానీ.. మరీ యాచకజాతి సేవల మీదంతగా ఉగ్గబట్టుకోలేనంత యావలు కారిపోతుంటే.. మింగ మెతుకు లేని జాతులు మిగుల్చుకున్న నిధులు గోతులు తీసి దాచుకునేందుకేమన్నా సర్కారువారి స్థలాలు అవీ సేకరించి కాస్త కారు చవకగా అప్పగిస్తే చాలు.. అదే అడుక్కునేవాళ్లకు పదివేలు. అవతల సర్వోన్నత న్యాయస్థానమేమో అసలీ 'ఆధార్ కార్డుల గోలేవిట'ని గయ్యి మంటోంది. ఆయినా ఆ భారం చివరికి చిల్లరగాళ్ల మీదైనా మోపెయ్యాలని మోదీగారి మోజు.

ఓ సారి ఓ చోట అడుక్కున్న అభాగ్యుడు మరో సారి మరో చోట మరో మారువేషంలో అయినా సరే అడుక్కోకూడదన్నది ఆయన పంతం. అవినీతి రహితం కాన్సెప్టు అదిరింది. ఓకే! కానీ ఒక నియోజక వర్గంలో ఓట్లడుక్కొని గెల్చిన పెద్దమనిషి ఐదేళ్లపాటు అందిన కాడికన్నీ మింగి కూర్చుని .. మళ్లీ మరో పార్టీలో మారు వేషంతో కొంగొత్త హామీలతో వచ్చి మరీ ఓట్లడుక్కోడం మాటేమిటో మరి?! డొక్కోళ్లనేనా అడుక్కొనేవాళ్ల మీదీ హజం? ఆదిభిక్షువువైనా సరే.. ఆధార్ కార్డు లేదంటే కైలాసగిరి దిగి రావద్దని గిరి గీయడం ఖాయమైపోయిందంటారా? సరే స్వామీ! ప్రజాస్వామ్యం. అధినేతల తలల్లోకి ఏదొస్తే.. అదే తిరుగులేని శాసనం. ఆ ఆధార్ కార్డుల పనేదో వెంటనే పూర్తి చేసెయ్యండి! ఆ స్మార్ట్ కార్డుల వరమేదో సత్వరం ప్రసాదించండి! వాటి మీదొచ్చే ఆ బ్యాంకు రుణాలేవో అర్జంటుగా దయచేయించండి! డబ్బు సమకూరే బ్యాంకు రుణాలున్నా ఆధార్ కార్డు లేకపోవడం ఓ అడ్డు కాకూడదు కదుటండీ! ఆధార్ కార్డూ.. జిందాబాద్!

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు, రంగారెడ్డి జిల్లా

ఫారం-సి

(సెక్షన్ 11 క్రింద 10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు)

(రూల్ 6/12 చూడుము)

ఫైల్ నెం. బి2/5993/2016 తేది: 06-03-2018

గెజిట్ ఆర్.ఆర్. నెం. 45 తేది: 06-03-2018

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, రంగారెడ్డి వారు ప్రజల ప్రయోజనార్థం డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మెయిన్ కెనాల్ కొరకు రంగారెడ్డి జిల్లా, మాడ్గుల్ మండలము, దిల్‌వార్కన్‌పల్లి, ఇర్విన్ గ్రామములో సుమారు ఎ. 60-03 గుంటల భూమి అవసరమైనదని భావించుచున్నారు.

కావున ఈ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మెయిన్ కెనాల్ నిర్మాణ నిమిత్తం రంగారెడ్డి జిల్లా, మాడ్గుల్ మండలము, దిల్‌వార్కన్‌పల్లి, ఇర్విన్ గ్రామములో సుమారు ఎ. 60-03 గుంటల భూమిని భూసేకరణ నిమిత్తం నోటిఫై చేయుడం జరిగింది. నోటిఫై చేయబడిన భూమి వివరాలు క్రింద ప్రకటించడమైనది.

షెడ్యూలు

జిల్లా రంగారెడ్డి మండలము మాడ్గుల్ గ్రామము దిల్‌వార్కన్‌పల్లి / ఇర్విన్

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	భూమి స్వభావం: టైటిల్	భూమి స్వభావం: రకం	సేకరణ విస్తీర్ణం ఎ.గు.	ఆసక్తి గల వ్యక్తుల పేర్లు చిరునామా	పరిహద్దులు సర్వే నెంబర్ ప్రకారం: ఉ	తూ	ప	ద	చెట్లు: రకం	సంఖ్య	నిర్మాణములు: రకం	విస్తీర్ణం	వివరణ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
1	990	ఇనాం	[illegible]	0.05	యం.డి. రుక్నుద్దీన్ తండ్రి ఇమామ్ సాబ్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
2				0.24	యస్.కె. శౌకత్ బాబా తండ్రి లాల్ మహ్మద్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
3				0.19	యస్.కె. మొహమ్మద్ షఫి తండ్రి షాహిన్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
				0.19	పర్వీనా బేగం భర్త శంషీర్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
4				1.05	యస్.కె. శంషీర్ తండ్రి జహాంగీర్	991	994	987	గ్రామ సరిహద్దు	తాటి చెట్లు	2	బోర్‌వెల్-2 కోళ్లఫాం	20 చ.గ.	-
5				0.12	గౌసియా బేగం భర్త షాహిన్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
6				0.13	యస్.కె. షాహిన్ తండ్రి జహాంగీర్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
7				0.20	యస్.కె. శాహెద బేగం భర్త శౌకత్ బాబా	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
				0.32	యస్.కె. శౌకత్ బాబా తండ్రి లాల్ మహ్మద్	991	994	987	గ్రామ సరిహద్దు	వేప	1	-	-	-
				0.20	యస్.కె. ఫారుక్ బాబా తండ్రి లాల్ మహ్మద్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
				0.20	యస్.కె. జాకీర్ బాబా తండ్రి లాల్ మహ్మద్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
				0.20	యస్.కె. ఖాజామొయినుద్దీన్ తండ్రి లాల్ మహ్మద్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
8				1.20	యస్.కె. రుక్నుద్దీన్ తండ్రి ఇమామ్ సాబ్	991	994	987	గ్రామ సరిహద్దు	-	-	-	-	-
9				1.14	షేక్ బుర్హాన్ తండ్రి ముస్తఫా	991	994	987	గ్రామ సరిహద్దు	బోడ బావి	1	-	-	-
10	994	ఇనాం	[illegible]	0.08	యస్.కె. రుక్నుద్దీన్ తండ్రి ఇమామ్ సాబ్	993	991	995	990	-	-	-	-	-
11				0.31	షేక్ బుర్హాన్ తండ్రి ముస్తఫా	993	991	995	990	-	-	-	-	-
12				0.05	యస్.కె. ఫారుక్ బాబా తండ్రి లాల్ మహ్మద్	993	991	995	990	-	-	-	-	-
13	993	ఇనాం	[illegible]	0.20	వేముల శ్రీను తండ్రి జంగయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	972	992	997	993	-	-	-	-	-
				0.21	వేముల రవి తండ్రి జంగయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	968	973	971	992	వేప	1	-	-	-
				0.21	వేముల శేఖర్ తండ్రి జంగయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	968	973	971	992	-	-	-	-	-
14	991	ఇనాం	[illegible]	0.22	వేముల నిరంజన్ తండ్రి చంద్రయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	968	973	971	992	-	-	-	-	-
15	996	ఇనాం	[illegible]	0.06	కాసు ముసలయ్య తండ్రి మల్లయ్య	968	973	971	992	-	-	-	-	-
				0.36	ఆర్కోంటి లక్ష్మమ్మ భర్త పెద్ద యాదయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	968	973	971	992	-	-	-	-	-
				0.36	ఆర్కోంటి చిన్న యాదయ్య తండ్రి వెంకయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు									
				0.36	ఆర్కోంటి రామచంద్రయ్య తండ్రి జంగయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు									
				0.36	ఆర్కోంటి వెంకటేష్ తండ్రి జంగయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	964	967	969	972	-	-	-	-	-
16	992	ఇనాం	[illegible]	0.36	ఆర్కోంటి శేఖర్ తండ్రి లక్ష్మయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	964	967	969	972	-	-	-	-	-
				0.36	ఆర్కోంటి కృష్ణయ్య తండ్రి లక్ష్మయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	964	967	969	972	-	-	-	-	-
				0.36	ఆర్కోంటి కుమార్ తండ్రి గిల్లయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు									
				0.36	ఆర్కోంటి రవీందర్ తండ్రి గిల్లయ్య ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	995	966	968	973	-	-	-	-	-
				0.36	ఆర్కోంటి రవి తండ్రి నారాయణ ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	995	966	968	973	-	-	-	-	-
				0.36	ఆర్కోంటి భాస్కర్ తండ్రి నారాయణ ఆసక్తిగల వ్యక్తులు కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు	995	966	968	973	-	-	-	-	-
17	974	ఇనాం	[illegible]	0.09	వేముల వెంకటయ్య తండ్రి జంగయ్య	963	965	1054	968	-	-	-	-	-
18	973	ఇనాం	[illegible]	2.03	వేముల వెంకటయ్య తండ్రి జంగయ్య	963	965	1054	968	-	-	-	-	-
				4.02	కీ.శే.అందుగుల క్రిష్ణారావు (పట్టేదారు) 1. అందుగుల వెంకటరామ రావు తండ్రి లక్ష్మణ్ రావు 2. అందుగుల సుధాకర్ రావు తండ్రి లక్ష్మణ్ రావు 3. అందుగుల సురేష్ తండ్రి లక్ష్మణ్ రావు 4. అందుగుల ప్రమోద్ తండ్రి లక్ష్మణ్ రావు 5. అందుగుల క్రిష్ణారావు తండ్రి తిరుమల్ రావు 6. అందుగుల నరేందర్ తండ్రి వేణుగోపాల్ రావు 7. అందుగుల రఘునాథ్ రావు తండ్రి తిరుమల్‌రావు ఆసక్తిగల వ్యక్తులు కొర్నూరి ఈదమ్మ భర్త జంగయ్య, కొర్నూరి రాములమ్మ భర్త కనకయ్య	963	965	1054	968	-	-	-	-	-
19	972	ఇనాం	[illegible]	0.22	ఇద్దిం ఉదయ్ కుమార్‌రెడ్డి తండ్రి మాధవ రెడ్డి	963	965	1054	968	-	-	-	-	-
				0.21	ఇద్దిం శ్రీకాంత్ రెడ్డి తండ్రి మాధవ రెడ్డి	963	965	1054	968	-	-	-	-	-
				1.04	ఇద్దిం జగత్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	963	962	964	967	-	-	-	-	-
				1.03	ఇద్దిం శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	963	962	964	967	-	-	-	-	-
				1.04	ఇద్దిం హరి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	973	983	973	992	-	-	-	-	-
20	968	ఇనాం	[illegible]	0.03	రోడ్	1068	962	1055	964	-	-	-	-	-
21				0.38	బానోతి జయమ్మ భర్త చిన్న పెద్దయ్య	1068	962	1055	964	-	-	-	-	-
22				1.00		1067	1069	1055	963	-	-	-	-	-
				0.20	కేతమోని యాదమ్మ భర్త జంగయ్య	1067	1069	1055	963	తాటి చెట్లు	1	-	-	-
23				0.20	బానోతి పెద్ద పెద్దయ్య తండ్రి మొగులయ్య	967	975	972	992	-	-	-	-	-
24	967	ఇనాం	[illegible]	0.05	రోడ్	967	975	972	992	-	-	-	-	-
25				0.20	గడ్డ లింగయ్య తండ్రి రామయ్య	996	992	995	994	-	-	-	-	-
26				1.10	కేతమోని కొండల్ తండ్రి జంగయ్య	996	992	995	994	-	-	-	-	-
27				1.00	కేతమోని యాదమ్మ భర్త జంగయ్య	996	992	995	994	-	-	-	-	-
28	965	ఇనాం	[illegible]	0.15	కాలె వెంకటయ్య తండ్రి దుర్గయ్య	992	986	993	990	-	-	-	-	-
				0.15	కాలె జంగయ్య తండ్రి దుర్గయ్య	973	991	993	990	-	-	-	-	-
29				0.17	కేతమోని పరమేష్ తండ్రి పెంటయ్య	992	986	993	990	-	-	-	-	-
				0.16	కేతమోని శ్రీనివాస్‌గౌడ్ తండ్రి పెంటయ్య	992	986	993	990	-	-	-	-	-
30	964	ఇనాం	[illegible]	1.23	కాలె పార్వతమ్మ భర్త మల్లయ్య	973	991	993	990	-	-	-	-	-
31				2.00	కాలె అంజమ్మ భర్త చిన్న బీరప్ప	973	991	993	990	-	-	బోర్‌వెల్	1	-
32				0.18	కాలె యాదమ్మ భర్త వెంకటయ్య	973	991	993	990	-	-	-	-	-
33	963	ఇనాం	[illegible]	1.26	కాలె వెంకటయ్య తండ్రి దుర్గయ్య	973	991	993	990	-	-	-	-	-
34				1.10	గునిగంటి క్రిష్ణవేణి భర్త శ్యాం	973	991	993	990	-	-	-	-	-
35	1068	ఇనాం	[illegible]	0.20	కాలె వెంకటయ్య తండ్రి దుర్గయ్య	973	991	993	990	-	-	-	-	-
				0.19	కాలె జంగయ్య తండ్రి దుర్గయ్య	973	991	993	990	-	-	-	-	-
36	1055	ఇనాం	[illegible]	0.35	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి కుందవరం మోహన్ రెడ్డి ఇంద్రమ్మ భర్త కె. శ్రీనివాస్ రెడ్డి సుదర్శనమ్మ భర్త కె. శ్రీనివాస్ రెడ్డి ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి లక్ష్మమ్మ తండ్రి క్రిష్ణయ్య ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి	1059	1068	1056	964	-	-	-	-	-
37	1055	ఇనాం	[illegible]	0.03	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి కుందవరం మోహన్ రెడ్డి ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి నర్సింహా తండ్రి లక్ష్మయ్య	1059	1068	1056	964	-	-	-	-	-
38	1055	ఇనాం	[illegible]	0.23	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి కుందవరం మోహన్ రెడ్డి ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి రాణమ్మ భర్త నర్సింహా	1059	1068	1056	964	-	-	-	-	-
				0.22	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి కుందవరం మోహన్ రెడ్డి ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి సీతమ్మ భర్త లక్ష్మయ్య	1059	1068	1056	964	-	-	-	-	-
39	1055	ఇనాం	[illegible]	2.10	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి కుందవరం మోహన్ రెడ్డి ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి పాపమ్మ భర్త ఎల్లయ్య	1059	1068	1056	964	-	-	-	-	-
40	1055	ఇనాం	[illegible]	0.12	రోడ్	1059	1068	1056	964	-	-	-	-	-
41	1055	ఇనాం	[illegible]	0.05	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి, సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి రాణమ్మ భర్త నర్సింహా	1059	1068	1056	964	-	-	-	-	-
				0.05	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి, సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి సీతమ్మ భర్త లక్ష్మయ్య	1059	1068	1056	964	-	-	-	-	-
42	1055	ఇనాం	[illegible]	1.05	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, ఇంద్రమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి, సుదర్శనమ్మ తండ్రి కె. శ్రీనివాస్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి జంగయ్య తండ్రి పాలయ్య	1059	1068	1056	964	-	-	-	-	-
43	1059	ఇనాం	[illegible]	0.06	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు యాదవ సంఘం	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
44	1059	ఇనాం	[illegible]	0.05	రోడ్	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
45	1059	ఇనాం	[illegible]	1.12	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి జంగయ్య తండ్రి పాలయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
46	1059	ఇనాం	[illegible]	1.12	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి జంగయ్య తండ్రి మల్లయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
47	1059	ఇనాం	[illegible]	0.26	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి లక్ష్మయ్య తండ్రి వెంకటయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
				0.26	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి చంద్రయ్య తండ్రి వెంకటయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
48	1059	ఇనాం	[illegible]	0.20	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి రామచంద్రయ్య తండ్రి జంగయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
49	1059	ఇనాం	[illegible]	0.20	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు పల్లెడి అంజయ్య తండ్రి పెద్ద జంగయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
50	1059	ఇనాం	[illegible]	1.00	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి, ఆసక్తిగల వ్యక్తులు మారెడి శ్రీను తండ్రి పోచయ్య	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
51	1059	ఇనాం	[illegible]	0.17	కుందవరం రఘుమ రెడ్డి కుందవరం సీతారెడ్డి, కుందవరం మోహన్ రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, కె. సర్వమ్మ భర్త పుల్లారెడ్డి, కె. అయ్యప్ప రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. పరమేశ్వర్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి, కె. లక్ష్మి రెడ్డి భర్త రాజేశ్వర్ రెడ్డి.	గ్రామ సరిహద్దు	1060	1059	1055	-	-	-	-	-
				మొత్తం 60.03										

భూసేకరణలో పారదర్శకం న్యాయబద్ధమైన నష్టపరిహారం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్రప్రభుత్వ చట్టం 30/2013లోని సెక్షన్11(1) క్రింద మరియు సవరించిన న్యాయ బద్ధమైన నష్టపరిహారం మరియు భూసేకరణలో పారదర్శకం, రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ప్రకారం ఆసక్తి గల వ్యక్తులందరికీ తెలియ చేయుడమైనది.

సేకరణ భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయములో అందుబాటులో ఉండును. ఆసక్తి గల వ్యక్తులెవరైనను ప్రభుత్వ పనిదినములలో మరియు పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్, రంగారెడ్డి జిల్లాగారు చట్టంలో సెక్షన్ 12 ప్రకారం కల్పించిన మరియు పేర్కొన్నట్లుగా వారి పనిని నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర పనులు అనగా భూమి సర్వే భూమి పరిశీలన కొరకు భూమి హారలను త్రవ్వుటకు మరియు సంబంధిత పనులు చేయుటకు కావలసిన అన్ని చర్యలు నిర్వహించుటకు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా గారిని నియమించినారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద కలెక్టరు గారి ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు స్థలములో ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏవేని లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు/లేదా ఏవేని తాకట్టు ఋణభారాలను చేయరాదు.

భూసేకరణ సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా ముందు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 (అరవై రోజులు)లోపు ఆసక్తిగల వ్యక్తులు దాఖలు చేసుకోవచ్చును.

తహసీల్దారు, మాడ్గుల్ మండలం, రంగారెడ్డి జిల్లా.	భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి	జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి	జిల్లా కలెక్టర్ రంగారెడ్డి

రష్యన్ ఎంబసీకి టోకరా.. నిందితుడి అరెస్టు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రష్యన్ ఎంబసీని మోసం చేసిన ఘరానా మోసగాడిని రాచకొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఢిల్లీలోని కార్యాలయానికి రాడార్ ఎలక్ట్రానిక్ పరికరాలు కావాలని రష్యన్ ఎంబసీ హైదరాబాద్ సరూర్‌నగర్ హుడాకాలనీలో మెస్సర్స్ కేఆర్‌బీ-జీఈఐవో సర్వీసెస్ సీఈవో కోరె రంగబాబు(54)(స్వస్థలం గుంటూరు)మే, 2016లో సంప్రదించింది. ఎంబసీ ప్రెమిసస్‌లో కన్ స్ట్రక్షన్ వర్క్స్ నిమిత్తం 270 ఎంహెచ్‌జెడ్ యాంటెన్నా మరియు 400 ఎంహెచ్‌జెడ్ యాంటెన్నాతో ఎస్ఐఆర్ 3000 గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ పరికరాలు కావాలని కోరింది. కన్ఫర్మేషన్ అనంతరం ఆ పరికరాలకయ్యే మొత్తం ఎమౌంట్ రూ.42,500 యూఎస్ డాలర్లను బ్యాంకు ట్రాన్స్‌ఫర్ ద్వారా రష్యన్ ఎంబసీ అందజేసింది. అనంతరం కాలంలో ఎంబసీ ఫోన్, ఎస్ఎంఎస్, ఈ-మెయిల్స్ ద్వారా సదరు రాడార్ ఎలక్ట్రానిక్ పరికరాలు పంపాలని కోరె రంగబాబుకు విజ్ఞప్తి చేసినా అవి పంపలేదు. దీంతో, తాము మోసానికి గురయ్యామన్న విషయాన్ని గ్రహించి సెప్టెంబర్ 9,2017న ఢిల్లీలోని రష్యన్ ఎంబసీకి చెందిన ఇగోర్ బోల్డీవ్ రాచకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాచకొండ సీపీ మహేష్ భగవత్ నేతృత్వంలోని ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వరరావు సారథ్యాన పోలీసులు ఈ కేసులో చీటర్ రంగబాబును అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి మొత్తం సొమ్మును రాబట్టింది. మొత్తంఎమౌంట్‌ను కంపెనీ ఇన్‌స్టాల్‌మెంట్స్ బేసిస్‌లో బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అందించింది.

పోలీసులకు అభినందనల వెల్లువ

ఇదిలా ఉండగా ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ చేసిన కృషిని అభినందిస్తూ రష్యన్ ఫెడరేషన్ ఎంబసీ అధికారులు అభినందనలు తెలిపారు. తెలంగాణ పోలీసులు చేసిన కృషిని ప్రస్తుతిస్తూ అంబాసిడర్ ఆఫ్ ది రష్యన్ ఫెడరేషన్ టూ ది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా డీజీపీ మహేందర్‌రెడ్డికి లేఖ రాసింది. ఆ లేఖలో పోలీసులు క్విక్ రెస్పాన్స్‌ని ఉదహరించింది.

విదేశీ భవన్‌కు స్థలం కేటాయింపు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వం నిర్మించనున్న విదేశీ భవన్‌కు హైదరాబాద్‌లో స్థలం కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో విదేశీ భవన్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఖానామేట్ గ్రామంలో 2 ఎకరాలను ప్రభుత్వం కేటాయిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు బేసిక్ ధరగా చదరపు అడుగుకు రూ. 30వేలను ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో విదేశీ భవన్‌లను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. ఈ భవన్‌కు స్థలం కేటాయించాలని కేంద్రం గతంలో రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. దీనికి స్పందించిన తెలంగాణ సర్కార్ తాజాగా ఈ భూ కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంది.

ఇంటర్ ఫీజులు పెంపునకు అంగీకారం

● ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాల అసోసియేషన్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఇంటర్ ఫీజులను 50 శాతం పెంచడానికి సర్కార్ అంగీకరించిందని తెలంగాణ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల అసోసియేషన్ తెలిపింది. ఇంటర్ ఫీజుల పెంపుకు సంబంధించిన ఉత్తర్వులను రెండు, మూడు రోజుల్లో ఇప్పించేలా చూస్తామని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హామీ ఇచ్చారని అసోసియేషన్ నేతలు రమణారెడ్డి, గౌరీ సతీష్, విజయభాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల అసోసియేషన్ నేతలతో డిప్యూటీ సీఎం శుక్రవారం తన కార్యాలయంలో చర్చలు జరిపారు. చర్చల్లో విద్యాశాఖ అధికారులతోపాటు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మోసపోయిన కేంద్ర మాజీ కార్యదర్శి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేంద్ర ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి సుజాతారావు సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయారు. తనకు జరిగిన మోసంపై చర్యలు తీసుకోవాలంటూ సిసిఎస్‌ను ఆశ్రయించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. మలేషియా వెళ్ళేందుకు సుజాతారావు టికెట్ కొనే ప్రయత్నంలో మోసానికి గురయ్యారు.

'పంటలవారీగా ప్రాసెసింగ్ యూనిట్లు'

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో రైతులు సాగు చేస్తున్న పంటల ఆధారంగా ఆయా ప్రాంతాల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖ కమీషనర్ సి.పార్థసారధి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ ఆహారోత్పత్తుల ప్రాసెసింగ్ పరిశ్రమలకు సంబంధించి యూనిట్ల ఏర్పాటులో భాగంగా రైతులకు అనుకూలమైన విధాన రూపకల్పన చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జీఎం నాగేందర్ , డైరెక్టర్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

నన్ను హతమార్చేందుకు కుట్ర

● మంత్రి, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల హస్తం: మంద కృష్ణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ ప్రభుత్వం నన్ను హత్య చేయడానికి కుట్ర చేస్తున్నదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఇందులో రాష్ట్రానికి చెందిన ఒక మంత్రి, అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే పాత్రదారులుగా ఉన్నారని, వీరికి ప్రభుత్వం యాక్షన్‌ప్లాన్ అప్ప చెప్పిందనారు. వారి పేర్లను త్వరలోనే ఆధారాలతో సహ బయటపెడుతానని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో దళితులు హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంలోని పెద్దలకు మట్టి, రక్తం మరకలు అంటకుండా తనను అంతమొందించాలనే ప్రయత్నాలు చేశారని, ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుట్ర తనకు తెలిసిందని.. సదరు మంత్రికి తెలియగా ఆ ప్రయత్నం విరమించుకున్నారని కృష్ణ మాదిగ వివరించారు.

మహాసాయి పరిశ్రమలో అగ్నిప్రమాదం

గుమ్మడిదల, ప్రభన్యూస్: గుమ్మడిదల మండల కేంద్రంలో గల మహాసాయి ల్యాబొరేటరీస్ పరిశ్రమలో శుక్రవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉన్నట్లుండి ఆకాశాన్ని తాకినట్లుగా అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. దీంతో పరిశ్రమలోని కార్మికులు, సిబ్బంది హుటాహుటిన బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదం విషయం సమాచారమందడంతో 5 ఫైరింజన్లు, 30 నీటి ట్యాంకర్లు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది, పరిశ్రమ సిబ్బంది ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదు. పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై పోలీసులు గానీ, అగ్నిమాపక అధికారులు గానీ కచ్చితంగా చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరుగలేదని డీఎస్పీ సీతారాం వెల్లడించారు.



మార్క్ జుకర్‌బర్గ్ 30మిలియన్ డాలర్ల విరాళం

• హార్వర్డ్, ఎంఐటీకి

కేంబ్రిడ్జి: ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ ఆయన భార్య ప్రిసిల్లాచాన్‌లు కలిసి హార్వర్డ్ విశ్వవిద్యాలయం, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)కి 30 మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశా లల్లో చదువుకొనే విద్యార్థులకు విద్య లో మెళుకవులు నేర్పాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి సైంటిఫిక్ రీసెర్చి ప్రోగ్రాం చేపట్టేలా వెబ్ ఆధారిత స్క్రీనింగ్‌టూల్స్‌ను కిండర్‌గార్డెన్ పిల్లలు కూడా తేలికగా గుర్తించేలా వారిని తీర్చి దిద్దాలని జుకర్‌బర్గ్ ప్రధాన ఉద్దేశం. ఎంఐటి ప్రెసిడెంట్ రాఫెల్ రెఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో వెనుబడిపోతే జీవితాంతం బాధపడాల్సి వస్తుందని.. ప్రస్తుతం లక్షలాది మంది పిల్లలు విద్యా లోపంతో ఇబ్బంది పడుతున్నారు. మన సమజాంలో ఇది జాఢ్యంలా తయ్యారైందన్నారు. జుకెన్‌బర్గ్ భార్య చాన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు అత్యుత్తమ సాంకేతిపరమైన విద్యతో పాటు న్యూరోసైన్స్‌పై పరిశోధన చేసినట్లు చెప్పారు .కాగా జుకర్‌బర్గ్ హార్వర్డ్ నుంచి డ్రాప్ అవుట్ అయిన తర్వాతనే ఫెస్‌బుక్ సృష్టించారని.. కాగా చాన్ మాత్రం ఐవీ లీగ్ స్కూలు నుంచి 2007లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.



వాణిజ్య యుద్ధంలో భారత్ గెలుస్తుంది

• ఆనంద్ మహీంద్రా ధీమా

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అమెరికా దిగుమతి చేసుకొనే ఉక్క, అల్యూమినియంపై దిగుమతి సుంకం భారీగా పెంచి ప్రపంచ వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. అమెరికాతో పాటు ఇతర పాశ్చాత్య దేశాలు కూడా రక్షణాత్మక పద్ధతిని అవలంబించడంతో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ఉదాహరణకు భారత్ లాంటి దేశాలకు ఇబ్బందులు తలెత్తె పరిస్థితులు ఏర్పడ్డాయి.అయితే ఈ ఆందోళనలను మహీంద్రా గ్రూపు చైర్మన్ ఆనంద్ మహీంద్రా పూర్తి కొట్టివేశారు. పాశ్చాత్యదేశాలు రక్షణాత్మక ధోరణి వల్ల ఎలాంటి ఇబ్బదులు పడాల్సిన పనిలేదని, భారత్ దేశీయంగా అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని.. దిగుమతి సుంకాలు పెంచుతామని బెదించినా భారత్ నిలదొక్కుకుంటుందన్నారు. గత వారం ట్రంప్ అమెరికా దిగుమతి చేసుకునే ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం పెంచుతామని ప్రకటించిన వాణిజ్య యుద్దానికి తెరలేపారు. దీనిపై భారత్ నుంచి మొట్టమొదటి పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా మాత్రమే స్పందించారు. ట్రంప్ ప్రకటనపై అమెరికాకు చెందిన భాగస్వామ్య దేశాలు తీవ్రంగా విమర్శించాయి. ఆయన పార్టికి చెందిన సన్నిహితులు కూడా ట్రంప్ చర్యలను వ్యతిరేకించారు.ట్రంప్ వ్యాఖ్యాలపై మహీంద్రా ట్విటర్లో స్పందించారు. గ్లోబల్ టారిఫ్ వార్‌లో భారత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదు. చిన్న మార్కెట్లు ఎగుమతులపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థలు మాత్రం ఇబ్బందులకు గురికావాల్సిందేనని ఆయన అన్నారు. భారత్ లాంటి అతి పెద్ద దేశీయ ఆర్థిక వ్యవస్థలకు వచ్చిన ఇబ్బందులేమీ లేదన్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. టారిఫ్ వార్‌కు వ్యతిరేకంగా ఇండియా కూడా ఎదురుదాడి చేస్తే పరిస్థితులు పూర్తిగా మారిపోతాన్నారు. ప్రస్తుతం భారత్ స్వేచ్ఛా వాణిజ్యమార్కెట్ అని గ్లోబల్ టెక్నాలజీతో పాటు మూలధనం తమ వద్ద ఉందని వినూత్నమైన స్టార్టప్‌లున్నాయి... వనరులున్నాయి. లేని కమాడిటిలను దిగుమతి చేసుకొనే సత్తా ఉందని ఆనంద్ మహీంద్రా వివరించారు. బహుళ జాతి సంస్థలు భారత్ మార్కెట్లోనే స్థానికంగా తమకు కావాల్సిన వస్తువులను ఇక్కడ ఉత్పత్తి చేయించుకుని ఇతర మార్కెట్లలో విక్రయిస్తున్నాయని అన్నారు. కాబట్టి ట్రంప్‌తో పాటు పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక వ్యాపార ధోరణులకు భారత్ భయపడాల్సిన అవసరం లేదు. తాను మాత్రం రక్షణాత్మక వ్యాపార ధోరణులకు వ్యతిరేకమని.. గ్లోబల్ మార్కెట్లో పోటీకే తాను ఇష్టపడతానన్నారు. మొత్తానికి ట్రంప్ వాణిజ్య యుద్ధం పిలుపులో అంతిమ భారత్‌దే విజయమని ఆనంద్ మహీంద్రా ధీమాతో చెప్పారు.



భారత్‌పై ట్రంప్ మళ్లీ అక్కసు

• పరస్పర పన్ను విధానం దిశగా ట్రంప్ • స్టీల్, అల్యూమినియంపై కూడా... • ఎంత టాక్స్ విధిస్తే.. మేమూ అంతే వేస్తాం • వాణిజ్య పరమైన ఇబ్బందులకు చెక్ • చైనా మాకు మిత్రదేశమే: డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ భారత్, చైనాలపై మరోసారి అక్కసును వెళ్లగక్కారు. అమెరికా టారిఫ్‌తో సరిసమానంగా సుంకం అమలు చేయకపోతే తాము భారత్, చైనాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాన్ని విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో పాటు చైనా పై కూడా ఈ విధానం అమలుకు చేస్తామంటున్నారు. భారత్‌లో విక్రయించే అమెరికాలో తయారు చేసే హార్లీ డేవిడ్ సన్ స్పోర్ట్స్‌బైక్‌లపై విధించే 50 శాతం పన్ను విషయమై ఇటీవల కాలంలో ట్రంప్ పలుమార్లు ప్రస్తావించారు. భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వాహనాలపై మాత్రం తమ దేశం ఎలాంటి పన్ను విధించడం లేదు. అలాంటిది అమెరికా బైక్‌లు హార్లీ డేవిడ్ సన్‌పై మాత్రం భారత్ ఎందుకు 50శాతం పన్ను విధిస్తోందని ప్రశ్నించారు. ఇక పై తాము కూడా పరస్పర పన్ను విధిస్తామని స్పష్టం చేశారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై చైనా 25 శాతం పన్ను విధిస్తే.. భారత్ 75శాతం పన్ను విధిస్తుంటే తాము చైనా, భారత్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై ఎలాంటి పన్ను విధించడం లేదని ట్రంప్ అన్నారు. కెనడా, మెక్సికో తప్ప అన్ని దేశాలపై స్టీల్‌పై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం పన్ను విధిస్తాం అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒక దేశం 50 శాతం, ఇంకో దేశం 75 శాతం, మరో దేశం 25 శాతం ఇలా విధిస్తూ వెళ్తూన్నారని.. దీనికి ప్రత్యామ్నయంగా తాము అదే స్థాయిలో పన్ను విధిస్తాం. దీన్నే పరస్పర పన్ను అంటారు అని ట్రంప్ వ్యంగంగా వ్యాఖ్యానించారు. మాపై 50 శాతం పన్ను విధిస్తే.. మేమూ 50శాతం విధిస్తాం. అమెరికన్ కంపెనీలు ఎంత అయితే సవ్యంగా నడుచుకుంటున్నాయో.. అలా వేరే ఏ దేశం కూడా నడుచుకోవడం లేదు. పరిపాలనా సిబ్బంది పన్ను విధించేందుకు టారీఫ్‌లు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెల్సా చీఫ్ ఎలన్ ముస్క్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. అమెరికా కార్లపై చైనా 25 శాతం పన్ను విధిస్తున్నదని ట్రంప్ అంటున్నారు. చైనా నుంచి దిగుమతి చేసే వాహనాలపై అమెరికా మాత్రం 2.5 శాతం పన్ను విధిస్తున్నది. పరస్పర పన్ను విధానం తీసుకొస్తే.. ఏ దేశం మధ్య వాణిజ్యపరమైన ఇబ్బందులు రావని, సజావుగా వ్యాపారం జరుగుతుందని ట్రంప్ చెప్పారు. చైనా చాలా సార్లు స్టీల్, అల్యూమినియంపై విధించే పన్ను విషయమై ఒప్పందపరమైన సంతకాలు చేసుకుందని ట్రంప్ గుర్తు చేశారు. చైనాతో వాణిజ్యపరంగా ఎంతో అనుబంధం ఉంది. ఇక ముందు కూడా ఇలాగే కొనసాగుతుందని భావిస్తున్నాను. చైనాతో వాణిజ్యపరంగా ప్రతీ ఏడాది అమెరికా 500 బిలియన్ డాలర్లు నష్టపోతున్నది. దీని కోసం ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకున్నాం అని ట్రంప్ చెప్పుకొచ్చారు. నౌకల దిగుమతిని ఇకపై నిలిపివేయాలనుకుంటున్నాం. అమెరికా-చైనా మధ్య ఇదో పెద్ద డీల్. మేము చైనా వస్తువులను దేశంలో ఆహ్వానిస్తున్నాం. అది మాకు చాలా పెద్ద తలనొప్పిగా మారింది. నౌకల ద్వారా కూడా అమెరికా తీవ్రంగా నష్టపోతున్నది. చైనా అన్న, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అన్న, వారి వస్తువులు అన్నా మాకు గౌరవం ఉంది. ఇదిలా ఉండగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గత వారంలోనే గ్లోబల్ వాణిజ్య యుద్దానికి తెరలేపారు. ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి చేసుకొనే ఉక్కు, అల్యూమినయంపై వరుసగా 25 శాతం, పది శాతం సుంకం విధిస్తామని బాంబు పేల్చారు. ట్రంప్ ప్రకటన వెలువడిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లకు కుప్పకూలాయి. తాజా మరోసారి ఇలాంటి ప్రకటన ట్రంప్ చేయడంతో సోమవారం నాడు ప్రారంభమయ్యే స్టాక్ మార్కెట్లపై ఎలాంటి ప్రభావం చూపుతోందని ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు.

రూ. 13వేల కోట్ల డివిడెండ్ ఇవ్వండి

• ఆర్‌బీఐతో ఆర్థిక మంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ : కేంద్రప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి అదనంగా రూ.13వేల కోట్ల డివిడెండ్ కోరుతున్నట్లు ప్రభుత్వం గురువారం నాడు కోరింది గతంలో ఆర్‌బీఐ రూ.60,659 కోట్లు ప్రభుత్వానికి బదలీ చేసిందని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ సీ గార్గ్ చెప్పారు. సెంట్రల్ బ్యాంకు లేదా ఆర్‌బీఐ నుంచి మరి కొంత డివిడెండ్ వస్తుందని ప్రభుత్వం ఆశిస్తోందన్నారు. గత ఏడాది ఆగస్టులో ఆర్‌బీఐ జూన్ 2017తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.30,659కోట్ల డివిడెండ్ చెల్లించింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.65,876 కోట్లు చెల్లించింది. వాటితో పోల్చుకుంటే సగం కంటే కాస్తా తగ్గినట్లే. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పొన్ రాధాకృష్ణన్‌కు లోకసభలో అదనంగా రూ.13,000 కోట్లు ఆర్‌బీఐ నుంచి కోరినట్లు తెలిపారు. మలేగాం కమిటి సిఫారసుల మేరకు అదనంగా నిధులను ఆర్‌బీఐ నుంచి ప్రభుత్వం కోరుతోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థికపరిస్థితి ఎలా ఉందంటే ద్రవ్యలోటు జీడీపీలో 3.5శాతానికి పెరిగే అవకాశాలున్నా యి.. అంతకు ముందు ద్రవ్యలోటు 3.2 శాతానికి పరిమతం అవుతుందని ఆశించిన ఇది మరింత పెరగడంతో ప్రభుత్వం ఆర్‌బీఐ నుంచి అదనపు డివిడెండ్‌ను కోరా ల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా ఆర్‌బీఐ చట్టం 1394 ప్రకారం ఆర్‌బీఐ ప్రభుత్వానికి తమ వద్ద ఉన్న అదనపు నిధులు బదలీ చేయాల్సి ఉంటుంది. అయితే ఆర్‌బీఐ మొండి బకాయిలు, ఆస్తుల తరుగుదల, ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత చెల్లించాల్సిన బకాయిలు. ఇతర చెల్లింపులు ఏవైనా చెల్లించాల్సి ఉంటే వాటిని చెల్లించిన తర్వాత మిగిలిన నిధులను ఆర్‌బీఐకి బదలాయించాల్సి ఉంటుంది.

ఫోక్స్ వ్యాగెన్1.0 లీటర్ ఇంజిన్ పోలో ధర రూ. 5,41,800

• 1.2 లీటర్ ఇంజిన్లకు స్వస్తి

న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన ఆటో దిగ్గజం ఫోక్స్ వ్యాగెన్ శుక్రవారం నాడు కొత్త వెర్షన్ హెచ్‌బ్యాక్ పోలో 1.0 లీటర్ ఎంపీఐ ఇంజిన్‌ను మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.5,41,800గా నిర్ణయించింది. ప్రారంభంలో ఈ మోడల్‌కు మంచి ప్రజాదరణ లభించింది. కాగా ఫోక్స్ వ్యాగెన్ 1.2 లీటర్ ఎంపీఐ ఇంజిన్‌లను పూర్తిగా నిలిపివేసి దాని స్థానంలో 1.0 లీటర్ ఇంజిన్ కార్లను తీసుకువస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. 1.2 లీటర్ ఇంజిన్ కారు విషయానికి వస్తే పీక్ పవర్ 56 కెవీ టార్క్ 95 ఎన్ఎండి ఉండేది. కాగా కొత్తగా మార్కెట్లో విడుదల చేసిన ఈ కారుతో మళ్లీ తమ స్థానాన్ని పదిలపర్చుకుంటామని తెలిపింది. భారత్ మార్కెట్ విషయానికి వస్తే కస్టమర్లకు వివిధ రకాల మోడల్స్‌ను అందుబాటులో ఉంచుతామని.. కస్టమర్లు తమకు నచ్చిన వాటిని తమ అవసరాలకు తగ్గట్లు కారు మోడల్‌ను ఎంపికి చేసుకోవచ్చునని ఫోక్స్‌వ్యాగెన్ ప్యాసింజర్ కార్స్ ఇండియా డైరెక్టర్ స్టీఫెన్ నాప్ చెప్పారు. కొత్త పోలో లీటరుకు 18.78 కిలోమీటర్ల ఇంధన సామర్థ్యం ఇస్తుందని ప్రకటించింది. కాగా భారత్ మార్కెట్లో ఫోక్స్‌వ్యాగెన్ పోలో, వెంటో, జెట్టా, పాస్సాట్, టూరేజీలు విక్రయిస్తోంది.

అత్యుత్తమ దేశీయ ఎయిర్‌లైన్‌గా స్పైస్‌జెట్ ఎంపిక



హైదరాబాద్ : అత్యుత్తమ దేశీయ ఎయిర్‌లైన్‌గా స్పెస్‌జెట్ ఎంపిక అయ్యింది. పౌరవిమానయాన మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ఫిక్కీలు సంయుక్తంగా ప్రతిష్టాత్మకమైన వింగ్స్ ఇండియా నిర్వహిస్తోంది. విమానయానరంగంలో మెరుగైన పనితీరును కనిపించిన సంస్థకు అవార్డుకు ఎంపిక చేస్తుంది. గురువారం నాడు ఇక్కడ జరిగిన వింగ్స్ ఇండియా 2018లో ఈ అవార్డు కార్యక్రమం జరిగింది. ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే వింగ్స్ ఇండియా కార్యక్రమంగా మార్చి 8 నుంచి 11 వరకు జరుగుతుంది. ఈ సారి ప్రధాన అంశం 'గ్లోబల్ ఏవియేషన్ హబ్'గా నిర్ణయించింది. కాగా ఈ అవార్డుకు న్యాయనిర్ణేతలుగా మాజీ పౌర విమానయాన కార్యదర్శి, ప్రధాన ఎలక్షన్ కమిషనర్ నసీం జైదీలు విజేతలను ఎంపిక చేశారు. కాగా స్పైస్‌జట్ తరపున ఈ అవార్డును అజయ్‌సింగ్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ స్వీకరించారు. ఈ అవార్డును స్వీకరించినందుకు గర్వంగా ఉందన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి కష్టపడి పనిచేసినందుకు దక్కిన గౌరవంఅని ఆయన అన్నారు. కంపెనీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ఈ అవార్డులో భాగం ఉందన్నారు. నష్టాల్లో కూరుకుపోయిన కంపెనీని వరుసగా గత 12 త్రైమాసికాల నుంచి లాభాల్లో నడిపిస్తున్నామన్నారు. వరుసగా గత 34 నెలల నుంచి అత్యుత్తమ పనితీరును కనబరిచామని ఆయన అన్నారు.

ఎంబ్రార్‌స్ పుస్తకాల్లో ఎయిర్ కోస్టా 300కోట్ల డాలర్ల ఆర్డర్

హైదరాబాద్: బ్రెజిల్‌కు చెందిన విమానాలు తయారు చేసే ఎంబ్రార్‌స్ ఎస్.. తమ ఖాతా పుస్తకాల్లో ప్రస్తుతం సర్వీసులు నిలిపివేసిన ఎయిర్‌కోస్టా 50 విమానాల ఆర్డర్ అలానే ఉందని, వీటి విలువ 300 కోట్ల డాలర్లని తెలిపింది. ఈ విమా నాలపై ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. అదే సమ యంలో ఆర్డర్ రద్దు చేసే విషయం కూడా ఆలోచించలేదని తెలిపింది. ఎయిర్‌కోస్టా ఆర్డర్లు మాత్రం తమ ఖాతాపుస్తకా ల్లోంచి తీసేవేయలేదని దీనిపై కంపెనీ తమతో చర్చలు జరిపితే తర్వాత పరిస్థితి ఏమిటనేది తాను స్పష్టం చేస్తానని ఎంబ్రాయర్ కమర్షియల్ వైస్‌ప్రెసిడెంట్ (ఆసియా -పసిఫిక్) సీసర్ పెరి రియా ఇక్కడ జరుగుతున్న వింగ్స్ ఇండియా 2018లో పాల్గొనడానికి వచ్చిన ఆయన చెప్పారు.ప్రస్తుతానికి తాము చేయగలిగింది ఏమీ లేదు. ఎయిర్ కోస్టాతో సంప్రదింపులు జరుపుతు న్నామని అన్నారు. ఇక ఎయిర్‌కోస్టా విషయానికి వస్తే ఫిబ్రవరి 2014లో 25ఈ190-ఈ2ఎస్, 25ఈ195 ఈ2 ఎస్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఖచ్చితంగా కొనుగోలు చేస్తామని ఒప్పందం కుదుర్చుకుంది.

మహావీర్ గ్రూప్ మూడురోజుల కార్ ఫెస్ట్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కార్ల విక్రయంలో గడచిన ముప్పైసంవత్సరాలుగా ప్రత్యేకతను నిలుపుకున్న మహావీర్ గ్రూప్ మూడు రోజుల కార్ ఫెస్ట్‌ను శుక్రవారం ప్రారంభించింది. బంజారాహిల్స్ రోడ్‌నంబర్ 1లోని బంజారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ ఫెస్ట్‌లో కొత్త కార్ల ప్రదర్శన, విక్రయంతో పాటు తమ వద్ద కొనుగోలు చేసిన కార్లకు ఉచిత మెకానిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని చైర్మన్ యశ్వంత్ జబాక్ తెలిపారు. ఈ సంవర్భంగా 10 సంవత్సరాల నుంచి సంస్థలో కొనుగోలు చేసిన కార్లు, ద్విచక్ర వాహనాల మరమ్మత్తులు, విడి భాగాలపై డిస్కౌంట్ ఆఫర్లను కూడా అందిస్తున్నామన్నారు. అదే విధంగా కొత్త కార్లను కొనుగోలు చేసే వారికి ఇన్సూరెన్స్ ప్రీమియంను చెల్లించనున్నామని చెప్పారు. కస్టమర్లకు కూడా రక్తపోటు, మధుమేహ పరీక్షలను ఉచితంగా నిర్వహించాలని నిర్ణయించామని, నిష్ణాతులైన డాక్టర్ల బృందంతో పరీక్షలు చేయిస్తున్నామని చెప్పారు. కస్టమర్లే మాకు ఆస్తులని, వారి సంక్షేమమే మాకు ధ్యేయమన్న ఉద్దేశ్యంతో ఈ మూడు రోజుల పెస్ట్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



ఏఐలో పెట్టుబడుల ఉపసంహరణ

• డిసెంబర్ చివరి నాటికి
• ఉడాన్ ప్లాట్‌ఫాంకు మంచి స్పందన
• కార్గో విస్తరణకు ఎన్నో అవకాశాలు
• కేంద్ర విమానయానశాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఏడాది డిసెంబర్ చివరి నాటికి ఎయిర్ ఇండియాలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుందని కేంద్ర పౌర విమానయానశాఖ సహాయమంత్రి జయంత్ సిన్హా చెప్పారు. దీనికి సంబంధించిన కసరత్తు ప్రారంభించామని, త్వరలో దీనిపై స్పష్టమైన అవగాహన వస్తుందన్నారు.

కేంద్రం ప్రతిపాదించిన ఉడాన్ ప్లాట్‌ఫాంకు మంచి స్పందన వస్తుందన్నారు. గౌహతి నుంచి ఆగ్నేయ ఆసియా దేశాలకు విమాన సర్వీసులు నడిపేందుకు కొన్ని కంపెనీలు ముందుకు వచ్చాయని దీనికి రాష్ట్రప్రభుత్వం కూడా తగిన సహకారాలు అందిస్తుందన్నారు. శ్రీనగర్‌తో పాటు మరికొన్ని చిన్న చిన్న నగరాల నుంచి కూడా విమానాలు నడిపేందుకు ప్రైవేటు సంస్థలు ముందుకువచ్చాయని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో జరుగుతున్న వింగ్స్ ఇండియా ఎగ్జిబిషన్‌ను మంత్రి సందర్శించారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విమాన సంస్థల స్టాల్స్‌ను కేంద్ర మంత్రి సందర్శించారు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, విమానయానశాఖ రక్షణ అంశానికై అధిక ప్రాధాన్యత ఇస్తుందని దీనికి ప్రపంచ ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు.

అంతకుముందు వింగ్స్ ఇండియాలో పాల్గొన్న ఎయిర్‌కార్గో ఇండస్ట్రీ ప్రతినిధులతో కేంద్రమంత్రి సమావేశం అయ్యారు. ఎయిర్‌కార్గో రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థలో పౌర విమాన పరిశ్రమలాగ ప్రాధాన్యతతో విస్తరిస్తుందని ఆయన అన్నారు. ఎయిర్‌కార్గోను ప్రపంచస్థాయి పరిశ్రమలా తీర్చిదిద్దాల్సి ఉందని, దీనికి ప్రభుత్వం సదుపాయకల్పనలో పాల్గొంటుందని చెప్పారు. విధానాల రూపకల్పన, నియంత్రణలోనే జోక్యం చేసుకుంటుందని చెప్పారు. ప్రైవేటు సంస్థలు తమ పెట్టుబడులు, గమ్యాలు, వ్యాపారాలను నిర్దేశించుకోవాలని జయంత్ సిన్హా సూచించారు. కార్గో రంగం యేటా 15శాతం పెరుగుతుందని, యేటా 3.7లక్షల టన్నుల వస్తువులను రవాణా చేస్తుందని ఆయన చెప్పారు. ఇందులో ముఖ్యంగా ఆహార వ్యవసాయ, ఫార్మా, లెదర్, టెక్స్‌టైల్స్ ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా భారత్, ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ(ఐఏటీఏ)ల మధ్య స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక అవగాహన కుదుర్చుకున్నారు.

అలాగే కార్గో రవాణాను సులభతరం చేసేందుకు రెండు ఈ-ఫ్రైట్ పోర్టల్స్‌ను ఆవిష్క రించారు. ఇందులో ఒక పోర్టల్ ప్రపంచంలోనే మొదటిగా ఉంటుంది. ఎయిర్‌పోర్టులలో 120రోజులకు మించి కార్గో నిలిచిపోతే దానిని తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వ క్యాబినేట్ సెక్రటరీ చైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని వింగ్స్ ఇండియా సమావేశంలో నిర్ణయించారు. దీని వలన విమానశ్రయాల్లో కార్గో విమానాలను ఎప్పటికప్పుడు తరలించి కొత్తవాటికి అవకాశం కల్పించేందుకు వీలవుతుంది. ప్రస్తుతం 60శాతం ఎయిర్‌కార్గో కేవలం 10దేశీయ అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ ద్వారా, దేశంలోని 10 ప్రధాన ఎయిర్‌ఫోర్స్ నుంచి సాగుతుంది. అయితే ప్రాంతీయ ఎయిర్‌పోర్ట్స్‌లో కూడా ఎయిర్‌కార్గో సేవలు విస్తరించేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రౌండ్‌టేబుల్ సమావేశం సందర్భంగా వ్యవసాయ, ఫుట్‌పాత్‌లు, హెచ్‌వోడె వలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ డీకే.సింగ్, ఫార్మాఎక్స్‌పోర్ట్స్ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ రవి ఉదయభాస్కర్, ఎక్స్‌ప్రెస్ ఇండస్ట్రీ కౌన్సిల్, ఆన్ ఈకామర్స్ సీవోవో విజయ్‌కుమార్ తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఇండస్ట్రీకి సంబంధించిన అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.



మీడియాతో ఎయిర్‌బస్ ప్రతినిధులు



బేగంపేట్ ఎయిర్‌పోర్టులో వింగ్స్ ఇండియా ఎగ్జిబిషన్‌లో హెలికాప్టర్ ప్రదర్శన

క్లబ్ వన్ ఎయిర్ చేతికి మరో ఫాల్కన్-2000 విమానం

• సీఈఓ రాజన్ మెహ్రా

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కార్పోరేట్ వర్గాలకు ఛార్టర్ ఫ్లైట్ ఆపరేటర్‌గా పేరుగాంచిన క్లబ్ వన్ ఎయిర్ ఏవియేషన్ కంపెనీ మరో ఫాల్కన్ 2000 ఎయిర్‌క్రాఫ్ట్ సమకూర్చుకోనుంది. ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్‌ఫాల్కన్ బిజినెస్ తరగతికి చెందిన జెట్ విమానం కార్పోరేట్ వర్గానికి, ప్రత్యేక ప్రయాణాలు చేసే గ్రూపులకు సేవలందిస్తుంది. డస్సాల్ట్ సంస్థకు చెందిన ఫాల్కన్ విమానాల పనితీరు, కార్యాచరణ, ఖర్చు సామర్థ్యాన్ని పరిగణలోనికి తీసుకుని కొత్త విమానాన్ని ఆ సంస్థ నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు క్లబ్ వన్ ఎయిర్ సీఈవో రాజన్ మెహ్రా శుక్రవారం విలేకరుల సమావేశంలో చెప్పారు. ప్రస్తుతం క్లబ్ వన్ ఎయిర్ సంస్థకు 10ఆధునిక జెట్ విమానాలు ఉండగా ఇందులో నాలుగు ఫాల్కన్ 2000లు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ ఫిక్కీ ఆధ్వర్యంలో జరుగుతున్న వింగ్స్ ఇండియా కార్యక్రమంలో బెస్ట్ జనరల్ ఏవియేషన్ కంపెనీగా అవార్డు పొందిందని రాజన్ మెహ్రా తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి రాజీవ్ నారాయణ్ చౌబే చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నామని ఆయన తెలిపారు. నిరంతర విజయాలు తమ సంస్థ అత్యుత్తమ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు.



కొత్త పార్టీపై వారం తర్వాత మాట్లాడుతా

● తెలంగాణ జేఏసీ ఛైర్మన్ కోదండరాం

తాండూరు టౌన్, ప్రభన్యూస్ : వారం రోజుల్లో కొత్త పార్టీ విధి విధానాలపై మాట్లాడుతానని తెలంగాణ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన సంక్షోభంలో కంది రైతాంగం చర్చా వేదికకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. వారం రోజుల్లో కొత్త పార్టీ విధి విధానాలపై స్పష్టత ఇస్తామని పేర్కొన్నారు. పొత్తుల విషయంలో కూడా అప్పుడే వెల్లడిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మూలమైన మిలియన్ మార్చ్ ఉద్యమంపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన జేఏసీ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పథకాలపై ప్రచారం పెంచండి

● సమాచార కమిషనర్ అర్విందకుమార్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయడంలో సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈ శాఖలోని వివిధ స్థాయిల అధికారులు, ప్రభుత్వ పథకాల ప్రచారంలో సోషల్ మీడియా వినియోగంపై ఐటీ శాఖ డిజిటల్ మీడియా సహకారంపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రతిష్టాత్మక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వచ్చిన సానుకూల మార్పులు, అభివృద్ధికి సంబంధించి అనుకూల వార్తలు వచ్చేలా ప్రత్యేకంగా కథనాలను మీడియాకు అందించేలా పనిచేయాలని ఆయన ఆదేశించారు. సంక్షేమ కార్యక్రమాల ప్రచారంలో సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ టీం వర్క్‌తో పనిచేసి శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, కేసీఆర్ కిట్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, మున్సిపాలిటీలలో అమలవుతున్న అర్బన్ పథకాలువంటికార్యక్రమాల ద్వారా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక వార్తా కథనాలు మీడియాకు అందించాలన్నారు. ప్రతీ జిల్లానుండి నెలకు కనీసం మూడు పాజిటివ్ కథనాలను పంపించాలని కమిషనర్ ఆదేశించారు.

మహిళా రక్షణకు పదునైన చట్టాలవసరం

● మహిళా కమిషన్ ఛైర్మన్ త్రిపురాన వెంకటరత్నం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మహిళల రక్షణ కోసం మరింత పదునైన చట్టాలు రావాల్సిన అవసరం ఉందని మహిళా కమిషన్ ఛైర్మన్ త్రిపురాన వెంకటరత్నం అభిప్రాయపడ్డారు. బషీరాబాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరుపుకుంటున్నా ఏదో వెలితి మాత్రం కనిపిస్తుందన్నారు. మహిళల సమస్యల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఏ పార్టీ కూడా ఈ విషయమై స్పందించడం లేదన్నారు. 200 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మావోయిస్టుల బంద్ పాక్షికం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఛత్తీస్‌గఢ్ ఎదురు కాల్పులకు నిరసనగా ఐదు రాష్ట్రాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. తెలంగాణ, ఏపీ, ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బంద్‌కు పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టుల బంద్ పిలుపు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విస్తృతస్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లికి మారుమూల ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం, కన్నాయగూడెం మండలాలు ఛత్తీస్‌గఢ్‌కు సమీపాన ఉండటంతో బంద్ ప్రభావం పాక్షికంగా ఉంది.

హైకోర్టు ఉత్తర్వులంటే లెక్కలేదా?

● అదనపు కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నల్గొండ జిల్లాలోని ఓ మత్స్యకారుల సహకార సంఘానికి కోర్టు ఆదేశాల మేరకు సకాలంలో ఎన్నికలు నిర్వహించనందుకు ఎన్నికల అదనపు కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులంటే ఓ జోక్ అయిపోయిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లుగా పేర్కొన్న హైకోర్టు తెలంగాణ సహకార సంఘం చట్ట ప్రకారం ఎన్నికల అధికారి జి.శ్రీనివాసరావుకు రెండు నెలల జైలు శిక్ష విధించింది. తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు దాఖలు చేసేందుకు వీలుగా తీర్పు అమలును మూడు వారాలపాటు నిలుపుదల చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఈ మేరకు తీర్పును వెలువరించింది.

దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేశాం

● హైకోర్టుకు నివేదించిన టీ ఏజీ

కోర్టులను ఆశ్రయించిన పిటిషనర్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలంగాణ హోంశాఖ తరపున తెలంగాణ అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు విన్నవించారు. దాడి ఘటనకు సంబంధించిన కేసు దర్యాప్తును సీసీఎస్ పోలీసులకు అప్పగించాలని హైకోర్టు తెలంగాణ హోంశాఖను ఆదేశించింది. హైదరాబాద్ సిద్ధిఅంబర్ బజార్, మహబూబ్ గంజ్ ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, వ్యాపారాలు చేస్తున్నారని పేర్కొంటూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషనర్ లక్ష్మీనివాస్ అగర్వాల్ కున్న ముప్పు గురించి సీనియర్ పోలీసు అధికారితో పరిశీలన చేయించాలని కూడా హైకోర్టు స్పష్టం చేసింది. దాడికి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను సీల్డ్ కవరులో భద్రపరిచి కోర్టుకు అందుబాటులో ఉంచాలని హైకోర్టు తేల్చి చెప్పింది. పిటిషనర్ తన ప్రాణాలకు హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తదుపరి విచారణ 20కి వాయిదా వేసింది.

ప్రజలను మోసగిస్తున్న కేసీఆర్: బీజేపీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకు, వారి దృష్టిని మరల్చేందుకే సిఎం కేసీఆర్ పూటకో మాట మాట్లాడుతున్నాడని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ మండిపడ్డారు. త్రిపుర ఎన్నికల ఫలితాల తరువాత కేసీఆర్‌కు భాజపా అంటే భయం పట్టుకుందని అందుకే థర్డ్‌ఫ్రంట్, రిజర్వేషన్లు అంటూ కొత్త నాటకాలకు తెరతీశాడని విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం రిజర్వే,న్లు చెల్లవని హైకోర్టు మూడుసార్లు మొట్టికాయలు వేసినా....ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ అదే మాట మాట్లాడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర మీడియా కన్వీనరక్ సుధాకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

18న ఏపీ సెట్-2018 నోటిఫికేషన్

విశాఖ, ప్రభ న్యూస్: ఏపీసెట్ ప్రవేశ పరీక్షకు మార్చి 18న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఏపీసెట్ 2018 ఛైర్మన్, ఏయూ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏపీసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోందని, ఈ ఏడాది కూడా ఏపీసెట్ నిర్వహణకు ఉన్నత విద్యాశాఖ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏపీసెట్ నోటిఫికేషన్ మార్చి 18న ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసేందుకు మార్చి 26, ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మే 2వతేదీ నాటికి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. జూన్ 6 వరకూ 5 వేలు అపరాధ రుసుంతో దరఖాస్తులు చేసుకోవచ్చు. జులై 1న ఏపీసెట్ ప్రవేశ పరీక్ష, రాష్ట్రవ్యాప్తంగా ఆరు రీజినల్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

బాబుకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం: బొత్స

హైదరాబాద్,ఆంధప్రభ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాలకంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం అని వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో బొత్స మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను టీడీపీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎన్నో చేసిందని చెప్పిన సుజనా చౌదరి మంత్రిపదవి నుంచి తప్పుకోగానే మాట మార్చి కేంద్రం ఏమీ ఇవ్వలేదనటం ఆశ్చర్యంగా ఉందన్నారు. కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ 2016లో ఏమి చెప్పారో ఇప్పుడూ అదే చెప్పారన్నారు. అనాడు జైట్లీ చెప్పిన అంశాలను స్వాగతించిన సీఎం ఇప్పుడు ఎన్నికల సమయం కాబట్టి మరోలా స్పందిస్తున్నారన్నారు.

మరోసారి 'మిలియన్ మార్చ్' మంట

● ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటామంటున్న జేఏసీ, వామపక్షాలు
● అడ్డుకుంటామన్న పోలీసులు ● ఎవరి ఏర్పాట్లలో వారు నిమగ్నం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏడేళ్ళ క్రితం జరిగిన మిలియన్ మార్చ్ ఇప్పుడు తెలంగాణను వేడెక్కిస్తోంది. అప్పుడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరుగగా ఇప్పుడు స్వరాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను ఎండగట్టడంతో పాటు నాటి పోరాట స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసుకునేందుకు జరుపుకునేందుకు కొన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, తెలంగాణ జెఏసి నేతలు సిద్ధమవుతున్నాయి. నాడు జరిగిన మార్చ్‌లో ట్యాంక్‌బండ్‌పై విధ్వంసకాండ భయానక వాతావరణాన్ని సృష్టించింది. మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా ఉండేందుకు నేటి మార్చ్‌కు ప్రస్తుత ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఇక్కడే పాలకులు, పాలితుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. గతంలో జరిగిన మిలియన్ మార్చ్‌లో సంఘ విద్రోహకర శక్తులు చొరబడ్డాయని, ఫలితంగా ట్యాంక్‌బండ్‌పై ఉన్న మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడంతో పాటు ప్రైవేట్ ఆస్తులపై దాడులు జరిగాయని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. తాజాగా మిలియన్ మార్చ్ స్ఫూర్తి కమిటీ శనివారం జరపతలపెట్టిన కార్యక్రమంలోనూ సంఘ విద్రోహకర శక్తులు చొరబడే అవకాశాలున్నాయన్న సమాచారంతో పోలీసులు అనుమతి నిరాకరించారు. పరాయి పాలనలో అనుమతులు లేకుండా కార్యక్రమం నిర్వహించిన తమకు స్వరాష్ట్రంలో అనుమతి నిరాకరించడం ఏమిటని స్ఫూర్తి కమిటీ అసహనం వ్యక్తం చేస్తోంది. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం శనివారం ట్యాంక్‌బండ్‌ను ఆక్యుపై చేస్తామని ప్రకటించింది. టి జెఏసి, కమ్యూనిస్టు పార్టీలతో పాటు పలు ప్రజా సంఘాలు ఈ మార్చ్‌కు సమాయాత్తం అవుతున్నాయి.

జోరందుకున్న అరెస్టులు

మిలియన్ మార్చ్ స్ఫూర్తి కమిటీ పిలుపునకు అనుమతి లేదని తేల్చి చెప్పిన పోలీసులు ట్యాంక్‌బండ్‌తో పాటు పరిసర ప్రాంతాలను తమ అదుపులోకి తీసుకున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్‌తో పాటు హుసేన్ సాగర్ పరిసర ప్రాంతాలలో పోలీసు బందోబస్తును పటిష్టం చేశారు. మరో పక్క స్ఫూర్తి కమిటీ పిలుపులో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్న వారిని పోలీసులు ఎక్కడికక్కడే నిలువరిస్తున్నారు. పలు జిల్లాలలో ముందస్తుగా అరెస్టులను ప్రారంభించారు. టిజెఏసి నేతలతో పాటు హైదరాబాద్ వెళ్ళేందుకు సన్నద్ధమవుతున్న వారిని గుర్తించి అరెస్టులు చేస్తున్నారు. చాలా చోట్ల నేతలను హౌస్ అరెస్టు చేశారు. పోలీసుల చర్యలను పసిగట్టిన కొంత మంది అజ్ఞాతంలోకి వెళ్ళారు. కనిపించకుండా పోయిన వారికోసం పోలీసులు ఆరా తీయడం ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్‌కు చెందిన దాదాపు 300 మందిని జిల్లాలలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని, వారందరినీ వెంటనే విడుదల చేయాలని పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు.

మండిపడ్డ వామపక్ష, ప్రజా సంఘాల నేతలు

శనివారం ట్యాంక్‌బండ్‌పై నిర్వహించతలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించడంపై వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, టిజెఏసి నేతలు మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లా వెంకట్‌రెడ్డి (సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), జి. వెంకట్‌రెడ్డి (టిజెఏసి అధికార ప్రతినిధి), కె. గోవర్ధన్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), రవిచందర్ (ప్రజాఫ్రంట్), పోటు రంగా రావు (సిపిఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర కార్య దర్శి), మల్లేపల్లి ఆదిరెడ్డి (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), ఝాన్సీ (పిఓడబ్ల్యు), దయానంద్ (ఫార్వర్డ్ బ్లాక్) తదితరులు మాట్లాడుతూ, ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం ట్యాంక్‌బండ్‌పై కార్యక్రమం జరిపి తీరుతామని స్పష్టం చేశారు. గతంలో నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో విధ్వంసం చెలరేగినందున ఆ కార్యక్రమానికి అనుమతించడం లేదని పోలీసులు పేర్కొనడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. అంటే గతంలో చేసిన మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె తదితర ఆందోళనలన్నీ చట్ట వ్యతిరేకమని ప్రభుత్వం భావిస్తుందా చెప్పాలని వారు నిలదీశారు. ట్యాంక్‌బండ్‌కు వేలాదిగా తరలి రావాలని, జిల్లాలలో తెలంగాణ అమర వీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ఆంక్షలు

మిలియన్ మార్చ్‌కు అనుమతి నిరాకరించిన పోలీసులు శనివారం ఉదయం గం. 11 నుంచి సాయంత్రం గం. 5 వరకు ట్యాంక్‌బండ్‌ను మూసి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మార్గంలో వెళ్ళే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరారు.

MANAPPURAM FINANCE LTD. | **వేలం నోటీసు**

CIN-L65910KL1992PLC006623
IV/470A (old) W638A(New), Manappuram House, Valapad, Thrissur, Kerala - 680 567.

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవారికి ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 28.03.2018 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. [illegible] ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

[illegible]

పైన తెలియజేయబడిన వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు ఈ క్రింది వాటిని సమర్పించవలసి ఉంటుంది : [illegible] రూ. 25,000/- లేదా రిజర్వు ధరలో 2% [illegible] మరిన్ని వివరాలకు దయచేసి ఫోన్ నం. 09388404174 సంప్రదించగలరు.

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు కార్యాలయం, రంగారెడ్డి జిల్లా

ఫైల్ నెం.జి2/900/2018 తేది : 09-03-2018
గెజిట్ నెం. ఆర్.ఆర్.51 తేది : 09-03-2018

ఫారం-సి
(చట్టం యొక్క సెక్షన్ 11 క్రింద 10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు)
(రూల్ 6/12 చూడుడు)

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం / కలెక్టరు వారు ప్రజా ప్రయోజనార్థం అనగా ఎన్‌హెచ్ఏఐ కొరకు రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, ముర్తుజాగూడ గ్రామంలో మొత్తం ఎ.27-32గుం.ల భూమి అవసరమై ఉన్నదని భావించుచున్నారు.
కావున పైన తెలిపిన సదరు ప్రాజెక్టు నిమిత్తం రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం యొక్క ముర్తుజాగూడ గ్రామంలో ప్రామాణిక కొలత యొక్క ఎ.27-32గుం.ల కొద్దిగ ఎక్కువ లేదా తక్కువ భూమిని నోటిఫై చేయడం జరిగినది. స్వాధీనతకు ప్రతిపాదించిన దాని యొక్క వివరణాత్మక వివరం దిగువ తెలుపబడినది.

క్రమ సంఖ్య	సర్వే నెం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణ విస్తీర్ణం (ఎ.గుం.లలో)	ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సరిహద్దులు ఉ	తూ	ప	ద
1	285	పట్టా	మెట్ట	0-33	ప్రభుత్వ భూమి	గ్రామ సరిహద్దు చిలుకూరు	285	గ్రామ సరిహద్దు చిలుకూరు	321
2	321	పట్టా	మెట్ట	0-21	1. పర్వేజ్ కుమార్ జబక్ తండ్రి విమల్ చంద్ జబక్ 2. ముకేష్ మహేశ్వరి భర్త నవీన్ మహేశ్వరి	285	321	303	321
3	303	పట్టా	మెట్ట	1-11	1. ఇ. బుచ్చయ్య తండ్రి పర్వతాలు 2. విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి 3. పర్చూరి రాధ సక్కుభాయ్ భర్త వెంకట్ రావు 4. జి. రామరాజు తండ్రి సుబ్బరాజు 5. ఎస్ గోపాల కృష్ణ తండ్రి ఆది నారాయణ 6. జి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 7. ఇ. శివలాల్ యాదవ్ తండ్రి రాజ మల్లయ్య 8. ఇ. ప్రవీణ్ కుమార్ తండ్రి రాజ మల్లయ్య 9. ఇ. నవీన్ కుమార్ తండ్రి రాజ మల్లయ్య	303	321	302	303
4	302	పట్టా	మెట్ట	0-28.5	షేక్ అమీర్ తండ్రి మస్తాన్ అలీ	302	303	301	302
5	301	పట్టా	మెట్ట	0-25	షేక్ అమీర్ తండ్రి మస్తాన్ అలీ	301	302	299	301
6	290	పట్టా	మెట్ట	0-00.5	కుమ్మరి యాదయ్య తండ్రి గుండయ్య	290	301	290	299
7	300	పట్టా	మెట్ట	0-01	కుమ్మరి మణెమ్మ భర్త గుండయ్య	300	299	299	299
8	299	పట్టా	మెట్ట	0-35.5	కుమ్మరి పెంటయ్య తండ్రి గుండయ్య	300	301	299	298
9	298	పట్టా	మెట్ట	0-29	కుమ్మరి మణెమ్మ భర్త మల్లయ్య	299	301	294	రోడ్డు
10	294	పట్టా	మెట్ట	0-01	కె. పెంటయ్య తండ్రి గుండయ్య	294	298	రోడ్డు	రోడ్డు
11		పట్టా	మెట్ట	0-07	రోడ్డు	298	298	296	297
12	295	పట్టా	మెట్ట	0-01	సానియా మీర్జా టెన్నిస్ అకాడమీ	రోడ్డు	రోడ్డు	295	296
13	296	పట్టా	మెట్ట	0-34	మాసమోని మల్లయ్య తండ్రి భాసయ్య	295	297	296	282
14	297	పట్టా	మెట్ట	0-18	కుమ్మరి మణెమ్మ భర్త మల్లయ్య	రోడ్డు	297	296	297
15	282	పట్టా	మెట్ట	02-09	మన్నన్ ఖాన్	296	282	282	280
16	280	పట్టా	మెట్ట	0-09	మల్ల రెడ్డి బుజంగ రెడ్డి	282	280	257	280
17	280	పట్టా	మెట్ట	0-09	మండయ్ అక్షయ్ తండ్రి ఎం. రవి	282	280	257	280
18	256	పట్టా	మెట్ట	0-01	ఎస్.మల్లా రెడ్డి మరియు ఎస్. బుజంగ రెడ్డి అంజి రెడ్డి కొడుకులు	256	280	257	257
19	257	పట్టా	మెట్ట	01-00	ఒపి జలాన్, కనిత్ జలాన్, వికాన్ జలాన్	257	280	257	258
20	257	పట్టా	మెట్ట	0-01	వికాస్ జలాన్ తండ్రి ఓం ప్రకాష్ జలాన్	257	280	257	258
21	258	పట్టా	మెట్ట	0-01	ఓం ప్రకాశ్ జలాన్ తండ్రి సుహాఖరన్ జలాన్	257	258	258	258
22	258	పట్టా	మెట్ట	0-35.5	మండప రవి	257	258	258	258
23	259	పట్టా	మెట్ట	01-04	సామ చంద్రారెడ్డి తండ్రి పెద్ద అంజి రెడ్డి	258	259	221	260
24	260	పట్టా	మెట్ట	0-12	1.రామ మహిపాల్ తండ్రి మజ రొద్దీన్ 2. ఎస్. జందర్ రెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డి 3. సర్వాత్ ఫారూఖీ తండ్రి షాహిద్ ఫారూఖీ 4. ఎస్. వెంకట్ రెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డి	259	260	221	260
25	221	పట్టా	మెట్ట	01-11	స్వామి రెడ్డి, మల్లారెడ్డి, భుజంగ రెడ్డి	221	260	221	220
26	220	పట్టా	మెట్ట	0-03	స్వామిరెడ్డి	221	260	219	220
27	219	పట్టా	మెట్ట	0-34	మల్లారెడ్డి, భుజంగరెడ్డి	221	220	రోడ్డు	219
28	218	పట్టా	మెట్ట	0-01	స్వామిరెడ్డి	219	218	రోడ్డు	218
29	రోడ్డు	పట్టా	మెట్ట	0-07	రోడ్డు	రోడ్డు	219	223	రోడ్డు
30	223	పట్టా	మెట్ట	0-14	పొగాకు శివకుమార్, పొగాకు అంజయ్య, నరసింహ, సరిత	223	రోడ్డు	217	217
31	217	పట్టా	మెట్ట	0-21	రంగారెడ్డి	223	రోడ్డు	217	217
32	217	పట్టా	మెట్ట	0-29	పొగాకు శివకుమార్ & (7) ఇతరులు	217	217	217	208
33	217	పట్టా	మెట్ట	0-01	ఎస్.భూపాల్‌రెడ్డి, ఎస్.మాధవరెడ్డి	217	217	210	209
34	208	పట్టా	మెట్ట	0-10	సిహెచ్.పెంటారెడ్డి	217	208	209	208
35	209	పట్టా	మెట్ట	01-00	సిహెచ్.మదిరెడ్డి	217	208	210	209
36	210	పట్టా	మెట్ట	0-25	సిహెచ్.మోహన్‌రెడ్డి	210	209	211	177
37	179	పట్టా	మెట్ట	0-02.5	కె.బాల్‌రెడ్డి	177	179	177	179
38	178	పట్టా	మెట్ట	0-00.5	కె.నరసింహారెడ్డి	177	179	177	178
39	177	పట్టా	మెట్ట	0-18	కె.బాల్‌రెడ్డి	210	179	177	179
40	211	పట్టా	మెట్ట	0-01	చప్పిడి పెంటారెడ్డి తండ్రి బాల్‌రెడ్డి	211	210	177	177
41	177	పట్టా	మెట్ట	0-31	1.సయ్యద్ వాజుద్దీన్ తండ్రి ఎస్.జావెద్ 2. ఎస్.సాజుద్ది తండ్రి ఎస్.జావెద్ 3.కె.బాల్‌రెడ్డి తండ్రి అంజిరెడ్డి 4.ఎస్. వసియుద్దీన్ తండ్రి ఎస్.జావెద్	177	177	176	169
42	169	పట్టా	మెట్ట	0-00.5	1.సిహెచ్.మోహన్‌రెడ్డి తండ్రి నరసింహ రెడ్డి 2.కె.మణెమ్మ భర్త సాయిరెడ్డి 3.రుజ్ సలహుద్దీన్ తండ్రి సరుద్దీన్ 4.జాకీ అహ్మద్ తండ్రి షఫీ మహ్మద్	177	179	169	159
43	169	పట్టా	మెట్ట	0-15	కె.మణెమ్మ	177	169	170	169
44	176	పట్టా	మెట్ట	0-02.5	1.ఎస్.వాజుద్దీన్ తండ్రి ఎస్.జావెద్ 2.ఎస్.సాజుద్దీన్ తండ్రి ఎస్.జావెద్ 3.కె.బాల్‌రెడ్డి తండ్రి అంజిరెడ్డి 4.ఎస్. వసియుద్దీన్ తండ్రి ఎస్.జావెద్	176	177	170	159
45	170	పట్టా	మెట్ట	0-23	కె.నరసింహారెడ్డి	176	169	రోడ్డు	170
46	170	పట్టా	మెట్ట	0-04	కె.మణెమ్మ	176	169	రోడ్డు	170
47	170	పట్టా	మెట్ట	0-03	రోడ్డు	176	169	రోడ్డు	170
48	170	పట్టా	మెట్ట	0-24	1.కె.మణెమ్మ భర్త సాయిరెడ్డి 2.కె.నరసింహారెడ్డి తండ్రి చెన్నారెడ్డి	176	169	రోడ్డు	170
49	171	పట్టా	మెట్ట	0-22	1.సి.పద్మమ్మ భర్త సాయిరెడ్డి 2.సి.రాజేంద్రరెడ్డి తండ్రి సాయిరెడ్డి 3.సి.కృష్ణారెడ్డి తండ్రి చెన్నారెడ్డి 4.సి.నరసింహారెడ్డి తండ్రి చెన్నారెడ్డి	171	170	137	137
50	137	పట్టా	మెట్ట	2-08	శ్రీరాములు, ఆంజనేయులు, క్రిష్ణ, భూపాల్	177	171	136	137
51	137	పట్టా	మెట్ట	0-01	వెంచర్	177	171	136	137
52	136	పట్టా	మెట్ట	0-02	వెంచర్	136	137	136	136
53	136	పట్టా	మెట్ట	02-11	దర్శన్‌రెడ్డి	136	137	గ్రామ సరిహద్దు	36

సురంగల్

మొత్తం ఎ. 27-32 గుం.లు

చెట్లు	
రకం	లేవు
లేవు	లేవు

నిర్మాణములు	
రకం	లేవు
లేవు	లేవు

భూసేకరణలో పారదర్శకం, న్యాయబద్ధమైన నష్టపరిహారం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ యొక్క హక్కు సెక్షన్ 11 (1) క్రింద మరియు భూసేకరణలో పారదర్శకం, రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ప్రకారం సంబంధించిన వారందరికీ తెలియచేయడమైనది.

భూమి యొక్క ప్లాను జిల్లా కలెక్టర్ & రంగారెడ్డి జిల్లా వారి కార్యాలయములో ఏదేని పని దినమున కార్యాలయ వేళలయందు పరిశీలించుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్ -కమ్-సరియగు ప్రభుత్వం సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు పేర్కొన్నట్లుగా వారి పనిని సరిగా నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర పనులు అనగా భూమి సర్వే, ఏదేని భూమి యొక్క లెవెల్స్ చేపట్టుటకు, త్రవ్వుటకు లేదా సబ్‌సాయిల్ లోకి బోరు వేయుటకు మరియు ప్రవేశించుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ డివిజన్ మరియు అతని సిబ్బందికి అధికారం ఇచ్చియున్నారు.

చట్టం యొక్క సెక్షన్ 11 (4) క్రింద కలెక్టరు యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి అటువంటి భూములపై ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏవేని లావాదేవీ లేదా భూమి యొక్క ఏదేని లావాదేవీకి కారణం అగుటకు అనగా అమ్మకం / కొనుగోలు మొ॥/ లేదా ఏవేని తాకట్టు రుణభారాలను చేయరాదు.

సేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్ కొరకు ఆసక్తిగల/ప్రభావిత వ్యక్తులందరి నుండి క్లెయింలను జిల్లా కలెక్టర్/ అధీకృత అధికారి వారి సమక్షంలో చట్టం యొక్క సెక్షన్ క్రింద ఇవ్వబడిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (అరవై రోజులు) లోపు భూమిలో ఆసక్తిగల వ్యక్తులచే దాఖలు చేసుకోవచ్చును.

సం/- ఆర్‌డిఓ, చేవెళ్ళ   సం/- జాయింట్ కలెక్టర్, రంగారెడ్డి జిల్లా   సం/- జిల్లా కలెక్టర్, రంగారెడ్డి

గాంధీభవన్ ఓ సర్కస్ కంపెనీ

• ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాంగ్రెస్ నాయకుల గాంధీభవన్ ఒక సర్కస్ కంపెనీ అని, ఈ కంపెనీ ఆరా రోజులుగా తెలంగాణ జిల్లాల్లో బస్సు యాత్ర పేరుతో షోలు చేసి తిరిగి హైదరాబాద్‌కు చేరుకుందని తెరాస ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తెరాసఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి మాట్లాడుతూ, కాంగ్రెస్‌లో ఉన్న వారంతా తుపాకి రాములు, బఫూన్లు, పిట్టల దొరలేనన్నారు. బస్సుయాత్రకు ప్రజాదరణ లేదన్నారు. హైదరాబాద్ నుంచి వెంట తీసుకెళ్ళిన భజనపరులచే చప్పట్లు కొట్టించుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గిరిజనులకు, మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచడానికి తెరాస చిత్తశుద్ధితో కృషి చేస్తుండగా, వారికి రిజర్వేషన్లు వద్దని అనడం కాంగ్రెస్ దుర్మార్గ రాజకీయాలకు పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. ఈ రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగబద్ధమైన అడ్డంకులు కూడా లేవని ఆయన స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. మంత్రి ఈటెల రాజేందర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలని ఆయన తీవ్రంగా ఖండించారు. నీతిని యమం పాటించే రాజేందర్ నిప్పులుంటా మనిషి అని కర్నె అభివర్ణించారు.

బీసీల జోలికొస్తే తాటతీస్తాం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: బీసీల జోలికొస్తే తాటతీస్తామని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆల్టిమేటం విధించింది. అగ్రకుల అహంకారంతో బీసీ మంత్రి అయిన ఈటలను నోటికొచ్చి నట్టు తిట్టారని ఈటలను అన్న మాటలను మంత్రిని అన్నట్టుగా భావించడం లేదని, యావత్ బీసీ సమాజాన్ని అన్నట్టుగా భావిస్తున్నామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం ఆయన బీసీ భవన్‌లో సంఘం నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, జాజుల లింగం గౌడ్, నగేష్, శ్యాం కురుమ, అనంతశ్రీనివాస్‌గౌడ్, సతీష్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.

నిన్నగాక మొన్న కాంగ్రెస్‌లో చేరిన రేవంతర్‌రెడ్డి నోటికొచ్చినట్టు, ఇష్టానుసారం బీసీ మంత్రి ఈటల రాజేందర్‌పై మాట్లా డుతున్నారని మండిపడ్డారు. ఆయన మాటల్లో అగ్రకుల అహంకారం కొట్టిచ్చినట్టు కనపడుతోందన్నారు.

సింగరేణిలో సమ్మె నిషేధం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణిలో సమ్మెలు నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసర సర్వీసుల కింద సింగరేణిలో ఆరు నెలలపాటు ఎటువంటి సమ్మెలు చేయరాదని ప్రభుత్వం వెల్లడించింది. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

దేశ ఆర్థికాభివృద్ధి ఆశాజనకం

• ఆర్థిక నిపుణుల విశ్లేషణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశ ఆర్థికాభివృద్ధి ఆశాజనకంగా ఉండబోతుందని పలువురు ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. ఆర్థిక వృద్ధి రేటు ఏడు శాతం సాధించగలదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. సంస్కరణల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మూలాలు బలపడ్డాయన్నారు.

అంతర్జాతీయ సవాళ్లు, అంతర్గత సమస్యలను తట్టుకొనే శక్తి భారత ఆర్థిక వ్యవస్థకు ఉందన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థ కోసం దేశ రాజకీయాల్లో మౌలికమైన మార్పులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణాన్ని ఎప్పటికప్పుడు అదుపు చేయడంతో పాటుగా మార్కెట్ ఒడిదుడు కులను నిర్మాణాత్మకంగా విశ్లేషించవలసి ఉంటుందన్నారు. పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆర్థికాభివృద్ధికి దోహదపడే రంగాలను పర్యవేక్షించడం అత్యంత ప్రధానం అన్నారు. సంపద సామాన్యులకు చేరినప్పుడే ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతా యన్నారు. ప్రభుత్వాలు సహేతుకంగా పన్నుల వసూలు చేయడంతో పాటు అవకాశాలను మెరుగుపర్చవలసి ఉంటుందన్నారు. ఫిన్‌పాలిస్ నాలెడ్జ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ పై ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో ఆర్థిక విశ్లేషకులు మోహన్ గురుస్వామి, యూటీఐ గ్రూప్ అధ్యక్షులు వెట్రి సుబ్రమణ్యం, ఎస్‌బిహెచ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ శాంతాను ముఖర్జీ పాల్గొన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా మాజీ రెసిడెంట్ ఎడిటర్ కింగ్ షుక్ నాగ్ మోడరేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక వ్యవస్థ నాడు, నేడు, రేపు అనే అంశాలను విశ్లేషించారు. భారత ఆర్థిక వ్యవస్థ మూలాలు బలంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులు మాత్రమే 70 శాతానికి పైగా పెట్టుబడి మూల ధన రుణాలు ఇస్తున్నాయన్నారు.

బ్యాంకులు మధ్యతరహా పరిశ్రమలకు అధిక మొత్తంలో రుణాలు ఇవ్వడం ద్వారా ఉత్పాదకత పెరగడం, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత గానో దోహదపడే అవకాశం ఉందన్నారు. బడా పెట్టుబడిదారులు కొంత మందికే అధికరుణాలు అందుబాటులో ఉండటం వల్ల ఎగవేతలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. నిరర్థక ఆస్తులను కుదించు కోవడం, రుణాల ఎగవేతలను అరికట్టడంతో పాటు ఉపాధి, ఉత్పాదకతకు అధిక అవకాశాలు ఉన్న మధ్యతరహాలోని వివిధ రంగాలకు పెట్టుబడి తోడ్పా టు అందించడంపై బ్యాంకర్లు ఆలోచించవలసి ఉంటుం దన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగు తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

అల్పాదాయ వర్గాల స్థితిగతులను మెరుగుపర్చవలసి ఉంటుం దన్నారు. ప్రభుత్వాలు పన్నులు వెసూలు చేయ డంపైనే శ్రద్ధ కనబరుస్తున్నాయని వివరించారు. సామాజిక బాధ్యతగా అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడే విధానాలు కచ్చితంగా అమలు జరపడం వల్లనే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాగలదన్నారు.

బీసీ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు సహించం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బీసీ వర్గానికి మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్రం హెచ్చరించింది. ఇందుకు నిరసనగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్‌పై కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. బీసీ వర్గానికి చెందిన మంత్రులను ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే...చూస్తూ సహించమని హెచ్చరించారు.

'ఉద్యోగ మహిళలకు అనువైన వాతావరణం కల్పించాలి'

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : ఉద్యోగం చేసే మహిళలపై వేధింపులకు గురికాకుండా అనువైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి డిపార్ట్ మెంట్‌పై ఉంటుందని రిటైర్డ్ మహారాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధాన అధికారి అరవింద్ కుమార్ ఝా అన్నారు. అరణ్యభవన్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫీసుల్లో లింగవివక్ష, లైంగిక వేధింపుల నివారణపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంపై దేశ వ్యాప్తంగా పనిచేసే మహిళలు అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.

రైతు రుణ విమోచన కమిషన్ ఏర్పాటుకు ఆలస్యమెందుకు : హైకోర్టు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైతు రుణ విమోచన కమిషన్ ఏర్పాటు వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నాన్చివేత ధోరణిపై హైకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. కమిషన్ ఏర్పాటుకు ఆలస్యమెందుకు అవుతుందో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై చెప్పాలంటూ తెలంగాణ ప్రభుత్వప్రధాన కార్యదర్శిఎస్కే.జోషి కి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు నెలల్లో రుణ విమోచన కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆగస్టు, 2017లో కోర్టుకు ఇచ్చిన హామీని అమలు చేయనందుకు దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో చట్ట ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవి తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శరత్ వాదనలు వినిపిస్తూ.. రైతు విమోచన కమిషన్ చైర్మన్‌గా ఓ విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తిని నియమించేవ్యవహారంలో హైకోర్టును సంప్రదిచవలసి ఉందన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. గత విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే జవాబు ఇచ్చినట్లు తెలిపింది. కానీ ఈ వ్యవహారంలో ప్రభుత్వం తరపున ఎవ్వరూ తమను సంప్రదించలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై రైతు విమోచన కమిషన్ ఏర్పాటులో జాప్యం ఎందుకు జరుగుతోందో వివరించాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. రైతుల ఆత్మహత్యలు నివారించే నిమిత్తం వ్యవసాయ నిపుణులతో తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్‌ను మూడు నెలల్లో ఏర్పాటు చేయాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించి మూడు నెలలు గడిచినప్పటికీ ఏర్పాటు చేయకపోవడంతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై భాజపా నేత మాజీ ఎమ్మెల్యే ఎన్.ఇంద్రసేనారెడ్డి హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శరత్ ప్రకటన చేశారు.కమిషన్ ఏర్పాటు చేసేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ ఎన్. ఇంద్రసేనారెడ్డి హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే.

బీసీ రిజర్వేషన్ల పెంపునకు పోరాడాలి

• సీఎంకు 12 బీసీ సంఘాల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: గిరిజన, మైనారిటీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని పార్లమెంటులో గత 5 రోజులుగా టిఆర్ఎస్ ఎంపిలు చేస్తున్న ఆందోళనను స్వాగతిస్తున్నట్టు 12 బీసీ సంఘాలు తెలిపాయి. రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతంకు పెంచాలని సంఘాలు డిమాండ్ చేశాయి. 12 బీసీ సంఘాల సమావేశం శుక్రవారం బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సంఘాల నాయకులు ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, నర్సింహాగౌడ్, సి రాజేందర్, కృష్ణుడు, గొరిగె మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగంలో ఆయా సామాజిక వర్గాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లను పెట్టాలని ఆర్టికల్ 15, 16లో స్పష్టంగా ఉందని ఆర్ కృష్ణయ్య గుర్తు చేశారు. కానీ బీసీల జనాభా 52 శాతం ఉంటే రిజర్వేషన్లు మాత్రం 25 శాతం అమలు జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 112 బీసీ కులాలు ఉంటే 62 కులాలు ఇంత వరకు ఒక జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా పొందలేదని అన్నారు. గత ఏడు దశాబ్దాలుగా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక్కడ ధర్నాచౌక్ ఎత్తివేసి ఢిల్లీలో ధర్నాలా?

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణలో ధర్నాచౌకన్ రద్దు చేసిన సీఎం చంద్రశేఖర్‌రావు.. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎలా ధర్నా చేస్తావని మాజీ ఎంపీ వి. హనుమంతరావు ప్రశ్నించారు. రాష్ట్ర విభజనను వ్యతి రేకించిన మజ్లిస్ పార్టీ కేసీఆర్ ఫ్రంట్‌లో ఎలా చేరుతారని ఆయన నిలదీశారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ మాయ మాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. నాలుగేళ్లలో చేసిందేమి లేదన్నారు. మిలియన్ మార్చ్‌కు అనుమతి ఎందుకివ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి విమర్శించారు.

హెల్త్‌కార్డులు కార్పోరేట్ ఆసుపత్రుల్లో అనుమతించాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్టులకు ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులతో రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో, అన్ని చికిత్సలను చేసేలా చర్యలు తీసుకోవాలని పిఆర్‌టియు టిఎస్ డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి సరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి చెన్నకేశవరెడ్డిలు ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డితోపాటు శుక్రవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డిని కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించాలని వారు మంత్రిని కోరారు. కొందరు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధారితులైన తల్లిదండ్రులకు హెల్త్ కార్డులు లేవని వారికి కార్డులను జారీ చేయాలని కోరారు. మెడికల్ రీయిం బర్స్‌మెంట్ పొందు సౌకర్యం ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో దానిని డిసెంబర్ 31, 2018 వరకు పొడిగించాలన్నారు.

టెన్త్ విద్యార్థుల హాల్‌టికెట్లు రెడీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎస్ఎస్‌సి విద్యార్థులకు సంబంధించిన హాల్‌టికెట్లను ఆయా స్కూల్స్‌కి పంపించినట్టు పరీక్షల సంచాలకులు బి సుధాకర్ తెలిపారు. హాల్‌టికెట్లు పోయినా వారు, అందని వారు వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బిఎస్ఈ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసు కోవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా అనుమతించాలని పరీక్షల సీఎస్‌వోలకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు.

ఇంటర్ ఫీజులు పెంచొద్దు : టీఎస్ఎఫ్

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : ఇంటర్ ఫీజులు 50 శాతం పెంచాలనే అనాలోచిత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చందునాయక్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామన్న ప్రభుత్వం మాటలకు, ఆచరణకు పొంతన లేదన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మైనార్టీలకు విద్య అందుబాటులో లేకుండా పోయిందన్నారు. ఫీజుల పేరుతో ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయని చందునాయక్ ఆరోపించారు. యాజమాన్యాలకు ప్రభుత్వం రాయితీలు ఇస్తూ మరోవైపు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నాయన్నారు. ఇంటర్మీడియట్ ఫీజులు పెంచాలనే అనాలోచిత నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రేపు రెండో విడత పల్స్‌పోలియో

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : రెండో విడత పల్స్‌పోలియో కార్యక్రమాన్ని మార్చి 11 వ తేదీన నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 36,55,204 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా 22,768 పోలియో కేంద్రాల ద్వారా 95,500 మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రయాణాల్లో ఉన్న వారి కోసం 737 ట్రాన్సిట్ కేంద్రాల ద్వారా అన్ని బస్టాండ్లలో, రైల్వే స్టేషన్‌లలో మరియు ప్రధాన కూడళ్లలో ఈ పోలియో చుక్కలను వేయనున్నారు. వీరితో పాటు 787 మొబైల్ టీం, 2,280 రూట్ సూపర్ వైజర్స్, 8,711 మంది ఎఎన్ఎంలు, 27,045 ఆశా వర్కర్లు, 32,082 అంగన్‌వాడీ వర్కర్లు పనిచేస్తున్నారు.

నేడు హర్షబోగ్లే స్పెల్ బీ కాంటెస్ట్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: విద్యార్థులను తాము కోరుకున్న రంగాలవైపు నడిపిస్తూ గ్లోబల్ లీడర్లుగా నిలిపేందుకు నారాయణ విద్యా సంస్థలు నిరంతరాయంగా కృషి చేస్తోందని సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ తెలిపారు. నారాయణ సంస్థల తరపున ప్రఖ్యాత క్రికెట్ వ్యాఖ్యాత హర్షబోగ్లే అధ్వర్యంలో ఇంగ్లీష్ భాషపై పట్టుసాధించేందుకు స్పెల్ బీ కాంటెస్టును శనివారం సాయంత్రం 3. 30 గంటగల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు శిల్పకళావేదికలో నిర్వహిస్తున్నట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా ల నుంచి నారాయణ స్కూల్స్ నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. 4 దశల్లో పోటీ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
(కలెక్టర్ రంగారెడ్డి జిల్లా)

ఫారం-ఎఫ్
జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా గారి ప్రకటన
(రూలు 7 (సి)ని చూడుము)

ఫైల్ నెం.జి2/777/2018 తేది : 09-03-2018

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ రంగారెడ్డి వారు ప్రజాప్రయోజనార్థం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండలము, ఆలూరు-III గ్రామములో ఇది వరకు ఇచ్చిన ప్రకటన నెం.జి2/777/2018 తేది : 03.03.2018, ఆంధ్రప్రభ మరియు వార్తా తెలుగు దినపత్రికలలో తేది 05.03.2018న ప్రచురింపబడినది. అట్టి ప్రకటనలు అనుసరించి ఈ క్రింద చూపబడిన ప్రభావిత వ్యక్తులు (భూయజమానులు మరియు ఇతరులు) వారి క్లైములు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుట కొరకు ముందుకు వచ్చిరి. ఇష్టపడి ముందుకు వచ్చిన ప్రభావిత వ్యక్తులు క్రింద చూపబడినారు.

ఆలూరు -III గ్రామం, చేవెళ్ళ మండలం

క్రమ సంఖ్య	భూమి యజమానిపేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.లు	రిమార్కులు
1	బర్ల రమేష్	126	0-01	పట్టా
2	బర్ల విఠలయ్య	126	0-00.5	పట్టా
3	బర్ల బుచ్చయ్య	126	0-05	పట్టా
4	బర్ల లక్ష్మి	126	0-02.5	పట్టా
5	బర్ల శంకరయ్య	126	0-03	పట్టా
6	బర్ల కృష్ణ	126	0-05.5	పట్టా
7	బర్ల రమేష్	126	0-18	పట్టా
8	సర్వాన్ సింగ్ కైర్	124	0-11	పట్టా
9	సర్వాన్ సింగ్ కైర్	123	1-17	పట్టా
10	టి.ఎస్. ఆనంద్	123	0-09	పట్టా
11	సుర్వి శ్రీనివాస్ & ఇతరులు	123	0-02	పట్టా
12	మల్కాని వెంకటమ్మ	123	0-03	పట్టా
13	మల్కాని వెంకటమ్మ	123	0-01	పట్టా
14	రోడ్డు	146	0-0.5	పట్టా
15	ప్రొద్దుటూర్ పాపయ్య, నర్సింలు, కిష్టయ్య	146	0-0.5	పట్టా
16	రోడ్డు	146	0-04	పట్టా
17	దాసరి సుమిత్ర	145	0-01	పట్టా
18	బర్ల లక్ష్మి	145	0-00.5	పట్టా
19	చంగోముల నరేందర్	145	0-00.5	పట్టా
20	చంగోముల అనసూజ	145	0-02	పట్టా
21	బి. శంకరమ్మ	145	0-02	పట్టా
22	బి. శంకరమ్మ	145	0-02	పట్టా
23	బి. అంజయ్య	145	0-02	పట్టా
24	సి. అనసూజ & ఇతరులు	142	0-01	పట్టా
25	సి. చెన్నయ్య	142	0-03	పట్టా
26	సి. చెన్నయ్య	142	0-02	పట్టా
27	సి. చెన్నయ్య	141	0-01	పట్టా
28	పి. నాగయ్య	141	0-02	పట్టా
29	పి. లక్ష్మి నర్సింహులు	141	0-02	పట్టా
30	సి. లక్ష్మి నారాయణ	141	0-01	పట్టా
31	సి. బుచ్చమ్మ	141	0-01	పట్టా
32	వల్లి	135	0-22	పట్టా
33	పి. స్వామి	135	0-05	పట్టా
34	పి. గోపాల్	135	0-05	పట్టా
35	సి. కళావతి	135	0-17	పట్టా
36	సి. అంజమ్మ	135	0-19	పట్టా
37	రోడ్డు		0-05	పట్టా
38	మధన్ మోహన్ రావు	134	0-15	పట్టా
39	పి. అంజయ్య,	134	0-11	పట్టా
40	పి. సత్తయ్య	134	0-05	పట్టా
41	పి. మల్లేష్	134	0-05	పట్టా
42	పి. అంజయ్య	134	0-12	పట్టా
43	పి. మానయ్య		0-14	పట్టా
44	రోడ్డు	134	0-02	పట్టా
45	అఫ్రీన్ తబసుమ్	132	0-09	పట్టా
46	పి. జంగమ్మ	132	0-12	పట్టా
47	జి. రాజయ్య	132	0-24	పట్టా
48	జి. అనంతయ్య	132	0-09	పట్టా
49	టి. సత్యనారాయణ	132	0-19	పట్టా
50	టి. పద్మమ్మ	132	0-02	పట్టా
51	నాలా	132	0-00.5	పట్టా
52	రోడ్డు	132	0-01	పట్టా
53	పి. రాజయ్య	130	0-02	పట్టా
54	1. లక్ష్మా రెడ్డి, 2. పి.జనార్థన్ రెడ్డి	130	0-01	పట్టా
55	1. ఎల్. నిర్మలా దేవి, 2. ఎల్. వీరేంద్ర	129	0-07	పట్టా
56	1. పాల రమేష్ కుమార్, 2. ఎల్.చందన	129	0-07	పట్టా
57	పి. మహేందర్ రెడ్డి	128	0-04	పట్టా
58	ఎల్. వీరేంద్ర	128	0-25	పట్టా
59	ఎల్. చందన	128	0-24.5	పట్టా
60	1. మొహినుద్దీన్ ఖాన్, 2.సాఫా ఖాన్	128	0-16.5	పట్టా
61	1. బర్ల కృష్ణ, 2.బర్ల బాల్ రాజ్	126	0-01	పట్టా
62	బర్ల అంజయ్య	126	0-14	పట్టా
63	బర్ల శంకరయ్య	126	0-01	పట్టా
64	బర్ల బుచ్చయ్య	126	0-09	పట్టా
65	బి.కె. అస్తులు	126	0-01.5	పట్టా
66	బర్ల రమేష్	126	0-04	పట్టా
67	బర్ల విఠలయ్య	126	0-23	పట్టా
68	బర్ల అంజయ్య	126	0-02.5	పట్టా
69	సి. అనసూజ	137	0-03	పట్టా
70	మహ్మద్ షాబుద్దీన్	137	0-01	పట్టా
71	మహ్మద్ నూరుద్దీన్ ఖాన్	137	0-01	పట్టా
72	మహ్మద్ మొహినుల్లా ఖాన్	137	0-01	పట్టా
73	అతియా సుల్తానా	137	0-01	పట్టా
74	ఎస్. సుశీల	137	0-03	పట్టా
75	ఎన్. కమలమ్మ	137	0-02	పట్టా
76	రషీద్ అన్వర్	137	0-01	పట్టా
77	మహ్మద్ అబ్దుల్ హషీద్	137	0-02	పట్టా
78	ఎం. కిష్టయ్య	138	0-03	పట్టా
79	ఎం. స్వామి	138	0-03	పట్టా
80	టి. సత్యనారాయణ & ఇతరులు	136	0-01	పట్టా
81	వల్లి	136	0-07	పట్టా
82	కె. బాలస్వామి	136	0-14	పట్టా
83	రోడ్డు	136	0-01	పట్టా
84	బి. నారాయణ తండ్రి రామయ్య	178	0-01	పట్టా
85	ఎండి. యూసఫ్	178	0-02	పట్టా
86	రోడ్డు		0-01	పట్టా
87	ఎ. విఠల్ గౌడ్	195	0-07	పట్టా
88	రాజకుమారి	195	0-08	పట్టా
89	ఎండి మక్సూద్ & ఎండి యూసఫ్	195	0-04	పట్టా
90	ఎండి మక్సూద్ & ఎండి యూసఫ్	194	0-10	పట్టా
91	1. ఇమామ్ షేక్, 2. కలీద్ ఇమామ్, 3. అజాజ్ ఇమామ్, 4. షాయిద్ ఇమామ్ 5. మొయిద్ ఇమామ్	190	0-34	పట్టా
92	కె. సత్తయ్య	189	0-02	పట్టా
93	1. సయ్యద్ ఇర్ఫాన్ హసన్	189	0-09	పట్టా
94	చన్వెల్లి శ్రీశైలం	189	0-17	పట్టా
95	కుమారి చంద్రమ్మ	189	0-09	పట్టా
96	తూర్పాటి అంజయ్య	189	0-06	పట్టా
97	సయ్యద్ ఫర్హానా హసన్	189	0-04	పట్టా
98	1. కవితా శర్మ, 2. చన్వెల్లి శంకరయ్య	189	0-16	పట్టా
99	1. చన్వెల్లి సంతోష, 2. టి. మల్లయ్య	189	0-26	పట్టా
100	ఎ. స్వప్న	179	0-12	పట్టా
101	చేరుపల్లి స్వరూపా రాణి	179	0-05.5	పట్టా
102	మల్కాని సత్తయ్య	179	0-12.5	పట్టా
103	చన్వెల్లి కృష్ణమూర్తి	179	0-16	పట్టా
104	మల్కాని సత్తయ్య	179	0-27	పట్టా

మొత్తం ఎకరాలు 19-16 గుంటలు

(i) భూ యజమానులు కాని ఇతరులు

ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
లేదు	లేదు	లేదు	లేదు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా ఎవరికైననూ ఏవైనా క్లైములు/అభ్యంతరములు ఉన్న యెడల భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా కార్యాలయములో ఈ ప్రకటన విడుదలైన ఏడు దినములలో దాఖలు చేసుకొనవచ్చును.

సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ డివిజన్, రంగారెడ్డి జిల్లా   సం/- జాయింట్ కలెక్టర్, రంగారెడ్డి జిల్లా   సం/- జిల్లా కలెక్టర్, రంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు కార్యాలయం, రంగారెడ్డి జిల్లా

ఫైల్ నెం.జి2/899/2018 తేది : 09-03-2018
గెజిట్ నెం. ఆర్.ఆర్. 50 తేది : 09-03-2018

ఫారం-సి
(చట్టం యొక్క సెక్షన్ 11 క్రింద 10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు)
(రూల్ 6/12 చూడుడు)

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం / కలెక్టరు వారు ప్రజా ప్రయోజనార్థం అనగా ఎన్‌హెచ్ఎఐ కొరకు రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలం, చేవెళ్ళ గ్రామంలో మొత్తం ఎ.60-09గుం.ల భూమి అవసరమై ఉన్నదని భావించుచున్నారు.
కావున పైన తెలిపిన సదరు ప్రాజెక్టు నిమిత్తం రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలం యొక్క చేవెళ్ళ గ్రామంలో ప్రామాణిక కొలత యొక్క ఎ.60-09గుం.ల కొద్దిగ ఎక్కువ లేదా తక్కువ భూమిని నోటిఫై చేయడం జరిగినది. స్వాధీనతకు ప్రతిపాదించిన దాని యొక్క వివరణాత్మక వివరం దిగువ తెలుపబడినది.

క్రమ సంఖ్య	సర్వే నెం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణ విస్తీర్ణం (ఎ. లలో)	ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సరిహద్దులు ఉ	తూ	ప	ద
1	95	పట్టా	మెట్ట	01-06	మద్దెల నర్సింలు, మద్దెల ఆనందం	95	గ్రామ సరిహద్దు కేసారం	93	95
2	95	పట్టా	మెట్ట	0-25	ఎం. వెంకటేశ్వర్ రెడ్డి	95	గ్రామ సరిహద్దు కేసారం	93	95
3	95	పట్టా	మెట్ట	0-10	కందాడ వెంకటయ్య	95	గ్రామ సరిహద్దు కేసారం	93	95
4	95	పట్టా	మెట్ట	0-12	మద్దెల జంగయ్య	95	గ్రామ సరిహద్దు కేసారం	93	95
5	95	పట్టా	మెట్ట	0-01	మద్దెల రాములు	95	గ్రామ సరిహద్దు కేసారం	93	95
6	93	పట్టా	మెట్ట	02-28	పాటి అనంత రెడ్డి	93	95	90	93
7	90	పట్టా	మెట్ట	02-09	పాటి అనంత రెడ్డి	90	93	89	90
8	90	పట్టా	మెట్ట	00-17	రోడ్డు	90	93	89	90
9	90	పట్టా	మెట్ట	00-15	లేఔట్(లక్ష్మీనగర్ వెంచర్)	90	93	89	90
10	89	పట్టా	మెట్ట	02-09	లేఔట్(లక్ష్మీనగర్ వెంచర్)	89	90	86	89
11	89	పట్టా	మెట్ట	00-08	ఫరా ఇంజనీరింగ్ కాలేజ్	89	90	86	89
12	104	పట్టా	మెట్ట	00-20	ఫరా ఇంజనీరింగ్ కాలేజ్	89	89	104	104
13	104	పట్టా	మెట్ట	00-08	పాటి అనంత రెడ్డి	89	89	104	104
14	85	పట్టా	మెట్ట	04-10	పాటి అనంత రెడ్డి	రోడ్డు	104	రోడ్డు	105
15	86	పట్టా	మెట్ట	0-005	ప్రభుత్వ భూమి	రోడ్డు	89	84	85
16	84	పట్టా	మెట్ట	04-00	పి.మధుసూదన్ రెడ్డి పి. దామోదర్ రెడ్డి పి. రాఘవేందర్ రెడ్డి అనంత రెడ్డి యొక్క కొడుకులు	84	85	161	84
17	161	పట్టా	మెట్ట	02-20	ఎండి. రఫూఉల్లా, స్మశానం	161	84	162	161
18	162	పట్టా	మెట్ట	00-29	అత్తార్ ఎ. ఫరూకి	162	161	రోడ్డు	163
19	163	పట్టా	మెట్ట	00-04	అత్తార్ ఎ. ఫరూకి	162	161	రోడ్డు	163
20	167	పట్టా	మెట్ట	00-25	ఎండి యూసపుద్దీన్ తండ్రి నసీరుద్దీన్	168	162	168	167
21	168	పట్టా	మెట్ట	01-31	కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి తండ్రి రంగారెడ్డి కిచ్చన్నగారి కృష్ణారెడ్డి తండ్రి రంగారెడ్డి మర్పల్లి సత్యమ్మ భర్త రామచంద్రారెడ్డి మర్పల్లి కృష్ణారెడ్డి తండ్రి ఎం. గోపాల్ రెడ్డి	168	167	169	168
22	170	పట్టా	మెట్ట	00-16	మర్పల్లి సత్యమ్మ భర్త రామచంద్రారెడ్డి మర్పల్లి కృష్ణారెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి కిచ్చన్న గారి వెంకట్ రెడ్డి తండ్రి రంగారెడ్డి	169	168	307	170
23	169	పట్టా	మెట్ట	0-28	కె.కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి రంగారెడ్డి కొడుకులు మర్పల్లి సత్యమ్మ భర్త గోపాల్ రెడ్డి	168	168	302	170
24	312	పట్టా	మెట్ట	00-28	మందుమ్ల జ్ఞానేశ్వర్, ఎం. ఆనంద్ కుమార్, ఎం. ప్రభు రాజయ్య కొడుకులు	312	169	308	307
25	307	పట్టా	మెట్ట	01-06	కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి తండ్రి రంగారెడ్డి	312	170	306	307
26	306	పట్టా	మెట్ట	0-6.5	కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి తండ్రి రంగారెడ్డి మర్పల్లి కృష్ణారెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి	308	307	305	306
27	305	పట్టా	మెట్ట	00-10	కె. కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి రంగారెడ్డి కొడుకులు	308	306	308	305
28	308	పట్టా	మెట్ట	01-33	మందుమ్ల జ్ఞానేశ్వర్, ఎం. ఆనంద్ కుమార్, ఎం. ప్రభు రాజయ్య కొడుకులు	308	312	297	308
29	297	పట్టా	మెట్ట	00-17.5	మందుమ్ల జ్ఞానేశ్వర్, ఎం. ఆనంద్ కుమార్ ఎం. ప్రభు రాజయ్య కొడుకులు	295	308	298	297
30	298	పట్టా	మెట్ట	0-04	మర్పల్లి మంగమ్మ భర్త రామచంద్రారెడ్డి కిచ్చన్న గారి విఠల్ రెడ్డి తండ్రి జంగారెడ్డి	296	297	296	298
31	296	పట్టా	మెట్ట	00-23.5	జె.రాం రెడ్డి, జె.లక్ష్మారెడ్డి గోవింద్‌రెడ్డి కొడుకులు	295	308	332	297
32	295	పట్టా	మెట్ట	01-00	జె.రాం రెడ్డి, జె.లక్ష్మారెడ్డి గోవింద్‌రెడ్డి కొడుకులు	332	294	295	308
33	332	పట్టా	మెట్ట	01-00	బి. లక్ష్మమ్మ భర్త నర్సింహా రెడ్డి, జి.శ్రీకాంత్‌రెడ్డి, జి. శ్రీరాంరెడ్డి సత్తిరెడ్డి కొడుకులు	332	295	341	294
34	294	పట్టా	మెట్ట	00-24	చిల్కూరి యాదమ్మ భర్త యాదిరెడ్డి	341	295	341	294
35	341	పట్టా	మెట్ట	01-15	బండారు వెంకట్‌రెడ్డి బల్వంత్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి నారాయణ రెడ్డి కొడుకులు	340	332	342	294
36	340	పట్టా	మెట్ట	0-05	బండారు వెంకట్‌రెడ్డి బల్వంత్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి నారాయణ రెడ్డి కొడుకులు	340	340	342	341
37	283	పట్టా	మెట్ట	0-03	బొజ్జ రాఘునాథ్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి	342	341	343	343
38	342	పట్టా	మెట్ట	02-00	గుడిసె పెంటయ్య గుడిసె రాములు అంతయ్య కొడుకులు	343	342	344	343
39	343	పట్టా	మెట్ట	01-21	పాటి అనంతరెడ్డి	344	343	344	344
40	344	పట్టా	మెట్ట	00-26	లే ఔట్	344	343	రోడ్డు	344
41	344	పట్టా	మెట్ట	01-12	లే ఔట్	రోడ్డు	344	346	రోడ్డు
42	రోడ్డు	పట్టా	మెట్ట	00-19	రోడ్డు	346	రోడ్డు	348	346
43	346	పట్టా	మెట్ట	03-11	చాకలి నర్సింలు, శంకరయ్య, అనంతయ్య, జంగయ్య, పాండు, గోవిందమ్మ, విమల కన్వార్ జైన్ & ఇతరులు	348	346	349	348
44	348	పట్టా	మెట్ట	04-28	బండారి పెంటా రెడ్డి బి. మహేందర్ రెడ్డి బి. మణెమ్మ, కె. తిరుపతి రెడ్డి బి. వెంకట్ రెడ్డి బి. మహేందర్ రెడ్డి	349	348	372	349
45	349	పట్టా	మెట్ట	01-22	బండారి ఆగి రెడ్డి పెంటారెడ్డి, అనంతరెడ్డి మల్లారెడ్డి, ముత్తిరెడ్డి, పెంటయ్య	372	349	370	372
46	371	పట్టా	మెట్ట	0-03	బండారి శైలజ భర్త బండారి ఆగిరెడ్డి	372	372	372	371
47	372	పట్టా	మెట్ట	04-10	లేఔట్	370	372	369	369
48	370	పట్టా	మెట్ట	01-29	లేఔట్	369	370	364	369
49	369	పట్టా	మెట్ట	01-17	లేఔట్	369	369	గ్రామ సరిహద్దు ఇబ్రహీం పల్లి	364
50	364	పట్టా	మెట్ట	03-35	లేఔట్	365	372	రోడ్డు	369
				మొత్తం ఎ. 62-24.5 గుం.లు					

చెట్లు	
రకం	లేవు
లేవు	లేవు

నిర్మాణములు	
రకం	లేవు
లేవు	లేవు

భూసేకరణలో పారదర్శకం, న్యాయబద్ధమైన నష్టపరిహారం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ యొక్క హక్కు సెక్షన్ 11 (1) క్రింద మరియు భూసేకరణలో పారదర్శకం, రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ప్రకారం సంబంధించిన వారందరికీ తెలియచేయడమైనది.

భూమి యొక్క ప్లాను జిల్లా కలెక్టర్ & రంగారెడ్డి జిల్లా వారి కార్యాలయములో ఏదేని పని దినమున కార్యాలయ వేళలయందు పరిశీలించుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్ -కమ్-సరియగు ప్రభుత్వం సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు పేర్కొన్నట్లుగా వారి పనిని సరిగా నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర పనులు అనగా భూమి సర్వే, ఏదేని భూమి యొక్క లెవెల్స్ చేపట్టుటకు, త్రవ్వుటకు లేదా సబ్‌సాయిల్ లోకి బోరు వేయుటకు మరియు ప్రవేశించుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ డివిజన్ మరియు అతని సిబ్బందికి అధికారం ఇచ్చియున్నారు.

చట్టం యొక్క సెక్షన్ 11 (4) క్రింద కలెక్టరు యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి అటువంటి భూములపై ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏవేని లావాదేవీ లేదా భూమి యొక్క ఏదేని లావాదేవీకి కారణం అగుటకు అనగా అమ్మకం / కొనుగోలు మొ॥/ లేదా ఏవేని తాకట్టు రుణభారాలను చేయరాదు.

సేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్ కొరకు ఆసక్తిగల/ప్రభావిత వ్యక్తులందరి నుండి క్లెయింలను జిల్లా కలెక్టర్/ అధీకృత అధికారి వారి సమక్షంలో చట్టం యొక్క సెక్షన్ క్రింద ఇవ్వబడిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (అరవై రోజులు) లోపు భూమిలో ఆసక్తిగల వ్యక్తులచే దాఖలు చేసుకోవచ్చును.

సం/- ఆర్‌డిఓ, చేవెళ్ళ | సం/- జాయింట్ కలెక్టర్, రంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టర్, రంగారెడ్డి

జూన్‌లోగా 8,792 టీచర్ పోస్టుల భర్తీ

- ఉత్తీర్ణత పెంపులో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర
- స్కూల్ గ్రాంట్స్ 12 నెలలకు పెంచుతాం
- మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్ల సంఖ్య పెంపు
- విద్యా సదస్సులో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



హైదరాబాద్,ఆంధ్రప్రభ: పాఠశాలలు ప్రారంభించే నాటికే 8792 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తామని ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతను పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నిర్వహించిన విద్య సదస్సును కడియం శ్రీహరి శుక్రవారం రవీంద్రభారతిలో ప్రారంభించారు. సదస్సుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగిడి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, శాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, పూల రవీందర్ అతిథులుగా పాల్గొనగా సంఘం ప్రధాన కార్యదర్శి రాజబాను చంద్రప్రకాశ్, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు సర్దార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండికింది అంజిరెడ్డి, ఎస్ గిరిధర్, కృష్ణ తోపాటు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించిన టిఆర్‌టి పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశాంతంగా నిర్వహించిందని కడియం తెలిపారు. త్వరలోనే ఫలితాలను ప్రకటించి, సెలక్షన్ లిస్టును ప్రకటించే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే జూన్ 1 నాటికే ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. దీనిని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు లీడర్లుగా పనిచేసిన చోట ఫలితాలు బాగా వస్తున్నాయన్నారు. సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తామని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే రూపొందించినట్టు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మిషన్ భగీరథ కింద నల్లాలను ఇవ్వాలని ఆదేశించినట్టు తెలిపారు. 7 నుంచి 10వ తరగతి వారికి హైజీన్ కిట్స్‌ను ఇవ్వాలని, అమ్మాయిలకు న్యాప్కిన్స్ ఇవ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 23 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నామని వారికి ఇచ్చే గుడ్ల సంఖ్యను 3 నుంచి 5 లేదా 6కు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని కడియం శ్రీహరి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆశించిన ఫలితాలు రావడం లేదని, ఇందుకు గల కారణాలను ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

స్కూల్ గ్రాంట్లను 12 నెలలకు పెంచేలా సీఎంతో మాట్లాడి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులను మాఫీ చేసే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి మాఫీ చేసేలా చూస్తామన్నారు. సంఘం అధ్యక్షులు ఎస్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9, 10వ తరగతి విద్యార్థులకు కూడా యూనిఫామ్‌లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక పిఈటీని నియమించాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న అదనపు భారాన్ని తగ్గించి ప్రస్తుత సామాజిక అవసరాలకు సరిపడా పాఠ్యాంశాలను రూపొందించాలని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి విజ్ఞప్తి చేశారు.

ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ఏర్పాటుకు సిద్ధం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం సరఫరా చేశామని ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. గురుకులాలను ప్రారంభిస్తున్నా మంటే ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నట్టు కాదని, ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే 30 లక్షల మందికి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం కష్టం కాబట్టి కొన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ స్కూల్స్ సొంత భవనం, ఎక్కువ స్థలం ఉంటే అక్కడే ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.



అటువంటి ప్రతిపాదనలు ఏమైనా ఉంటే ప్రభుత్వానికి పంపించాలన్నారు. ఉపాధ్యాయులు ఒకప్పుడు గ్రామాల తీరునే మార్చిన వైనం తనకు గుర్తుకొస్తుందని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

బొగ్గుగని కార్మిక సంఘం ఎంపిక



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యవర్గాన్ని తెరాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె. కవిత ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బి. వెంకటరావు, , ప్రధాన కార్యదర్శిగా ఎం. రాజీరెడ్డి, ఉపాధ్యక్షులుగా బడికల సంపత్‌కుమార్, అప్పానీ శ్రీనివాస్, కోశాధికారిగా లావుడ్య వెంకటేశ్‌లను నియమించారు. ఏరియా ఉపాధ్యక్షులుగా కె. సురేందర్ రెడ్డి (శ్రీరాంపూర్), ఎం.శ్రీనివాసరావు (బెల్లంపల్లి) , ఎం. సంపత్ (మందమర్రి), జి. దామోదర్ రావు (ఆర్‌జీ-1), అయిలి శ్రీనివాస్ (ఆర్‌జీ-2), ఎన్. సాంబయ్య (ఆర్‌జీ-3), కె. తిరుపతి (భూపాలపల్లి), ప్రభాకర్‌రావు (మణుగురు), రజాక్ (కొత్తగూడెం), సోమిరెడ్డి (కార్పోరేట్), గడ్డం వెంకటేశ్వర్లు (యల్లందు)లుగా నియమించారు. రీజినల్ కార్యదర్శులుగా మంద మల్లారెడ్డి (బెల్లంపల్లి), శ్యాంసన్ (రామగుండం), ఆగయ్య (భూపాలపల్లి), కె, వీరభద్రం (ఖమ్మం), 11మెన్ కమిటీ సభ్యులుగా దేవ వెంకటేశం (ఆర్‌జీ-1), కె. సత్యనారాయణరెడ్డి (ఆర్‌జీ-2), శ్రీనివాస్‌రెడ్డి (మణుగురు), కాపు కృష్ణ (ఖమ్మం), వీరభద్రయ్య (ఎస్‌ఆర్‌పీ), ఎనుగు రవీంధర్ (ఎస్‌ఆర్‌పీ), పెద్దపల్లి సత్యనారాయణ (బీపీఎల్), బెల్లంపల్లి ఏరియా రీజినల్ కమిటీ సభ్యులుగా మందమల్లారెడ్డి, బుస్సారమేష్, అశోక్ తదితరులను నియమించినట్లు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కవిత తెలిపారు.

బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట

- *నిధులు రూ. 37 వేల కోట్ల నుండి రూ. 52 వేల కోట్లకు పెరిగే అవకాశం*
- *సంక్షేమానికి కేటాయింపు ప్రక్రియ పూర్తి*
- *ఇంటింటికి సంక్షేమం లక్ష్యంతో నిర్దిష్ట ప్రణాళిక*

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ పద్దులకు నిధుల కేటాయింపుల ప్రక్రియ పూర్తి చేసింది. ఏప్రిల్ నుండి ప్రారంభం కానున్న ఆర్థిక సంవత్సరానికి 15 నుండి 21 శాతం వరకు సంక్షేమ నిధులు పెరగబోతున్నాయి. రాబోయేది సంక్షేమ సంవత్సరం అని అధికారులు వ్యాఖ్యనించారు. అన్నివర్గాల జీవనాన్ని మెరుగుపర్చడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగాలని ప్రభుత్వం సంకల్పించింది. అత్యంత వెనుకబడిన కులాలకు ఎస్సీ, ఎస్టీ బీసీలతో సమానంగా ఆర్థిక తోడ్పాటు అందించడానికి రూ.1000 కోట్లకు పైగా నిధులు కేటాయించబోతున్నారు. బలహీన వర్గాల సంక్షేమం, కల్యాణ లక్ష్మి, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీల అభ్యున్నతి, షెడ్యూల్డు తెగల సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు, బ్రాహ్మణుల సంక్షేమం, బోధనారుసుముల చెల్లింపులు, ఉద్యోగుల సంక్షేమం, జర్నలిస్టుల సంక్షేమం, సైనిక సంక్షేమానికి కూడా అధిక నిధులు కేటాయించడంతో పాటుగా వాటిని సకాలంలో ఖర్చు చేయడానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోబోతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2017-18) సంక్షేమ నిధులు రూ. 37,992.49 కోట్లు కాగా 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఈ నిధులు రూ. 52 వేల కోట్లు దాటే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంలో వేగం పెరిగే విధంగా నిధులు అందుబాటులోకి రాబోతున్నాయి. కల్యాణ లక్ష్మి, షాదీముబార్ నిధులు రూ. 75 వేల నుండి రూ. లక్షా 116లకు పెరిగే అవకాశం ఉంది. దీనితో పాటుగా విద్యార్థుల ఉపకారవేతనాలు, బోధనాఫీజుల చెల్లింపులలో జాప్యం నివారించే విధంగా ప్రణాళిక రూపొందించారు. తెలంగాణ ప్రభుత్వం 2017-18లో అభివృద్ధి, సంక్షేమంపైన దృష్టి కేంద్రీకరించింది. అన్ని ప్రధాన రంగాల్లో అభివృద్ధి నిధులను అధికంగా వ్యయం చేసింది. సంక్షేమ రంగానికి నిధులు భారీగానే కేటాయించినప్పటికీ మార్చి మాసాంతంలోగా 60 శాతం నిధులకు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి నెలకొంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధులు ఖర్చు చేయలేకపోయారు. బీసీ సంక్షేమ నిధులూ మురిగిపోతున్నాయి. అత్యంత వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం రూ. 1000 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ సరైన ప్రణాళిక లేకపోవడం, నిర్దిష్ట కార్యాచరణ రూపొందించకపోవడంతో అనుకున్న మేరకు నిధులు ఖర్చు చేయలేదని అధికార వర్గాలు తెలిపాయి. ఇక మీదట కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఫీ రీయింబర్స్‌మెంట్, ఉద్యోగుల సంక్షేమం, ఆసరా పింఛన్లు సకాలంలో చెల్లించే విధంగా సరికొత్త సాఫ్ట్‌వేర్ రూపొందించనున్నారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలకు అందించే సంక్షేమం విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులకు సూచించింది.

2019లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నందున అభివృద్ధితో పాటుగా సంక్షేమం కంటికి కనిపించేదిగా ఉండాలనే అలోచనతోనే ప్రభుత్వం సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో పెద్దపీట వేస్తుంది. ఇంటింటికి సంక్షేమం అనే నినాదంతో ప్రభుత్వం కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో తెరాస ఉన్నట్టు తెలిసింది. 2017-18లో బీసీ సంక్షేమానికి రూ. 5,070 కోట్లు, మహిళా సంక్షేమానికి రూ. 1731 కోట్లు, షెడ్యూల్డు కులాల సంక్షేమానికి రూ. 14,375 కోట్లు, షెడ్యూల్డు తెగల సంక్షేమానికి రూ. 8,165 కోట్లు, ఆసరా పింఛన్ల కోసం రూ. 5,330 కోట్లు, బ్రాహ్మణ సంక్షేమానికి రూ. 100 కోట్లు, జర్నలిస్టుల సంక్షేమానికి రూ. 30 కోట్లు, బోధనాఫీజుల చెల్లింపుల కోసం రూ. 1,939 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ. 1249 కోట్లు కేటాయించారు. రెండు పడక గదుల గృహాల నిర్మాణం, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఉద్యోగుల సంక్షేమం కోసం వివిధ పద్దుల నుండి నిధులు కేటాయించింది. ఈ కేటాయింపులు పూర్తిగా ఖర్చు చేయలేదు. ఇక మీదట కులాల వారిగా సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టబోతున్నందున నిధుల కేటాయింపులను పెంచి, నిర్దిష్ట ప్రణాళికతో ఖర్చు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఆగిన సంస్కృతం మూల్యాంకనం

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో 7 నుంచి ప్రారంభం కావల్సిన ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం ఆగిపోయింది. ఇంటర్ వరకు తెలుగు తప్పనిసరి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో తమ భవిష్యత్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలంటూ సంస్కృతం అధ్యాపకులు మూల్యాంకనం బహిష్కరించారు. దీంతో 7 నుంచి ప్రారంభం కావల్సిన మూల్యాంకనం ఇప్పటికీ ప్రారంభం కాలేదు. తమ భవిష్యత్‌పై ప్రభుత్వం స్పష్టమైన హామి ఇచ్చే వరకు తమ నిరసనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీ రుణాలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: బ్యాంకులతో సంబంధం లేకుండానే వెనుకబడిన తరగతుల వారికి రుణాలు ఇవ్వడానికి సర్కార్ సిద్ధపడింది. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మినహా మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారు బ్యాంకులో తన ఖాతాలో జమ చేస్తే మొత్తం రుణాన్ని మంజూరు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి వెంకటేశం శుక్రవారం జారీ చేశారు. దీనిని 2015-16 లో ఎంపికయిన లబ్ధిదారులకు అమలు చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

రూ. లక్ష వరకు తీసుకునే ఆర్థిక సహకారంలో రూ. 80వేలు, రూ. 2 లక్షలతో యూనిట్ నెలకొల్పేవారికి రూ. 1.40 లక్షలు.. రూ. 2 లక్షల నుంచి రూ. 12 లక్షల విలువైన యూనిట్ల నెలకొల్పే వారికి 60 శాతం (గరిష్టంగా రూ. 5 లక్షలు) సబ్సిడీ ఇస్తుందని, సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారు బ్యాంకులో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని ఉత్తర్వులు పేర్కొంది.

ఇక కేంద్రంపై దశలవారీ ఒత్తిడి

వ్యూహ కమిటీ భేటీలో ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేయాలని, విపక్షాల ఎత్తుగడలను తిప్పికొడుతూనే ముందుకు సాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన పెంచుకోవడంలో మంత్రులతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులందరూ సంయమనంతో వ్యవహరించాలన్నారు. శుక్రవారం ఆయన వెలగపూడి సచివాలయంలో జరిగిన వ్యూహ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే అన్నీ జరుగుతాయని పేర్కొన్నారు. వ్యూహాత్మక ఎత్తుగడలే పార్టీకి ప్రాణమని, ఈ నేపథ్యంలోనే అన్ని హోదాలలో వున్న నేతలంతా శ్రమించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రం తలెత్తుకుని తిరిగేలా కష్టపడ్డామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
(కలెక్టర్, రంగారెడ్డి జిల్లా)

ఫారం-ఎఫ్
జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా గారి ప్రకటన
(రూలు 7 (సి)ని చూడుము)

ఫైల్ నెం.జి2/775/2018 తేది : 09-03-2018
తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ రంగారెడ్డి వారు ప్రజాప్రయోజనార్థం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొరకు రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలము, ఆలూరు-I గ్రామములో ఇది వరకు ఇచ్చిన ప్రకటన నెం.జి2/775/2018 తేది :03.03.2018, ఆంధ్రప్రభ మరియు వార్తా తెలుగు దినపత్రికలలో తేది 06.03.2018న ప్రచురింపబడినది. అట్టి ప్రకటనలు అనుసరించి ఈ క్రింద చూపబడిన ప్రభావిత వ్యక్తులు (భూయజమానులు మరియు ఇతరులు) వారి క్లైములు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుట కొరకు ముందుకు వచ్చిరి. ఇష్టపడి ముందుకు వచ్చిన ప్రభావిత వ్యక్తులు క్రింద చూపబడినారు.

ఆలూరు-I గ్రామం, చేవెళ్ళ మండలం

క్రమ సంఖ్య	భూమి యజమానిపేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.లు	రిమార్కులు
1	మంగలి శ్రీశైలం తండ్రి బుచ్చయ్య	240	0-05.5	పట్టా
2	మంగలి లక్ష్మి భర్త నర్సింహులు	240	0-00.5	పట్టా
3	మంగలి నర్సింహులు తండ్రి రామయ్య	240	0-03	పట్టా
4	గంగడ అశోక్ తండ్రి నర్సింలు	241	0-02	పట్టా
5	చాకలి మనెయ్య తండ్రి రామయ్య	241	0-01.5	పట్టా
6	1.చాకలి రాజు 2.చాకలి రాకేష్ 3.రవీందర్ నర్సింహులు కొడుకులు	241	0-02	పట్టా
7	మహ్మద్ అసద్ వుల్లా షరీఫ్ తండ్రి సర్దార్ షరీఫ్	241	0-01.5	పట్టా
8	పొలెపల్లి పండు, సత్తయ్య	242	0-01	పట్టా
9	పొలెపల్లి పండు తండ్రి చంద్రయ్య	242	0-02.5	పట్టా
10	పొలెపల్లి సత్తయ్య తండ్రి చంద్రయ్య	243	0-06	పట్టా
11	1.పొలెపల్లి నారాయణ 2.బుచ్చయ్య 3.ప్రమోద్ కుమార్ 4.వినోద్ కుమార్	243	0-07.5	పట్టా
12	1.జి.శివకుమార్ తండ్రి అంజయ్య 2.జి.శ్రావణ్ కుమార్ తండ్రి సాయి కుమార్ 3.ఎం.వర్ష భర్త శ్రీనివాస్ 4.ఎం.లావణ్య భర్త రమేష్	246	0-01	పట్టా
13	లహరి నర్సింలు	245	0-01	పట్టా
14	వల్లి అడ్వకేట్	245	0-00.5	పట్టా
15	తుమ్మలపల్లి సత్యనారాయణ	245	0-21	పట్టా
16	1.జి.శివ కుమార్ తండ్రి అంజయ్య 2.జి.శ్రావణ్ కుమార్ తండ్రి సాయి కుమార్ 3.ఎం.వర్ష భర్త శ్రీనివాస్ 4.ఎం.లావణ్య భర్త రమేష్	245	0-27.5	పట్టా
17	మరెపల్లి సుధాకర్ తండ్రి జంగయ్య	243	0-34	పట్టా
18	పొలెపల్లి బుచ్చయ్య	243	0-12.5	పట్టా
19	1.కొత్తకాపు బల్వంత్‌రెడ్డి 2.మహిపాల్‌రెడ్డి	339	0-15.5	పట్టా
20	1.అంతరం సాయిమాధురి 2.అంతరం శైలజ	340	0-28	పట్టా
21	మైలారం నారాయణ తండ్రి చంద్రయ్య	334	0-01	పట్టా
22	మైలారం నారాయణ తండ్రి చంద్రయ్య	342	0-08.5	పట్టా
23	నరసింహారెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి	342	0-09	పట్టా
24	అమరేందర్ తండ్రి వీరయ్య	342	0-06.5	పట్టా
25	కనకమామిడి యాదయ్య తండ్రి ఎల్లయ్య	343	0-03	పట్టా
26	శారద భర్త వెంకటయ్య	343	0-03	పట్టా
27	బుగ లక్ష్మమ్మ భర్త నారాయణ	343	0-02.5	పట్టా
28	శారద భర్త వెంకటయ్య	343	0-06.5	పట్టా
29	అక్కమొల్ల సునీత భర్త సుధాకర్	341	1-11	పట్టా
30	మైలారం నారాయణ తండ్రి చంద్రయ్య	341	0-01.5	పట్టా
31	1.గొటికె రాజశేఖర్ తండ్రి సిద్దిరామప్ప 2.చందులాల్ పటేల్ తండ్రి హర్‌జీవన్ పటేల్	340	01-15	పట్టా
	మొత్తం విస్తీర్ణం ఎకరాలు 8-01.5 గుంటలు			

(i) భూ యజమానులు కాని ఇతరులు

ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
లేదు	లేదు	లేదు	లేదు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా ఎవరికైననూ ఏవైనా క్లైములు/అభ్యంతరములు ఉన్న యెడల భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా కార్యాలయములో ఈ ప్రకటన విడుదలైన ఏడు దినములలో దాఖలు చేసుకొనవచ్చును.

సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ డివిజన్, రంగారెడ్డి జిల్లా | సం/- జాయింట్ కలెక్టర్, రంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టర్, రంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
(కలెక్టర్, రంగారెడ్డి జిల్లా)

ఫారం-ఎఫ్
జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా గారి ప్రకటన
(రూలు 7 (సి)ని చూడుము)

ఫైల్ నెం.జి2/778/2018 తేది : 09-03-2018
తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ రంగారెడ్డి వారు ప్రజాప్రయోజనార్థం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొరకు రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలము, మీర్జాగూడ గ్రామములో ఇది వరకు ఇచ్చిన ప్రకటన నెం.జి2/778/2018 తేది :03.03.2018, ఆంధ్రప్రభ మరియు వార్తా తెలుగు దినపత్రికలలో తేది 05.03.2018న ప్రచురింపబడినది. అట్టి ప్రకటనలు అనుసరించి ఈ క్రింద చూపబడిన ప్రభావిత వ్యక్తులు (భూయజమానులు మరియు ఇతరులు) వారి క్లైములు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుట కొరకు ముందుకు వచ్చిరి. ఇష్టపడి ముందుకు వచ్చిన ప్రభావిత వ్యక్తులు క్రింద చూపబడినారు.

మీర్జాగూడ గ్రామం, చేవెళ్ళ మండలం

క్రమ సంఖ్య	భూమి యజమానిపేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.లు	రిమార్కులు
1	రోడ్డు	28	0-00.5	పట్టా
2	ఆవుల రవి	28	0-04	పట్టా
3	ఆవుల దుర్గమ్మ	28	0-01.5	పట్టా
4	ఎండి అబీబ్‌ఉద్దీన్	28	0-06	పట్టా
5	సయ్యద్ ఆరీఫ్ షా అరుణి	28	0-00.5	పట్టా
6	ఆవుల రామచంద్రయ్య	28	0-01.5	పట్టా
7	ఆవుల అంజయ్య	28	0-01.5	పట్టా
8	సయ్యద్ ఆరీఫ్ షా అరుణి	28	0-01.5	పట్టా
9	సయ్యద్ ఆరీఫ్ షా అరుణి	28	0-01.5	పట్టా
10	తుమ్మలపల్లి సుధాకర్	33	0-00.5	పట్టా
11	నాజ్ నజీర్	34	0-01.5	పట్టా
12	నాజ్ నజీర్	34	0-00.5	పట్టా
13	నాజ్ నజీర్	34	0-00.5	పట్టా
14	జేగల్ల చెన్నయ్య	34	0-00.5	పట్టా
15	జేగల్ల అంతయ్య	34	0-00.5	పట్టా
16	సయ్యద్ హసీపుల్లా షాద్రా	34	0-00.5	పట్టా
17	తుమ్మలపల్లి గోపాల్	32	0-01.5	పట్టా
18	తుమ్మలపల్లి సత్యనారాయణ	32	0-01.5	పట్టా
19	తుమ్మలపల్లి అంజమ్మ	32	0-01.5	పట్టా
20	తుమ్మలపల్లి రాములు	30	0-02	పట్టా
21	తుమ్మలపల్లి సత్యనారాయణ	31	0-07	పట్టా
22	తుమ్మలపల్లి రాములు	31	0-09	పట్టా
23	తుమ్మలపల్లి లక్ష్మయ్య	31	0-11	పట్టా
24	తుమ్మలపల్లి గోపాల్	31	0-09	పట్టా
25	తుమ్మలపల్లి సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మమ్మ, అశోక్ లింగ అమర్‌నాథ్	31	0-12.5	పట్టా
26	తుమ్మలపల్లి బాలయ్య	30	0-18	పట్టా
27	తుమ్మలపల్లి నర్సింహులు	30	0-18	పట్టా
28	తుమ్మలపల్లి సుధాకర్	30	0-24	పట్టా
29	తుమ్మలపల్లి సత్యనారాయణ, అశోక్, పద్మమ్మ	30	0-18	పట్టా
30	లింగ అమర్‌నాథ్	30	0-04	పట్టా
31	తుమ్మలపల్లి శ్రీనివాస్	30	0-06	పట్టా
32	ఆవుల దుర్గమ్మ	29	0-06	పట్టా
33	ఆవుల నాగయ్య	29	0-17	పట్టా
34	ఆవుల అంజయ్య	29	0-13	పట్టా
35	ఆవుల రవి, మల్లయ్య, కిష్టయ్య	29	0-00.5	పట్టా
36	వల్లి	29	001-07	పట్టా
37	ఆవుల చెన్నయ్య	29	0-02.5	పట్టా
38	వల్లి	29	0-01.5	పట్టా
	మొత్తం విస్తీర్ణం ఎకరాలు 06-13.5 గుంటలు			

(i) భూ యజమానులు కాని ఇతరులు

ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
లేదు	లేదు	లేదు	లేదు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా ఎవరికైననూ ఏవైనా క్లైములు/అభ్యంతరములు ఉన్న యెడల భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా కార్యాలయములో ఈ ప్రకటన విడుదలైన ఏడు దినములలో దాఖలు చేసుకొనవచ్చును.

సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ డివిజన్, రంగారెడ్డి జిల్లా | సం/- జాయింట్ కలెక్టర్, రంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టర్, రంగారెడ్డి

తొలివారం కృష్ణార్పణం

● పార్లమెంట్‌లో తొలగని ప్రతిష్ఠంభన ● పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంపై చర్చకు కాంగ్రెస్ పట్టు

● ఇతర అంశాలపై పార్లమెంటును స్తంభింపచేస్తున్న విపక్ష, మిత్రపక్ష పార్టీలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు మొదటివారం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంపై చర్చించాలని పట్టుబడుతూ కాంగ్రెస్ సహా విపక్షాలు ఆందోళనకు దిగడంతో సభా కార్య క్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయి. శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే విపక్ష, మిత్రపక్ష పార్టీలు స్పీకర్ పోడియం వద్దకు దూసుకు వచ్చారు. నీరవ్ మోడీని పట్టుకురావాలంటూ కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై టీడీపీ, వైఎస్సార్సీపీ ఎంపీలు నినాదాలు చేయగా, రిజర్వేషన్ల కోటాపై టీఆర్ఎస్, కావేరీ నదీ బోర్డు అంశంపై అన్నాడీఎంకె ఎంపీలు స్పీకర్ పోడియాన్ని చుట్టు ముట్టాయి. దాంతో సభ తొలుత 12గంటలకు వాయిదా పడగా, ఆ తర్వాత అదే పరిస్థితి నెలకొనడంతో లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీరవ్ మోడీకి లావో అంటూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు నినాదాలు చేశారు. టిడిపి, అన్నాడిఎంకె ఎంపీలు కూ డా చైర్మన్ పోడియాన్ని చుట్టుముట్టి నిరసన తెలి పారు. దాంతో సభలో గందరగళం ఏర్పడింది. సభ కార్యక్రమాలు స్తంభించిపోయాయి. చైర్మన్ పదేపదే విజ్ఞప్తిచేసినా సభ్యులు వినిపించుకోకపోవడంతో సభ తొలుత మధ్యాహ్నానికి ఆ తర్వాత సోమవారానికి వాయిదా పడింది.

వైస్‌చైర్మన్ ప్యానెల్ సభ్యురాలిగా కె.పర్వీన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన చర్చలు ప్యానెల్‌లో మహిళను సభ్యురాలి గా నియమించాలని ప్రతిపాదనలు రావడంతో, ఆ మేరకు ప్యానెల్‌లో కె.పర్వీన్ అనే మహిళా ఎంపీని సభ్యురాలిగా నియమిస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు ప్రకటించారు. ప్యానెల్ సభ్యుడి గా ఉన్న బసవరాజ్ పాటిల్ రిటైరవుతున్న నేపథ్యం లో ఆయన స్థానంలో మహిళను నియమిస్తున్నట్లు సభకు తెలిపారు.

సభలో ప్లకార్డులపై నిషేధం

● నిబంధనలున్నా పాటించడం లేదన్న స్పీకర్
● సభ సజావుగా నడిపేందుకు చర్చలు జరుపుతున్నాం
● అభివృద్ధిపై సెంట్రల్ హాల్‌లో నేటి నుంచి రెండురోజుల జాతీయ సదస్సు
● స్పీకర్ సుమిత్రా మహాజన్ వెల్లడి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేందుకు తాను అన్ని పార్టీలతో ప్రయత్నిస్తున్నానని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ చెప్పారు. శుక్రవారం పార్లమెంటులో ఆమె మీడియాతో మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిష్ఠంభన తొలగించేందుకు ఇప్పటికే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. సభను ఏ నిబంధన కింద చర్చ చేపట్టాలనేది నిర్ణయించవచ్చునన్నారు. బ్యాంకుల కుంభకోణాలపై 193 నిబంధనకింద చర్చకు ఇప్పటికే అనుమతించామని చెప్పారు. అయితే పార్లమెంటు సమావేశాలు జరగకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. సభలో ప్లకార్డులు తీసుకురావద్దని నిషేధం ఉందని అన్నారు. అయితే దానిని ఎవరూ పాటించడం లేదని వాపోయారు.

శాసనకర్తలతో రెండురోజుల సదస్సు

అభివృద్ధి కోసం మేము పేరిట ఫర్ డెవలప్‌మెంట్ అనే అంశంపై రెండురోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ తెలిపారు. ఎస్డీజీల నేపథ్యంలో అభివృద్ధి విధానాలను పరస్పరం తెలుసుకునేందుకు గాను ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగే ఈ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభిస్తారని చెప్పారు. ఆయా రాష్ట్రాలలో అమలవుతున్న అభివృద్ధి పథకాలపై ఈ సదస్సులో చర్చలు జరగనున్నాయని తెలిపారు.

రాజీనామాలు ఆమోదం

● రాజీయత్నాలు శూన్యం ● ఖాళీ అయిన పదవులపై తెలుగు ఎంపీల కోటి ఆశలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగిన అశోక్ గజపతి రాజు, వైఎస్ చౌదరి (సుజనా చౌదరి)ల రాజీనామాలకు ఆమోదముద్ర పడింది. గురువారం సాయంత్రం గం.6.00 సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని స్వయంగా కలిసి రాజీనామాలు సమర్పించగా, ఎలాంటి బుజ్జగింపు ప్రయత్నాలు చోటు చేసుకోలేదు. దీంతో శుక్రవారం ఉదయం గం.11.20 ని.ల సమయంలో రాష్ట్రపతి భవన్ విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా ఈ ఇద్దరి రాజీనామాలు ఆమోదించినట్టు వెల్లడించారు. అశోక్ గజపతి రాజు నిర్వహించిన పౌర విమానయాన శాఖను ప్రస్తుతానికి ప్రధానితోనే ఉంటుందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఇద్దరూ రాజీనామాలు సమర్పించడానికి కంటే ముందు ప్రధాని మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఫోన్లో మాట్లాడడం మినహా ఈ రాజీనామాల నేపథ్యంలో బుజ్జగించే ప్రయత్నాలేవీ చోటు చేసుకోలేదు. రాజీనామా అస్త్రంతోనైనా కేంద్ర ప్రభుత్వం దిగొస్తుందన్న టీడీపీ ఆశలపై నీరు జల్లినట్టయింది. రాష్ట్ర మంత్రులుగా పనిచేసిన బీజేపీ ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యాల రావుల రాజీనామాలపై కూడా మరో ఆలోచన లేకుండా ఏపీ సీఎం ఆమోదిస్తూ గవర్నర్‌కు పంపించడం కూడా ఈ పరిస్థితికి కారణమై ఉండవచ్చని తెలుస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఖాళీ అయిన ఈ రెండు బెర్తులను దక్కించుకోడానికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఎంపీలు సహా దేశవ్యాప్తంగా పలువురు బీజేపీ ఎంపీలు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యంగా రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఎంపీలు ఎవరికి వారుగా తమ తమ ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ అయిన ఈ రెండు మంత్రి పదవులను ఆ రాష్ట్రానికి చెందిన నేతలతోనే భర్తీ చేసే అవకాశం ఎక్కువగా ఉందని చర్చ జరుగుతోంది. అలా కాకుండా వేరే రాష్ట్రాలకు చెందిన నేతలతో భర్తీ చేసినట్టయితే, మరిన్ని విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ అధినేతలు భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు బీజేపీ ఎంపీలు హరిబాబు, గంగరాజులకు అవకాశం దొరుకుంది. ఈ మధ్యనే జరిగిన కేంద్ర కేబినెట్ విస్తరణలో తనకు బెర్తు దొరుకుందని భావించిన కంభంపాటి హరిబాబు, తన కుటుంబ సభ్యులతో సహా ఢిల్లీకి వచ్చి భంగపాటుకు గురయ్యారు.

ఎన్డీయే నుంచి బయటకు రండి

● కలిసి పోరాడదాం ● టీడీపీకి వైకాపా ఎంపీల సవాల్
● వరుసగా 5వ రోజు నిరసన ప్రదర్శన, సభలో ఆందోళన

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్‌లో మహాధర్నాతో ప్రారంభించి, ప్రతి రోజూ పార్లమెంటులో ధర్నా చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, 5వ రోజు తెలుగుదేశం పార్టీ ఎంపీలకు సవాల్ విసిరింది. కేంద్ర మంత్రి పదవుల కు టీడీపీ నేతలు రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తూనే, పూర్తిగా ఎన్డీయే కూటమి నుంచి బయటకు రావాల్సిందిగా డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎంపీలు పార్లమెంటు భవనం ప్రధాన ద్వారం ఎదుట ఆందోళన చేస్తూ టీడీపీకి సవాల్ విసిరారు. ఎన్డీయే కూటమి నుంచి బయటకు రావాలని, కలసి పోరాడదామని పిలుపునిచ్చారు. అయితే ఈ రాజీనామాలన్నీ పెద్ద డ్రామా అని వైకాపా ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోపించారు. మరో ఎంపీ విజయసాయి రెడ్డి మాట్లాడుతూ... మూడు కారణాలతో టీడీపీ ఇంకా ఎన్డీయేలో కొనసాగుతుందని అన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో తమ మూడో అభ్యర్థిని గెలిపించుకోడానికి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న నలుగురు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు అవసరమవుతుందని, ఇది మొదటి కారణమని అన్నారు. ఇక రెండో కారణం, ఓటుకు నోటు కేసు అన్నారు. కూటమి నుంచి బయటికొస్తే ఆ కేసును తిరగదోడి బాబును జైలుకు పంపుతారేమోనన్న భయంతో వెనుకాడుతున్నారని అన్నారు. మూడో విషయం థర్డ్ ఫ్రంట్‌పై స్పష్టత రాకపోవడమేనని అన్నారు. ప్రవేశపెట్టబోయే అవిశ్వాస తీర్మానానికి తెలుగుదేశం పార్టీ మద్ధతివ్వాలని వైకాపా నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు.

జనసేనలోకి మాదాసు గంగాధరం

● గుంటూరు మహాసభ బాధ్యతలు అప్పగింత



హైదరాబాద్, ఆంధ్రప్రభ : జనసేన ఆవిర్భావ దినోత్సవ మహాసభ పర్యవేక్షణ బాధ్యతలను మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగా ధరంకు అప్పగించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాదాసును శుక్రవారం ఆపార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ జనసేనలోకి ఆహ్వానించారు. గంగాధరం ప్రస్తుతం ఏపీ పీసీసీ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ, మాదాసు తమ కుటుంబ మిత్రులని, 30ఏళ్ల క్రితం నుంచి ఆయనతో తమకు పరిచయం ఉందన్నారు. ఎమ్మెల్సీగా ఏపీ పోలీస్ హౌజింగ్ చైర్మన్‌గా పని చేసిన అనుభవం ఆయనకు ఉందని, ఆనాటి వ్యక్తిని జనసేనలోకి రావాలని కోరానని తెలిపారు. తన పిలుపు మేరకు స్పందించి సానుకూలంగా నిర్ణయం తీసుకుని పార్టీలో చేరారని చెప్పారు. ఈనెల 14న గుంటూరులో నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవ మహాసభ పర్యవేక్షకులుగా బాధ్యతలు అప్పగించామని పవన్‌కల్యాణ్ చెప్పారు. గంగాధరం మాట్లాడుతూ, గత సంవత్సర కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని, పవన్‌కల్యాణ్ ఆహ్వానం మేరకే జనసేనలోకి చేరానని చెప్పారు. పవన్ నిబద్ధత తనకు తెలుసునని, వారి కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. తనకు పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చినా స్వీకరిస్తానని పార్టీలో ప్రతీ కార్యకర్తకు ఒక సోదరుడిలా అండగా ఉంటానని గంగాధరం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈరోజే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

హోదా నినాదాలతో మార్మోగిన ఏపీ భవన్

కమ్యూనిస్టులు, ప్రజాసంఘాలు, జర్నలిస్టుల నిరసన

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: అన్ని పార్టీలూ కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు, పాత్రికేయ సంఘాలతో కలిసి ఆయన ధర్నా చేపట్టారు. ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అనే నినాదాలతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు పరచాలని ముక్తకంఠంతో నినదించారు. విభజన హామీల సాధన సమితి, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సహా పలు ప్రజా, పాత్రికేయ సంఘాలవారు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ధర్నాలో సీపీఐ కార్యదర్శి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వాలు అరెస్టులు చేస్తున్నాయని తప్ప సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే నుంచి తెలుగుదేశం పార్టీ బయటకు వచ్చి, స్పష్టమైన అభిప్రాయంతో ముందుకు రావాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబును డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్‌కు మద్దతిచ్చేందుకు చాలా పార్టీలు సుముఖత చూపుతున్నాయన్నారు. 21న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి తెలుగుదేశం పార్టీ మద్ధతివ్వాలని డిమాండ్ చేశారు. విభజన హామీల సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రులంతా ఒకటే మాట మీద ఉండాలని పిలుపునిచ్చారు. లేదంటే వారు గుజరాత్ పాట పాడుకుంటూ వెళ్లిపోవాలని వ్యాఖ్యానించారు.

ఐదో రోజూ కొనసాగిన...

టీడీపీ ఎంపీల నిరసన ప్రదర్శన

● తొలిసారి ధర్నాలో స్వరం కలిపిన అశోక్ గజపతిరాజు ● కోయ దొర వేషంలో ఎంపీ శివప్రసాద్ ● టీడీపీ ఎంపీలతో కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ మాటామంతీ ● భుజం తట్టి ప్రోత్సహించిన జైరాం



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: 'చాహియే చాహియే స్పెషల్ స్టేటస్ చాహియే' అనే హిందీ నినాదాలతో శుక్రవారం పార్ల మెంటు ప్రాంగణం మార్మోగింది. వరుసగా ఐదో రోజు కూడా తెలుగుదేశం పార్టీ ఎంపీలు తమ ఆందోళన కొనసాగించారు. తాజాగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, ఎంపీ అశోక్ గజపతి రాజు ఈ ధర్నా లో పాల్గొన్నారు. తొలిసారి ధర్నాలో పాల్గొన్న రాజు, మిగతా ఎంపీల నినాదాలతో స్వరం కలిపారు. తన నిరసన గళాన్ని వినిపించారు. ప్రతిరోజూ చిత్ర విచిత్ర వేషధారణలతో, వివిధ రకాల కళారూపాలను ప్రదర్శిస్తూ పార్లమెంటులో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న చిత్తూరు ఎంపీ ఎన్. శివప్రసాద్, శుక్రవారం కోయదొర వేషధారణలో ధర్నాలో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన ప్రధాని నరేంద్ర మోడీ జాతకాన్ని, బీజేపీ జాతకాన్ని, కాంగ్రెస్ జాతకాన్ని కోయదొర జాతకం చెప్పిన రీతిలో ఒక కళా రూపాన్ని ప్రదర్శించారు. ప్రస్తుతం మోడీ జాతకం బాగోలేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేస్తేనే దోషం తొలగిపోతుందని అర్థమొచ్చేలా వ్యాఖ్యానాలు చేశారు. ప్రతి రోజూ తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నినాదాలు చేసిన టీడీపీ ఎంపీలు శుక్రవారం హిందీలోనూ నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలవారికి అర్థమయ్యేలా మూడు భాషల్లోనూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ, తాము తొలి రోజు నుంచి పార్లమెంటును స్తంభింపజేస్తూ వచ్చామని, తమ డిమాండ్లు సాధించుకునే వరకు పార్లమెంటును ఎట్టిపరిస్థితుల్లోనూ సజావుగా సాగనివ్వమని హెచ్చరించారు. అంచెలవారీగా చేస్తున్న పోరాటంలో భాగంగా తాము పార్లమెంటును స్తంభింపజేయ డంతో పాటు, రెండో అంచెగా మంత్రుల రాజీనామా కూడా జరిగిందని అన్నారు. ధర్నా చేస్తున్న తెలుగుదేశం పార్టీ ఎంపీలంతా పసుపు రంగు టీషర్టులను ధరించారు. వాటిపై ఆంగ్లంలో ముద్రించిన నినాదాలను ముద్రించారు. అయితే అదే సమయంలో పార్లమెంటులోకి అడుగుపెట్టిన కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఈ ధర్నా ప్రాంతానికి చేరుకుని ఆసక్తిగా గమనిం చసాగారు. జైరాం రమేశ్ రాకను గమనించిన ఏలూరు ఎంపీ మాగంటి బాబు, నేరుగా ఆయన దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చి తమ పరిస్థితిని చూడాల్సిందిగా కోరారు. దీంతో జైరాం రమేశ్ మాగంటి బాబు ధరించిన టీషర్టు మీద నినాదాలను ఆసక్తిగా చదివారు. కోయదొర వేషంలో వచ్చిన శివప్రసాద్ కూడా జైరాం రమేశ్ చేతులు పట్టుకుని ఆయన జాతకం చెబుతానంటూ వెంటపడ్డారు. చివరకు ఆయన టీడీపీ ఎంపీల భుజం తట్టి ప్రోత్సహిస్తూ అక్కణ్ణుంచి జారుకున్నారు.

దేశ రాజధానిలో ఘనంగా తొలి ప్రపంచ తెలుగు నాటకోత్సవాలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ప్రథమ అంతర్జాతీయ ప్రవాసాంధ్ర తెలుగు నాటకోత్సవాలు దేశ రాజధాని వాసులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. 27న ప్రపంచ రంగస్థల దినోత్సవం, 18వ తేదీన విళంబి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఆదిలీలా ఫౌండేషన్ బెంగళూరు ప్రవాసాంధ్ర థియేటర్ అకాడమీ (పాటా) సంయుక్తంగా ఢిల్లీలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నాయి. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఐటీవో ప్రాంతంలోని రాజేంద్ర భవన్‌లో సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ సంబరాలు నిర్వహిస్తున్నారు. ప్రవాస తెలుగు నాటక రంగంపై చర్చా వేదికలు, తీర్మానాలు, సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆదిలీలా ఢిల్లీ కళాకారులు, పాటా బెంగళూరు కళాకారులు, పశ్చిమ బెంగాల్, తిరువనంతపురం, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి వచ్చిన తెలుగు సంఘాల కళాకారులు ప్రదర్శించిన నాటకాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఢిల్లీలో ఘనంగా ఉగాది సంబరాలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దేశ రాజధాని హస్తినకు వారం రోజుల ముందుగానే తెలుగు వారి కొత్త సంవత్సరం ఉగాది పండుగ శోభ వచ్చేసింది. ఢిల్లీ తెలుగు అకాడమీ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలు ఏపీ భవన్‌లో అత్యంత వేడుకగా టి.ఎస్. మూర్తి పంచాంగ శ్రవణంతో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యాయి. నెల్లూరుకు చెందిన కవలలు వంకా సిస్టర్స్ కావ్య, శ్రావ్యలు ఆలపించిన కర్ణాటక సంగీతం, ముత్తు స్వామి దీక్షితార్ మహాగణపతిం భజే, శ్యామ శాస్త్రి కామాక్షి స్వరజతి, త్యాగరాజ స్వామి వారి ఎందరో మహానుభావులు, వందనం రఘునందన అన్నమయ్య మాధవా కేశవా, గరుడాద్రి వేదాద్రి కీర్తనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. ఉషారావు గారి శిష్య బృందంచే భరతనాట్యం, సీతా నాగజ్యోతి శిష్యురాలు కుమారి వైష్ణవి చేసిన కూచిపూడి నృత్యాలకు కరతాళ ధ్వనులు మార్మోగాయి. వివిధ రంగాల్లో గణనీయమైన సేవలు చేస్తున్న, ప్రతిభ కనబరుస్తున్న తెలుగు మహిళా మణులను ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

టీడీపీ, బీజేపీలపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

● ఆ పార్టీల గుర్తింపు రద్దు చేయాలని వినతి

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఎన్నికల మేనిఫెస్టోలో తప్పుడు వాగ్దానాలు చేసి వాటిని విస్మరించిన టీడీపీ, బీజేపీల గుర్తింపు రద్దు చేయాలంటూ ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం పదకొండున్నర గంటలకు రఘువీరారెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ నేతల బృందం అశోకా రోడ్‌లోని కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఇచ్చిన వాగ్దానాలు మరిచి ప్రజలను మోసం చేసిన బీజేపీ టీడీపీలపై చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు.

రఘువీరారెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ... లీగల్ ఒపీనియన్ తీసుకుని, పూర్తి అధ్యయనం చేశాక తప్పకుండా చర్యలు చేపడతామని ఈసీ హామీ ఇచ్చిందని వివరించారు. ప్యాకేజీ కోసం చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు విమర్శించారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలపై టీడీపీ, బీజేపీలు పోటీ పడ్డాయి. 10 ఏళ్ల పాటు ప్రత్యేక హెూదా ఇస్తామని బీజేపీ చెప్పింది. టీడీపీ 6 వందల హామీలు ఇచ్చింది. నిన్నటి వరకు కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ కలిసి ఉన్నారు. ఇప్పుడు కూడా ఎన్డీయేలో భాగస్వామ్యులుగా ఉన్నా ఏ ఒక్క హామీ ఇంత వరకు నెరవేర్చలేదు. 5 కోట్ల ఆంధ్ర ప్రజలకు, ఎన్నికల కమిషన్‌కు ద్రోహం చేశారు. మేమిచ్చిన రిప్రజెంటేషన్‌లో వారు మాట్లాడిన మాటలు, వాగ్దానాలు, పూర్తి ఆధారాలతో సహా సమర్పించాం. సెక్షన్ 16ఎ కింద ఈ రెండు పార్టీలను రద్దు చేయవచ్చు. న్యాయపరమైన సమీక్ష జరిపాక చర్యలు చేపడతామని ఎన్నికల సంఘం హామీ ఇచ్చింది. రాజకీయ పార్టీలుగా కూడా వాటిని రద్దు చేయాలి. 23వ తేదీన ఏపీలో రాజ్యసభ ఎలక్షన్లు జరుగుతున్నాయి. ఈ ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలని టీడీపీ, వైస్సార్సీపీని కోరినా వారు ఒప్పుకోలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యే ప్రభాకర్‌కు 2 సంవత్సరాలు శిక్ష పడింది. ప్రభాకర్ రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీల్లేదు. ఒకవేళ వేస్తే రాజ్యసభ ఎన్నికలు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉంది.

టీడీపీ నాటకాలు ప్రజలు చూస్తున్నారు : కేవీపీ రామచంద్రరావు కాంగ్రెస్ ఎంపీ

టీడీపీ నాటకాలను 1990 నుంచి ప్రజలు చూస్తున్నారు. బీజేపీ, టీడీపీ ఎప్పుడు హత్తుకుంటారో, ఎప్పుడు విడిపోతారో వాళ్లకే తెలియాలి. మోదీ రాష్ట్రానికి వస్తే అరెస్ట్ చేయిస్తానని ప్రకటించి, మోదీతోనే భాగస్వాములుగా చేరారు. రెండు పార్టీలు కూడా ప్రత్యేక హెూదా అంశాన్ని పాతాళంలోకి తొక్కేశారు. హెూదాని ప్యాకేజీ కింద అమ్ముకున్న చంద్రబాబుకి మోదీని ప్రశ్నించే హక్కు ఉందా? మోదీకి నైతిక విలువలుంటే తిరుపతిలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రత్యేక హెూదా ఇవ్వమని కేంద్రం చెప్పిన రోజే రాజీనామాలు చేసుంటే బాగుండేది. పోలవరం కాంట్రాక్ట్ విషయాలలో కేంద్రం ఎప్పుడైతే లెక్కలు అడగడం మొదలుపెట్టిందే అప్పట్నుంచి టీడీపీ ఆందోళన చెందుతోంది.

రైతుల ఆదాయం రెట్టింపు కోసం...

బృహత్తర ప్రణాళికలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : తూర్పు గోదావరి జిల్లా తుని నుంచి నర్సీపట్నం, చోడవరం, మాడుగుల మీదుగా కొత్తవలస వరకు సింగిల్ లైన్ బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం నిర్మాణం కోసం సర్వే పనులు పూర్తయినట్లు రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గొహైన్ వెల్లడించారు. తుని-విశాఖపట్నం మధ్య ప్రస్తుతమున్న రైల్వే ట్రాక్ సముద్ర తీరానికి చేరువగా ఉన్నందున తుఫానులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిం చినప్పుడు వాటికి తీవ్ర నష్టం వాటిల్లడం వల్ల రైలు రవాణా స్థంభించిపో తున్నం దున కొత్త రైల్వే లైన్ నిర్మాణం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ చేపడుతున్న చర్యలేంటని వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగారు.

ప్రశ్నకు శుక్రవారం రాజ్యసభలో ఆయన రాతపూర్వ కంగా జవాబిచ్చారు. ఈ రైల్వేలైన్ నిర్మాణానికి సర్వే పనులను 2016-17లో రైల్వే శాఖ మంజూరు చేసినట్టు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి రూ.3777.21 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు ఆయన చెప్పారు. సర్వే నివేదిక ప్రస్తుతం రైల్వే మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉన్నట్టు రాజెన్ గొహైన్ వివరించారు.

రైతుల ఆదాయం రెట్టింపు కోసం బృహత్తర ప్రణాళికలు

2022 నాటికల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న లక్ష్య సాధన కోసం ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్ శుక్రవారం రాజ్యసభలో ప్రకటించారు. రైతుల కోసం కేంద్రం చేపడుతున్న చర్యలేంటని విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, డిమాండ్‌ను ముందుగానే పసిగట్టే విధంగా టెక్నాలజీ వ్యవస్థను రూపుదిద్దడానికి డైరెక్టరేట్ ఆఫ్ మార్కెటింగ్, ఇన్‌స్పెక్షన్‌ను పునఃవ్యవస్థీకరిస్తున్నట్టు రాధామోహన్ సింగ్ వివరించారు. రైతులు తమ ఉత్పాదనలను నేరుగా అమ్ముకు నేందుకు వీలుగా వచ్చే మూడేళ్లలో దేశవ్యాప్తంగా 22 వేల గ్రామీణ సంతలను దశలవారీగా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని రాధామోహ న్ సింగ్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రం గాన్ని ఉత్పత్తి ప్రాధాన్యత నుంచి ఆదాయం సమకూర్చే వనరుగా మార్పులు చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

కరవు నుంచి ఉపశమనం కోసం ఐఫాడ్‌తో ఏపీ ఒప్పందం

కరవు నుంచి ఉపశమనం కోసం ప్రత్యేక ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐక్యరాజ్య సమితికి చెందిన ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ (ఐఫాడ్)తో ఒప్పం దం కుదుర్చుకున్నట్లు వ్యవసాయ శాఖ సహాయ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు. 2017 సెప్టెంబర్ నుంచి 2022 సెప్టెంబర్ వరకు ఐదేళ్ల పాటు ఈ ప్రాజెక్ట్ అమలులో ఉంటుందని ఆయన ఎంపీ విజయ సాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు. ఈ ప్రాజెక్ట్ కోసం అయ్యే మొత్తం వ్యయం 1042 కోట్ల రూపాయల నిధులను ఐఫాడ్‌తో పాటు నాబార్డ్ ఆధ్వర్యంలోని గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, ఏపీ ప్రభుత్వం, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రాష్ట్రీయ క షివికాస్ యోజన నుంచి సమకూర్చడం జరుగుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ అమలు తీరును గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
(కలెక్టర్, రంగారెడ్డి జిల్లా)

ఫారం-ఎఫ్
జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా గారి ప్రకటన
(రూలు 7 (సి)ని చూడుము)

ఫైల్ నెం.జి2/773/2018 తేది : 09-03-2018

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ రంగారెడ్డి వారు ప్రజాప్రయోజనార్థం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొరకు రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలము, కిష్టాపూర్ గ్రామములో ఇది వరకు ఇచ్చిన ప్రకటన నెం.జి2/773/2018 తేది :02.03.2018, ఆంధ్రప్రభ మరియు వార్తా తెలుగు దినపత్రికలలో తేది 04.03.2018న ప్రచురింపబడినది. అట్టి ప్రకటనలు అనుసరించి ఈ క్రింద చూపబడిన ప్రభావిత వ్యక్తులు (భూయజమానులు మరియు ఇతరులు) వారి క్లైములు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుట కొరకు ముందుకు వచ్చిరి. ఇష్టపడి ముందుకు వచ్చిన ప్రభావిత వ్యక్తులు క్రింద చూపబడినారు.

కిష్టాపూర్ గ్రామం, చేవెళ్ళ మండలం

క్రమ సంఖ్య	భూమి యజమానిపేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.లు	రిమార్కులు
1	మ్యాప్ రోడ్డు (డోరేపల్లి సురేంద్రగౌడ్‌చే ఆక్రమణ)	76	0-07	పట్టా
2	మ్యాప్ రోడ్డు (ముస్తాక్ అహ్మద్‌ఖాన్‌చే ఆక్రమణ)	76	0-3.5	పట్టా
3	డోరేపల్లి సురేంద్రగౌడ్	76	0-01	పట్టా
4	ఎం.పండరీనాథ్ తండ్రి నారాయణ & ఇతరులు	73/2	0-01.5	పట్టా
5	పుతేజా ఫాతిమా	72/1	0-08	పట్టా
6	ఆర్.మురహర్ తండ్రి నర్సయ్య	71/2	0-02	పట్టా
7	మోహజ లీల్ తండ్రి బాబుమియా	71/2	0-03.5	పట్టా
8	మంగళారం విఠలయ్య తండ్రి అనంతయ్య	58/1	0-24	పట్టా
9	మంగళారం బుచ్చయ్య తండ్రి అంతయ్య	58/1	0-21.5	పట్టా
10	మంగళారం రామయ్య తండ్రి అనంతయ్య	58/1	0-21.5	పట్టా
11	జి.జంగయ్య తండ్రి చంద్రయ్య	59	0-21	పట్టా
12	ఘనపురం మణెమ్మ భర్త నర్సింహులు	59	0-06	పట్టా
13	వినోద్‌కుమార్ జైన్	70	0-17	పట్టా
14	మోతీలాల్ జైన్	70	01-00	పట్టా
15	రోడ్డు	71/1	0-02.5	పట్టా
16	మహ్మద్ జలీల్	71/1	1-22	పట్టా
17	రోడ్డు	71/1	0-01.5	పట్టా
18	పుతేజా ఫాతిమా	72/2	0-24	పట్టా
19	ఎం.పండరీనాథ్ & ఇతరులు	73/1	1-25	పట్టా
20	ఎం.రమేష్ & ఇతరులు	76/1	0-11	పట్టా
21	సురేందర్‌గౌడ్ తండ్రి రుక్మయ్య	76/1	0-32	పట్టా
22	ముస్తాక్ అహ్మద్ ఖాన్	76/1	0-05	పట్టా
	మొత్తం విస్తీర్ణం ఎకరాలు 09-20.5 గుంటలు			

(i) భూ యజమానులు కాని ఇతరులు

ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
లేదు	లేదు	లేదు	లేదు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా ఎవరికైననూ ఏవైనా క్లైములు/అభ్యంతరములు ఉన్న యెడల భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా కార్యాలయములో ఈ ప్రకటన విడుదలైన ఏడు దినములలో దాఖలు చేసుకొనవచ్చును.

సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి చేవెళ్ళ డివిజన్ రంగారెడ్డి జిల్లా | సం/- జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టర్ రంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
(కలెక్టర్ రంగారెడ్డి జిల్లా)

ఫారం-ఎఫ్
జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా గారి ప్రకటన
(రూలు 7 (సి)ని చూడుము)

ఫైల్ నెం.జి2/776/2018 తేది : 09-03-2018

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టరు రంగారెడ్డి వారు ప్రజాప్రయోజనార్థం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొరకు రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలము, ఆలూరు-II గ్రామములో ఇది వరకు ఇచ్చిన ప్రకటన నెం.జి2/776/2018 తేది :03.03.2018, ఆంధ్రప్రభ మరియు వార్తా తెలుగు దినపత్రికలలో తేది 05.03.2018న ప్రచురింపబడినది. అట్టి ప్రకటనలు అనుసరించి ఈ క్రింద చూపబడిన ప్రభావిత వ్యక్తులు (భూయజమానులు మరియు ఇతరులు) వారి క్లైములు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుట కొరకు ముందుకు వచ్చిరి. ఇష్టపడి ముందుకు వచ్చిన ప్రభావిత వ్యక్తులు క్రింద చూపబడినారు.

ఆలూరు -II గ్రామం, చేవెళ్ళ మండలం

క్రమ సంఖ్య	భూమి యజమానిపేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.లు	రిమార్కులు
1	నర్సింహులు, శ్రీనివాస్	140	0-00.5	పట్టా
2	ఆగమయ్య	141	0-01.5	పట్టా
3	తోట వెంకటయ్య	141	0-01.5	పట్టా
4	రోడ్డు	141	0-00.5	ప్రభుత్వ భూమి
5	ఎం.మహేష్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	141	0-10	పట్టా
6	ఎం.మహేష్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	141	0-24	పట్టా
7	సుధాకర్ మారెళ్ల	141	0-29.5	పట్టా
8	ఎం.జగదీష్ రెడ్డి	పైగా జాగీర్	0-05	పట్టా
9	ఎర్రమనేని లాస్య	పైగా జాగీర్	0-01	పట్టా
10	గంగిశెట్టి రాములు	పైగా జాగీర్	0-03.5	పట్టా
11	గంగిశెట్టి స్వామి	పైగా జాగీర్	0-04	పట్టా
12	అమరేందర్ తండ్రి వీరయ్య	166	0-03	పట్టా
13	ఎం.డి.యూసఫ్, ఎం.డి. నిజాముద్దీన్	166	0-02	పట్టా
14	శ్యామల్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి లింగారెడ్డి	166	0-02	పట్టా
15	శ్యామల్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి లింగారెడ్డి	165	0-10.5	పట్టా
16	ఎస్.సుజాత, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి	165	0-33	పట్టా
17	నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి	165	0-29	పట్టా
	మొత్తం ఎకరాలు 04-00.5 గుంటలు			

(i) భూ యజమానులు కాని ఇతరులు

ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
లేదు	లేదు	లేదు	లేదు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా ఎవరికైననూ ఏవైనా క్లైములు/అభ్యంతరములు ఉన్న యెడల భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా కార్యాలయములో ఈ ప్రకటన విడుదలైన ఏడు దినములలో దాఖలు చేసుకొనవచ్చును.

సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి చేవెళ్ళ డివిజన్, రంగారెడ్డి జిల్లా | సం/- జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టర్ రంగారెడ్డి



సింగపూర్ ప్రధానితో రాహుల్ భేటీ

సింగపూర్ : మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సింగపూర్ ప్రధాని లీ హిసెన్‌లూంగ్‌ను కలిశారు. ఈ సందర్భంగా భారత్-సింగపూర్‌కు మధ్య ఉన్న సంబంధాలు, పలు అంశాలపై చర్చించారు. సింగపూర్‌ప్రధానితో కలిసిన అనంతరం కొన్ని విషయాలను తన ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మిలింద్‌తో పాటు టెలీకాం వ్యాపారవేత్త సాం పిట్రోడా కూడా ఉన్నారు. ఢిల్లీలో 2005లో నిర్వహించిన సింగపూర్-భారత్ పార్లమెంటరీ ఫోరం ప్రారంభోత్సవంలో భాగంగా సింగపూర్ ప్రధానిని కలుసుకున్నాను. సింగపూర్ ఉప ప్రధాని థర్మన్ షన్ముగార్థంను కూడా కలుసుకున్న విషయం తెలిసిందే...

'పాకిస్థాన్ అంటే టెర్రరిస్థాన్'

న్యూఢిల్లీ: టెర్రరిస్టులకు స్వర్గధామంగా విలసిల్లుతున్న పాకిస్థాన్‌పై భారత్ మరోసారి విమర్శల వర్షం కురిపించింది. కాశ్మీర్లో భారత్ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని పాక్ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ పాకిస్థాన్ అంటే టెర్రరిస్థాన్ అని ఆ దేశాన్ని సంబోధించింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తుందని ఆరోపించింది. మానవ హక్కుల ఉల్లంఘనే ఉగ్రవాదమని ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధి మినీదేవి కూనం అన్నారు. పాకిస్థాన్ అంటే స్పెషల్ టెర్రరిస్టు జోన్ అని వ్యాఖ్యానించారు. ఇండియా స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఎస్ఈజడ్)కు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఎస్ఈజడ్ ముఖ్య ఉద్దేశం దేశ భూభాగంలో కొంత ప్రాంతాన్ని కేటాయించి ఆర్థిక, వ్యాపార కార్యకలాపాలు అభివృద్ధి చేసుకోవటానికి ఈ ప్రాంతాన్ని వినియోగించటం. అయితే పాకిస్థాన్ తమ భూభాగాన్ని టెర్రరిస్టుల కార్యకలాపాల అభివృద్ధికోసం ఉపయోగిస్తోందని అందుకే స్పెషల్ టెర్రరిస్ట్ జోన్ అని వ్యాఖ్యానించామని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం (యుఎన్‌హెచ్‌ఆర్‌సి) జెనివాలో భారత ప్రతినిధి మినీదేవి కూనం అన్నారు. దేవి జెనివాలో భారత రెండవ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. సరిహద్దు ప్రాంతంలో చొరబాట్లను ఆపేయాలిసిందిగా పాకిస్థాన్‌ను ఆదేశించాలని కౌన్సిల్‌ను భారత్ ప్రతినిధి కూనం అభ్యర్థించారు.

ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో
300 మహిళా టోల్ ప్లాజాలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 300టోల్ ప్లాజాలను కేవలం మహిళలే నిర్వహించేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ మేరకు ఓ ప్రకటన వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తమశాఖలో మహిళాప్రాధాన్యం పెరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నగరాలకు చేరువలో ఉన్న టోల్‌ప్లాజాల్లో పగటిపూట కేవలం మహిళలే పనిచేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) 300 టోల్ ప్లాజాల్లో మహిళలేపనిచేసేలా వారిని ప్రోత్సహిస్తూ ఉద్యోగ బాధ్యతలు అప్పగిస్తుందన్నారు. ఈ మేరకు ఎన్‌హెచ్‌ఏఐకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ ప్రాంతీయ అధికారులు వీరి బాధ్యతలను పర్యవేక్షిస్తారన్నారు. టోల్ ప్లాజా నిర్వహణలో వారి పనితీరును పరిశీలించి మెరుగైన ఫలితాలు సాధించినవారికి ప్రోత్సహించేలా ర్యాంకింగ్ విధానం ప్రవేశ పెడతామన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో టోల్ ప్లాజాల వద్ద వాష్‌రూమ్స్, వాటర్ ఏటీఎం, టీ,కాఫీ వెండింగ్ మెషిన్లు, ప్రీ ప్యాకింగ్ ఆహార పదార్థాలు, పోలీస్ పెట్రోలింగ్, అంబులెన్సు తదితర సౌకర్యాలు కలిపిస్తామన్నారు. మహిళను కష్టతరమైన పనులు కూడా సులభంగా నెరవేర్చేలా తర్ఫీదు ఇస్తామన్నారు.

గీత దాటితే వేటే!

(మొదటిపేజీ తరువాయి)

చర్యలకు పాల్పడితే హెచ్చిరకలతో సరిపెట్టకుండా నేరుగా సస్పెన్షన్ వేటు వేయాలనే ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలిసింది. సభ్యుల ప్రవర్తనా తీరునుబట్టి ఎన్ని రోజులు లేదా సెషన్ మొత్తమా అనే అంశంపై ప్రభుత్వం నిర్యం తీసుకునేందుకు మొగ్గు చూపుతోంది. శాసనసభా వ్యవహారాలు, సభా నిర్వహణ హుందాగా ఉండాలని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అర్ధవంతమైన చర్చ జరిగి ప్రజలకు మేలు చేకూరేదిశగా ఉండాలని సర్కార్ అభితమతంగా ఉంది. ఇదే అంశమై గతంలో అనేక సందర్భాల్లో శాసనసభలో సీఎం కేసీఆర్ విపక్షాలకు కీలక సూచనలు చేశారు. నిర్మాణాత్మక సలహాలు, సూచనలు, వాస్తవికత కోణంలో ప్రజా సమస్యలు సభ దృష్టికి తెస్తే స్వాగతిస్తామని ఆయా సందర్భాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. నేరుగా సమస్యలు, సలహాలు కాకుండా రాజకీయ పరమైన అంశాలతో సభా సమయం వృధా చేయకుండా కట్టడి చేసే చర్యల్లో భాగంగా క్రమశిక్షణ కూడా కీలకమేనని ప్రభుత్వం గుర్తించింది. స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అందరికీ అవకాశం కల్పించడంతోపాటు, విపక్షాల సభ్యులు లేవనెత్తే ప్రశ్నలకు సుధీర్ఘ చర్చ జరిగేలా సహకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా తెలిసింది.

ఈ నెల 12న ఉదయం శాసనసభా సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమవుతాయి. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ప్రసంగిస్తారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను పేర్కొంటూ ప్రసంగించడం ఆనవాయితీ కాగా గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం కూడా గతంలో అంతే ఆనవాయితీగా కొనసాగుతూ వచ్చింది. అయితే రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సభ గౌరవం, హోదాను పెంచేలా సర్కార్‌తోపాటు అన్ని పక్షాలు హుందాగా వ్యవహరించాలని నిర్ణయించాయి. ఆ తర్వాత జరిగిన సమావేశాల్లో ఇదే వ్యూహం అన్ని పక్షాలు పాటించాయి. గత సమావేశాల్లో బీజేపి సభ్యుడు కిషన్‌రెడ్డి తనకుతానుగా సభకు క్షమాపణ చెప్పి సభా గౌరవాన్ని మరింత పెంచిన సందర్భం కూడా తటస్థించింది.

ఈనెల 12న గవర్నర్ ప్రసంగం తర్వాత 13, 14 తేదీల్లో ఆయన ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. అన్ని పక్షాలకు సీఎం కేసీఆర్ సమాధానమిచ్చిన తర్వాతే ఈ నెల 15న ఉదయం 11 గంటలకు ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెడ్తారు. అదే రోజు ఉదయం శాసనసభా కమిటీ హాల్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. అయితే ఎప్పటిలాగానే పద్దులపై చర్చలకోసం సమయం కేటాయించడంతోపాటు అన్ని పద్దులపై సుధీర్ఘంగా చర్చకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉదయం ప్రశ్నోత్తరాలకు అవకాశః ఇచ్చి వీలైనన్ని ప్రశ్నలపై సమాధానాలు వచ్చేలా చూడాలని నిర్ణయించినట్లు తెలిసింది. లఘు చర్చలు, జీరో అవర్‌లతో స్థానిక సమస్యల ప్రస్తావనకు, ప్రాధాన్యత ఉన్న అంశాలకు అవకాశం విరివిగా ఇవ్వాలని సభా వ్యవహారాల శాఖ మంత్రి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. శాసనసభా సమావేశాల నిర్వహణ, అనుసరించాల్సిన వ్యూహంపై శుక్రవారం మంత్రి హరీష్‌రావు జలసౌధలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాసన సభా కార్యదర్శితో ఆయన భేటీ అయ్యారు. శాసనసభ్యులనుంచి వచ్చిన ప్రశ్నలపై చర్చ జరగాని, అవసరమైతే సమయం పొడిగించాలని కూడా ఆయన పేర్కొన్నారు. అయితేదాదాపు 1000 ప్రశ్నలనుగుర్తించినట్లు తెలిసింది.

అర్ధవంతమైన చర్చకు సహకరిస్తూనే అన్నివర్గాల సభ్యుల ప్రశ్నలకు సమాధానం వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. అయితే నిబంధనల అమలు, నియమావళిపైమాత్రం ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరించాల్సిందేనని ఆయన పేర్కొన్నట్లుగా తెలిసింది. గవర్నర్ ప్రసంగం తర్వాత నిర్వహించే బిజినెస్ అడ్వయిజరీ కమిటీ(శాసన సభా సలహా మండలి) సమావేశంలో ఈ అంశం అన్ని పార్టీల నేతలకు సూచించాలని నిర్యించారు. ఎటువంటి చర్చకైనా సిద్దంగా ఉన్నామనే సంకేతం పంపండతోపాటు, ప్రభుత్వ పథకాలపై విస్తృత చర్చ జరిగేలా ప్రభుత్వం వ్యవహరించనుంది. అవసరమైతే నెలాఖరు తర్వాత శాసనసభా పనిదినాలపై కీలక నిర్ణయం తీసుకోనుంది.

త్రిపురకు అండగా ఉంటాం

- ప్రధాని నరేంద్ర మోడీ
- అట్టహాసంగా, మంత్రుల ప్రమాణ స్వీకారం

త్రిపుర సీఎంగా విప్లవ్ కుమార్ దేవ్



మాజీ సీఎం మాణిక్ సర్కార్‌తో అద్వానీ

25 ఏళ్ల కమ్యూనిస్టుల పాలనకు తెరపడింది. శుక్రవారం బీజేపీ కూటమి త్రిపురలో సర్కార్‌ను నిర్మించింది. సీఎంగా విప్లవ్ కుమార్ దేవ్ ప్రమాణ స్వీకారం చేశారు. డిప్యూటీ సీఎంగా బీజేపీ నాయ కుడు జిష్ణు దెబ్ బర్మన్ బాధ్యతలు చేపట్టారు. గవర్నర్ తథాగటా రాయ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా 8 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. ఐపీఎఫ్‌టీ చీఫ్ ఎన్‌సీ దెబ్బర్మ సైతం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇండిజీనియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ) బీజేపీతో జతకట్టి త్రిపురలో సర్కార్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, సీనియర్ బీజేపీ నాయకుడు లాల్‌క్రిష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు గుజరాత్ సీఎం విజయ్ రూపానీ, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ చౌహాన్, అస్సాం సీఎం సర్బానంద్ సోనోవాల్, జార్ఖండ్ సీఎం రఘుబర్ దాస్‌తో పాటు త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



అగర్తలా : బీజేపీ ప్రభుత్వం ఎప్పటికీ త్రిపుర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటుందని, అన్ని విధాలుగా అభివృద్ధి పర్చేందుకు కేంద్రం కృషి చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. త్రిపుర సీఎంగా బిలబ్‌కుమార్ దెబ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని అస్సాం రైఫిల్స్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడారు. బీజేపీ కూటమి గెలుపునకు కృషి చేసిన త్రిపురలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈశాన్య రాష్ట్రాల్లో చాలా వనరులు ఉన్నాయని, వాటి ద్వారా అభివృద్ధి పరుస్తాం. త్రిపుర ప్రజల జీవితాల్లో, వారి జీవన శైలిలో మార్పు తీసుకొస్తాం. రాష్ట్రాన్ని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు త్రిపుర ప్రజలందరూ కృషి చేయాలి. ఎలాంటి విషయంలో కూడా కేంద్రం నుంచి పూర్తి సాయం ఉంటుంది.

25 ఏళ్ల కమ్యూనిస్టుల పాలనకు ఫుల్‌స్టాప్ పడింది. అన్ని వర్గాల ప్రజలను అన్ని అవిధాలుగా ఆదుకుంటుంది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. నినాదంతో త్రిపుర ప్రజలు ముందుకు వెళ్లాలి. ప్రధాని హోదాలో ఈశాన్య రాష్ట్రాల్లో చాలా సార్లు పర్యటించాను. ఈశాన్య రాష్ట్రాలే భారత్‌కు వెన్నుముక. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఈశాన్య రాష్ట్రాల సమస్యలు భారత్‌కు తెలుసు. ప్రతీ భారతీయుడు వీరికి అండగా ఉంటారు.

చిన్నారులపై అత్యాచారానికి పాల్పడితే ఉరి

జైపూర్: అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే నేరస్థులకు ఉరిశిక్ష విధించేలా రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ శాసనసభ శుక్రవారం ఈవిధంగా నిర్ణయిస్తూ క్రిమినల్ బిల్లు పాస్ చేసింది. 12సంవత్సరాల కంటే తక్కువ ఉన్న చిన్నారులపై అత్యాచారానికి పాల్పడేవారికి కఠిన శిక్ష విధించాలని, నేర నిరూపణ అయితే నిందితులకు ఉరి శిక్ష విధించాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది డిసెంబర్ 4న మధ్య ప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో ఆదేశాలు జారీచేసింది. చిన్న పిల్లలపై అత్యాచారం చేసే వారికి ఉరి శిక్ష విధిస్తూ సీఎం శివ రాజ్ సింగ్ సర్కార్ నిర్ణయించింది.

క్రిమినల్ లా (రాజస్థాన్ సవరణ) బిల్లు 2018 బుధవారం అసెం బ్లీముందుకు రా గా శుక్రవారం ఆ బిల్లు శాసనసభ ఆమోదంపొందిం ది. దీంతో బిల్లు చట్టంగా మార నుంది. కాగా గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా నమోదైన లైంగిక వేధింపుల కేసులను పరిశీలిస్తే మధ్యప్రదేశ్ మొదటిస్థానంలో ఉంది.

రాఫెల్ 'ఒప్పందం' బయటపెట్టండి

కాంగ్రెస్ డిమాండ్



న్యూఢిల్లీ: రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు వివరాలను, కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే వెల్లడించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి రణదీప్ సుర్జీవాలా డిమాండ్ చేశారు. యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి కొన్ని ప్రశ్నలను ఆయన ప్రభుత్వానికి సంధించారు. రాఫెల్ ఒప్పందంలో ఏయే యుద్ధ విమానాన్ని ఎంతకు కొనుగోలు చేసింది వెల్లడించాలని అన్నారు. ఈ ఒప్పందం వివరాలను వెల్లడించకుండా ప్రభుత్వం జాతి ప్రయోజనాలను కాలరాస్తున్నదని ఆయన ఆరోపించారు. గత యుపిఏ ప్రభుత్వ హయాంలో ప్రతి రక్షణ ఒప్పందాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టి ప్రజలకు వెల్లడి చేసేవారమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం రక్షణ ఒప్పందాలను బహిర్గతం చేయకుండా దాచి పెడుతున్నదని, ద్వంద్వ వైఖరిని అనుసరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని రణదీప్ అన్నారు. మోదీ ప్రభుత్వం 36 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసిందని, ఎంత ధరకు కొన్నదీ రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా వెల్ల డించకపోవడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. రక్షణ మంత్రిని విలేకరులు నిలదీసినప్పుడు, రక్షణ వ్యవహారాలకు సంబంధించిన రహస్య ఒప్పందం వివరాలను వెల్లడించలేమని పేర్కొనగా...ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మాత్రం అది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని చెప్పారని అన్నారు. ఈ విషయంపై ఇరువురు కేంద్ర మంత్రులు వేర్వేరు సమాధానాలు చెప్పడం విడ్డూరంగా వుందని రణదీప్ అన్నారు. మోదీ ప్రభుత్వం ఒక రాఫెల్ యుద్ధవిమానాన్ని ప్రస్తుత ధరల ప్రకారం 241.66 మిలియన్ డాలర్లు(రూ.1570.8 కోట్లు) కు కొనుగోలు చేశారా లేక డిసెంబర్ 12, 2012 అంతర్జాతీయ బిడ్ ప్రకారం 80.95 మిలియన్ డాలర్లు(526 కోట్లు) కు కొనుగోలు చేశారా అనే విషయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఖతార్ దేశం గత ఏడాది నవంబర్ 12 రాఫెల్ యుద్ధ విమానాలను ఒక్కొక్కటి 108.33 మిలియన్ డాలర్లు(రూ.694.80 కోట్లు) కు కొనుగోలు చేసిందని, అలాంటప్పుడు మోదీ ప్రభుత్వం అదనంగా ఎందుకు వ్యయం చేయాల్సి వచ్చిందని ఆయన నిలదీశారు. రాఫెల్, యూరోఫైటర్ టైఫూన్ యుద్ధవిమానాలు రెండూ భాతతీయ వాయుసేనకు అవసరమైన ఒకే విధమైన సాంకేతిక ప్రమాణాలను కలిగివున్నాయని ఆయన చెప్పారు. యూరోఫైటర్ కంపెనీ 20 శాతం తక్కువ ధరకు విమానాలను సరఫరా చేస్తామని జూలై 4, 2014 న అప్పటి రక్షణ మంత్రి అరుణ్ జైట్లీకి వ్రాతపూర్వక ఆఫర్ ఇచ్చిందని ఆయన తెలిపారు.

ముషారఫ్‌ను అరెస్ట్ చేయండి

పాక్ ప్రభుత్వానికి ప్రత్యేక కోర్టు ఆదేశం



ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌ను అరెస్టు చేసి అతని ఆస్తులన్నీ జప్తు చేయాలని పాక్ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీచేసింది. పాకిస్థాన్‌లో ఎమెర్జెన్సీ విధించిన కేసులో ముషారఫ్‌ను అపరాధిగా కోర్టు ప్రకటించింది. కాగా ముషారఫ్ పాక్ విడిచి 2016 మార్చిలో దుబాయ్ పారిపోయారు. దీంతో కోర్టు మే 2016లో ముషారఫ్ పరారైనట్టు ప్రకటించింది. పాక్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ (74) మార్చి 2014లో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించినపుడు చాలామంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులను గృహ నిర్బంధంలో ఉంచారు. సుమారు 100మంది జడ్జీలను విధులనుంచి తొలగించారు. పెషావర్ హైకోర్టులోని ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ ఈకేసులో వాదోపవాదనలును పరిశీలించింది. ప్రాసిక్యూటర్ అక్రమ్ షేక్ ముషారఫ్ అరెస్టుకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా హైకోర్టును అభ్యర్థించారు. ఈ కేసులో కోర్టు ముషారఫ్‌కు జీవితఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉంది.

గౌరీ లంకేష్ హత్యకేసులో
ఏ-1 నిందితుడి అరెస్టు

న్యూఢిల్లీ: సంచలనం సృష్టించిన ప్రముఖ జర్నలిస్టు,సామాజికకార్యకర్త గౌరీ లంకేష్ హత్యకేసులో ఏ-1 ముద్దాయిని సిట్ బృందం అరెస్టు చేసింది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన హత్యపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపట్టిన తరువాత ఇదే మొదటి అరెస్టు కావడం విశేషం. ఈ హత్యకేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న కెటి నవీన్‌కుమార్(37) ఈనెల 15 వరకు పోలీస్ కస్టడీలో కొనసాగేందుకు కోర్టు అనుమతించింది. లంకేష్ పత్రికె ఎడిటర్ గౌరీ లంకేష్ ను గుర్తు తెలియని దుండగులు గత ఏడాది సెప్టెంబర్ 5 వ తేదీన ఆమె నివాసం వద్దే ఆమెపై కాల్పులు జరిపి హత్యచేసిన విషయం విధితమే. ఈ కేసులో కీలక నిందితునిగా భావిస్తున్న నవీన్‌కుమార్‌ను ఈనెల 3న సిట్ బృందం అరెస్టు చేసినట్టు చూపినప్పటికీ, అనధికారికంగా బుల్లెట్లు కలిగి వున్నాడన్న కారణంతో బెంగళూరు పోలీసులు గత నెల 18 నే నవీన్‌ను అరెస్టు చేశారు. చిక్‌మంగుళూర్ జిల్లా, బిరూర్ పట్టణానికి చెందిన నవీన్ అక్రమ ఆయుధాల వ్యాపారంలో వున్నాడు. లంకేష్ హత్యతో ఇతనికి సంబంధం వుండివుంటుందని నవీన్ సన్నిహితులు అందించిన సమాచారం మేరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాండవపురా తాలూకాలోని కెస్తూర్‌లో నివాసం వుంటున్న నవీన్ అతని సోదరుడు తిమ్మేగౌడతో కలిసి ఆ ప్రాంతంలో చిన్న చిన్న సెటిల్మెంట్లు కూడా చేస్తుంటాడని పోలీసుల విచారణలో వెల్లడైంది.

చేనేతకు చేయూత

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వమే టిస్కో (తెలంగాణ స్టేట్ కో-ఆప్టెక్స్) ద్వారా కొనుగోలు చేసి, కార్మికులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రమిస్తున్నారన్నారు. మరీ ముఖ్యంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం నేతన్నకు చేయూత పథకం కింద థ్రిఫ్ట్ పథకం ప్రవేశ పెడుతున్నామన్నారు. కార్మికులు నెలకు 8 రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం 16 రూపాయలు జమచేస్తుందన్నారు. చేనేత కార్మికులు, పవర్ లూమ్ కార్మికుల కోసం వేర్వేరు కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ యోచిస్తున్నారన్నారు. కార్మికులకు సంబంధించిన రూ 1.56 లక్షల వ్యక్తిగత రుణాలను మాఫీ చేస్తామన్నారు. చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలుపై త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే రామలింగారెడ్డి జిల్లా హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో ప్రత్యేకంగా దుబ్బాకలో సమావేశం ఏర్పాటు చేసి, పథకాల వివరాలను తెలియజేస్తారన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ దుబ్బాక చేనేత సహకార సంఘంలో మగ్గాలు నేస్తున్న కార్మికులతోనూ, దారాలు చుడుతున్న కార్మికులతోనూ మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనుకోకుండా తమ సంఘాన్ని సందర్శించిన మంత్రి కేటీఆర్‌ను చేనేత సంఘం డైరెక్టర్ గాజుల భాస్కర్, సంఘం ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు నేత తువ్వాలతో సన్మానించారు. దుబ్బాక చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు, వారి అభ్యున్నతికి తీసుకోవాల్సిన అంశాలపైనా ఎమ్మెల్యే రామలింగారెడ్డి మంత్రి కేటీఆర్‌కు వివరించారు.





భారత్, చైనా సమరానికి సై అంటే!



- సరిహద్దుల వెంబడి భారీగా బలగాలు
- స్టాక్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్ ఢమాల్
- బంగారం, అమెరికా డాలర్‌కు డిమాండ్
- అంతర్జాతీయ సమాజంపై యుద్ధ మేఘాలు

న్యూఢిల్లీ: అంతర్జాతీయ పరిణామాలు రోజుకో రూపం సంతరించుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత్, చైనా దేశాలు యుద్ధానికి దిగితే ఏమవుతుందన్న సందేహాలు సర్వత్రా నెలకొన్నాయి. అదే జరిగితే భారత సైన్యం అత్యంత అప్రమత్తమవుతుంది. పూర్తి స్థాయి సమరానికి అవకాశం లేదు కాబట్టి దేశమంతటా వేర్వేరు చోట్ల విధుల్లో ఉన్న సైనికులను వెంటనే సమీకరించే పనికి పూనుకోదు. చైనాకు అత్యంత సమీపంలో బలగాలు, ఆయుధాలు, క్షిపణులను మోహరింపచేస్తుంది.


కొరియా సైన్యాలు అప్రమత్తం

అమెరికా, ఫ్రాన్స్ ఇజ్రాయెల్ దేశాల ద్వారా చైనాకు చెందిన కీలకమైన సమాచారాన్ని రాబట్టడానికి ప్రయత్నిస్తుంది. చైనా, ఉత్తర కొరియా సైన్యాలకు దీటుగా తైవాన్, వియత్నాం, దక్షిణ కొరియా సైన్యాలు అప్రమత్తమవుతాయి.

ఇరు దేశీయుల నిరసనలు

న్యూస్ మీడియా అంతర్జాతీయ సమాజంలో నెలకొం టు న్న ఉద్రిక్తతను ఇట్టే పసిగడుతుంది. భారతదేశమంతటా ప్రజలు గుమిగూడి యుద్ధానికి వ్యతిరేకంగా నిరసనకు దిగుతారు. చైనా మీడియా యుద్ధ వాతావరణంపై పరిమితంగా దృష్టి పెట్టడంతో అసలేం జరుగుతున్నదో తెలియక అక్కడి ప్రజలు కొద్దిరోజులపాటు అయోమయంలో ఉండిపోతారు. దేనికి యుద్ధం ప్రక టించింది తెలియక గందరగోళంలో పడి పోతారు. అయితే హాంగ్‌కాంగ్‌లో ప్రజలు, విదేశాల్లో ఉంటున్న లక్షలాది చైనీయులు యుద్ధానికి వ్యతిరేకంగా నిరసనలు మొదలుపెడతారు.

శాటిలైట్ల నిరంతర నిఘా



ఉత్తరకొరియా ఏదో ఒకటి చేయడానికి తహ తహలాడుతుంది. శాటిలైట్లు చైనా, భారత్, పాకిస్తాన్ దేశాల్లో అణ్వాయుధ ప్రయోగ కేంద్రాలను మరింత జాగ్రత్తగా గమనిస్తుంటాయి. పరిస్థితిని అంచనా వేసే విమానాలు చైనా, తైవాన్, ఉత్తరకొరియా, భారత్, పాకిస్తాన్ దేశాలపై తరచుగా చక్కర్లు కొడుతుంటాయి.

పతాకస్థాయికి సైబర్ సమరం



ఏ రోజుకారోజు తాజా ప్రక టిత యు ద్ధంతో ఆర్థిక వ్యవ స్థతో అనిర్వ చనీయమైన నష్టం చోటు చేసుకుంటుంది. చైనా యుద్ధ విరమణ చేస్తుంది లేదా పూర్తి స్థాయి యుద్ధం మొదలుపెట్టే ఉద్దేశ్యం తనకు లేదని స్పష్టీకరిస్తుంది. ఈలోగా సైబర్ సమరం తీవ్రతరమవుతుంది.

సాగర మార్గాలకు రక్షణగా అమెరికా

ప్రధాన నౌకాయాన మార్గాల రక్షణ, చైనా, భారత్ నావికా దళాల ముఖాముఖి నివారణకు అమెరికా నావికాదళం రంగంలోకి దిగుతుంది. తైవాన్ జలసంధిలో అమెరికా జలాంతర్గాములు ప్రవేశిస్తాయి. ఒకటి లేదా రెండు క్షిపణివాహక నౌకా బృందాలు తూర్పు నుంచి తైవాన్‌ను సంప్రదిస్తాయి.

తైవాన్‌కు స్వరాజ్యం కోసం అమెరికా

అమెరికా, ఫ్రాన్స్ దేశాలు అంటీముట్టనట్టుగా పాల్గొంటాయి. యుద్ధం వెనుక కారణం, సాధ్యాసాధ్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఉదాహరణకు తైవాన్‌కు కొత్తగా ఆయుధాలు సరఫరా చేస్తానని అమెరికా బెదిరించవచ్చు. తైవాన్‌పై దాడికి చైనా ప్రణాళిక చేస్తుందనే ఆధారం లభించిన పక్షంలో స్వరాజ్యాన్ని ప్రకటించడంలో తైవాన్‌కు అమెరికా మద్దతు ఇవ్వవచ్చు.

కలసిరాని ప్రకృతి సిద్ధమైన అవరోధాలు

వారం రోజులు గడిచేసరికి, భారత్‌పై చైనా దాడి అర్థంపర్థం లేనిదనే సంగతి అందరికీ స్పష్టమవుతుంది. రెండు దేశాలు అంతులేని సహజసిద్ధమైన అవరోధాలతో విడిపోయాయి. యుద్ధక్షేత్రానికి పెద్ద ఎత్తున బలగాలు, ఆహార సరఫరాలను తరలించే సామర్థ్యం ఇరు పక్షాలకు లేదు. కాకపోతే స్వీయరక్షణకు పనికొచ్చే ఆయుధాలు దండిగా ఉన్నాయి. వాటిలో క్షిపణి నిరోధక వ్యవస్థలు కూడా ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఆత్మరక్షణ కార్యకలాపాలు సమరానికి ఏమంత ఉపకరించవు.

అమెరికా, ఆస్ట్రేలియాలో ఖరీదైన రియల్ ఎస్టేట్

ఆసియా నుంచి భారీగా నగదు తర లిపో వడంతో అమెరికా, ఆస్ట్రేలియాలో రియల్ ఎస్టేట్ క్రమక్రమంగా కొద్ది నెలల్లోనే అత్యం త ఖరీ దైన వ్యవహారంగా మారి పోతుంది. చమురు ధరలు ఊగి సలాడుతాయి. మొదట్లో అంతుచిక్కని విధంగా ఆకాశాన్ని అంటుతాయి. అయితే పెను సమరం చోటు చేసు కోని కారణంగా రెండు వారాల్లోనే దిగివస్తాయి. కానీ పరిశ్రమలు కనీవినీ ఎరుగని రీతిలో తిరోగమిస్తాయి.

ఐరాస భద్రతా మండలి భేటీ

ఐక్యరాజ్యసమితి(ఐరాస) భద్రతా మండలి కొద్దిరోజుల్లోనే సమావేశమవుతుంది.పైకి తటస్థంగా కనిపించే రష్యా, ఇంగ్లండ్ దేశాలు యుద్ధాన్ని నిలువరించే ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తాయి. కానీ ఇదే మంచి అదను అన్నట్టుగా ఒకదానికి ఒకటి తెలియకుండా ఇరు పక్షాలకు మరిన్ని ఆయుధాలు విక్రయించడానికి రష్యా ప్రయత్నించవచ్చు. యుద్ధంలో నేరుగా పాల్గొంటున్న చైనాకు సంబంధిత అంశాలపై ఓటు వేసే అర్హత కోల్పోతుంది. కనుక వీటో అధికారం ఉండదు.

ఆయుధాల కంపెనీల షేర్లు జోరు

భారత్, చైనా దేశాల్లో స్టాక్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోతాయి. ఆసియా ఖండంలో అమెరికన్ డాలరుకు, బంగారానికి గిరాకీ పెరుగుతుంది. ఐరోపా, తైవాన్, దక్షిణ కొరియా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆయుధాలు సరఫరా చేసే కంపెనీల షేర్లు పుంజుకుంటాయి. జపాన్, అమెరికా దేశాల కంపెనీల షేర్లు పైవాటితో పోలిస్తే కొంతమేరకు లాభపడతాయి.

క్రీడాప్రభ



చెన్నై: కోహ్లిని సెలెక్ట్ చేయడం వల్లే తన ఉద్యోగం ఊడిందంటూ వెంగ్ సర్కార్ చేసిన వ్యాఖ్యలు అబద్దాలని బీసీసీఐ మాజీ ఛైర్మన్ శ్రీనివాసన్ ఖండించారు. అసలు 2008లో కోహ్లిని జట్టులోకి ఎంపిక చేసే సమయానికి తాను బీసీసీఐ ఛైర్మన్ కాదని, కేవలం కోశాధికారి మాత్రమేనని గుర్తుచేశారు. శ్రీనివాసన్ 2011లో తొలిసారి బీసీసీఐ ఛైర్మన్ పదవి చేపట్టారు. 2008లో విరాట్ కోహ్లి శ్రీలంక పర్యటనకు ఎంపికయ్యే సమయంలో శశాంక్ మనోహర్ ఛైర్మన్ పదవిలో వున్నారు.

కోహ్లి, బద్రినాథ్‌ల మధ్య పోటీ ఎక్కడిది?

బద్రినాథ్ తప్పించి కోహ్లిని ఎంపిక చేసినందుకే తనను తప్పించారని అంటున్న వెంగ్ సర్కార్ వ్యాఖ్యలను కూడా శ్రీనీ తప్పుబట్టారు. అసలు కోహ్లికి, సదరు మరో క్రికెటర్‌కు పోటీయే లేనప్పుడు అతని స్థానంలో కోహ్లిని ఎంపిక చేయడం అనే అంశానికి స్థానం ఎక్కడిదని శ్రీని ప్రశ్నించారు. 2008లో శ్రీలంక పర్యటనకు కోహ్లితో పాటూ బద్రినాథ్ కూడా ఎంపికయినట్టు, ఇద్దరూ ఎంపికయిన తర్వాత పోటీ వుండదు అనే అర్థంలో మాట్లాడారు. అప్పట్లో ముంబయి క్రికెట్ అసోషియేషన్‌కు ఉపాధ్యక్షుడిగా కొనసాగేందుకే తనకు తానుగా సెలెక్టర్ పదవి నుంచి తప్పుకున్నాడని వివరించారు. బద్రినాథ్‌ను పక్కనబెట్టి కోహ్లిని ఎంపిక చేయడం గురించి వెంగ్ సర్కార్ మాట్లాడటం తెలిసిందే.

అన్నీ అబద్ధాలే

- వెంగ్ సర్కార్‌ను తొలగించలేదు
- మాజీ బీసీసీఐ ఛైర్మన్ శ్రీనివాసన్ వివరణ



వెంగ్ సర్కార్‌కు ఎంతో చేశా

వాస్తవానికి వెంగ్ సర్కార్‌కు ఎంతో చేసినప్పటికీ.. ఈ రోజు ఎవరి ప్రయోజనాల కోసమో అతనలా మాట్లాడుతున్నాడని శ్రీని అన్నారు. 1994లో వెంగీ ఆడిన ఓ బెనిఫిట్ మ్యాచ్ కోసం ఇండియా సిమెంట్స్ సంస్థ రూ.లక్ష డొనేట్ చేసిందని తెలిపారు. గవాస్కర్, వెంగ్ సర్కార్ కలిసి ఏర్పాటు చేసిన దాదర్ క్లబ్ కోసం భారీ మొత్తంలో అందించామని గుర్తుచేశారు. ఓ క్రికెటర్‌గా అతన్ని గౌరవించాను, ఓ జాతీయ హీరోగా చూశాను. అలాంటి వ్యక్తి ఇలా మాట్లాడటం బాలేదు అని అన్నారు.

అసలు పదేళ్ల కిందటి జరగనిదానిని జరిగిందంటూ మాట్లాడాల్సిన అవసరం ఏముందో అర్థం కావడం లేదు. ఇంతకూ అతనెవరు మాట్లాడుతున్నాడు? కారణాలేమైనా అవన్నీ అబద్ధాలు
- శ్రీనివాసన్

షమి... సిగ్గు సిగ్గు

- అన్నయ్య చేత అత్యాచారం చేయించాడు
- క్రికెటర్ భార్య ఆరోపణ
- భర్తపై హత్యాయత్నం కేసు
- మీడియా ముందు వెల్లడి

క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేసిన పేస్ బౌలర్ షమి వైవాహిక వివాదం రోజురోజుకూ ఓ కొత్త బాంబును పేలుస్తోంది. తాజాగా షమి అన్నయ్య తనను రేప్ చేశాడంటూ సంచలన ఆరోపణలు చేసింది అతని భార్య హసీన్. షమి, అన్నయ్యతో పాటూ మరో ముగ్గురు కుటుంబ సభ్యులపైనా అభియోగాలు మోపింది.



కోల్‌కతా: ఇప్పటికే గృహహింస, ఫిక్సింగ్ ఆరోపణలతో కెరీర్‌ను డైలెమాలో పడేసుకున్న షమికి తాజా పరిణామాలతో మరిన్ని కష్టాలు తప్పేలా లేవు. అతని మీద కూడా హత్యాయత్నం, అత్యాచారయత్నం తో పాటూ మరో మూడు కేసులు నమోదైనట్టు జాదవ్ పూర్ పోలీసులు తెలిపారు. ఇదివరకే చేసిన ఫిక్సింగ్ ఆరోపణలు అదనం కానున్నాయి. షమికి పాకిస్తాన్ అమ్మాయిలతో పరిచయాలు వున్నాయని, ఓ వ్యక్తి డబ్బు తీసుకున్న విషయాన్ని పంచుకున్న రికార్డులు కూడా తన దగ్గర వున్నాయని హసీన్ చెపుతూ వస్తోంది.

షమి అన్నయ్య రేప్ చేశాడు

గత రెండురోజులుగా కేవలం షమి మీద వివాహేతర సంబంధాలు, గృహహింస, ఫిక్సింగ్ ఆరోపణలకు పరిమితమైన హసీన్.. రూటు మార్చి కుటుంబ సభ్యుల క్రూరత్వాన్ని బయట పెట్టడం మొదలు పెట్టింది. సభ్య సమాజం తలదించుకునే అంశాలను ఆమె మీడియా ముందుంచింది. తన మీద అఘాయిత్యం జరిగిందని, స్వయానా షమి అన్నయ్య హసీబ్ అహ్మద్ రేప్ చేశాడని ఆమె తెలిపింది. ఏడాది క్రితం ఉత్తర్ ప్రదేశ్ లోని బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు హసీబ్ నా మీద అత్యాచారం చేశాడు అని వెల్లడించింది. ఈ విషయాలన్నీ షమికి తెలుసనీ.. తెలిసిన హసీబ్‌తో సన్నిహితంగా వుండాలంటూ ఒత్తిడి తెచ్చిన సంఘటనలు వివరించింది. హసీన్ మోపిన పలు అభియోగాలు నాన్ బెయిలబుల్ కాగా... రుజువైతే 10 ఏళ్లు అంతకంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం వుంది.

మతి స్థిమితం లేనిదెవరికి?



తనకు మతిస్థిమితం లేదంటూ షమి చేసిన వ్యాఖ్యలపై హసీన్ మండిపడింది. షమి పశ్చాత్తాపంతో మాట్లాడుతున్న ఓ వాయిస్ రికార్డును మీడియా ప్రతినిధులకు వినిపించింది. అందులో షమి తన వివాహేతర సంబంధాలను అంగీకరించాడు. నేను మొదటినుంచి స్పష్టంగా వున్నా, మాటలు మార్చడం లేదు, రోజుకో మాట మాట్లాడటం లేదు అంటూ షమి మాట మారుస్తున్న విషయాన్ని వివరించింది.

ఫేస్ బుక్ లో స్వేచ్ఛ లేదా?

తన ఫేస్ అకౌంట్ ను బ్లాక్ చెయ్యడం మీద హసీన్ అసహనం వ్యక్తం చేసింది. షమి వివాహేతర సంబంధాల గురించిన విషయాలను హసీన్ ఫేస్‌బుక్ ద్వారా పంచుకున్న తర్వాత ఆమె అకౌంట్ అందుబాటులో లేకుండా పోయింది. అదే విషయమై ఏ వివరణా లేకుండా అకౌంట్ ను సస్పెండ్ ఎలా చేస్తారంటూ ఆమె ప్రశ్నించింది.

ఐపీఎల్ డౌటే!

తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకుని డేర్‌డెవిల్స్ జట్టు షమిని పక్కన పెట్టే ఆలోచనలో వుంది. ఈ విషయంపై బీసీసీఐ నిర్ణయం కోసం వేచిచూస్తున్నామని ఆ జట్టు తెలిపింది.

హసీన్ మనోగతం

- నన్నూ హసీబ్‌ను ఒకే గదిలోకి తోసి బయట గొళ్లెం వేసిన చరిత్ర షమిది. గట్టిగా కేకలు వేస్తే కానీ తలుపు తెరవలేదు
- ఎన్నో బాధలుపడ్డాను. ఈ విషయంలో నాకెవరూ సాయం చెయ్యలేదు. అందుకే ఫేస్‌బుక్‌లో మొత్తం వివరించాను. అబద్ధాలు చెప్పి, జనాలకు వినోదం అందించేందుకు ఇదంతా చెయ్యడం లేదు. ఇది ఆమోదనీయం కాని చర్యల మీద నా పోరాటం.
- ఎంతో మంది ఆడవాళ్ల జీవితాల్ని కాపాడే ప్రయత్నమిది. అబ్బాయిలు ఎలా వుండకూడదో తెలిపే పాఠమిది.
- మా మధ్య సంబంధాన్ని పునరుద్ధరించడానికిఎంతో ప్రయత్నించా. కానీ అతనికెప్పుడూ నా గురించి గానీ, నా బిడ్డ గురించి గానీ పట్టించుకోలేదు. ఇంకో పెళ్లి చేసుకుంటా అని బెదిరిస్తూ వస్తున్నాడు.

షమి, కుటుంబ సభ్యులపై కేసులు

సెక్షన్ 376, సెక్షన్ 307, సెక్షన్ 498ఎ, సెక్షన్ 323, సెక్షన్ 328, ,సెక్షన్ 506 ,సెక్షన్ 34

మెరిసిన శరత్, సత్యన్

- ఖతార్ ఓపెన్.. టేబుల్ టెన్నిస్



దోహా: ఐటీటీఎఫ్ ప్రపంచ టూర్‌లో భాగంగా నిర్వహిస్తోన్న కతార్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో భారత ఆటగాడు ఆచంట శరత్ కమల్, జి సత్యన్ మెరిశారు. వీరిద్దరూ తాము ఆడిన మ్యాచ్‌ల్లో విజయం సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరారు. జపాన్‌కు చెందిన ప్రపంచ ర్యాంకర్ 7 కొకి నివాపై ఆచంట 8-11, 11-9, 11-8,14-12, 11-9(3-2) తేడాతో ఓడించగా 27వ ర్యాంకర్ యుయా ఒషిమాతో సత్యన్ ఆడిన మ్యాచ్ రోలర్ కోస్టర్‌ను తలపించింది. ప్రేక్షకుల ఉద్వేగానికి లోనయి తమ సీట్లనుంచి లేచి నిలబడి మ్యాచ్‌ను తిలకించారు. తొలి సెట్‌ను ఒషిమా 6-11 తేడాతో కైవసం చేసుకోగా రెండో సెట్‌ను సత్యన్11-5తో గెల్చుకున్నాడు. మూడో సెట్‌ను మళ్లీ ఒషిమా 2-11తేడాతో గెల్చుకోగా, నాలుగో సెట్‌ను సత్యన్ 12-10 తేడాతో గెల్చుకున్నాడు. ఐదో సెట్‌ను ఒషిమా 10-12 తేడాతో గెల్చుకోగా, చివరి రెండు సెట్లను 11-4, 11-8 తేడాతో సత్యన్ గెలిచి మ్యాచ్‌ను 4-3 తేడాతో గెల్చుకున్నాడు. తర్వాతి రౌండ్లో శరత్ డెన్మార్క్‌కు చెందిన జొనాథన్ గ్రోద్‌తో ఆడనున్నాడు. డబుల్స్‌లో శరత్, సత్యన్‌ల జంట చైనీస్ జంట ఫంగ్ బో, లిన్ గ్యాయువాన్‌లను ఓడించి క్వార్టర్ ఫైనల్స్ కు చేరింది.

హాకీ సిరీస్ 3-1 తేడాతో కైవసం

- నాల్గో మ్యాచ్‌లో మహిళా భారత్ కొరియాపై గెలుపు



సియోల్: దక్షిణా కొరియాలో పర్యటిస్తున్న భారత మహిళా హాకీ జట్టు చిరస్మరణీయమైన విజయాన్ని నమోదు చేసింది. ఐదు మ్యాచుల సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన నాల్గవ మ్యాచులో భారత్ 3-1 గోల్స్ తేడాతో ఓడించి, సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్ రేపు జరగనుంది. ప్రపంచ ర్యాంకుల్లో 10వ ర్యాంకులో ఉన్న భారత మహిళా హాకీ జట్టు ఆట ప్రథమార్ధం నుంచి ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లపై దాడులను కొనసాగించింది. ఆట 2వ నిమిషంలో భారత్‌కు లభించిన పెనాల్టీ కార్నర్‌ను గుర్జిత్ కౌర్ గోల్‌గా మలిచింది.

ఆట 4వ, 10వ నిమిషంలో కొరియాకు పెనాల్టీ కార్నర్‌లు లభించగా ఒక షాట్ గోల్‌కు దూరంగా పోగా, మరో షాట్‌ను భారత గోల్ కీపర్ అడ్డుకుంది. 14 నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా దీపికా దాన్ని గోల్ చేసి భారత్‌కు 2-0 ఆధిక్యాన్ని సాధించింది. ఆట ప్రథమార్ధం ముగిసే సరికి భారత్ 2-0తో ఆధిక్యంలో ఉంది. ఆట 47వ నిమిషంలో వందనా కటారియా అద్భుతంగా ఆడుతూ బంతిని పూనం రాణికి పాస్ చేయగా పూనం దాన్ని గోల్ చేసింది. ఆట పూర్తి కావడానికి మరో మూడు నిమిషాలుందనగా కొరియా క్రీడాకారిణి మి హ్యు పార్క్ ఒక గోల్ చేసి భారత్ ఆధిక్యాన్ని 3-1కు తగ్గించింది.

రైఫిల్ షూటింగ్‌లో
అంజుకు రజతం



న్యూఢిల్లీ: మెక్సికోలోని గ్వాడలజారాలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ల హవా కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన మహిళల 50 మీటర్ల రైఫిల్-3 పొజిషన్స్ ఈవెంట్‌లో భారత షూటర్ అంజుమ్ మోద్గిల్ రజత పతకాన్ని గెల్చుకుంది. ప్రపంచకప్‌లో అంజుకు ఇది తొలి పతకం కాగా, ఈ పోటీల్లో భారత్‌కు తొలి రజత పతకం. ఫైనల్లో అంజు చైనా షూటర్ మాజీ ప్రపంచ ఛాంపియన్ రుయ్‌జావో పెయ్‌కు కఠిన పోటీనిచ్చింది. పెయ్ 455.4 పాయింట్లతో స్వర్ణాన్ని గెల్చుకుంది. అంజు 454.2 పాయింట్లతో రజతాన్ని కైవసం చేసుకుంది. మరో చైనా షూటర్ తింగ్‌సన్ 442.2 పాయింట్లతో కాంస్య పతకాన్ని గెల్చుకుంది. ఈ పోటీల్లో అంజు పతకంతో కలిపి భారత్ మొత్తం 8 పతకాలను గెల్చుకుంది. ఇందులో మూడు స్వర్ణాలు, మూడు కాంస్యాలున్నాయి. పురుషుల 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్లో 15ఏళ్ల అనీష్ భాన్వాలా మూడు రౌండ్లలో కలిపి 578 పాయింట్లు సాధించి ఏడవ స్థానంలో నిలిచాడు. మరో భారత షూటర్ నీరజ్ కుమార్ 569 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచాడు

వింటర్ పారా ఒలింపిక్స్
క్రీడలు ప్రారంభం

ప్యాంగ్‌చాంగ్: ఇటీవల శీతాకాల ఒలింపిక్స్‌ను విజయవంతంగా నిర్వహించిన దక్షిణ కొరియా, శుక్రవారం శీతాకాల పారా ఒలింపిక్ క్రీడలను ప్రారంభించింది. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించింది. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, అథ్లెట్ల పేరేడ్ సాగింది. అనంతరం దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే క్రీడలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాడు. ఉత్తర కొరియా స్కీయర్లు తమ జాతీయ జెండాతో పేరేడ్‌లో పాల్గొన్నారు.

పాండ్యాతో పోల్చుకోను

యువ ఆల్ రౌండర్ విజయశంకర్



కొలంబో: ట్రై సిరీస్ కోసం కొత్త ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడంతో జట్టుకు విజయ్ శంకర్ రూపంలో మరో ఆల్ రౌండర్ దొరికినట్టయింది. దాంతో పాటుగా ఆల్రెడీ జట్టులో స్థానం సుస్థిరం చేసుకున్న హార్థిక్ పాండ్యాతో శంకర్‌కు పోలిక మొదలయింది. దీనిపై స్పందించిన శంకర్... అనవసర పోలికలతో ఒత్తిడి పెంచుకోవడం ఇష్టం వుండదని తెలిపాడు. ''రోజు రోజుకూ ఎంత మెరుగయ్యామా అన్నదాని మీదే నా దృష్టి వుంటుంది. ఇద్దరమూ ఆల్ రౌండర్లమే కాబట్టి హార్థిక్ పాండ్యాతో పోలిక సహజమే. అవన్నీ మా అత్యుత్తమ ఆటను ప్రదర్శించేందుకు ఉపయోగపడాలే కానీ అనవసర ఒత్తిడి పెంచేందుకు కాదు'' అని వివరించాడు. బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడిన శంకర్ రెండు కీలక వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

అమ్మ అయినా..
తగ్గని జోరు

ఇండియన్ వెల్స్‌లో సెరీనా బోణీ

రెండో రౌండ్లో నెగ్గితే సోదరి వీనస్‌తో ఢీ

ఇండియన్ వెల్స్: అమ్మగా మారిన అమెరికన్ టెన్నిస్ దిగ్గజం సెరీనా విలియమ్స్ ఆటలో తనకు సాటిలేదని నిరూపిస్తోంది. సెరీనా గత సెప్టెంబర్లో కూతురు అలెక్స్ ఒలింపియా ఒహనియన్ జూనియర్‌కు జన్మనిచ్చింది. గర్భం కారణంగా 14 నెలలు టెన్నిస్‌కు దూరమైన టెన్నిస్ స్టార్ సెరీనా విలియమ్స్ ప్రసవానంతరం తిరిగి కోర్టులోకిదిగడం ఇదే తొలిసారి. ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చున్న తన భర్త అలెక్సిస్ ఒహానియన్ సమక్షంలో డబ్ల్యుటీఏ ఇండియన్ వెల్స్ టోర్నీలో బాగంగా తొలి మ్యాచ్‌ను ఆడి విజయం సాధించింది.

కరతాళ ధ్వనులతో స్వాగతం

గురువారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో జపాన్ క్రీడాకారిణి జరీనా దయాస్‌పై 7-5, 6-3 తేడాతో విజయం సాధించింది. టోర్నీలో అన్ సీడెడ్‌గా బరిలోకి దిగిన సెరీనా ప్రపంచ టెన్నిస్‌లో గతంలో టాప్ ర్యాంకర్. 2017 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ గెలుపు అనంతరం దీర్ఘకాలం విశ్రాంతి తీసుకుంది. సెరీనా కోర్టులోకి అడిగిడగానే ప్రేక్షకులు లేచి నిల్చొని కరతాల ధ్వనులతో స్వాగతించారు. ఆ సమయంలో ఉద్వేగానికి గురైన సెరీనా కంటతడి పెట్టింది. మ్యాచ్ అనంతరం సెరీనా మీడియాతో మాట్లాడుతూ.. 'తిరిగి నా టెన్నిస్ ప్రయాణం ప్రారంభించాను. నా సామర్థ్యం మేరకు తిరిగి ఉన్నత స్థాయిలోకి వెళతాను' అని అంది. గత 17 ఏళ్లలో ఇండియన్ వెల్స్ టోర్నీలో ఆమె ఆడటం ఇది మూడో సారి మాత్రమే. 36 ఏళ్ల సెరీనా ఈ టోర్నీలో స్టార్ అట్రాక్షన్. సెరీనాలో ఫిట్‌నెస్‌కాని, బంతిని కొట్టే సామర్థ్యం ఏమాత్రం తగ్గలేదు.

సెరీనా ఇప్పటివరకు 23 గ్రాండ్‌స్లామ్‌లు గెలిచింది. టోక్యోలో డబ్ల్యు టీఏ టైటిల్‌ను గెలిచిన తన ప్రత్యర్థి 53వ ర్యాంకు క్రీడాకారిణి జరీనాపై సెరీనా అలవోకగా విజయం సాధించింది. నాలుగు ఏస్‌లతో, 63 శాతం సర్వీస్ పాయింట్లను పొందింది. 92 నిమిషాలపాటు సాగిన ఈ మ్యాచ్‌లో సెకండ్ సర్వీస్‌లలో కూడా సెరీనా 64 శాతం పాయింట్లను మూటకట్టుకుంది. నాలుగు సార్లు డబుల్ ఫాల్ట్‌లుచేసిన సెరీనా రెండో సెర్వ్‌లో పాయింట్లను సాధించి తనలో మునపటి దూకుడు తగ్గలేదని చాటింది. సెరీనా రెండో రౌండ్లో 29 సీడెడ్ డచ్ క్రీడాకారిణి కికి బెర్‌టెన్స్‌తో శనివారం తలపడనుంది.



ఐదు వికెట్లతో
రఫ్ఫాడించిన రబాడా

రెండో టెస్టులో 243 ఆలౌట్



పోర్ట్ ఎలిజబెత్: వార్నర్- డికాక్ వివాదం సద్దుమణిగిన తర్వాత జరుగుతున్న టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రి కాదే పైచేయి అయింది. రబాడా ఐదు వికెట్లతో చెలరేగడంతో ఆస్ట్రేలియా 243 పరుగులకు ఆలౌట్ అయింది. ఐదింటిలో మూడు వికెట్లు ఒకే ఓవర్‌లో దక్కడం విశేషం. ఇన్నింగ్స్ 54వ ఓవర్ రెండో బంతికి షాన్ మార్ష్‌ను.. అదే ఓవర్ చివరి రెండు బంతుల్లో మిచెల్ మార్ష్, కమిన్స్‌లను పెవిలియన్‌కు పంపి ఆసీస్ ఇన్నింగ్స్‌ను కకావికలం చేశాడు రబాడా. ఓవర్‌లో హ్యాట్రిక్ అవకాశం దక్కినా దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అయితే అప్పటికే చేయాల్సిన విధ్వంసం చేసేశాడు. రబాడాకు సాయంగా ఎంగిడి 3 వికెట్లు, ఫిలాండర్ 2 వికెట్లు తీశారు. ఓపెనర్లు వార్నర్(63), బ్యాన్‌క్రాఫ్ట్(38)లు మంచి ఆరంభాన్నిచ్చినా.. ప్రొటీస్ పేస్ దెబ్బకు నడ్డివిరగడంతో జట్టు 200 పరుగులకే ఆలౌట్ అయ్యేలా కనిపించింది. చివర్లో టిమ్ పెయిన్ (36) టెయిలెండర్లతో కలిసి స్కోరు 250 పరుగులకు చేరువ చేశాడు.

అజ్లాన్‌షా హాకీ టోర్నీ
ఐర్లాండ్ చేతిలో భారత్ ఓటమి



ఇపో(మలేసియా): సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నీలో సెమీస్‌కు చేరాలంటే భారీ తేడాతో ఐర్లాండ్‌పై గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ 2-3 తేడాతో ఓడింది. ఆట ప్రారంభం 10వ నిమిషంలో ఒక గోల్, 26వ నిమిషంలో మరో గోల్ చేసిన భారత ఆటగాళ్లు అనంతరం చతికిలపడ్డారు. అనంతరం ఐర్లాండ్ ఆటగాళ్లు ఎదురు దాడులు ప్రారంభించారు. ఆట 24, 36,42వ నిమిషాల్లో గోల్స్ చేసి విజయం సాధించారు. ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమిస్తుందనుకున్న దశలో ఐర్లాండ్ ఆటగాళ్లు గురువారం మలేసియాపై 5-1 భారీ తేడాతో విజయం సాధించి తమ ఫైనల్ ఆశలకు తిరిగి ఊపిరిలూదారు. భారత తరపున రమణ్ దీప్, అమిత్ రోహిత్‌దాస్‌లు గోల్స్ చేయగా, కొరియా తరపున షేన్ ఓడొనొగు, సియాన్ ముర్రె, లీ కొలె గోల్స్ చేశారు. భారత్ తన చివరి మ్యాచ్ నేడు ఐదు, ఆరు స్థానాల కోసంఆడనుంది.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

బతకడం, బతికించుకోవడం......ఈ రెండు పోరాటాలు మనచుట్టూ నిరంతరం జరుగుతూ ఉంటాయి. కానీ మరణ-పోరాటమనే దయనీయమైన పరిస్థితి కూడా ఉంటుంది. అక్కడ పోరాటమూ మరణమే...దాని తరువాత దక్కేదీ అదే. పైగా గెలుపు ఓటములు వ్యతిరేకంగా ఉంటాయి. గెలుపంటే అనాయాసంగా ప్రాణాలు పోవడం...ఓడటమంటే ప్రాణాలతో మిగిలి ఉండి...మరింతగా బాధని అనుభవించడం. అందుకే సుప్రీంకోర్టు కారుణ్యమరణంపై మరోసారి సంచలన తీర్పు వెలువరించింది. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ...తిరిగి కోలుకునే అవకాశం లేని రోగులకు గౌరవంగా మరణించే హక్కు ఉంటుందని, వారికి పరోక్ష కారుణ్య మరణాన్ని ప్రసాదించవచ్చని...కోర్టు చెప్పటంతో ఈ అంశంపై మరోసారి చారిత్రాత్మక తీర్పుని వెలువరించినట్లయింది...



ప్లీజ్...చనిపోనివ్వండి!

కారుణ్య మరణంపై మరోసారి స్పందించిన సుప్రీంకోర్టు!


గౌరవంగా మరణించే హక్కు వుందని వెల్లడి

మరణం...శరణం గచ్ఛామి!

రాజ్యాంగం రాసుకున్నపుడు...బతకడానికి అవసరమైన అన్ని హక్కులను పేర్కొన్నారు కానీ మరణించడానికి కూడా హక్కు అవసరమౌతుందని అప్పడు ఊహించలేకపోయి ఉంటారు. జీవించే హక్కు గురించి మనం పదేపదే మాట్లాడుతుంటాం. కానీ మరణించడానికి కూడా మనిషికి హక్కు కావాలని...ఎన్నో దయనీయ సందర్భాలు రుజువు చేస్తున్నాయి. కారుణ్యమరణం...అనే భావన ఎప్పటినుండో ఉన్నా...సుప్రీం కోర్టు ఇంతకుముందు కూడా దీనిని ప్రస్తావించినా ఇప్పుడు మరోసారి మరింత స్పష్టంగా...పరోక్షకారుణ్యమరణమూ మనిషి హక్కే అని తేల్చిచెప్పింది. కామన్ కాజ్ అనే ఎన్‌జివో వేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై తీర్పు వెలువరిస్తూ...రోగి తమకు ఇవ్వాల్సిన చికిత్సపై ముందుగానే వీలునామా రాస్తే...ఆ సజీవ వీలునామా(లైఫ్ విల్) ను పరిగణనలోకి తీసుకుని రోగికి పరోక్షకారుణ్య మరణాన్ని ప్రసాదించవచ్చని తెలిపింది. అయితే కుటుంబ సభ్యులు సన్నిహితులు సజీవ వీలునామాతో హైకోర్టుకి వెళ్లాలని అప్పుడు...న్యాయస్థానం ఈ విషయంలో నిర్ణయం తీసుకునేందుకు మెడికల్ బోర్డుని ఏర్పాటు చేస్తుందని కూడా కోర్టు తెలిపింది.

ఆ బాధలకు ముగింపే...'అరుణ'తో మొదటిసారి కోర్టు ముందుకు

జీవితం దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నపుడు...జీవితం కంటే మరణం గౌరవంగా అనిపించే పరిస్థితులు ఉన్నపుడు కారుణ్యమరణం ఒక పరిష్కారంగా కనిపిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా ఇలాంటి స్థితిలో ఉన్నవారు ఇతరులపై ఆధారపడుతూ...మరింత మానసిక హింసకు గురవుతుంటారు. అంతకుముందు ఎంతో గౌరవంగా హుందాగా జీవించి ఉండి...అనారోగ్యం కారణంగా ఛీత్కారాలు భరిస్తూ జీవించాల్సి రావటం అనేది ఎంతో నరకంగానే ఉంటుంది. ఇలాంటప్పుడు కారుణ్యమరణం ఒక పరిష్కార మార్గమే అవుతుంది. కానీ...ఈ విషయంలోనూ కోర్టు ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది. మరణం కోరుకుంటున్న వ్యక్తి...ఆరోగ్యపరిస్థితిపై మెడికల్ బోర్డు అనుమతిని ఇవ్వాలని చెప్పింది. మనదేశంలో సుప్రీంకోర్టు ఇంతకుముందు కూడా కారుణ్యమరణంపై తీర్పులు వెలువరించింది. 2011లోనూ ఇలాంటి కేసు వచ్చినప్పుడు సుప్రీంకోర్టు కారుణ్యమరణానికి చట్టబద్ధమైన మార్గదర్శకాలను పేర్కొంది. అరుణా షాన్‌బాగ్ విషయంలో తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు ఆమెను కారుణ్యమరణానికి గురిచేయటం తగదని చెబుతూనే...ఈ మార్గదర్శకాలు ప్రకటించింది. భారతదేశంలో కారుణ్యమరణం అనే అంశాన్ని బాగా వెలుగులోకి తెచ్చింది ఆమే. అరుణషాన్‌బాగ్ ముంబయిలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో పనిచేస్తుండేది. 1973 నవంబర్ 27న ఆమె... ఆసుపత్రిలోనే పనిచేసే స్వీపర్ చేతుల్లో దారుణమైన హింసకు గురయి అచేతన స్థితికి చేరింది. అప్పటినుండి కెమ్ ఆసుపత్రి సిబ్బంది ఆమెను జాగ్రత్తగా కంటికి రెప్పలా చూసుకుంటూ వచ్చారు. అయితే పింకీ విరాని అనే సామాజిక కార్యకర్త...అరుణ తరపున కారుణ్య మరణం కోసం 2011లో కోర్టుకి వెళ్లింది. నిరంతరం బతికించుకోవాల్సిన పరిస్థితిలో ఉండటం...గౌరవంగా బతకడమనే ఆమె హక్కుకి భంగమని పింకీ విరానీ పిటీషన్‌లో పేర్కొంది. అయితే కోర్టు అరుణకు కారుణ్యమరణాన్ని అనుమతించలేదు. ఆమెని అప్పటివరకు జాగ్రత్తగా కాపాడుకుంటూ వచ్చిన ఆసుపత్రి సిబ్బంది...అరుణ ప్రాణాలు తీయడానికి ఒప్పుకోకపోవటంతో కోర్టు వారికి అనుకూలంగా తీర్పుచెప్పింది. చివరికి అరుణ 2015 మే 18న...గాయపడిన 42ఏళ్లకు న్యూమోనియాతో ప్రాణాలు వదిలింది.



అంగీకారంలో...ఆవేదనెంతో...

కారుణ్యమరణం అనేది...ఒక హృదయవిదారకమైన అనివార్యమైన ఒక సామాజిక స్థితి. ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌నుండి ఒక వృద్ధ జంట...మాకు బతకాలనే ఆశలేదు...మరణానికి అనుమతిని ఇవ్వాలంటూ కోర్టుకి వెళ్లారు. జీవితం వద్దనుకునే పరిస్థితులు చాలా సందర్భాల్లో వస్తాయి. కానీ అన్ని సందర్భాలూ కారుణ్యమరణానికి అర్హమైనవి కావు. కోర్టు చెప్పినట్టుగా...రోగి, అతని కుటుంబ సభ్యులు. కోర్టు నియమించిన వైద్య బృందం.. అందరూ ఏకగ్రీవంగా అనుమతిస్తేనే...అది సాధ్యం, చట్టబద్ధం అవుతుంది. ఇందులో ఏ మాత్రం నియమ నిబంధనల ఉల్లంఘన జరిగినా ప్రమాదమే. రోగి ఇష్టపడి...నాకిలా చేయవచ్చు... అనే సజీవ వీలునామా ఇవ్వాల్సిన అవసరం లేకపోతే....బంధువర్గం నుండి ఎవరైనా బలవంతంగా రోగి ప్రాణాలు తీసే ప్రమాదం ఉంది. అలాగే వైద్య బృందం అనుమతి అవసరం లేదన్నా...అనవసరంగా...అసహాయ స్థితిలో ఉన్న వ్యక్తి ప్రాణాలకు ఎవరైనా స్వార్థపూరితంగా హాని తలపెట్టవచ్చు. అందుకే ఇది ఆహ్వానించదగిన తీర్పే అయినా...నియమ నిబంధనల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను చాలా కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. అందుకే కారుణ్యమరణం విషయంలో కోర్టు ఇంతకుముందే కచ్చితమైన మార్గనిర్దేశకాలు వెల్లడించింది.

♦ పేషంటు జీవించడానికి అవసరమైన ఆహారాన్ని కానీ, మందులను కానీ నిలిపివేయడమే కారుణ్యమరణంగా కోర్టు పేర్కొంది. పేషంటు మరణం కోసం ప్రత్యేకంగా ఎలాంటి ప్రయత్నాలు చేయకూడదనే నిబంధన ఇది. అంటే ప్రాణానికి హానిచేసే ఎలాంటి మందులు ఇవ్వకూడదు. మనదేశంలో ఇది చట్టవిరుద్ధం.

♦ ఇప్పటివరకు కారుణ్యమరణంపై ఎలాంటి చట్టాలు లేనందున సుప్రీంకోర్టు మార్గదర్శకాలనే చట్టంగా భావించాల్సి ఉంటుంది.

♦ఈ నిర్ణయాన్ని పేషంటు తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి లేదా దగ్గరి బంధువులు ఎవరైనా తీసుకోవచ్చు. వీరెవరూ లేనప్పుడు ఆ వ్యక్తికి బాధ్యత వహిస్తున్న స్నేహితులుసైతం నిర్ణయం తీసుకునే వీలుంది. అలాగే పేషంటుకి చికిత్స చేస్తున్న డాక్టర్లు సైతం నిర్ణయం తీసుకునే వీలుంది. ఏదిఏమైనా అది పేషంటు బాధకి నివారణగా ఉండాలి.

♦ఒకవేళ నిర్ణయాన్ని తీసుకునేది దగ్గర బంధువులు డాక్టర్లు స్నేహితులు అయితే...హైకోర్టు అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది.

వి .దుర్గాంబ

కారుణ్యమరణం-మరికొన్ని విషయాలు

♦ కారుణ్యమరణాన్ని ఉతానాసియా అంటారు. ఇది గ్రీకు భాషనుండి వచ్చింది. దీని అర్థం మంచి మరణం అని.

♦ ప్రపంచవ్యాప్తంగా 196దేశాల్లో 9దేశాలు మాత్రమే దీనిని చట్టబద్ధం చేశాయి. అవి నెదర్లాండ్స్, బెల్జియం, కొలంబియా, లగ్జంబర్గ్, స్విట్జర్లాండ్, జర్మనీ, జపాన్, అల్బేనియా, అమెరికా (కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే)



♦ కారుణ్యమరణమనేది...'నేను ఎన్నటికీ ఎవరికీ...వాళ్లే అడిగినా, ఎవరైనా సూచించినా..మరణానికి కారణమయ్యే మందులు ఇవ్వను' అంటూ వైద్యులు చేసే ప్రకటనకు విరుద్ధమవుతుంది.

♦ పేషంటు కోరికమేరకు... పేషంటుకు తెలియకుండా, అతని లేదా ఆమె అనుమతి లేకుండా...మరణాన్ని తెచ్చే మందులు తమకు తాముగా లేదా వైద్యుని సహాయంతో తీసుకుని....మంచినీళ్లు ఆహారం మందులు ఆపేసి....అసలు పేషంటుకి ఇష్టమే లేకుండా...ఇలా కారుణ్యమరణంలో భిన్న రకాలు, అంశాలు ఉన్నాయి.

♦ చాలావరకు ఇందుకోసం ఎక్కువ మోతాదులో పెయిన్ కిల్లర్స్ లేదా ఇతర మందులను ఇస్తారు. ఇవే కాకుండా ఆహారం ఇవ్వకపోవటం, ప్లాస్టిక్ బ్యాగుతో ఊపిరి ఆడకుండా చేయటం, కార్బన్ మోనాక్సైడ్ ఇవ్వటం లాంటివి కూడా చేస్తున్నారు.

♦ ఇగ్లండులో కారుణ్యమరణం చట్టబద్ధం కానప్పటికీ ఐదవ కింగ్ జార్జ్...కార్డియో రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌కి గురికావటంతో ఆయనకు మార్ఫిన్ కొకైన్ ఎక్కువ మోతాదులో ఇచ్చి మరణానికి గురిచేశారు.

♦ దక్షిణ భారత్‌లో ఇలాంటి ఒక సంప్రదాయముంది. తలైకూతల్ అంటారు దీన్ని. అంటే స్నానం లేదా నూనె స్నానం అని అర్థం. దీని ప్రకారం శ్వాస సంబంధిత సమస్యలతో మరణించేవరకు.. తాజా ఆవుపాలను తాగిస్తారు.

♦ 2010లో విడుదలైన హృతిక్ రోషన్ సినిమా గుజారిష్‌లో కారుణ్యమరణాన్ని చిత్రించారు. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఆకుకూరల అద్భుతం...సాగ్!

రాజధాని రుచి

ఆకుకూరలతో తయారుచేసే రుచికరమైన వంటకం సాగ్. ఢిల్లీలో దీనిని చాలా ఇష్టంగా తింటారు. 8 రకాల ఆకుకూరలతో ఈ సాగ్‌ని తయారుచేస్తారు. దీన్ని రోటీ లేదా పరోటాతో తింటే ఒంటికి వెచ్చదనం అందుతుంది. అయితే ఇది అన్నంలో అంతగా బాగుండదు. పాలకూర. మెంతికూర, ఉల్లికాడలు, రాయీ(పెద్ద ఆవాల ఆకు), సరసోం (చిన్న ఆవాల ఆకు), సోయా ఆకు, బతువా, లేత శనగ ఆకు... వీటన్నిటినీ కలిపి సాగ్ వండుతారు. మట్టి పాత్రలో బొగ్గుల పొయ్యి మీద సాగ్ వండితే ఆ టేస్టే వేరు. వెన్న, జొన్న రొట్టెతో తింటే దీని రుచి రెట్టింపవుతుంది. వారంలో కనీసం మూడు సార్లయినా అక్కడి వారు సాగ్ వండుకుంటారు.

కావలసిన పదార్థాలు :

పాలకూర : 2 కప్పులు, మెంతికూర : పావు కప్పు, ఉల్లికాడలు : అరకప్పు, రాయీ : 2 కప్పులు, సరసోం : 2 కప్పులు, సోయా ఆకు : అర కప్పు, బతువా : అర కప్పు, లేత శనగాకు : అర కప్పు

పోపు కోసం :

ఆవాలు ఒక చెంచా, జీలకర్ర ఒక చెంచా, అల్లం వెల్లుల్లి పేస్ట్ రెండు చెంచాలు, పచ్చి మిర్చి 7, ఉల్లి పాయ 1, టమాటా ముక్కలు 1 కప్పు, ఇంగువ కాస్త, పసుపు ఒక చెంచా, ఉప్పు రుచికి సరిపడనంత

సాగ్ తయారీ విధానం :

ఆకుకూరలన్నిటినీ శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆకుకూరల్లో కొన్ని నీళ్లు పోసి కుక్కర్‌లో పెట్టాలి. 3 విజిల్స్ వచ్చాక ఉడికించిన ఆకుకూరలను మిక్సీలో వేసుకుని పేస్ట్ చేసుకోవాలి. ఆ తరువాత పాన్‌లో కాస్త నూనె వేసి ఆవాలు, జీలకర్ర, పసుపు, ఇంగువ, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి వేగనివ్వాలి. తరువాత టమాటా ముక్కలు వేయాలి. అవి వేగాక ఆకుకూరల పేస్ట్, తగినంత ఉప్పు వేసి పది నిమిషాలు ఉడికించాలి. అంతే... ఎంతో రుచికరమైన సాగ్ రెడీ.. మరింత రుచి కోసం ఇందులో కాస్త వెన్న, శనగ పిండి కూడా కలుపుతారు.

ఆకు కూరల్లో కొవ్వు శాతం తక్కువగా ఉండటమే కాక వాటితోపాటు తినే ఆహారాన్ని రుచికరంగా చేసే ప్రత్యేక లక్షణం ఉంటుంది. ఒక్క ఆకుకూర తింటేనే ఎన్నో పోషకాలు అందుతాయి. అలాంటిది అష్ట ఆకుకూరలను కలగూరగా వండితే ఆ రుచి, దాని వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనం మరింత ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ రకరకాల ఆకుకూరలు, ఇంత రుచికరమైన సాగ్ హస్తినలో తప్ప మరెక్కడా లభించదంటే అతిశయోక్తి కాదు. సాగ్ తయారీలో వాడే



ఆకుకూరలు చాలా వరకు తెలుగు రాష్ట్రాల్లో దొరకవు. మన దగ్గర దొరికే ఆకుకూరలతో ఇదే తరహాలో సాగ్ తయారు చేసుకుని సంతృప్తి పడవచ్చు. ఆంధ్ర మాతగా కీర్తింపబడుతూ శతాబ్దాలుగా తెలుగు వారి మన్ననలు పొందుతున్న గోంగూర మాత్రం దేశ రాజధానివాసులకు తెలియదు. ఎన్ని ఆకుకూరలు ఉన్నా గోంగూర లేని లోటు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తుంటుంది.

పోషక విలువలు ఎన్నో...



డాక్టర్ స్నేహలత, న్యూఢిల్లీ

సాగ్‌లో సంపూర్ణ పోషక విలువలున్నాయి. ముఖ్యంగా విటమిన్ ఏ,సీ, ఈ,కే, ఫ్లేవనాయిడ్స్, మినరల్స్, ఐరన్, క్యాల్షియమ్, జింక్, పొటాషియం, మాంగనీస్ అధికంగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఇవన్నీ శరీరంలో పేరుకుపోయిన చెడు పదార్థాలను బయటకు తీయడానికి తోడ్పడతాయి. సాగ్‌లో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషక విలువలు ఉండడం వల్ల ఇది డయాబెటిస్, బి.పి ఉన్నవారికి, స్థూలకాయులకు ఎంతో మంచిది. చలికాలంలో ఎక్కువగా వచ్చే దగ్గు, జలుబు మొదలైన శ్వాసకోశ సంబంధ వ్యాధుల నుంచి కాపాడుకోవడానికి ఉపయోగపడుతుంది. కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు వంటి సమస్యల నుంచి ఉపశమనమిస్తుంది. సాగ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది. జుట్టు రాలకుండా ఉంచుతుంది. మలబద్ధకం, కొలన్ క్యాన్సర్ ను నివారిస్తుంది. విటమిన్ ఏ ఎక్కువ మోతాదులో ఉండడం వల్ల కళ్లకు మంచిది. ఆడవాళ్లలో అధికంగా తలెత్తే హార్మోన్ సమస్యల నివారణకు సాగ్‌లో వాడే సోయకూర తోడ్పడుతుంది. గర్భిణులకు సాగ్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ఎక్కువగా తింటే బాలింతలకు పాలు బాగా పడతాయి. పిల్లలకూ ఎంతో మంచిది.త

-స్వరూప పొట్లపల్లి, న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ

సొగసుగా ఊగే... జూకా!





చెవినుండి మెడకు సమాంతరంగా..ఊగే జూకాలు ముఖానికి చాలా అందాన్నిస్తాయి. ముఖ్యంగా ఇవి ఆధునిక అలంకరణలా అనిపిస్తాయి. సాంప్రదాయ దుస్తులపైనే కాకుండా వెస్ట్రన్ స్టైల్ కి కూడా ఇవి నప్పుతాయి. వన్‌గ్రామ్ గోల్డ్ లో యాంటిక్, సీజెడ్స్ కాకుండా ఫ్యాన్సీ లుక్‌తో కూడా జూకాలు మార్కెట్లో దొరుకుతున్నాయి. ముఖ్యంగా తెల్లరాళ్లు పొదిగిన జూకాలు మరింత ట్రెండీగా...కనబడుతున్నాయి. రకరకాల ఆకారాల్లో సైజుల్లో లభిస్తున్న జూకాలను...ముఖ ఆకారాన్ని బట్టి ఎంపిక చేసుకోవచ్చు. అటు ప్రత్యేక సందర్భాలకు, ఇటు రోజువారీగా కూడా ధరించేందుకు వీలుగా భిన్న మోడల్స్‌లో ఇవి లభిస్తున్నాయి.





వన్‌గ్రామ్ గోల్డ్ ఫ్యాషన్స్


కొంగర నరేంద్ర
ఫోన్:9705133666



చింతన

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

హస్తమస్తక సంయోగం



శ్రీరమణాశ్రమం
8-7-47

"అమ్మాయీ, నీవీ మధ్య వ్రాసిన మూడు నాల్గు లేఖలలోని విషయాలను పట్టి చూస్తే శ్రీ భగవాన్ పాద పూజలూ, అభిషేకాలూ, ఉచ్ఛిష్టతీర్థప్రసాదాలూ నిరాకరించుటే గాక ఖండించటం గూడా కద్దని విశదమౌతున్నదే? మరి గురుగీతాది గ్రంథాలలో గురుపాద పూజా, పాదోదక పానం ఇత్యాదులన్నీ శిష్యునకు విహితకర్మలని చెప్పి ఉన్నది. కొందరు పెద్దలు ఆవిధంగా అనుగ్రహించి ఉన్నారు. అందుకేమిటి సమాధానం?" అని ఎవరైనా ప్రశ్నిస్తారేమోనని అంటావేమో. ఆ ప్రశ్న వస్తే అవన్నీ దేహాత్మ భావన విడువని శిష్యవర్గం సంతృప్తికై కొందరు పెద్దలు విధించిన ఆచారాలే గాని గురువెవరు? శిష్యుడెవరు? అంతా తానే గదా అనే అతీత స్థితిలో ఉన్న భగవాన్ వాటికి ఆమోదం చూపరని ఆ సంభవాల వల్ల తేలుతున్నది. అటువంటి వేమైనా జరిగినప్పుడు కొన్నాళ్లు చూచి చూడనట్లు ఉపేక్షించటం ఆ వెనుక ఖండించటం ఎందుకంటావేమో, ఒకరిద్దరు తెలిసీ తెలియనట్లు చేస్తే, దేహాత్మ భావన పోనందున చేస్తున్నారు. పోనీలే అని ఉపేక్షించవచ్చును. అది ఒక అలవాటుగా పరిణమిస్తే ఖండించక తప్పదు గదా? అదేగాక ఇంకా దేహాత్మ భావన వదలలేదే? అన్న సానుభూతితోనూ ఖండించవచ్చును. వారి ఉపేక్షలోనూ, ఖండనలోనూ ఎన్నో సూక్ష్మాలుంటవనుకో. ఇదమిత్థమని మనం నిర్ణయించుటకు వీలు కాదు.

"శ్రీప్రకాశం పిళ్లై మొదలైన కొందరు భక్తులకు భగవాన్ స్వయంగా విభూతి మొదలైన కొన్ని కొన్ని వస్తువులూ, తీర్థ ప్రసాదాలూ ఇచ్చినట్లు వ్రాశారు. అదేగాక అనేకుల వల్ల వింటూనూ ఉన్నాము. అదేమీ? అంటే "జనం ఎక్కువగా లేనప్పుడు సహజంగా అందరితో కలిసిమెలిసి వర్తించటం, వారేది కావాలంటే అది ఇవ్వటం కద్దు"ని భగవాన్ అనేకసార్లు సెలవిచ్చుటే గాక, మావంటి చొరవగల భక్తులకు, తామేదైనా తింటూ మాకందకుంటే, తాము తినేదాన్లో భాగమివ్వటం ఇప్పటికీ ఉన్నది. కొండమీద ఉండగా ఒక్కొక్కనాటి రాత్రి అన్నం తక్కువ, జనం ఎక్కువ ఉంటే భగవాన్ స్వయంగా కలిపి ముద్దలు చేసి, అందరికీ సమానంగా పంచిపెట్టి, తామొక భాగం తినేవారట. శిష్యధర్మానుసారం అవన్నీ అనుగ్రహంగా వీరు గ్రహించి సంతసించుట సహజమే. అంతేగాని, శ్రీవారిది అనుగ్రహంగా ఇస్తున్నానని గానీ, పూర్వం ఇచ్చానని గానీ ఎప్పుడూ చెప్పగా నేను వినలేదు.

ఈ మధ్య ఒక భక్తుడిలాంటి వార్తలు విని, భగవత్సన్నిధిలో ఇష్టాగోష్టిగా "భగవానొక భక్తునికి హస్తమస్తక సంయోగం చేశారని విన్నానే? నిజమేనా?" అని వారినే అడిగారు. 'అదెట్లా సంభవం, నేను లేస్తున్నప్పుడొకవేళ సోఫా వద్ద కూర్చుని ఉంటే గాని, మాట్లాడుతున్నప్పుడో, అటూఇటూ తిరుగుతున్నప్పుడో గాని, నా చెయ్యి వారి తలకు అప్రయత్నంగా తాకి ఉండవచ్చును. వారదే హస్తదీక్షగా భావించారేమో. స్వతంత్రులైతే ఏమోయ్ అంటూ చేతితో తట్టినా తట్టి ఉండవచ్చు. అంతేగాని, నేనుగా ఎప్పుడూ ఎవరికీ హస్తమస్తకసంయోగం చేయలేదే? అయితే, అందరితో సహజంగా ఉండటం నాకు ఇష్టం. వారదే అనుగ్రహదీక్షగా గ్రహించారేమో, అంత మాత్రాన హస్తమస్తక సంయోగమవునా యేమి?" అన్నారు భగవాన్. పది పదిహేను రోజుల క్రిందట సాధువొకరు వచ్చి కొద్ది రోజులున్నారిక్కడ. వారొకనాడు శ్రీవారిని సమీపించి "సామీ, తాము ఆహారం తీసుకునేటప్పుడు అందులో ఒక ముద్ద ప్రసాదంగా నాకిచ్చి అనుగ్రహించాలని నా ప్రార్థన" అని దీనంగా అడిగారు. "సరిపోయింది. తినేదంతా భగవత్ప్రసాదమనే తినండి. అది భగవత్ప్రసాదమే అవుతుంది. మనం తినేదంతా భగవత్ప్రసాదం కాదాయేమి? తినేవాడెవరు? ఎక్కడ నుండి వచ్చాడు? ఏమని విచారించి మూలం తెలుసుకుంటే అంతా భగవత్ప్రసాదమే" అన్నారు భగవాన్.

- సూరి నాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దినఫలాలు

మేష రాశి: కుటుంబ సఖ్యత పెరుగుతుంది. విద్యాప్రయత్నాలు లాభిస్తాయి. అధికారులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆధ్యాత్మిక కార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో శుభపరిణామాలు చోటు చేసుకొంటాయి.ఆదాయంలో మెరుగైన వాతావరణం ప్రారంభ మవుతుంది.

వృషభ రాశి: ఆరోగ్య పరీక్షలు మేలును కలిగిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. రాజకీయ వత్తిడులు పెరుగుతాయి. ఆదాయంలో ఇబ్బందులను నెట్టుకురాగలుగుతారు.

మిథున రాశి: గృహకార్యాలు, కార్యక్రమాలు అనుకూలం. అసహన పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ఆరోగ్యం పర్వాలేదు. శ్రమతో కూడిన కార్యాలు, అసంతృప్తి ఉంటాయి. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు తప్పనిసరి.

కర్కాటక రాశి: ఆరోగ్య పరీక్షలు ఉపశమనం కలిగిస్తాయి. స్థిరాస్తి విషయా లు అనుకూలం. మానసిక ధైర్యం పెరుగుతుంది. నిర్ణయాలు అమలు పరచ గలుగుతారు. రాజకీయ వ్యవహారాల్లో చుక్కెదురు ఉంటుంది. పనులపై ఒత్తిడి అధిగమించగలుగుతారు. ఆదాయంలో అనుకూలత పెరుగుతుంది.

సింహ రాశి: ఆర్థిక లావాదేవీలు ఊరట కలిగిస్తాయి. స్థిరాస్తి విక్రయాలు/ వాహన విక్రయాలు లాభిస్తాయి. రుణ ఒత్తిడులు కొనసాగుతాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆందోళన పరిస్థితులను అధిగమించలేకపోతారు. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్యా రాశి: సాహస నిర్ణయాలు లాభిస్తాయి. వాహన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. ఆదాయంలో ఆశించిన ఫలితాలు పొందగలుగుతారు.

తులా రాశి: స్థిరాస్తి కొనుగోళ్లు ఉపకరిస్తాయి. ఆరోగ్య పరీక్షలు ఉపకరిస్తాయి. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. వేగవంతమయిన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆరోగ్యం ప్రతికూలత తగ్గుతుంది. పొరపాట్లను విస్మరించటం ద్వారా సమస్యలు ఎదురవుతాయి. ఆదాయంలో ప్రోత్సాహక పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

వృశ్చిక రాశి: రాజకీయ నిర్ణయాలు అనుకూలం. నూతన ఒప్పందాలు కలసి వస్తాయి. పరీక్షలు ఆరోగ్యపరంగా ఉపకరిస్తాయి. శ్రమ అధికమవుతుంది. ఆరో గ్యంలో జాగ్రత్తలు పాటించాలి. పనులలో ఆలస్యం ఉంటుంది. శ్రమ పెరుగుతుంది. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: విదేశీ సంభాషణలు/ లావాదేవీలు లాభిస్తాయి. ఒత్తిడులని వేగవంతంగా ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్యంలో అనుకూలత పెరుగుతుంది. వృత్తిలో పోటీ పెరుగుతుంది. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: వ్యాపార ఒప్పందాలు ఊరట కలిగిస్తాయి. అవమానకర పరిస్థితుల్ని ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్యం ప్రతికూలత ఉంటుంది. మంచి కార్యాలలో కూడా విమర్శలకు గురవుతారు. ఆదాయంలో ఆటంకాలని చవిచూస్తారు.

కుంభరాశి: విదేశీ లావాదేవీలు ఉపకరిస్తాయి. ఆనందకర సంఘటనలు గృహంలో ఏర్పడతాయి. శ్రమ అధికంగా ఉన్నా, విజయాలు సాధ్యపడతాయి. ఆరోగ్యంలో శ్రద్ధ పెరుగుతుంది. స్థిరాస్తి విషయాల్లో శ్రద్ధ తప్పనిసరి. నూతన ప్రణాళికలు వృత్తిలో లాభిస్తాయి. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

మీనరాశి: విదేశీ ప్రయాణాలు కలసివస్తాయి. శుభవార్తలు వింటారు. అవకాశాలను సద్వినియోగపరచుకోగలుగుతారు. ఆరోగ్యం ప్రతికూలత ఉంటుంది. ఉద్యోగ వ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు ఉంటాయి. ఆదాయంలో అనుకూల మార్పులు గోచరిస్తాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com

మానవత్వాన్ని మించిన తపస్సు లేదు

చెట్లు ఫలాలనిస్తున్నాయి. ఆ చెట్లే ప్రాణికోటి బతకడానికి అవసరమైన ప్రాణవాయువునిస్తున్నాయి. మేఘుడు ఉపకార బుద్ధితో ఆకాశం నుంచి నీటిని కురిపిస్తున్నాడు. ఇవన్నీ నిస్వార్థంతో కూడినవే. మరి బుద్ధి జ్ఞానాలున్న మానవుడు ప్రకృతి నుంచి పాఠాలెందుకు నేర్చుకోడు. అందుకు కారణం స్వార్థమే. నిజం చెప్పాలంటే అన్ని కోరికలూ సంకల్పం వల్లనే ఉద్భవిస్తున్నాయి. కొత్తకొత్త సంకల్పాలు ఉద్భవించకుండా చూసుకుంటే కోరికలు క్రమంగా క్షీణిస్తాయి.



పురాణేతిహాసాల్లో తపస్సు అనే మాట ఎక్కువగా కనబడుతుంటుంది. అందరి కోసం, తన కోసం తపస్సు చేసేవాడే తపస్వి. తపశ్శీలుడు అంటే తపించే స్వభావం కలవాడు. తపన అనే శబ్దం పట్టుదలని, సత్కర్మని ఆచరించే దీక్షను తెలియ జేస్తుంది. అథర్వ వేదంలో ఈ విషయాన్ని తెలియజేసే మంత్రం ఉంది. ముక్కు మూసుకుని జపం చేయడమే తపస్సు అంటే అది పొరపాటే. దేశ, సమాజ హితం కోసం నిర్విరా మంగా, నిస్వార్థంగా చేసిన సేవను మించిన తపస్సు లేదు. మరి నేడు ప్రపంచం ఎటు వెడుతోంది. మనల్ని లోకానికి పరి చయం చేసిన ఆ విధాతను కూడా విస్మరించి అలుపెరుగని కార్యకలాపాలతో సంపదను సృష్టిస్తున్నాం. అయితే అవి దూరమైన క్షణకాలంలో ఎవరినైతే మనం ఆత్మీయులమని భావిస్తున్నామో వారందరూ దూరమవుతారు. ఇక్కడ కప్పలు, సరస్సు ఉదాహరణగా తీసుకుందాం. సరస్సులో నీరు పుష్కలంగా ఉంటే పది వేల కప్పలు అక్కడకు చేరుతాయి. నీరు ఇంకిపోగానే అవి సరస్సును వదిలేస్తాయి. మనం ధర్మాధర్మాల విచక్షణ లేకుండా కూడబెట్టిన సంపదలు మనతో వస్తాయా?

మహాభారతంలో వామనుడితో బలి చక్రవర్తి ఇలా ఆవేదన వ్యక్తం చేస్తాడు.

చెలియే మృత్యువు? చుట్టమే యముడు? సంసేవార్థులే కింకరుల్?
శిలలం చేసెనే బ్రహ్మ తన్నుదృఢమే జీవంబు? నో చెల్లరే
చలితం బౌట ఎరుంగకీ కపట సంసారంబు నిక్కంబుగా
తలచున్ మూఢుడు సత్యదాన కరుణా ధర్మాది నిర్ముక్తుడై!

(అయ్యో! మృత్యువు ఆప్త మిత్రుడు కాదు, యముడు దగ్గర చుట్టం కాడు. సేవకులు భక్తితో సేవించాలనుకునే బుద్ధిమంతులు కారు. ప్రాణం శాశ్వతం కాదు. బ్రహ్మ ఈ శరీరాన్ని రాళ్ళతో మలచలేదు. అయినా మూర్ఖుడు సత్యం, దానం, దయ, ధర్మం వదిలేస్తున్నాడు. ఈ మాయా సంసారాన్ని సత్యమని భావిస్తున్నాడు'.

మానవీయ జీవితాన్ని మహాసముద్రంలో కొట్టుకుపోయే దుంగలతో పోలుస్తాడు వేద వ్యాసుడు. మహాసముద్రంలో కొయ్య దుంగలు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకువచ్చి కొంత దూరం కలసి ప్రయాణించి విడిపోయినట్లు ఈ భవ సాగరంలో జీవులందరు ఎక్కడెక్కడి నుంచో వచ్చి కలుసుకుని మరల విడిపోతూ ఉంటారు.

గౌతమ బుద్ధుడు ఏమి చెప్పాడో చూద్దాం. 'స్వీయ సౌఖ్యం కోసం ఇతరులను బాధించరాదు. ద్వేషరహితమైన దయార్ద్ర హృదయాన్ని, అమేయమైన కరుణను, నిస్వార్థమైన పరోపకార గుణాన్ని అలవరచుకోవడానికి మానవుడు ప్రయత్నించాలి' అని ఆయన హితవు చెప్పాడు. 'మానవ సేవే మాధవ సేవ' అని స్వామి వివేకానంద ప్రబోధించాడు.

చెట్లు ఫలాలనిస్తున్నాయి. ఆ చెట్లే ప్రాణికోటి బతకడానికి అవసరమైన ప్రాణవాయువునిస్తున్నాయి. మేఘుడు ఉపకార బుద్ధితో ఆకాశం నుంచి నీటిని కురిపిస్తున్నాడు. ఇవన్నీ నిస్వార్థంతో కూడినవే. మరి బుద్ధిజ్ఞానాలున్న మానవుడు ప్రకృతి నుంచి పాఠాలెందుకు నేర్చుకోడు. అందుకు కారణం స్వార్థమే. నిజం చెప్పాలంటే అన్ని కోరికలూ సంకల్పం వల్లనే ఉద్భవిస్తున్నాయి. కొత్తకొత్త సంకల్పాలు ఉద్భవించకుండా చూసుకుంటే కోరికలు క్రమంగా క్షీణిస్తాయి. కోరికలు క్షీణించిన కొద్దీ మన కార్యక్రమాలు, ధనార్జన, వస్తు సంపాదన, తగ్గుతూ వస్తాయి. దయ, కరుణ, సేవా భావం, పరోపకారం వంటి సద్గు ణాలు మనలో ఉంటే భౌతిక సుఖాల కోరికలు పరిమిత మవుతాయి.



మనం సంపాదించే ధనమంతా స్వార్థం కోసమే కాక దానధర్మాలకు కొంతైనా వెచ్చించాలి. మన సమాజంలో సత్కా ర్యాల కోసం దాన ధర్మాలు చేసేవారు, పరోపకార పరాయణులు చాలా మంది ఉన్నారు. అలాంటివారు మనకు మార్గ దర్శకులు కావాలి. పరోపకారానికి ధనమే ముఖ్యం కాదు.

అంగవైకల్యం ఉన్న వారికి, రోగులకు, దుఃఖితులకు, దరిద్రులకు సేవ చేయడమే పుణ్యకార్యం. సుఖ జీవనానికి అపరిమితమైన ధనం అవసరం లేదని బోధించే అంశాలు మనం వింటూనే ఉంటాం.

పూర్వం టికిరీని రాజధానిగా చేసుకుని సుందర్ సింహ్ అనే రాజు పాలించేవాడు. అతని రాజధానికి చాల దూరంలో ఒక దేవాలయం ఉండేది. మందిరంలో గౌరీబాయి అనే యోగిని ఉండేది. ఈశ్వరుని అర్చించిన తర్వాత ఆమె గ్రామస్థులకు సహాయం చేసేది. గ్రామస్థులు కూడా ఆమెను గౌరవంగా చూసేవారు. ప్రేమగా గౌరీమాతా అని సంబోధించేవారు. ఆమె నిస్సహాయులకు నిస్వార్థంగా సేవ చేస్తోందని రాజుకు తెలిసింది. అతడామెను చూడాలని వచ్చాడు. ఆమెకు ఏదైనా సహాయం చేయాలనుకున్నాడు. వెంటనే వెయ్యి బంగారు ముద్రలామెకిచ్చాడు. ఆమె నిరాకరించింది. పరోపకార పరాయణులైన మీరు ఇంత దుర్భర దారిద్ర్యంలో ఉండడం నేను చూడలేను. దయచేసి ఈ ధనం స్వీకరించండని బలవంతపెట్టాడు. 'రాజా నా గురించి ఆలోచించకండి. ఇక్కడ ఎందరో దుఖితులు, దీనులు, దరిద్రులు, రోగులు ఉన్నారు. వారికి సేవచేయడం నా ధర్మం. ఈ చుట్టుపక్కల పలు గ్రామా లవారు నా బాగోగులు చూస్తున్నారు. మరి నేను దుర్భర దారిద్ర్యం అనుభవిసున్నానని మీరు ఎందుకు అనుకోవాలి. నాకు సంపదల మీద ఈషణ్మాత్రం కోరికలేదు' అంది ఆమె. 'అయితే డబ్బు అవసరం నా కన్న వీరికే ఎక్కువ. ఈ స్వర్ణముద్రలు మీరు నాకు ఇచ్చారు. అందువల్ల వాటి మీద నాకు పూర్తి అధికారం ఉంది. నేను ఈ ప్రజల కష్టాలను దూరం చేయాలనుకుంటున్నాను. వారు సుఖంగా ఉంటేనే నేను సుఖంగా ఉండగలను. ఈ స్వర్ణముద్రలను వీరిలో అవి అవసరమైన వారికిస్తాను. ఈ స్వర్ణ ముద్రికలు సరైన చోటకు వెళ్లడమేనాకానందం' అంది గౌరీమాత. సంపదల పట్ల ఆమెకున్న విముఖతకు రాజు ఆశ్చర్యపోయాడు.

మన చుట్టూ ఎంతో మంది దుఃఖితులు, దరిద్రులు ఉండి వారు కష్టపడుతూ ఉంటే మనం వృథాగా ధనాన్ని విలాసాలకు ఖర్చు పెట్టడం పాపం. ఆ ధనంతో నలుగురైదుగురి కష్టాలు తొల గించగలిగితే అంతకన్నా పుణ్య కార్యం వేరే ఉండదు. పరోపకారాన్ని మించిన ధర్మం వేరొకటి ఉండదు.

- గుమ్మా ప్రసాదరావు
భిలాయ్ నుంచి
09755110398

దురలవాట్ల నుండి విముక్తికి మంత్రం



ఓం హృషీకేశాయ నమః
మంత్ర జప విధానము :
ప్రాతఃకాలమునే లేచి స్నానాదులు ముగించుకుని పరిశుద్ధమైన వస్త్రములు ధరించి నుదుటన తిలకాన్ని దిద్దుకుని పూజామందిరంలో దీపారాధన చేసి తమ నిత్య కృత్యములైన సంధ్యావందనాది కార్యక్ర మములను ముగించుకుని నిశ్చలమైన పరిశుద్ధమైన మనస్సుతో తమ శక్తికి అనుగుణంగా మంత్రాన్ని జపించాలి.

ధర్మం-మర్మం



- డా॥ కందాడై రామానుజాచార్య

ప్రతి జీవికీ ఒక లక్ష్యం

మానవులు కర్మ జన్యులు. అవతార పురుషులు సంకల్ప జన్యులు. మానవులు గత జన్మలో చేసిన పాప పుణ్యాల ఫలితంగా ప్రారబ్ధ రూపంలో ఈ జన్మని తీసుకుని సుఖదుఃఖాలను అనుభవిస్తారు. ప్రతి జన్మకీ, ప్రతి జీవికీ నిర్దిష్ట కార్యక్రమాలు, లక్ష్యాలు, గమ్యాలు ఉంటాయి. ధర్మబద్ధంగా జాగరూకతతో తమ విధులు నిర్వహించుకుని, లక్ష్యాన్ని సాధించుకున్న వారికి, గమ్యాన్ని చేరుకున్న వారికి ఈ లోకంతో పనిలేదు. ఈ లోకానికి వారితో పనిలేదు. చరమదశలో సర్వాంగాలూ శిథిలమై చనిపోతారు. అదే కాలధర్మం. అది ప్రకృతి సహజం. నారాయణుని అంశతో ఆవిర్భవించిన నరనారాయణులనే ఋషులు ద్వాపర యుగంలో ఈ భూమి మీద కృష్ణార్జునులుగా జన్మించారు. తమ తమ అవతార కార్యక్రమాలు పూర్తి కాగానే భూమిని వదలిపెట్టి తమ తమ లోకాలకు వెళ్లిపోయారు. అవతార పురుషుల విషయంలోనే కాదు దేవదత్తమైన వస్తువుల విషయంలోనూ ఇది జరుగుతుంది. ఈ విషయాన్ని సాక్షాత్తు కృష్ణుడే అర్జునునికి చెప్పాడు.

కురుక్షేత్ర యుద్ధానంతరం రణరంగ ప్రాంతమంతా శవాల గుట్టలతో, ఏనుగుల, గుర్రాల కళేబరాలతో విరిగిన రథాలతో బీభత్సంగా, భయానకంగా ఉంది. విజేతలైన వీరులు చివరి రోజు రాత్రి శత్రు శిబిరంలో విశ్రమించాలన్నది ఆనాటి ఆచారం. పాండవులను వెంటబెట్టుకుని కౌరవుల శిబిరం వద్దకు వెళ్ళాడు కృష్ణుడు. పార్థసారథి కనుక కృష్ణుడు అర్జునుని రథానికి సారథ్యం వహించాడు. కృష్ణుడు తమ పక్ష విజయానికి సంకేతంగా శంఖారావాలు చేయించాడు. ఢంకా ధ్వానాలు మోగింపజేశాడు. తరువాత కృష్ణుడు అర్జునుని ఉద్దేశించి, 'అర్జునా! నీవు గాండీవాన్ని, ఇతర ఆయుధాలను తీసుకుని రథం నుంచి కిందికి దిగి దూరం వెళ్లు' అన్నాడు. ఇది మామూలు పద్ధతికి విరుద్ధం. సారథి దిగినాకే యోధుడు దిగడం సంప్రదాయం. అయితే కృష్ణుడు చెప్పాడని అర్జునుడు ఇక సందేహించకుండా గాండీవం, ఇతర ఆయుధాలను తీసుకుని రథం నుంచి దిగాడు. కృష్ణుడు కూడా ఇన్నాళ్లు సారథిగా తన చేతిలో ఉన్న కొరడాను, గుర్రాల కళ్ళాలకు వేసే పగ్గాలను అక్కడే వదిలేసి రథం మీద నుంచి కిందికి ఎగిరి దూకాడు. కృష్ణుడు దూకిన మరుక్షణమే హనుమంతుడు నిలిచి ఉన్న ధ్వజ కేతనం అంతరిక్షంలోకి ఎగిరిపోయి అదృశ్యమైంది. పాండవులు ఆశ్చర్యంగా చూస్తున్నారు. వెంటనే రథంలో అగ్ని జ్వాలలు చెలరేగి రథం బూడిదరాశి అయింది. భయ సంభ్రమాలతో పాండవులు స్థాణువులైపోయారు. వారు ఊహించని ఘటన ఇది. ఆ దృశ్యాన్ని చూసి అర్జునుడు తట్టుకోలేకపోయాడు. ఖాండవ దహన సమయంలో అగ్నిదేవుడు అర్జునుడికిచ్చిన కానుక ఆ రథం. అప్పటి నుంచి అర్జునునికి, ఆ రథానికి విడదీయరాని సంబంధం ఏర్పడింది. ఆ రథ చక్ర ధ్వనులు వింటూనే శత్రువుల గుండెలు బెంబేలెత్తేవి. అర్జునుడు వచ్చే కన్నీటిని అపుకుంటూ, కృష్ణా! ఎందుకిలా జరిగింది? అగ్ని దేవుడు ఎంతో ప్రేమతో ఇచ్చిన కానుక ఇది. దీని సహాయంతోనే ఖాండవ దహనం చేశాను. శత్రుభీకరమైన ఈ రథం ఎందుకిలా దగ్ధమైంది. అంటూ ఖిన్నుడయ్యాడు. అప్పుడు కృష్ణుడు దానికొక కారణం చెప్పాడు. అర్జునా! నిర్దేశిత కార్యం కోసం వచ్చిన అవతార పురుషులు, వస్తువులు అది పూర్తవగానే కనుమరుగవుతాయి. ఇది అసామాన్యులైన భీష్మద్రోణాదులు, ఇతర వీరుల భయంకరాస్త్రాల ప్రభావానికి గురైంది. బ్రహ్మాస్త్ర సైతం దానిని ఏమీ చేయలేకపోయింది. కారణం నేనందులో కూర్చుని ఉండడమే. నేను సారథిగా ఉండి అన్ని అస్త్రాల శక్తిని అణచి ఉంచాను. నీవు సురక్షితంగా బయటపడ్డావు. కథ ముగిసిపోయింది. చివరగా నేను దిగిపోగానే ఆ అస్త్రాల శక్తిని వదలడంతో అది కాలి దగ్ధమైంది. ఇక దానితో నీకు పని లేదు. ఆ రథం తన కర్తవ్యాన్ని నిర్వహించి అదృశ్యమైంది. పుట్టిన ప్రతి జీవికి నిశ్చితమైన లక్ష్యం, కార్యకలాపాలు ఉంటాయి. తన లక్ష్యం సాధించుకున్న తర్వాత ఆ జీవితో ప్రపంచానికి గాని ప్రపంచానికి ఆ జీవితో గానీ అవసరం ఉండదు. అప్పుడు భూమిని విడిచి వెళ్లిపోతాడు. లేకపోతే భూమికి భారమై పోతాడు. ప్రతి అవతార పురుషునికి నిర్దిష్టమైన కార్యక్రమాలుంటాయి. ప్రధానంగా దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, ధర్మ సంస్థాపన చెప్పుకోవాలి. అందుకే నేను యదు వంశంలో జన్మించాను. నా కర్తవ్యం నేను నెరవేర్చాను. ఇక యాదవ వంశ వినాశనం జరగాలి. అంతటితో నా అవతార పరిసమాప్తి అవుతుందని చెప్పాడు. అవతారమూర్తి కృష్ణుని పలుకులను అందరూ వింటూ ఉండిపోయారు.

- ఉలాపు బాలకేశవులు
9704527928000



భగవద్గీత



బ్రహ్మ పగటి యందే జీవులు వ్యక్తం

అధ్యాయం 8,
శ్లోకం 18

అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః
ప్రభవంత్యహరాగమే।
రాత్ర్యాగమే ప్రలీయంతే
తత్రైవావ్యక్తసంజ్ఞకే॥

తాత్పర్యం

బ్రహ్మదేవుని పగటి సమయము ఆరంభమైనంతనే జీవులందరు అవ్యక్తస్థితి నుండి వ్యక్తము చెంది, పిదప అతని రాత్రి ప్రారంభమైనంతనే తిరిగి అవ్యక్తమునందు లీనమవుతారు.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యథాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

android Google play | iOS iTunes



వేమన పద్యం

ముక్కుతాళ్ల(గుచ్చి మురికి పోవగదోమి
కచ్చనీరు నించి కడిగి కడిగి
డొక్క దొలచినంత దొరుకునా మోక్షంబు
విశ్వదాభిరామ వినురవేమ

తాత్పర్యం: ముక్కులో తాడు దూర్చి, కడుపునిండా నీరుపోసి ఒళ్లు శుద్ధి చేసుకుంటారు. అందువల్ల శరీరం శుద్ధి అవుతుంది గాని మోక్షం సిద్ధించదు

బాలప్రభ

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు
బల్లకింద చీకటి

కథ

చీపురు

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊళ్లో ఓ గయ్యాళి అత్త ఉండేది. ఆవిడ తన ముగ్గురు కోడళ్లనూ రాచిరంపాన పెడుతుండేది. కొంతకాలానికి ఆమె కాలం చేసినా ఆశ చావని ఆమె ఆత్మ మాత్రం ఇంటిని ఆవహించి కోడళ్లను ముప్పు తిప్పలు పెట్టసాగింది. ఒక రోజు నీళ్లు తేవడానికి ఏటి దగ్గరికెళ్లిన ముగ్గురు కోడళ్లకూ ఒక సాధువు కనిపించాడు. ఆయన్ని చూడగానే ముగ్గురూ తమ గోడు వెళ్లబోసుకుని అత్త బారినుంచీ కాపాడమని వేడుకున్నారు. అప్పుడాయన ఒక పుల్లల కట్టను, మంత్రించిన జలాన్ని ఇచ్చాడు. ఈ నీళ్లను ఆమె ఆత్మపైన చల్లారంటే ఆమె కుక్కగా మారి



ఇంట్లోంచి వెళ్లిపోతుంది. మీరు హాయిగా ఉండొచ్చు. ఒకవేళ ఎప్పుడైనా ఇంటి చాయలకు వస్తే, ఈ పుల్లల కట్టతో ''ఛీ పో.. ఛీ పో'' అంటూ వెళ్లగొట్టండి. అది ఇంట్లోకి వచ్చేస్తే మళ్లీ వదలగొట్టడం కుదరదు జాగ్రత్త అని చెప్పి పంపాడు. వెంటనే ఆనందంతో ఇంటికి వచ్చిన ముగ్గురూ మంత్రజలం చల్లి గయ్యాళి అత్త ఆత్మను కుక్కలా వెళ్లగొట్టేసి హాయిగా బ్రతకసాగారు. అలాగే పొరపాటున ఆ కుక్క తమ ఇంటి పరిసరాలకు వస్తే ముగ్గురిలో ఎవరు చూసినా, పుల్లల కట్ట తీసుకుని తరిమేటప్పుడు ఎంతైనా తమ అత్తగారన్న మర్యాదకొద్దీ ''ఛీ పోరూ.. ఛీ పోరు'' అంటూ తరిమికొట్టేవాళ్లు. ఆ తర్వాత కాలక్రమంలో ఆ పుల్లల కట్ట పేరే ''చీపురు''గా మారిపోయింది. పైగా అంతవరకూ బట్టతోనే, తాటి ఆకులతోనే ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకునే వారి కోడళ్లు ఉత్తినే పడివుందని ఆ పుల్లల కట్టతో ఇల్లు చిమ్మి చూసి, ఎక్కువగా వంగే పని లేనందున దాన్నే ఉపయోగించసాగారు. వాళ్ల ఇంటికి వచ్చిన వాళ్ల చుట్టు పక్కల వాళ్లూ అది గమనించి తాము వాడటం మొదలుపెట్టారు. అలాగే దయ్యాలు భయపడతాయని వదలగొట్టడానికి వాడటం చేస్తుంటారు. (పిల్లల సందేహాల పుట్టలు. వాళ్లకు ఎప్పుడు ఏ వస్తువుకు ఎందుకీపేరొచ్చిందో తెలుసుకోవాలనుకోవడం ఆసక్తి. అలా అడిగినప్పుడు తెలియదంటే చిన్న బుచ్చుకుంటారు. అందుకేనేమో ఇలా మన పెద్దలు తోచిన కథలుగా అల్లి చెప్పి రంజింపజేస్తారు. అచ్చం ఈ కథ లాగే!)

- దేగల అనితాసూరి

తమ తమ నెలవులు తప్పిన..

హాయ్ ఫ్రెండ్స్ పరీక్షలు బాగా రాస్తున్నారా? లేదా పరీక్షలకు బాగా ప్రిపేర్ అవుతున్నారా? ఔను మీకో విషయం చెప్పాలనుకుంటున్నాను. ఈ పరీక్షల తర్వాత వేసవి సెలవులు, ఆ తరువాత కొత్త తరగతి మీరు ఉన్న పాఠశాలలో లేదా మరో పాఠశాలలో లేదా మరో ఊరిలో.. అయితే ఈ తరగతిలో ఉన్న స్నేహితులు మీతో ఉండొచ్చు. లేదా వేరే చోటుకు వెళ్లొచ్చు. మన స్నేహితులలోనే కొందరంటే చాలా చాలా ఇష్టం. కొందరితో అసలే మాట్లాడాలనిపించదు. మరికొందరు మనలను ఎప్పుడు ఏడిపించాలో అని చూస్తుంటారు. ఇవన్నీ తాత్కాలికమే.. ఎందుకో చెబుతాను. ఈ కాలం ఒకచోట ఆగదు.. అంతేకాదు మనలను ఒకచోట ఉంచదు. మారుతున్న కాలంతో పాటు మనం కూడా మారుతూ ఉండాలి. ఎప్పుడు ఎక్కడుంటాం. ఎలా ఉంటాం చెప్పడం కష్టం. ఎప్పుడూ ఒకే చోట ఉండటం కొందరికి సాధ్యం కానీ మీతో కలిసి ఉండేవారు మిమ్మల్ని వదిలివెళ్లవచ్చు. ఎందుకు అవకాశాలు వస్తే మీరు మీ అమ్మానాన్నలను, మీ అన్నా తమ్ములను, అక్కా చెల్లెళ్లను విడిచిదూర ప్రాంతానికి వెళ్లవచ్చు.. కదా.. ఇక్కడే మీకో విషయం చెబుతాను. మీరు వేరే చోటకు దేశంలోనే వేరే చోటుకు లేదా దేశం వదిలి విదేశాలకు ఎక్కడికైనా వెళ్లారు అనుకోండి. అక్కడ మీరు ఒంటరి.. మీ భాష మాట్లాడేవారు.. ఉండరు. అకస్మాత్తుగా మీరు చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలలో మిమ్మల్ని ఎప్పుడూ ద్వేషించేవాడు కనిపించాడే అనుకోండి ఎలా ఉంటుంది.. వెంటనే వెళ్లి పలుకరించి ఆలింగనం చేసుకోవాలనిపిస్తుంది. మీ భాషలతో ఆప్యాయంగా మాట్లాడాలని అనిపిస్తుంది.




అప్పుడు మీ ఇద్దరిలో పట్టరాని ఆనందం ఉంటుంది. ఆక్లాండ్‌లో నేను ఒక హోటల్‌కు వెళ్లి మీది ఏ ఏ దేశం అని అడిగితే ఇండియా అంటారు. అక్కడెక్కడ అని ప్రశ్నిస్తే హైదరాబాద్ అని చెప్పగానే మాదీ హైదరాబాద్ అని బదులిస్తే వెంటనే ఆయన ముఖంలో ఎంతో ఆనందం.. వెంటనే తెలుగులో మాట్లాడటం ప్రారంభించాడు. ఆయన ముఖంలో ఎంత ఆనందమో.. ఒక మిత్రుడు ఇక్కడ ఇల్లు తీసుకుని గృహప్రవేశం చేసుకున్నాడు. ఆయనకు ప్రత్యేక బంధువులెవరూ ఇక్కడలేరు. కానీ మిత్రులే అందరు వచ్చి బంధువులకన్నా ఎక్కువ సందడి చేశారు. ఈ కార్యక్రమమంతా హైదరాబాద్‌లో జరిగినట్టే అనిపించింది. అంటే తమ తమ నెలవులు తప్పిన తమ శతృవె మిత్రుడగుట తథ్యము సుమతి అని నా చిన్నప్పుడు చదువుకున్న పద్యం గుర్తొచ్చింది. బద్దెన సుమతిశతకం, వేమన వేమన శతకం పద్యాలు మన జీవితాంతం మనలను వెంటాడుతుంటాయి. అవి ఎన్నేళ్ల కింద రాసినా నిరంతరం తాజాగానే ఉంటాయి... కదూ.. మనం ఒకేచోట ఉండి నిరంతరం తగవులు పెట్టుకునే వారైనా దూర ప్రాంతంలో కలుసుకుంటే ఎంతో ఆనందంగా, ఆప్యాయంగా ఉంటుంది అనడానికి ఈ ఉదాహరణ చెప్పాను. అందుకే జీవితంలో ఎప్పుడు ఎక్కడ ఉంటామో మనకు తెలియదు. అందరితో ప్రేమగా ఉంటే ఆ తీపి గురుతులు మనకు ఎక్కడున్నా ఎలా ఉన్నా గుర్తొస్తాయి. ఒకవేళ ఎక్కడో ఒక చోట ఇలా కలుసుకుంటే ఆ ఆనందమే వేరు కదూ..

టి. వేదాంతసూరి

పక పక

కూలర్ దగ్గర



సన్నీ: చెర్రీ నువ్వు ఎవరి వద్ద పడుకుంటావు? మమ్మీ దగ్గరా? డ్యాడీ దగ్గరా?
చెర్రీ: ఎండాకాలం కదా నేనైతే కూలర్ దగ్గర పడుకుంటా

కళ్లు పెద్దగా..




కంటి డాక్టర్: మేడమ్ కళ్లు తెరవండి.
పేషెంట్: ఎందుకు డాక్టర్
కంటి డాక్టర్: ఐ డ్రాప్స్ వేయాలి.
పేషెంట్: తెరిచాను డాక్టర్.
కంటి డాక్టర్: పెద్దగా తెరవండి. ఒకసారి మీ ఆయన్ని ఎలా చూస్తారో అలా చూడండి.

బస్సులో వెళితే



కొడుకు: డ్యాడీ కారు తాళం చెవి ఇవ్వండి. కాలేజిలో ఫంక్షన్ ఉంది.
తండ్రి: ఎందుకు?
కొడుకు: 10 లక్షల రూపాయల కారులో వెళితే దర్జాగా ఉంటుంది
తండ్రి: ఇదిగో పది రూపాయలు, 30 లక్షల బస్సులో వెళితే మరింత దర్జాగా ఉంటుంది.

30 రోజుల్లో డాక్టర్




ఒక అమెరికా డాక్టర్ ఇండియా వచ్చాడు బస్టాండ్‌లో ఒక పుస్తకాన్ని చూశాడు. వెంటనే గుండెనొప్పి వచ్చేసింది 20 రూపాయల ఈ పుస్తకం పేరు ''30 రోజుల్లో డాక్టర్‌కావడం ఎలా''

పుస్తకాల తోట

బుడ్డ మిరపకాయ బుడ్డోడు

ఏమర్రా పిల్లలూ! ఏమిటి విశేషాలు? అవును మీకు ''అద్భుతం'' అంటే తెలుసా? మనకున్న నవరసాల్లో ఇది ఒకటి. అయితే ఇది వాస్తవానికి దూరంగా అనిపించిన చక్కని అనుభూతిని అందించి ఆనందాన్ని కలిగిస్తుంది. మీకు కూడా ఇది చాలా ఇష్టమైనదే ఇలాంటి కథలంటే మీరు మరీ ఇష్టపడతారని నాకు తెలుసు. అందుకే ఈ వారం మీకోసం అచ్చంగా అద్భుతరస ప్రధానమైన కథల పుస్తకం మన పుస్తకాలతోటలో సిద్ధం చేశాను. దీని పేరు ''బుడ్డ మిరపకాయ బుడ్డోడు'' వ్రాసిందేమో దార్ల బుజ్జిబాబు బాబాయ్. మొత్తం 44 కథలున్నాయి. ఈ బుల్లిపుస్తకంలోని ప్రతి కథ ఒక అద్భుతరస ప్రధానంగా వుండి ఊహాలోకాల్లో విహరింపజేసి చివరికి చక్కని సందేశంతో మధురమైన అనుభూతిని అందించడమే గాక అనేక విజ్ఞాన విషయాలు కూడా తెలుస్తాయి. చంద్రగ్రహణానికి సంబంధించిన కథ ''బుడ్డ మిరపకాయ బుడ్డోడు'' దేనిలో రూపానికి చిన్నవాడుగా కనిపించే బుడ్డోడు అతనిలోని ఆత్మ స్తయిర్యం సాయంతో తన అక్కను పాము బారినుండి ఎలా రక్షించాడో చెబుతూ మనో ధైర్యం అవసరాన్ని తెలుపుతుంది ఈ కథ. ఇతరులకు మనం చేసే సహకారగుణంతో మనం కష్టాలనుంచి ఎలాబయట పడగలమో చెబుతూ... మంచి వాళ్లు ఎప్పుడూ మంచివారితోనే స్నేహం చేస్తారనే నిండు నిజాన్ని తెలిపిన కథ ''పెద్దమ్మ పొట్టేలు'' పెద్దలు చెప్పిన మాట వినడం వల్ల కలిగే లాభాలను తెలిపిన ''అమ్మకిచ్చిన మాట'' అందివచ్చిన అవకాశాన్ని సరైన విధంగా వినియోగించుకునేవారే అదృష్టవంతులు తప్ప అదృష్టం అంటూ ప్రత్యేకంగా వుండదు అనే నగ్న సత్యాన్ని చాటిన కథ. ''ఎవరి జాతకం వారే రాసుకుంటారు'' ఇలా అనుభూతితో కూడిన సందేశాలను అందించిన కథలతో పాటు కేవలం విజ్ఞానాన్ని చాటే కథలైన ఉత్తమ రైతు, వైద్యోనారాయణ హరి, కోడలి ఎంపిక, సహజత్వం- వాస్తవికత వంటి కథలు కూడా మీరు ఇందులో చదవొచ్చు.



కేవలం సృజనాత్మకత నిండిన కథలతో పాటు వాస్తవ చారిత్రక అంశాలను కూడా చక్కని కథలుగా మలిచి మీరు అందించారు ఇందులో..! అవి గౌతమబుద్ధుడు, అబ్రహం లింకన్ ఔదార్యం, ఓడి గెలిచిన పండితుడు మొదలైన కథలు వాస్తవ చరిత్రకు అద్దం పట్టి మనకు తెలియని అనేక విషయాలు అందిస్తాయి.

ఇలా ఈ బుల్లి పుస్తకం నిండా బోలెడె బోలెడు విషయాలు దొరుకుతాయి. ఎన్నిసార్లు చదివినా మళ్లీ మళ్లీ చదవాలి అనిపించే ఈ పుస్తకంలోని మొత్తం పేజీలు: 96, ధర: రూ 50, ప్రతులకోసం: దార్లబుజ్జిబాబు, ఇంటినెంబర్ 11-512/1, అంబేద్కర్ కాలనీ, చిలకలూరి పేట, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్: 9290504570

పరిచయకర్త: డాక్టర్ అమ్మిన

కథలు చెప్పే బామ్మలు లేరు

బాలసాహితీ బంధువులు-43

చదువులవాళ్ల కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి చెప్పే వృత్తిని ఎంచుకొని బాలసాహిత్యంలో విశేష కృషి చేస్తున్న మామయ్య డికె చదువుల బాబు.



చిరునామా
డికె చదువులబాబు
3/528, వైఎంఆర్ కాలనీ
పొద్దుటూరు
కడపజిల్లా- 516361
సెల్: 9440703716
d.k.chaduvulababu@gmail.com

కడప జిల్లా పెద్ద ముడియం మండలంలోని పెద్ద పసుపుల గ్రామంలో 1 జూన్ 1967న పుట్టారు. అమ్మ దస్తగిరమ్మ, నాన్న ఖాసీమ్ సాహెబ్ ఎంఏ (తెలుగు సాహిత్యం) బీఎడ్ చదివారు. వృత్తిరీత్యా దువ్వూరు మండలం కనగూడూరు గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. బాలసాహిత్య సాంస్కృతిక సేవా సమితికి అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. డికె చదువులబాబు ముందు రెండు తరాల వారు కూడా చదువుకోవటమే కాకుండా చదువు చెప్పే వృత్తినే ఎంచుకున్నారు. పెద్ద పసుపుల గ్రామంలో ఈ కుటుంబాన్ని చదువులవాళ్లు అని పిలుచుకునేవారు. అలా వీరికి చదువులబాబు పేరు పెట్టారు.

చదువులబాబు పేను ఎంత వినూత్నంగా ఉందో వీరి కథలు కూడా అంతే విన్నూత్నంగా సరికొత్త శైలిలో ఉంటాయి. వీరి కథలు చందమామ, బాలజ్యోతి, బాలమిత్ర, బుజ్జాయి, బొమ్మరిల్లు, బాలభారతం, చిన్నారి, చిన్నారిలోకం వంటి అనేక ప్రముఖ బాలల కథల పత్రికల్లో ప్రచురించబడ్డాయి. ఇప్పటివరకు 350కు పైగా కథలు, నాలుగు బాలల నవలలు పిల్లలకోసం రాశారు. కొన్ని కథల్ని బాలల కథలు, బంగారు రెక్కలు, అప్పు నిప్పు, విజయరహస్యం, చిన్నారి మనసు, రాజన్న తెలివి, కోతి-కొంగ, మామా విసనకర్ర, కోతి-కంకణం, పిల్లల స్వర్గం, దేశభక్తి, కరాళ కథలు పుస్తకాలుగా ప్రచురించి బాలలకందించారు. త్యాగశీలి, శిల్ప సుందరి, కామరూపిణి బాలల నవలలు ప్రచురించారు.



నిర్వహణ: పైడిమర్రి రామకృష్ణ
సెల్: 9247564699

డికె చదువులబాబు రాసిన కనువిప్పు, పిల్లలూ జాగ్రత్త, అవకాశం మహారాష్ట్ర ప్రభుత్వం వారు 3,5,6 తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టారు. కడపజిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల కొరకు సర్వశిక్షా అభియాన్- రాజీవ్ విద్యామిషన్ కొరకు ప్రచురిస్తున్న కడపబాలల రత్నాలు మాసపత్రికకు ఎడిటోరియల్ బోర్డు సభ్యులుగా కొంతకాలం పనిచేశారు. నేడు ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయి. కథలు చెప్పే బామ్మలు లేరు. ఉరుకులు- పరుగుల జీవితం పాఠశాలల గ్రంథాలయాలు, ఉపాధ్యాయులు ఆ లోటు తీర్చాలంటారు. వీరి బాలసాహితీసేవను గుర్తించి అనేక సంస్థలు ఘనంగా సత్కరించాయి. 2007 అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రాష్ట్రప్రభుత్వం ఉత్తమ బాలసాహిత్య పురస్కారం 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోని వృత్తి, ప్రవృత్తులలో ప్రతిభ చాటుకున్నారు డికె చదువులబాబు మామయ్య.

బంగారు పలుకు

తన జీవనోపాధి కోసమో ఉన్నతి కోసమో ఇతరులని చంపమని ఏ మతమూ ప్రభోదించలేదు
- అబ్దుల్ కలాం






జీబ్రాలు నిలబడే నిద్రపోతాయి

గుర్రాలు, గాడిదలకు దగ్గరి బంధువైన జీబ్రాలకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఈ రెండు జాతులను పెంచుకుని మనకు నచ్చినట్లు వాటితో పనులు చేయించుకోగలం. కానీ జీబ్రాలను అలా చేయలేం. సహజంగా అవి అడవుల్లో పెరగడం వల్ల అవి జనసామాన్యానికి అలవాటు పడలేదు. జీబ్రాలు నల్లని మేనితో ఉంటాయన్నది శాస్త్రవేత్తల విశ్వాసం. వాటిపై తెల్లని చారల వల్ల జీబ్రా అలా కనిపిస్తుందట. ఈ చారల సంఖ్య వెడల్పు దేనికి దానికి ప్రత్యేకంగా ఉంటాయన్నమాట. మన వేలిముద్రల్లా జీబ్రాలు నీళ్లు లేకుండా మనుగడ సాగించలేవు. రోజుకు కనీసం ఒక్కమారైనా అవి నీళ్లు తాగాల్సిందే. అందుకే నీటి సదుపాయాలున్న చోటుకు అవి వలసవెడుతుంటాయి. ఇవి గంటకు 35 మైళ్ల వేగంతో పరుగుపెట్టగలవు. అప్పుడే పుట్టిన జీబ్రా కూన ఏకధాటిగా గంటపాటు పరుగుపెట్టే శక్తి కలిగి ఉంటుంది. పరుగుపెట్టగలదు కూడా! అన్నట్లు ఇవి నిలబడే నిద్రపోతాయి.

చింటుగాడి కథలు

రచన: రాంకీ
బొమ్మలు: జానకీరాం



షూటింగ్‌లో జాన్వి



ఊహించని విషాదం కారణంగా కొద్దిరోజుల పాటు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చిన జాన్వికపూర్ తిరిగి షూటింగ్‌లో పాల్గొంటోంది. తన తల్లి శ్రీదేవి ఇటీవల హఠాన్మరణం చెందడం కుమార్తె జాన్వితో పాటు ఇతర కుటుంబ సభ్యులను ఎంతగానో బాధించింది. ఈ నేపథ్యంలో జాన్వి కోలుకోవడానికి చాలా రోజులు పడుతుందని అందరూ అనుకున్నారు. కానీ తనలో మనోనిబ్బరాన్ని నింపుకుని...షెడ్యూల్ ప్రకారం షూటింగ్‌కు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతో తాను నటిస్తున్న దఢక్ చిత్రం షూటింగ్‌లోకి గురువారం నుంచి తిరిగి ఆమె అడుగుపెట్టింది. జాన్వి ఇష్టానికి అనుగుణంగా తనంత నటిని చేయాలని శ్రీదేవి కలలు కన్నది. అందులో భాగంగా జాన్విని దఢక్ చిత్రం ద్వారా కథానాయికగా పరిచయం చేయాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో ఆ చిత్రం విడుదల కాకమునుపే...జాన్వి ఎలా నటించిందో చూడకుండానే శ్రీదేవి కన్నుమూసింది. తల్లి జ్ఞాపకాలు అనుక్షణం తనను వెంటాడుతున్నప్పటికీ... మంచినటిగా తనను చూడాలన్న తల్లి ఆకాంక్షకు అనుగుణంగా ఆమె ధైర్యాన్ని కూడదీసుకుని తిరిగి షూటింగ్‌లో పాల్గొంటోంది. హీరో షాహిద్‌కపూర్ సోదరుడు ఇషాన్‌ఖత్తర్ కథానాయకుడిగా నటిస్తున్న దఢక్ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహిస్తున్నారు. మరాఠీలో మంచి విజయాన్ని సాధించిన సైరాత్‌కు హిందీ రీమేక్‌గా వస్తున్న చిత్రమిది. మరాఠీలో నాలుగు కోట్లతో నిర్మించిన మాతృక వందకోట్లకు పైగా వసూలు చేసింది. బాలీవుడ్ దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ నిర్మిస్తున్న ఈ రీమేక్ చిత్రం షూటింగ్ ముంబాయిలోని బాంద్రాలో జరుగుతోంది. సన్నివేశాల పరంగా పచ్చరంగు చీర ధరించిన జాన్వి తన తల్లి శ్రీదేవిలా చాలా అందంగా కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బాంద్రాలో షూటింగ్ తర్వాత మిగతా చిత్రీకరణ కోసం చిత్రబృందం కోలకతాకు పయనం కానున్నట్లు సమాచారం. ఇంతకుముందు ముంబాయితో పాటు రాజస్థాన్‌లో కూడా షూటింగ్ జరిపారు. జులైలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావాలన్నదే చిత్రబృందం లక్ష్యం.

వెంకీ కొత్త లుక్



వెంకటేష్

గురు చిత్రం తర్వాత వెంకటేష్ నటించనున్న నూతన చిత్రానికి ఆ మధ్య శ్రీకారం చుట్టారు. తేజ దర్శకత్వంలో రూపొందే ఈ చిత్రానికి ఆట నాదే...వేట నాదే అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. కాగా ఈ చిత్రంలో వెంకటేష్ ప్రొఫెసర్ పాత్రలో కనిపిస్తారని అంటున్నారు. అయితే అందుకు సంబంధించిన లుక్ సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కొత్తరకమైన హెయిర్‌స్టైల్, కళ్లద్దాలు పెట్టుకుని, భుజానికి బ్యాగ్ వేసుకుని...చేతిలో పుస్తకాలు పట్టుకుని ప్రొఫెసర్ అనిపించేలా చాలా హుందాతనంగా, ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు ఈ స్టిల్‌లో. అయితే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఎప్పట్నుంచి మొదలవుతుందన్నది అధికారికంగా తెలియకపోయినప్పటికి త్వరలోనే సెట్స్‌పైకి తీసుకుని వస్తారని వినిపిస్తోంది. వెంకటేష్ సరసన శ్రియ నాయికగా నటించనున్నట్లు సమాచారం. వాస్తవాలు ఎలా ఉన్నా...ఇందులో ఇద్దరు పిల్లల తల్లిగా ఆమె పాత్ర ఉంటుందని పరిశ్రమలో చెప్పుకుంటున్నారు. ఇదిలావుండగా...మరోవైపు బాలకృష్ణ నటిస్తున్న ఎన్టీఆర్ బయోపిక్ చిత్రానికి కూడా తేజ దర్శకత్వం వహించనుండటంతో ఈ రెండు సినిమాలకు ఆయన ఎప్పుడెప్పుడు సమయం కేటాయిస్తారో తెలియాల్సివుంది.

ప్రమాద వార్తను ఖండించిన శ్రీకాంత్



మృదుస్వభావిగా పేరున్న హీరో శ్రీకాంత్ ఆగ్రహించారు. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. స్వలాభం కోసం బతికి ఉన్న సెలబ్రిటీలను చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓ యూ ట్యూబ్ ఛానల్లో నటుడు శ్రీకాంత్‌కు యాక్సిడెంట్ జరిగిందని అనే వార్త తీవ్ర స్థాయిలో ప్రచారం చేశారు. దీనిపై కుటుంబసభ్యులు, సన్నిహితులు ఆందోళన చెంది శ్రీకాంత్ యోగక్షేమాలు విచారించారు. దీనిపై శ్రీకాంత్ స్పందిస్తూ లైక్స్ కోసం, సభ్యత్వం కోసం ఇలా దిగజారుతారా? అంటూ మండిపడ్డారు. నేను బెంగళూరు షూటింగ్‌లో ఉండగా నిన్న ఉదయం నుండి మీకు యాక్సిడెంట్ అయ్యిందటగా... ఎలా ఉంది అంటూ ఫోన్ కాల్స్ రాసాగాయి. హైదరాబాద్‌లో ఉన్న కుటుంబసభ్యులు ఈ విషయం తెలిసి కంగారుపడ్డారు. నిజానికి నేను క్షేమంగా ఉన్నాను. అది అసత్య వార్త. ఇలాంటి వార్తలు పెట్టడం తప్పు. వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయమై మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ కూడా సీరియస్‌గా తీసుకుంటుంది. ఈ ప్రచారాలు చేస్తున్న వారిపై సైబర్ క్రైం ఎస్.పి. రామ్మోహన్ రావుగారికి మా ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని శ్రీకాంత్ తెలిపారు.

అభిమన్యుడు వస్తున్నాడు



విశాల్, సమంత

విశాల్, సమంత జంటగా నటిస్తున్న చిత్రం అభిమన్యుడు. పిఎస్. మిత్రన్ దర్శకుడు. యాక్షన్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని హరి వెంకటేశ్వర పిక్చర్స్ పతాకంపై జి.హరి తెలుగులో విడుదల చేస్తున్నారు.

ఈ చిత్రం మొదటిపాటని హీరో నితిన్ విడుదల చేశారు. తొలితొలిగా తొలకరి చూసి పిల్లాడినై... విప్పారిన కన్నుల్తో లోకాన్నే చూశా.. పల్లవితో శ్రేష్ఠ రచించిన ఈ గీతానికి యువన్ శంకర్‌రాజు సారథ్యం వహించారు. జితిన్ రాజ్ ఆలపించారు.

నిర్మాత జి.హరి మాట్లాడుతూ విశాల్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్ చిత్రమిది. షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం అన్నారు.

విశాల్, సమంత, అర్జున్ నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం యువన్ శంకర్‌రాజా, ఛాయాగ్రహణం జార్జి సి. విలియమ్స్, మాటలు రాజేష్ ఎ.మూర్తి.

బ్రహ్మానందంకు హాస్య నటబ్రహ్మ బిరుదు



కళాబంధు, రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బిరామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకతీయ కళాపరిషత్తు హాస్యనటుడు బ్రహ్మానందాన్ని సత్కరించబోతోంది. బ్రహ్మానందంకు హాస్య నటబహ్మా అనే బిరుదును ప్రదానం చేయబోతున్నారు. కాకతీయ కళాపరిషత్తు మొదటి కార్యక్రమాన్ని ఈనెల 11న మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తోంది. తెలంగాణ స్పీకర్ మధుసూదనా చారి, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ వివరాలను హైదరాబాద్ పార్కహయత్ హోటల్లో సుబ్బిరామిరెడ్డి వివరించారు. బ్రహ్మానందం, అలీ, దర్శకుడు త్రివిక్రమ్, ఎమ్మెల్యే శ్రీనివాసగౌడ్ తదితరులు ఈ పరిచయ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టి సుబ్బిరామి రెడ్డి మాట్లాడుతూ.....కాకతీయ రాజుల కళా పోషణ అద్భుతం. వారి తర్వాతే శ్రీకృష్ణదేవ రాయులు అంతలా కళలను సత్కరించారు. కాకతీయుల కళా వైభవాన్ని నేటి తరానికి గుర్తు చేసేందుకే కాకతీయ కళాపరిషత్‌ను స్థాపించాం. ఈ నెల 11న మహబూబ్‌నగర్‌లో తొలి కార్యక్రమాన్ని చేయబోతున్నాం. హాస్యనటుడు బ్రహ్మానందాన్ని హాస్య నటబ్రహ్మ బిరుదుతో సత్కరించడం సంతోషంగా ఉంది. అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ...ఎంత గొప్ప సామ్రాజ్యాధినేతలైనా కళలను గౌరవించినప్పుడే చిరకాల పేరు సంపాదించుకున్నారు. శ్రీకృష్ణ దేవరాయలు గొప్ప రాజు. అయితే సుపరిపాలనతో పాటు ఆయన పొందిన కీర్తి అంతా కళాపోషణ వల్లే వచ్చింది. కవులను, సాహిత్య, సంగీత, నృత్య కారులను గౌరవించాడు కాబట్టి ఇప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు, ధనవంతులు, రాజకీయ నాయకులు ఉన్నా...అందరూ ఇలాంటి కార్యక్రమాలు చేయలేరు. ఎన్నో సందర్భాల్లో సుబ్బిరామి రెడ్డి గారు కళలను గౌరవించేందుకు ముందుకొచ్చారు. ఆయన కీర్తి కూడా కలకాలం నిలిచిపోతుంది. అన్నారు.

ముంబై వస్తే ఇంటికి పిలుస్తా...!



కాజల్

తీరిక లేని పనితో ప్రేమించే సమయం దొరకలేదని అంటోంది కాజల్ అగర్వాల్. ఎంతోమంది ప్రేమిస్తున్నానని చెప్పినా...ఇద్దరి విషయంలో ప్రేమను అనుభూతి చెందానని చెబుతోంది. పరిశ్రమకు రాక ముందు ఒకరితో, వచ్చిన తర్వాత మరొకరితో అనుబంధం పెంచుకున్నట్లు కాజల్ తెలిపింది. నటి కాక ముందు ప్రేమ సంగతి వదిలేస్తే....నాయికగా పేరొచ్చాక ప్రేమించే తీరిక దొరకలేదంటోంది. ఇలా రెండు సందర్భాల్లో ప్రేమ తనకు దూరమైందని ఇటీవల ఓ సందర్భంగా ఈ సుందరి చెప్పుకొచ్చింది. ప్రేమకు సమయం వెచ్చించాలి, వ్యక్తిగతంగా కలవాలి. కనీసం ఇలాంటి అవకాశం లేకుంటే ప్రేమించి ఉపయోగం లేదు. అన్నది కాజల్ మాట. ఇదంతా కాజల్ మాటల్లో వింటే....ఇన్నేళ్ల నా నట ప్రయాణంలో తోటి నటులతో ఎంత వరకు ఉండాలో అంత వరకే ఉన్నాను. అసలు కొందరితో స్నేహం కూడా చేయలేదు. మిత్రులైన నటులు ముంబై వస్తే ఇంటికి పిలిచి విందు ఇచ్చేదాన్ని. అదంతా అక్కడికే పరిమితం. అని చెప్పింది. ఇక చిత్రరంగంలో తన ప్రయాణం గురించి చెబుతూ...మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నన్ను నేను మెరుగుపర్చుకునేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తుంటాను. పాత్రకు తగిన భావోద్వేగాలు పలికించేందుకు ప్రయత్నిస్తాను. రకరకాల సినిమాలు చూస్తాను. మనుషులను కలుస్తాను. నటనలో, అందంలో కొత్తగా కనిపించాలని శ్రమిస్తుంటాను. అని చెప్పింది. ప్రస్తుతం కాజల్ తమిళంలో పారిస్ పారిస్, తెలుగులో కళ్యాణ్ రామ్ సరసన ఎమ్మెల్యే చిత్రంలో నటిస్తోంది.

శీలవతి నాకు స్పెషల్



గీతాంజలి, షకీలా

కేరళలో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం శీలవతి. షకీలా ప్రధాన పాత్రధారి. సాయిరామ్ దాసరి దర్శకత్వంలో రాఘవ ఎం.గణేష్, వీరు బాసింశెట్టి నిర్మిస్తున్న ఈ చిత్రం టీజర్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదలచేశారు. ఈ సందర్భంగా షకీలా మాట్లాడుతూ, నేను నటించిన 250వ చిత్రమిది. ఇందులో ఎంతో ప్రాధాన్యం ఉన్న పాత్రలో నటించాను. తరువాత ఏం జరగబోతుందన్న అంశం నటించే నాకు కూడా తెలియకుండా మంచి స్క్రీన్‌ప్లేను రూపొందించారు. అందుకే నాకిది స్పెషల్ సినిమా అని అన్నారు. దర్శకుడు సాయిరామ్ దాసరి మాట్లాడుతూ, కెమెరా పనితనం ఈ చిత్రానికి ఓ ఆకర్షణ అవుతుంది. ఇద్దరు నిర్మాతలు చాలా మంచి సపోర్ట్‌ను అందించారు. ఈ సినిమాను చూశాక...ఇంతకుముందు షకీలా వేరు ఈ సినిమా తరువాత షకీలా వేరు అని అంటారు. సైకలాజికల్ థ్రిల్లర్, హారర్ కామెడీ ప్రధాన అంశాలతో ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుంది అని అన్నారు. నిర్మాతలలో ఒకరైన గణేష్ మాట్లాడుతూ, మా సంస్థలో వస్తున్న మొదటి సినిమా. షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. మేలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రానున్నాం అని చెప్పారు. మరో నిర్మాత వీరు బాసింశెట్టి మాట్లాడుతూ, ఇంతకుముందు నిర్మాతగా రెండు సినిమాలను తీసినా సంతృప్తినిచ్చిన సినిమా ఇది అని అన్నారు. ఈ చిత్రంలోని ఇతర పాత్రల్లో అర్జున్, గీతాంజలి, అశోక్, కొండ, తిరుపతి, చిన్నా తదితరులు తారాగణం. ఈ చిత్రానికి కెమెరా: తరుణ్ కరమ్ తోత్, సంగీతం: ప్రజ్వల్ క్రిష్.

ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి

చిత్ర రంగంలో చిన్న నిర్మాతలకు భారమవుతున్న డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్‌ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ప్రముఖ నటుడు ఆర్ నారాయణమూర్తి కోరారు. తమకు అనుకూల సమయంలో సమ్మె చేసిన పెద్ద నిర్మాతలు....ఏ సాధించారని బంద్ ఆపేశారని నారాయణమూర్తి ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్మాత ఆర్కే గౌడ్‌తో కలిసి ఆర్ నారాయణమూర్తి డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్‌ల విషయంపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ....డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్‌ల వల్ల చిత్ర పరిశ్రమకు నష్టం జరుగుతోంది అన్నది వాస్తవం. ఆ విషయం తెలిసినా...కొందరు పెద్ద నిర్మాతలు సదరు సంస్థలతో కలిసి వ్యాపారం చేస్తున్నారు. చిన్న సినిమాలు విడుదలయ్యే సమయంలో థియేటర్‌ల బంద్ చేయడం పెద్ద నిర్మాతల స్వార్థానికి తార్కాణం. అదే వేసవిలో ఎందుకు సమ్మె చేయలేదు. సమ్మె అనేది ప్రతి పోరాటంలో చివరి అస్త్రం కావాలి. ఇక్కడ దాన్ని సులువుగా ప్రయోగించి...ఏదీ సాధించకుండానే వెనుదిరిగారు. కేవలం రెండు వేల రూపాయల తగ్గించడం కోసం ఇంత సమ్మె అవసరం లేదు. కేవలం 2500 రూపాయలతో కొన్ని సంస్థలు డిజిటల్ సర్వీస్ ఇస్తామంటున్నా ఈ పెద్ద నిర్మాతలే అడ్డుకుంటున్నారనేది తెలుస్తోంది.

రెండు పెద్ద గిత్తలు పోట్లాడుకుంటూ.... దూడలను కష్టపెట్టినట్లు ఉంది. ఈ డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్‌ల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. అన్నారు. ఆర్కే గౌడ్ మాట్లాడుతూ...ఈ సమ్మె వల్ల నిర్మాతలకు ఒరిగింది ఏమీ లేదు. ఇప్పుడు ఫీజులో నాలుగోవంతు ఖర్చుతో డిజిటల్ సర్వీస్ ఇచ్చేందుకు చాలా సంస్థలు ముందుకొస్తున్నాయి. అయినా వాటిని కొందరు స్వార్థంతో పరిశ్రమలోకి అడుగు పెట్టనివ్వడం లేదు. అన్నారు.



ఆర్ కె గౌడ్, ఆర్ నారాయణమూర్తి

Vaccum Therapy లింగవర్ధక యంత్రం
లింగం చిన్నదని నిరాశ ఎందుకు?
అమెరికా ఏజెన్సీ FDA వారి అభిప్రాయం ప్రకారం Vaccum Therapy లింగవర్ధక యంత్రం మరియు ఔషధాల ద్వారా పురుషుడు తన చిన్న లింగాన్ని 75 రోజులలో 7 నుండి 8 అంగుళాల పొడవు, లావు, గట్టిగా, శక్తివంతంగా మరియు దృఢంగా చేసుకొనవచ్చును. మరియు తన ఇష్టానుసారం శృంగార సమయాన్ని పొడిగించుకోవచ్చును. శీఘ్రస్కలనం, నపుంసకత్వం, లింగము వదులుగా ఉండుట, చిన్నగా ఉండుట, సన్నగా ఉండుటను తొలగించుకోవడంకోసం 30 రోజుల ఔషధం.
ఇంటి దగ్గరకే ఔషధం తెప్పించుకోండి
08943212076